ISSN : 0971-8729

# యోజన

సంపుటి : 46 సంచిక : 5 అభివృద్ధి మాసపత్రిక మార్చి, 2018 ₹30

ప్రత్యేక సంచిక

# కేంద్ర బడ్జెట్ 2018-19


కేంద్ర బడ్జెట్ 2018-19 - ఆర్థిక వ్యవస్థకు జవజీవాలు

హస్ముఖ్ అధియా

2018-19 కేంద్ర బడ్జెట్ విశ్లేషణ

జె.డి. అగర్వాల్

కేంద్ర బడ్జెట్ - సూక్ష్మ, చిన్నపరిశ్రమలు

అనిల్ భరద్వాజ్

బడ్జెట్ - మౌలిక సదుపాయాల కల్పనలో సవాళ్లు

జి. రఘురాం

ప్రత్యేక వ్యాసం

బడ్జెట్ - ఆహారభద్రత

ఎమ్.ఎస్. స్వామినాథన్

విశిష్ట వ్యాసం


ప్రజారోగ్యానికి మోగిన ఢంకా

శ్రీనాథ్ రెడ్డి

ప్రగతి పథంలో భారతీయ జిల్లాలు

అమితాభ్ కాంత్




## ఆర్థిక సర్వే – రంగాలవారీగా పనితనం

మనదేశపు స్థూల అదనపు విలువలో 55.2 శాతంగా ఉన్న సేవలరంగం 2017–18 సంవత్సరంలో కూడ మన ఆర్థికాభివృద్ధిలో గణనీయమైన పాత్ర పోషించింది. వివిధ రంగాలలో ఈ సేవల తోడ్పాటు ఎలా ఉందంటే:

- పర్యాటక రంగంలో విదేశీ పర్యాటకులద్వారా ఆదాయం 2016 లోని 22.9 బిలియన్ డాలర్ల నుండి, 2017 నాటికి 27.7 బిలియన్ డాలర్లకు పెరిగింది.
- సమాచార సాంకేతిక రంగంలో ఆదాయం 2015–16లోని 129.4 బిలియన్ డాలర్లనుండి, 2016–17 సంవత్సరానికి 139.9 బిలియన్ డాలర్లకు చేరింది. ఈ–కామర్స్ వ్యాపారం 19 శాతం వృద్ధితో 2016–17 నాటికి 33 బిలియన్ అమెరికన్ డాలర్లకు పెరిగింది.
- రియల్ ఎస్టేట్ రంగంలో 2016 సంవత్సరపు పెట్టుబడులకన్నా, 2017లో రెట్టింపుగా 257 బిలియన్ అమెరికన్ డాలర్ల పెట్టుబడులు వచ్చాయి.
- పరిశోధన–అభివృద్ధి రంగంలో మొత్తం వ్యయం దేశ స్థూల జాతీయోత్పత్తిలో ఒక్క శాతంతో 127 దేశాల ప్రపంచ సృజనాత్మక సూచిలో 60వ స్థానంలో నిలిచింది.
- అంతరిక్షరంగంలో మార్చి, 2017 వరకు మనదేశం 254 ఉపగ్రహాలను ప్రయోగించింది. వీటిద్వారా విదేశీమారక ద్రవ్యం ఆర్జన 2014–15లోని రూ. 149 కోట్లనుండి, 2016–17 నాటికి రూ. 394 కోట్ల స్థాయికి పెరిగింది.

■

ISSN : 0971-8729

మమ్మల్ని కలవండి: https://www.facebook.com/pages/Yojana-journal

e-mail : yojana_telugu@yahoo.co.in e-mail : yojana.telugu@nic.in

మార్చి, 2018 సంపుటి : 46 సంచిక : 5

# యోజన

1973 నుండి

ఆనోభద్రా క్రతవోయన్తు విశ్వతః

(ఉత్తమ భావాలు అన్నివైపుల నుండి రావాలి)

ముఖ్య సంపాదకులు : దీపికా కచ్చల్

సీనియర్ సంపాదకుడు : విజయకుమార్ వేదగిరి

సంపాదకుడు : మహమ్మద్ సిరాజుద్దీన్

దేశం ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక సమస్యలపై విస్తృత చర్చకు యోజన ఒక వేదిక. దీనికోసం ప్రభుత్వ విధానాలపై పరిశీలనకు వ్యాసాల రూపంలో వెసులుబాటు కల్పిస్తోంది. యోజన కేవలం ప్రభుత్వ వాణిని వినిపించే బాకా కాదు. ఈ మాస పత్రిక అస్సామీ, బెంగాలీ, ఇంగ్లీష్, గుజరాతీ, హిందీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒడియా, పంజాబీ, తమిళ్, తెలుగు మరియు ఉర్దూ భాషలలో ప్రచురించబడుతున్నది.

చీఫ్ ఎడిటర్ కార్యాలయం: రూం నెంబర్-660 సూచనాభవన్; సి.జి.ఓ. కాంప్లెక్స్; లోధీ రోడ్; న్యూ ఢిల్లీ-110 003. ఫోన్: 011-24362971.

ఈ-మైల్: yojanace@gmail.com:

వెబ్ సైట్: www.yojana.gov.in; www.publicationsdivision.nic.in

యోజన ఇంగ్లీష్; రూం నెంబర్ 647; సూచన భవన్; సి.జి.ఓ. కాంప్లెక్స్; లోధీ రోడ్; న్యూ ఢిల్లీ-110 003.

సంయుక్త సంచాలకుడు (ప్రొడక్షన్) : **వి.కె. మీనా**

మా ప్రతినిధులు: అహ్మదాబాద్: శ్రీమతి అమిత మారు; బెంగుళూరు: కుమారి ఎస్. పునీత; చెన్నై: ఏ. ఇలంగోవన్; గువహటి: అనుపమ దాస్; హైదరాబాద్: విజయకుమార్ వేదగిరి; కోల్ కత్తా: శ్రీమతి రమా మండల్; ముంబై: ఉమేష్ సదాశివరావు ఉజ్గరె; తిరువనంతపురం: శ్రీమతి కె. ధన్య సన్యాల్; జలంధర్: శ్రీమతి గగన్ దీప్ కౌర్ దేవగన్; భువనేశ్వర్ గిరీష్ చంద్ర దాస్.

**సూచన:** ఈ పత్రికలోని వివిధ వ్యాసాలలో వెలువరించిన అభిప్రాయాలు ఆయా వ్యాస కర్తలవే గానీ, ప్రభుత్వానివి కావు.

వ్యాసాలలో ఉపయోగించిన ఏ దేశానికి చెందినవైనా జెండాలు, మ్యాపులు కేవలం సూచనప్రాయమేగానీ, అధికార మ్యాపులను ప్రతిఫలించవు. చట్టపరమైన సూచికలు కూడ కావు.

ఈ పత్రికలో వచ్చే ప్రకటనలలోని నిజానిజాలను పాఠకులు ముందుగా నిర్ధారించుకోవలసిందిగా మనవి. వీటిలోని ఏ అంశానికీ యోజన బాధ్యత వహించదు.

**చందా:**

యోజన మాసపత్రిక ఏ భాషదైనా సంవత్సర చందా రూ. 230/- రెండు సంవత్సరాలకు రూ. 430/- మరియు మూడు సంవత్సరాలకు రూ 610/- విదేశాలకైతే ఇవే చందారేట్లతో పాటు, ఇండియా పోస్టు వారు నిర్ణయించిన ఎయిర్ మెయిల్ ఛార్జీలను చెల్లిస్తే చాలు.

**నూతన చందాలు, నవీకరణలు, ఫిర్యాదులకు సంప్రదించండి : యోజన (తెలుగు), రూం.నం. 205, సి.జి.ఒ. టవర్స్, కవాడిగూడ, హైదరాబాద్ - 80.**

ఫోన్ **040-27546313; 011-24367453** లేదా

**ఈ-మెయిల్: www.yojana_telugu@yahoo.co.in; www.pdjucir@gmail.com**

## ఈ సంచికలో...

1. కేంద్ర బడ్జెట్ 2018-19 - ఆర్థిక వ్యవస్థకు జవజీవాలు - *హస్ముఖ్ అధియా*..........5
2. 2018-19 కేంద్ర బడ్జెట్ విశ్లేషణ - *ప్రొఫెసర్ జె.డి. అగర్వాల్*.........7
3. కేంద్ర బడ్జెట్ - సూక్ష్మ, చిన్నపరిశ్రమలు - *అనిల్ భరద్వాజ్*...................12
4. బడ్జెట్ - మౌలిక సదుపాయాల కల్పనలో సవాళ్లు - *జి. రఘురాం*......................14
5. బడ్జెట్ - ఆహారభద్రత - *ఎమ్.ఎస్. స్వామినాథన్*.........17
6. ప్రజారోగ్యానికి మోగిన ఢంకా - *ప్రొఫెసర్ శ్రీనాథ్ రెడ్డి*..........20
7. ప్రగతి పథంలో భారతీయ జిల్లాలు - *అమితాభ్ కాంత్* ...............24
8. నల్లధనాన్ని అరికట్టేందుకే పారదర్శకమైన పన్ను విధానం - *రమేశ్ కుమార్ యాదవ్* - *రోహిత్ దేవ్ ఝా*................29
9. 2018-19 కేంద్ర బడ్జెట్ - రైతుల ప్రయోజనాలు భద్రం - *డాక్టర్ జెపి మిశ్రా* - *శివాలికా గుప్తా* .................34
10. కేంద్ర బడ్జెట్ - ఒక పరిశీలన - *ఆచార్య ఎ.కె. వాసుదేవాచారి*.....38
11. విజ్ఞాన విపంచి - *ప్రొత్తూరి పోతయ్య శర్మ*... ...40
12. దర్పణం..........................43
13. తెలంగాణం .....................45
14. కేంద్ర బడ్జెట్ 2018-19 వయోవృద్ధులకు ఏమిస్తోంది? - *సుమతి కులకర్ణి*.................46
15. మార్పులతో ముందుకు - మహిళాసాధికారత ఎంతవరకు - *ప్రొఫెసర్. జి. సంధ్యారాణి* - *డా॥ యమ్. పద్మావతి*...........48
16. విద్య - వైద్యంపై బడ్జెట్ ప్రభావం - *డా॥ కోటు ప్రసాద్*.............51
17. తెల్లదొరల పాలిట తెలుగు సింహగర్జన! - *టంగుటూరి శ్రీరామ్*...........55
18. వ్యవసాయంపై బడ్జెట్ ప్రభావం - *పి. పార్వతి*......................57
19. కేంద్ర బడ్జెట్ 2018-19 : బడుగు బలహీన వర్గాలు - *కె. చంద్ర శేఖర్* ...............60
20. మహిళాసాధికారత - బడ్జెట్ 2018-2019 - *షాహిన్‌రజి*......63
21. మనసులోని మాట.................66
22. కేంద్ర బడ్జెట్ 2018-19 : ఉపాధి కల్పన - *రంజిత్ మోహతా*..........69
23. భారత దేశంలో ఆరోగ్యరంగంలో వినూత్న పెట్టుబడులు - *కవితాసింగ్* ...................73
24. భారత దేశంలో ఆరోగ్యరంగంలో వినూత్న పెట్టుబడులు - *కవితాసింగ్* ...................73

**పేజీల సంఖ్య 80**

**Sales Emporia:** New Delhi: Soochna Bhawan, CGO Complex, Lodhi Road; New Delhi-110003 (Phone No: 011-24365610). Delhi: Hall No. 196; Old Secretariat; Delhi-110 054(Phone: 01123890205). Navi Mumbai: 701, B Wing, 07th Floor, Kendriya Sadan, Belapur-400 614 (Phone: 022-27570686). Kolkatta: 8, Esplanade East-700 069 (Phone:033-22486696). Chennai: 'A' Wing, Rajaji Bhawan, Basant Nagar-600 090 (Phone: 04424917673). Thiruvananthapuram: Press Road; Near Govt. Press-695 001 (Phone:0471-2330650). **Hyderabad: Room No. 204, Second Floor, CGO Towers, Kavadiguda-500 080 (Phone: 040-27535383).** Bengaluru: First Floor, 'F' Wing, Kendriya Sadan, Koramangala-560 034 (Phone:080-25537244). Patna: Bihar State Co-operative Building, Asoka Rajpath-800 004 (Phone:0612-2675823). Lucknow: Hall No.1, Second Floor, Kendriya Bhawan, Sector-H, Aligunj-226 024 (Phone: 0522-2325455). Ahmadabad: Ambica Complex, First Floor, Above UCO Bank, Paldi-380 007 (Phone: 079-26588669). Guwahati: House No. 4, Pension Para Road-781 003 (Phone:030-2665090).

ISSN : 0971-8729

# యోజన

చీఫ్ ఎడిటర్స్ డెస్క్

## సంపాదకీయం

### ప్రజల బడ్జెట్!



మనం కష్టపడి సంపాదించుకున్న ధనం ఎక్కడకు పోయిందోనని వెతకడానికి కాదు, వార్షిక బడ్జెట్ అంటే మనం ఎక్కడ, ఎంత ఖర్చు పెట్టాలనేది తెలియచేసేది. రోజువారీ మన ఇళ్ళలో ఆదాయ, వ్యయాలను లెక్కించుకోవడం మనందరికీ అనుభవమే. కోడి ఖరీదు పావలా, మసాలా ఖరీదు ముప్పావలా అనే సామెత కూడ మనందరికీ తెలుసు. ఖర్చులమీద అదుపులేని ఇల్లు కళ్ళెంలేని గుర్రం లాంటిది. మనం ఆర్జించే ప్రతి పైసాను ఒక లెక్క ప్రకారం ఖర్చు చేయాలి. బావిలో పారేసేదయినా, లెక్కపెట్టి పారేయాలనేది హిందీలో ఒక సామెత. మన జాతీయ బడ్జెట్ కూడ అంతే! ప్రతి సంవత్సరం మన ఆదాయాలను లెక్కించి, ఏ అంశానికి, ఏ రంగానికి ఎంత ఖర్చు పెట్టాలో నిర్ణయించే ప్రణాళికే వార్షిక బడ్జెట్ అని చెప్పాలి.

అలాగే ఒక దేశపు బడ్జెట్ కూడ అక్కడి ప్రజలకు అంతే ప్రధానం. వివిధ రంగాల నుండి వచ్చే ఆదాయాన్ని సరిగ్గా లెక్కించి, తగినట్లుగా ఖర్చు పెట్టడం తెలివైన మనీ మేనేజర్ చేసే పని. కేంద్ర బడ్జెట్ 2018–19 ప్రస్తుత ప్రభుత్వ పాలనాకాలంలో చివరి పూర్తిస్థాయి బడ్జెట్. కనుకనే, ఈ ప్రభుత్వం జాతీయ ఆదాయాలను వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, మౌళికావసరాలు, ఆరోగ్యం వంటి ప్రాధాన్యాలకు తగువిధంగా కేటాయింపులు చేసింది.

ఇప్పటికీ వ్యవసాయమే ప్రధాన వృత్తిగా గల దేశంలో సాధారణంగానే, రైతు సంక్షేమం ప్రథమ ప్రాధాన్యం కావాలి, అయింది కూడ! ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో సంస్కరణలకు ప్రాధాన్యమిచ్చింది. ఆపరేషన్ గ్రీన్స్ వంటి సృజనాత్మక కార్యక్రమాలను రూపొందించింది. ఖరీఫ్ దిగుబడిలో, కనీస మద్దతు ధర లేని ఉత్పత్తులకు రైతులకైన ఖర్చుకు ఒకటిన్నర రెట్లుగా ధరను ప్రకటించింది. 22వేల గ్రామీణ వాణిజ్య కూడలులను, పూర్తి స్థాయి గ్రామీణ మార్కెట్లుగా విస్తరించే ప్రణాళికను ప్రకటించింది. అదే సమయంలో గ్రామీణాభివృద్ధికి కూడ తగిన ప్రాధాన్యమిచ్చింది. గ్రామీణ మౌళికావసరాలను, ఉపాధి అవకాశాలను మరింత పెంచడానికి ప్రాధాన్యమిచ్చింది. గ్రామీణుల గృహావసరాలను తీర్చడానికి, 2022 నాటికి అందరికీ ఇళ్ళు లక్ష్యంలో భాగంగా, 2019 నాటికి కోటికి పైగా ఇళ్ళను గ్రామీణ ప్రాంతాలలో నిర్మించడానికీ, స్వచ్ఛభారత్ మిషన్ కింద రెండు కోట్ల "గౌరవ గృహాల" (మరుగుదొడ్ల)ను నిర్మించడానికీ లక్ష్యించింది. మహిళా స్వయం సహాయక బృందాలకు, సౌభాగ్య పథకాన్ని దిగువ మధ్యతరగతివారి అవసరాలను తీర్చే విధంగా ప్రోత్సహించాలని నిర్ణయించారు. గత సంవత్సరం చేసిన రూ. 1400ల కోట్ల కేటాయింపుకు రెట్టింపు ఆహార తయారీ పరిశ్రమలకు కేటాయించారు. పశు సంవర్ధక, మత్స్య శాఖలకు కేటాయింపులు పెంచి, గిరిజనులకు దన్నుగా జాతీయ వెదురు సంఘాన్ని ఏర్పాటుచేశారు.

ఈ బడ్జెట్‌లో ఆరోగ్య రంగానికి ఇతోధిక ప్రాధాన్యాన్నిచ్చారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య పథకంగా జాతీయ ఆరోగ్య పరిరక్షణా పథకంలో భాగంగా, "ఆయుష్మాన్ భారత్" కార్యక్రమాన్ని ప్రకటించారు. పేదరికపు రేఖకు దిగువనున్న 10 కోట్ల కుటుంబాలకు, అంటే 50 కోట్లమందికి ప్రయోజనం కలిగించే విధంగా కుటుంబానికి ఐదు లక్షల రూపాయలవరకు ఆరోగ్యబీమా సౌకర్యాన్ని ప్రకటించారు. ఒకటిన్నరకోట్ల ఆరోగ్యకేంద్రాల ఏర్పాటుకు రూ. 1200 కోట్లు కేటాయించారు.

విద్యాభివృద్ధికోసం, ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో, నవోదయ విద్యాలయాల తరహాలో "ఏకలవ్య విద్యసంస్థ"లను ప్రారంభిస్తారు. ఐఐటి, ఐఐఎస్‌లలో పరిశోధనలు చేయడానికి నూతన పారితోషిక పథకాన్ని ప్రకటించారు. వృద్ధులకు గౌరవనీయమైన జీవితాన్నివ్వడానికి, వారి పన్నువిధించదగ్గ ఆదాయాలపై వడ్డీ పరిమితిని రూ. 10 వేలనుండి, రూ. 50 వేలకు పెంచారు. వారి ఆరోగ్యబీమా పన్ను పరిమితిని రూ. 30 వేల నుండి, రూ. 50 వేలకు పెంచారు. ప్రధానమంత్రి వ్యయవందనయోజన కింద 08 శాతం ఆదాయాన్నిచ్చే పెట్టుబడి పరిమితిని 2020 మార్చి వరకు రూ. 15 లక్షలుగా పెంచారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను దేశ ఆర్థిక రంగానికి ఆయువుపట్టుగా గుర్తించి, వాటి రుణవితరణకోసం, పెట్టుబడి, వడ్డీ సద్దుబాట్లకోసం రూ. 3,794 కోట్లను కేటాయించారు. దీనివల్ల ఉపాధికల్పన మరింత ఊపందుకుని, స్వయం ఉపాధి పథకాలకు కూడ చేయూతనిచ్చినట్లవుతుంది. వాణిజ్య సులువు తరహాలో జీవనసులువును ప్రభుత్వం ప్రాతిపదికగా తీసుకున్నది. మొత్తంమీద ఈ బడ్జెట్, అన్ని రంగాల సమ్మిళిత వృద్ధికీ, ప్రజల జీవనప్రమాణాల మెరుగుకు కృషిచేస్తుందనడంలో ఎలాంటి సందేహంలేదు. ■

**ఆరోగ్య భారతం**

# కేంద్ర బడ్జెట్ 2018-19 - ఆర్థిక వ్యవస్థకు జవజీవాలు

- హస్ముఖ్ అధియా




**బడ్జెట్‌లో ప్రకటించిన ఆరోగ్య భారత్ ప్రాధమిక ఆరోగ్య రంగంలో పేదరిక రేఖకు దిగువనున్న ప్రతి కుటుంబానికీ, అంటే 10 కోట్ల కుటుంబాలకు, 50 కోట్ల మందికి ఐదు లక్షల రూపాయల ఆరోగ్య బీమా సౌకర్యాన్ని కల్పిస్తారు. దీనితో ప్రభుత్వం పేద ప్రజల కీలక ఆరోగ్య సమస్యలను, అంటే, క్యాన్సర్, కిడ్నీ, గుండె జబ్బుల నుండి రక్షణ కల్పించినట్లవు తుంది. ఉపాధి కల్పనలో కీలక పాత్ర వహిస్తున్న చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహానికి కేంద్ర బడ్జెట్ 2018-19 ఎన్నో చర్యలను ప్రకటించింది.**


కేంద్ర బడ్జెట్ 2018-19 ఎన్నోవిధాల విశిష్టమైనది. గత రెండు సంవత్సరాలలో కేంద్రంలోని ఎన్డిఏ ప్రభుత్వం రెండు ప్రధాన నిర్ణయాలు, పెద్దనోట్ల రద్దు, జి.ఎస్.టి.లను అమలు చేసిన తరువాత, మన ఆర్థిక వ్యవస్థ గమనం వేగవంతం అవుతున్న నేటి పరిస్థితులలో, ఈ బడ్జెట్ ఎన్నో ప్రయోజనాల నందిస్తుంది. మన ఆర్థిక ప్రగతి సూచికలు వృద్ధిబాట పడుతున్న నేటి రోజులలో, మరింత అనుకూల పరిస్థితులను కల్పించి, రానున్న సంవత్సరాలలో 08 శాతం వార్షిక వృద్ధికి ప్రోది చేస్తున్నది.

ఈ బడ్జెట్ మిగిలిన బడ్జెట్‌ల కన్నా అనేక విధాలుగా భిన్నమైనది. గ్రామీణ అర్థిక వ్యవస్థ, వ్యవసాయం ప్రాధాన్యతలుగా నిలిచాయి. దీనితో రైతుల ఆదాయం పెరగడమే కాక, వస్తు సేవలకు గిరాకీ కూడ ఏర్పడి, ప్రైవేటు పెట్టుబడులకు ప్రోత్సాహం కలుగుతుంది. కనుకనే, ఈ బడ్జెట్ లో అధిక మొత్తాన్ని, గ్రామీణ ప్రాధమీక సౌకర్యాల కల్పనకు, గ్రామీణ ఉపాధికి ఖర్చు చేస్తున్నారు. గ్రామీణ జీవనోపాధి పద్దుకింద కేటాయింపు పెరగడంతో, డ్వాక్రా గ్రూపుల వంటి మహిళా సంఘాలకు పరపతి సౌకర్యం పెరిగింది. ఆహార తయారీ పరిశ్రమలు, పశుగణాభివృద్ధి కార్యక్రమాలకు కూడా కేటాయింపును బాగా పెంచారు. దీనివల్ల గ్రామాలలో అదనపు ఉపాధి కార్యక్రమాలు పెరిగి, వ్యవసాయం లాభసాటి అవుతుంది. ఉల్లిగడ్డ, టమాటో, బంగళాదుంపల ధర, సరఫరాలలోని వ్యత్యాసాలను తొలగించి, అందరికీ అందుబాటులోకి తేవడానికి, “ఆపరేషన్ గ్రీన్స్” పథకాన్ని ప్రకటించారు. పాలవెల్లువ పథకం రీతిలోనే అమలయ్యే ఈ పథకంకింద, మూలధన నిధిగా రూ. 500 ల కోట్లను కేటాయించారు. దీనితో ఈ మూడు కూరల ఉత్పత్తి, సరఫరాల్లోని వ్యత్యాసాన్ని తొలగించి, ఒడిదుడుకులను నివారిస్తారు. అవసరమైనచోట్ల, రైతుల, ఉత్పత్తి సంస్థల సహాయంతో నిల్వ సౌకర్యాలను కూడ ఏర్పాటుచేస్తారు. ఇలాంటి సంస్థల వార్షిక టర్నోవరు రూ. 100 కోట్లు దాటితే, పన్ను మినహాయింపును కూడ ఇస్తారు. ఇది, వ్యవసాయరంగానికి ఎంతో ప్రయోజనకారి. ఈ బడ్జెట్ కేటాయింపులవల్ల, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో 321 కోట్ల అదనపు పనిదినాలు కల్పించబడి, 51 లక్షల గ్రామీణ గృహాలు, 1.88 లక్షల గౌరవ గృహాలు, 3.17 లక్షల కిలోమీటర్ల గ్రామీణ రహదారులతో పాటు, 1.75 కోట్ల గృహాలకు విద్యుత్ సౌకర్యము కలుగుతుందని అంచనా!

కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి, భారత ప్రభుత్వం, న్యూఢిల్లీ.
ఫోన్ : 011-23092653

బడ్జెట్ 2018-19

## బడ్జెట్ ముఖ్యాంశాలు : కీలక అంకెలు



| రూ.లు కోట్లలో | 2016-17 అసలు కేటాయింపులు | 2017-18 బడ్జెట్ అంచనాలు | 2017-18 సవరించిన అంచనాలు | 2018-19 బడ్జెట్ అంచనాలు |
|---|---|---|---|---|
| ఆదాయ వసూళ్ళు | 13,74,203 | 15,15,771 | 15,05,428 | 17,25,738 |
| మూలధన వసూళ్ళు | 6,00,991 | 6,30,964 | 7,12,322 | 7,16,475 |
| మొత్తం వసూళ్ళు | 19,75,194 | 21,46,735 | 22,17,750 | 24,42,213 |
| మొత్తం వ్యయం | 19,75,194 | 21,46,735 | 22,17,750 | 24,42,213 |
| ఆదాయ లోటు | 3,16,381 | 3,21,163 | 4,38,877 | 4,16,034 |
| ఆదాయ లోటు వర్తింపు | 1,50,648 | 1,25,813 | 2,49,632 | 2,20,689 |
| ఆర్థిక లోటు | 5,35,618 | 5,46,531 | 5,94,849 | 6,24,276 |
| ప్రాథమిక లోటు | 54,904 | 23,453 | 64,006 | 48,481 |

ఈ బడ్జెట్‌లో రెండవ ప్రధానాంశమేమంటే, ఆరోగ్యం, విద్య, ఇతర సామాజిక భద్రత రంగాలకు అధిక ప్రాధాన్యమివ్వడం. ఉపాధ్యాయులకు మరింత మెరుగైన శిక్షణ, డిజిటల్ సాంకేతికతల వినియోగంతో, నాణ్యమైన విద్యను అందించడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఉన్నత విద్యారంగంలో అఖిలభారత వైద్యవిజ్ఞాన సంస్థవంటి అత్యున్నత విద్యా సంస్థలనేర్పాటు చేయడానికి వచ్చే నాలుగు సంవత్సరాలలో లక్ష కోట్ల రూపాయలను ఖర్చు చేస్తారు.

ఇక ఆరోగ్య రంగానికి వస్తే, బడ్జెట్‌లో ప్రకటించిన ఆరోగ్య భారత్ ప్రాథమిక ఆరోగ్య రంగంలో పేదరిక రేఖకు దిగువనున్న ప్రతి కుటుంబానికీ, అంటే 10 కోట్ల కుటుంబాలకు, 50 కోట్ల మందికి ఐదు లక్షల రూపాయల ఆరోగ్య బీమా సౌకర్యాన్ని కల్పిస్తారు. దీనితో ప్రభుత్వం పేద ప్రజల కీలక ఆరోగ్య సమస్యలను, అంటే, క్యాన్సర్, కిడ్నీ, గుండె జబ్బుల నుండి రక్షణ కల్పించినట్లవు తుంది. ఉపాధి కల్పనలో కీలక పాత్ర వహిస్తున్న చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహానికి కేంద్ర బడ్జెట్ 2018-19 ఎన్నో చర్యలను ప్రకటిం చింది. నూతనంగా కల్పించే ఉద్యోగాలలో యజమాని చెల్లించాల్సిన 12 శాతం ప్రావిడెంట్ ఫండ్ వాటాను ప్రభుత్వమే చెల్లిస్తుంది. ఉద్యోగులు ఆదాయపు పన్నుగా చెల్లించే 30 శాతం వేతనాలకు ఇది అదనం. జౌళి, తోలు పరిశ్రమలకు మరిన్ని ప్రయోజనాలను కల్పించారు. ప్రాథమిక సౌకర్యాల విషయంలో ప్రస్తుతం ఉన్న సౌకర్యాలను మెరుగుపరచడానికి ఆర్థిక మద్దతుతో పాటు, నూతన రోడ్లు, రైలు, పట్టణ సౌకర్యాల కల్పనకు అదనపు నిధులను కేటాయించారు. దీనికోసం గత సంవత్సరం కేటాయించిన రూ. 4.94 లక్షల కోట్ల కన్నాఎక్కువగా, ఈ సంవత్సరం రూ. 5.97 లక్షల కోట్లు కేటాయించారు.

జిఎస్‌టి అమలు తరువాత పరోక్ష పన్నుల వసూళ్లలో వచ్చిన ఒడిదుడుకులను తట్టుకోడానికి కేంద్రం ఒక వ్యూహాన్ని రచించింది. 2017-18 సంవత్సరపు ఆర్థిక లోటు 3.2 శాతం నుండి, 3.5 శాతానికి పెరిగింది. రానున్న సంవత్సరానికి ఇది 3.3 శాతంగా ఉండగలదు. ఆ తరువాత రెండు సంవత్సరాలలో, వీలైతే ఒక సంవత్సరంలోనే ఈ ఆర్థిక లోటును 03 శాతానికి చేర్చడం లక్ష్యంగా నిర్ణయించారు. 2018-19 సంవత్సరంలో పెద్ద నోట్ల రద్దు, జిఎస్‌టి ల వల్ల వచ్చే సంవత్సరానికి పరిస్థితి మరింత మెరుగవుతుందని అంచనా! అదే జరిగితే, ప్రభుత్వ కార్యక్రమాలకు మరింత సొమ్ము అందుబాటులోకి వస్తుంది.

మొత్తం మీద, ఇదంతా బడ్జెట్ వృద్ధిగానే చెప్పవచ్చు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మరిన్ని జవాజీవాలనివ్వడానికీ, మరిన్ని ఉపాధి అవకాశాలను కల్పించడానికీ ఈ బడ్జెట్ ప్రధానంగా సంకల్పించింది. ■

### ఆదాయపు పన్ను శాఖ వారి హెచ్చరిక:

ఆదాయంపు పన్ను రిటర్న్లను దాఖలుచేయడానికి ఆఖరుతేదీ మార్చి 31, 2018. ఆదాయపు పన్ను చట్టం, సెక్షను 139(4) ప్రకారం, 2015-16, 2016-17 ఆర్థిక సంవత్సరాలకు పన్ను రిటర్న్లను దాఖలు చేయనివారికి ఇది తుది అవకాశం. ఈ తేదీ లోపు రిటర్న్లను దాఖలుచేయని వారిపై ఆదాయపు పన్ను శాఖ చట్టపరమైన చర్యలను తీసుకుంటుంది.

ఆర్థిక చట్టం, 2016 కు ముందు సెక్షను 139(4) ప్రకారం, సబ్ సెక్షన్ (1) ప్రకారం నిర్ణీత గడువులోపు రిటర్న్లను దాఖలు చేయనివారు ఆ ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు, లేదా సెక్షన్ 142 కింద నోటీసు జారీ అయితే, అందులో ఇచ్చిన గడువు లోపల ఆయా రిటర్న్లను దాఖలు చేయవలసి ఉంటుంది. అంటే, సంబంధిత ఆర్థిక సంవత్సరపు మరుసటి సంవత్సరం చివరిలోపు అన్న మాట!

# 2018-19 కేంద్ర బడ్జెట్ విశ్లేషణ

- ప్రొఫెసర్ జె.డి. అగర్వాల్




**భారతదేశ ఆర్థిక వ్యవస్థ ఇప్పటికీ ప్రధానంగా వ్యవసాయ ఆధారితమైందే. దేశంలో 49 శాతం ప్రజలు ప్రత్యక్షంగా వ్యసాయ రంగంపైనే ఆధారపడి ఉన్నారు. భారత్ గ్రామీణ ప్రాంతాల్లోనే నివసిస్తోంది. దేశంలో వ్యవసాయం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి కేంద్ర ఆర్థిక మంత్రి సరైన దిశలోనే దృష్టి పెట్టారు. 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలనే ప్రధాని కలను సాకారం చేసే దిశగా ఆర్థిక మంత్రి వ్యవసాయదారులు అత్యధిక ఫలసాయాన్ని తక్కువ పెట్టుబడితో సాధించడానికి అవసరమైన సహాయాన్ని అందించటంపై దృష్టి పెట్టారు.**

దేశంలో నేడు నెలకొన్న ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఈ ఏడాది కేంద్ర బడ్జెట్‌ను విశ్లేషించాల్సి ఉంటుంది. గత నాలుగేళ్లుగా కేంద్ర ప్రభుత్వం ప్రధానమైన నిర్మాణాత్మక సంస్కరణలను తీసుకొని వచ్చిన ఫలితంగా 2017-18 ఆర్థిక సంవత్సరంలో జీడీపీ 6.7 శాతానికి చేరింది. 2018-19 ఆర్థిక సంవత్సరంలో జీడీపీ 7.5 శాతానికి ఎగబాకుతుందని భావిస్తున్నారు. నవంబర్, 2016లో పెద్ద నోట్ల రద్దు, జూలై, 01, 2017న విప్లవాత్మకమైన గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్‌ను అమల్లోకి తీసుకొని రావడం, భారతీయ దివాళా విధానం, ఆధార్ కార్డు అమలు, విదేశీ ప్రత్యక్ష నిధుల సరళీకరణ, నష్టాల ఊబిలో కొట్టు మిట్టాడుతున్న ప్రభుత్వ రంగ బ్యాంకులను ఆదుకోవడానికి ప్రకటించిన రూ. 88,000 కోట్ల ఉద్దీపన ప్యాకేజీ వంటి చర్యల ఫలితంగా, ప్రత్యేకించి ఆర్థిక సంవత్సరం ద్వితీయార్థంలో ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడుతుందని అంచనా వేశారు. 7.2 శాతంతో ఆర్థిక వ్యవస్థ శరవేగంగా పరుగులు పెట్టడం, స్థిరంగా ద్రవ్యోల్బణం (గత ఆరేళ్లలో ఇదే అత్యల్పం), ద్రవ్య స్థిరీకరణ, స్థూల ఆర్థిక స్థిరత్వం, 409.4 బిలియన్ డాలర్ల బలమైన విదేశీ మారక ద్రవ్య నిల్వల కారణంగా వృద్ధి రేటు 14.1 శాతంగా నమోదవుతున్న నేపథ్యంలో ఏకంగా ఒక లక్ష కోట్ల రూపాయల విలువైన డిజిన్వెస్ట్‌మెంట్ మరింత ఆశాజనక పరిస్థితులను సృష్టించింది. ప్రత్యక్ష నగదు బదిలీ కోసం ఆధార్ ఆధారంగా చేసిన రాయితీల చెల్లింపుల్లో రూ. 65,000 కోట్ల మిగులు కనిపించింది. వీటిలో కొన్ని సూచికల ప్రకారం భారతీయ ఆర్థిక వ్యవస్థ పటుత్వం ప్రస్ఫుటమవుతోంది. నిజానికి ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో భారతీయ ఆర్థిక వ్యవస్థ మెరుగైన పనితీరును ప్రదర్శిస్తోంది. పెద్దనోట్ల రద్దు, జీఎస్‌టి వంటి నిర్మాణాత్మక సంస్కరణల ఫలితంగా తాత్కాలికంగా అవరోధాలు ఏర్పడినా, దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటుపైనా, ఇతర స్థూల ఆర్థిక సూచీలపైనా తీవ్ర ప్రభావం పడలేదనే చెప్పాలి. విస్తృత స్థాయిలో సమతుల్యత సాధ్యమైంది.

ఏది ఏమైనా, 2016-17 ఆర్థిక సంవత్సరంలో మాత్రం ఆహార ధాన్యాల ఉత్పత్తి 275.7 మిలియన్ టన్నులు, 300 మిలియన్ టన్నుల పండ్లు కూరగాయల ఉత్పత్తి జరిగినా, 2017-18లో వ్యవసాయ రంగం 2.1 శాతంతో తక్కువ వృద్ధి రేటు సాధించి దేశ ఆర్థిక వ్యవస్థకు ఒక సవాల్‌గా నిలిచింది. వ్యవసాయదారుల ఆదాయాల వృద్ధి, వ్యవసాయ ఉత్పాదకత పెంపుదల, గ్రామీణ ప్రాంతాల్లో విద్యా, వైద్య వ్యవస్థల వ్యాప్తి, ఉపాధి కల్పన,

ఆర్థికశాఖ అధ్యాపకులు, ఛైర్మన్, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫైనాన్స్, గ్రేటర్ నోయిడా
E-mail : jda@iif.edu

పెట్టుబడులకు, ఎగుమతులకు ఊతమివ్వడం, పేదరిక నిర్మూలన, మహిళా సాధికారత, విద్యుత్, తాగునీటి సౌకర్యాలను మరింత మెరుగు పరచడం వంటి ప్రధానమంత్రి ప్రధాన ఆకాంక్షలను పరిపూర్తి చేయాల్సి ఉంది. భారీగా పేరుకుపోయిన నిరర్థక ఆస్తులు, ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న బ్యాంకుల విత్తస్థాయి పెంచడానికి పెట్టుబడులు సమకూర్చడం మరో సవాలుగా ఉంది. గత నాలుగేళ్లుగా సాధించిన విజయాలు, నిర్మాణాత్మక సంస్కరణలు, దేశ ఆర్థిక వ్యవస్థ ముందున్న సవాళ్ల నేపథ్యంలో ప్రస్తుత బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది.

## ఆర్థిక వృద్ధి మరియు ద్రవ్య స్థిరీకరణ:

భారతదేశ ఆర్థిక వ్యవస్థ పరిమాణం 2.5 ట్రిలియన్లుగా ఈ ఏడాది బడ్జెట్ మన ముందుంచింది. 7.2 శాతం నుంచి 7.4 శాతం మధ్య ఉన్న వృద్ధి రేటును 2018-19 ఆర్థిక సంవత్సరంలో 8 శాతానికి తీసుకెళ్లాలని కేంద్ర విత్త మంత్రి సరిగానే లక్ష్య నిర్దేశం చేశారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకి ఇతోధికంగా జవసత్వాలు సమకూరుస్తూనే దేశ ఆర్థిక వ్యవస్థ శరవేగంగా వృద్ధి చెందనుంది. మేక్ ఇన్ ఇండియా మిషన్‌ను సాకారం చేసే విధంగా వ్యవసాయం, పారిశ్రామిక రంగాలు ఆశించిన వృద్ధి రేటు నమోదు చేయడానికి తగిన విధంగానే విత్త మంత్రి బడ్జెట్‌లో కేటాయింపులు చేశారు. ద్రవ్యలోటును జీడీపీలో 3.2 శాతం వద్ద కట్టడి చేయడానికి విత్తమంత్రి విశేష ప్రాధాన్యత ఇచ్చారనే చెప్పాలి. 2010లో 6.4 శాతం ఉన్న ద్రవ్యలోటుని అంతర్జాతీయ అంగీకార స్థాయిలో దిగువకు తీసుకొని రావడం జరుగుతోంది. ద్రవ్యలోటును కట్టడి చేయడంలో నిరంతరంగా చేస్తున్న కృషి ఫలితంగా గత ఏడాది దేశ 'సావరిన్ రేటింగ్' మెరుగుపడింది. 'సావరిన్ రేటింగ్', 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్', చిల్లర వర్తకంలో వంద శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల అనుమతి, ఇతర నిర్మాణాత్మక సంస్కరణలు లక్షిత వృద్ధి రేటును సాధించడానికి సహకరించ నున్నాయి.

గ్రామీణ ప్రాంతాల్లో జీవనోపాధి కల్పన, సాంఘిక సంక్షేమ పథకాలు అమలు కోసం గణనీయంగా చేసిన రూ.14.34 లక్షల కోట్ల కేటాయింపు అన్నది గరీబీ హటావో లక్ష్యాన్ని సాధించడానికి సరైన దిశలో వేసిన అత్యంత పురోగామి అడుగుగా భావించాలి. నిర్మాణాత్మక మార్పులు, మంచి వృద్ధి ఫలితంగా వచ్చిన ప్రయోజనాలను నేరుగా రైతులు, పేదలు, సమాజంలోని ఇతర బలహీన వర్గాలకు చేర్చడంతో పాటు దేశంలోని వెనుక బడిన ప్రాంతాల అభివృద్ధికి జరుగుతున్న కృషి అభినందనీయం. ఈ ఏడాది బడ్జెట్ ఈ ప్రయోజనాలనే పరిపుష్టం చేయనుంది.

## వ్యవసాయం మరియు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ:

భారతదేశ ఆర్థిక వ్యవస్థ ఇప్పటికీ ప్రధానంగా వ్యవసాయ ఆధారితమైందే. దేశంలో 49 శాతం ప్రజలు ప్రత్యక్షంగా వ్యసాయ రంగంపైనే ఆధారపడి ఉన్నారు. భారత్ గ్రామీణ ప్రాంతాల్లోనే నివసిస్తోంది. గతంలోని ప్రభుత్వాలు వ్యవసాయంపైనా, గ్రామీణాభివృద్ధి పైన దృష్టి పెట్టినా కోట్లాదిగా పేదలు వ్యవసాయంపైనే ఆధారపడి గ్రామీణ భారతంలో పేదరికంతో, సౌకర్యాలేమితో సతమతమవుతూ వచ్చారు. గ్రామీణ, సాంఘిక మౌలిక సౌకర్యాల వృద్ధిని సరైన విద్య, వైద్య సదుపాయాలతో బలోపేతం చేయాల్సి ఉంది. దేశంలో వ్యవసాయం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి కేంద్ర ఆర్థిక మంత్రి సరైన దిశలోనే దృష్టి పెట్టారు. 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలనే ప్రధాని కలను సాకారం చేసే దిశగా ఆర్థిక మంత్రి వ్యవసాయదారులు అత్యధిక ఫలసాయం తక్కువ పెట్టుబడితో సాధించడమే కాకుండా దాన్నుంచి అధికాదాయం సాధించడానికి అవసరమైన సహాయాన్ని అందించడంపై దృష్టి పెట్టారు. దీని కోసం రైతులు వారి పండించిన పంటకి సరైన ధర రావాల్సి ఉంటుంది. ఇదే కాకుండా వ్యవసాయ మార్కెట్ల అనుసంధానతను కూడా బలోపేతం చేయాలి.

వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని కేంద్ర ఆర్థిక మంత్రి ఈ ఖరీఫ్‌కి ఉత్పాదక వ్యయంపై 1.5 రెట్ల కనీస మద్దతు ధరను 23 వ్యవసాయ ఉత్పత్తులపై ప్రకటించారు. వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించడానికి ఆపరేషన్ గ్రీన్ కోసం రూ.500 కోట్లు, వ్యవసాయ మార్కెట్లు, మౌలిక నిధి కోసం కేంద్ర మంత్రి రూ.2000 కోట్లు కేటాయించారు.

దేశంలో అత్యధికులు సన్నకారు, మధ్యతరహా రైతులే ఉన్నందున వారి వ్యవసాయోత్పాదకతను పెంపొందించడానికి, వ్యసాయ కార్యకలాపాలు సాగించడానికి వ్యవసాయ రుణాలు ఎంతగానో దోహద పడతాయి. వ్యవసాయ రుణ నిధిని రూ.8.5 లక్షల కోట్ల నుంచి రూ.11 లక్షల కోట్లకు పెంచడం కారణంగా ప్రత్యేకించి సన్నకారు, చిన్న రైతులకు ఎంతో వెన్నుదన్నుగా ఉండబో తోంది. అయితే రైతుల కోసం ఉద్దేశించిన లక్షిత రుణాలను వారికి చేరేలాగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఈ పేర్కొన్న ప్రతిపాదనలకు అదనంగా వ్యవసాయానికి అనుబంధంగా ఉన్న చేపల వేట, పశుపోషణకి కూడా కేంద్ర ఆర్థిక మంత్రి రైతు రుణ సదుపాయాన్ని అందించనున్నట్లు ప్రకటించారు. మత్స్యకార వృత్తికి, అక్వా కల్చర్ వృద్ధి నిధికి రూ.1000 కోట్లు, పశు పోషణకి మరో రూ.1000 కోట్లు కేటాయించడం ఎంతో ఆలోచనాయుక్తంగా ఉందని చెప్పాలి. ఈ రకమైన నిధుల కేటాయింపు అన్నది ఆయా రంగాల్లో పని చేస్తున్న వారికి ఎంతో సాయంగా ఉంటూ, వారి ఆదాయ వృద్ధికి కారణమవుతుంది.

ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఉన్న 22,000 గ్రామీణ వాణిజ్య కూడళ్లను గ్రామీణ వ్యవసాయ మార్కెట్లుగా (GrAMs) పదోన్నతి కల్పిస్తూ అభివృద్ధి చేయడం ద్వారా 86 శాతం సన్నకారు, చిన్న రైతుల ప్రయోజనాలు నెరవేరనున్నట్లు ఆర్థిక మంత్రి ప్రకటించారు. వీటికి తోడు 42 మెగా ఫుడ్ పార్కులను రూ.1290 కోట్ల వ్యయంతో నిర్మించాలని తీసుకున్న నిర్ణయం

కూడా వ్యవసాయ ఉత్పాదత వృద్ధికి దోహపడనుంది. కోతల తరువాత విధించే పన్ను ప్రోత్సాహకాలు, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు వంద శాతం పన్ను మినహాయింపు కూడా వ్యవసాయ ఉత్పత్తుల వృద్ధికి సహాయ పడడమే కాకుండా లక్షిత వంద బిలియన్ డాలర్ల వ్యవసాయ ఎగుమతుల లక్ష్యానికి చేరువ అవడంతో పాటు కాలక్రమంలో రైతుల ఆదాయం కూడా పెరగడానికి దోహదపడు తుంది. రైతులు మరింత మెరుగ్గా సాగు చేసుకోవడానికి సోలార్ వాటర్ పంపులు ఏర్పాటు చేసుకోవడానికి వీలుగా బడ్జెట్ కేటాయింపులు చేయడం అభినందనీయం. మత్స్య పరిశ్రమకి, పశుపోషణకి కూడా కిసాన్ క్రెడిట్ కార్లు అందివ్వనుండడంతో వారి ఆదాయం కూడా వృద్ధి చెందనుంది.

## గ్రామీణ ఆర్థికం:

వివిధ పథకాలకు నిధుల కేటాయింపులు పెంచడం ద్వారా గ్రామీణ పేదరిక నిర్మూలనకు కేంద్ర ఆర్థిక మంత్రి తీవ్రస్థాయిలోనే ప్రయత్నాలు చేశారు. ఇది మానవీయ కోణమున్న బడ్జెట్‌గా చెప్పాలి. **సౌభాగ్య యోజన కింద నాలుగు కోట్ల పేద కుటుంబాలకు ఉచిత విద్యుత్ ఇవ్వడానికి రూ.1600 కోట్లు, నిరుపేద మహిళల కోసం ఉజ్వల పథకం కింద 8 కోట్ల ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇస్తున్నట్లు ప్రకటించడం ద్వారా కేంద్ర ఆర్థిక మంత్రి పేద, దిగు మధ్యతరగతి ప్రజల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను మరోసారి వెల్లడించారు.** దీని ఫలితంగా చమురు వినియోగం తగ్గిపోతుంది, అడవులు నరికివేత తగ్గుముఖం పడుతుంది. మహిళల కష్టాల తప్పి పోనున్నాయి. 2022 నాటికి అందరికీ ఇళ్లు లక్ష్యాన్ని చేరుకోవడానికి వీలుగా 2019 నాటికి గ్రామీణ ప్రాంతాల్లో ఒక కోటికి పైగా ఇళ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీనికి తోడు స్వచ్ఛ భారత్ కింద ఇప్పటికే ఉన్న 6 కోట్ల మరుగు దొడ్లకు అదనంగా మరో 2 కోట్ల మరుగుదొడ్ల నిర్మాణానికి జరిపిన కేటాయింపులు కూడా స్వాగతించదగ్గ చర్యనే. అదే విధంగా జాతీయ జీవనోపాధి కింద రూ.5750 కోట్లు, సామాజిక భద్రతా పథకాల కోసం 2018-19 ఆర్థిక సంవత్సరంలో వ్యయం చేయనున్న రూ.9975 కోట్లు అభినందించదగ్గవే. ఈ పథకాల ద్వారా భారతీయ మహిళల హుందాతనం మరింతగా పెరగడం ఖాయంగా చెప్పాలి.

ఏది ఏమైనా, ఈ గొప్ప లక్షిత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవడం అభినందించదగ్గదే అయినా, సరైన అమలు యంత్రాంగంపైనే సందేహ మేఘాలు కమ్ముకుంటున్నాయి. క్షేత్రస్థాయిలో నెలకొన్న అవినీతి కూడా లక్షిత ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించడంలో అవరోధంగా ఉంటుంది.

## విద్య, ఆరోగ్యం, సామాజిక భద్రత:

ఒక సుస్థిరమైన సంఘాన్ని నిర్మించా లంటే విద్య, ఆరోగ్యం కీలక భూమిక పోషిస్తాయి. విద్య మనల్ని మానవ వనరుగా మారుస్తూ అది జాతీయ సంపద వృద్ధికి దోహపడుతూ నాణ్యమైన జీవనం సాగించడానికి అవసరమైన ఆదాయ మార్గం ఉండగా, మంచి ఆరోగ్యం అలాంటి మానవ వనరుల సుస్థిరతకు దోహదపడుతుంది. విద్య, వైద్యం, ఉపాధిపై ఆర్థిక మంత్రి ప్రాధాన్యత ఇవ్వడం ఎంతో సంతోషించదగ్గది. **జీడీపీ ప్రకారం ఆరోగ్యానికి జరిపిన కేటాయింపులు, ఇతర బ్రిక్స్ దేశాలతో పోల్చి చూస్తే తక్కువే అని చెప్పాలి. ఉదాహరణకి చైనాలో ఆరోగ్యంపై వారి జీడీపీలో 3.2 శాతం వ్యయం చేస్తుంటే, మన వద్ద అది కేవలం 1.4 శాతంగా ఉంది.**


విద్యా రంగంలో మౌలిక సౌకర్యాల కల్పన కోసం కేంద్ర ఆర్థిక మంత్రి లక్ష కోట్లు కేటాయిస్తూ ప్రతి మూడు పార్లమెంటరీ నియోజక వర్గాలకు రెండు ప్రణాళిక, ఆర్కిటెక్చర్ స్కూల్స్, ఒక వైద్య కళాశాలతో పాటు మరో 24 కొత్త మెడికల్ కాలేజీలు, మరికొన్ని హాస్పిటల్స్‌ను మెడికల్ కాలేజీలుగా పదోన్నతి కల్పించడంతో వైద్య విద్య వృద్ధితో పాటు దేశవ్యాప్తంగా మెరుగైన వైద్య సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. అదే విధంగా, 2020 నాటికి యాభై లక్షల మంది యువతకు స్కాలర్‌షిప్పులు అందివ్వనుండడంతో వారు వైద్య విద్య లేదా ఐవీఓ లీగ్ సంస్థల్లో ఉన్నత విద్య అభ్యసించడానికి సహాయకారి కానుంది. దేశ వ్యాప్తంగా 1.5 లక్షల ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయడానికి అయుష్మాన్ భారత్ కార్యక్రమం కింద కేంద్ర బడ్జెట్‌లో రూ.1200 కోట్లు కేటాయించడం అభినందనీయం. అదే విధంగా, టీబీ నివారణ, పౌష్టికాహారానికి చేసిన భారీ కేటాయింపులు కూడా స్వాగతించదగ్గదే. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశానికి ఆర్థిక మంత్రిగా అదే స్థాయిలో దేశంలోని పది కోట్ల నిరుపేదల కుటుంబాల్లోని 50 కోట్ల మందికి లబ్ది చేకూరేలా ప్రతి కుటుంబానికి ఏటా రూ.5 లక్షల రూపాయల ఆరోగ్య బీమాను కల్పించడమన్నది అసమానమైన చర్యగా భావించాలి. దీని కారణంగా బీమా వ్యాపారం కూడా వృద్ధి చెందుతుంది. ఆ రంగంలో ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయి. దేశంలో 1.5 లక్షల ఆరోగ్య కేంద్రాలను వైద్య సహాయం కోసం, వైద్య కళాశాలల కోసం, ప్రభుత్వ నిధులతో అందించే ఆరోగ్య కార్యక్రమాల కోసం ఏర్పాటు చేయడం ద్వారా మరింత మందికి ఉపాధి కల్పనతో పాటు జాతి ఆరోగ్యమే మెరుగుపడ నుంది. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు అనారోగ్యానికి గురైనప్పుడు నగరాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా, వారి పొరుగునే నాణ్యమైన వైద్యాన్ని అందుకుంటారు.

ప్రధానమంత్రి జన్ ధన్ యోజన కింద తెరిచిన 16 కోట్ల బ్యాంకు అకౌంట్లను మైక్రో ఇన్సురెన్స్, పెన్షన్ స్కీమ్‌ల కోసం చేర్చడం ఎంతో ఆలోచనాయుక్తంగా ఉన్నది. సాంఘిక సమ్మిళిత పథకాల కింద ఎస్సీ సంక్షేమానికి రూ.52719 కోట్లు, ఎస్టీ సంక్షేమానికి రూ.39139 కోట్లు జరిపిన కేటాయింపులు ఆయా వర్గాల అభ్యున్నతికి ఎంతగానో దోహదపడనున్నాయి. యాభై శాతం కన్నా

ఎక్కువ షెడ్యూల్డు జాతుల జనాభా ఉన్న ప్రతి గ్రామంలో నవోదయ విద్యాలయాల స్థాయిలో ఏకలవ్య పాఠశాలల ఏర్పాటుకు బడ్జెట్ పచ్చజెండా ఊపింది. తొలి మూడేళ్ల పాటు అన్ని రంగాల్లో కొత్తగా చేరిన ఉద్యోగులకు సాధికారత కల్పించడానికి వీలుగా వారి జీతంలోని 12 శాతం వరకు ఈపీఎఫ్‌లో జమచేయనుంది. ఇక మహిళా ఉద్యోగల విషయంలో మాత్రం దీన్ని తొలి మూడేళ్ల వరకు 8 శాతానికి కుదించడం జరిగింది.

**మౌలిక సౌకర్యాలు, పారిశ్రామిక రంగం:**

దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి మౌలిక సౌకార్యల రంగం ఒక గొప్ప చోదకశక్తిగా పనిచేస్తుందని గుర్తించిన కేంద్ర ఆర్థిక మంత్రి ఆ రంగంలో పెట్టుబడులకు సమాన ప్రాధాన్యత ఇచ్చారు. ఈ రంగానికి 2018-19 బడ్జెట్‌లో రూ.5.97 లక్షల కోట్లు కేటాయించారు. దేశ వ్యాప్తంగా రహదారుల అనుసంధానం, విమానాశ్రయాలు, రైల్వేలు, ఓడరేవులు, అంతర్గత జల మార్గాల అభివృద్ధికి ఈ నిధులు కేటాయించనున్నారు. పర్యాటకాన్ని మరింతగా ప్రోత్సహించడానికి వీలుగా పది ప్రముఖ పర్యాటక ప్రాంతాలను 'ఐకోనిక్ టూరిజం డెస్టినేషన్స్'గా ప్రకటిస్తూ ఆయా ప్రాంతాల్లో మౌలిక సౌదుపాయాల వృద్ధి, నిపుణత పెంపొందించుకోవడం,సాంకేతికతను వృద్ధి చేయడం, ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించడం, బ్రాండింగ్‌తో పాటు మార్కెటింగ్ వంటి చర్యలతో పర్యాటక రంగం వృద్ధి చెందుతూ ఉపాధి కల్పనకు సాధ్యమవుతుందని చెప్పాలి.




రైల్వేలు, ఏవియేషన్, ఆర్థిక రంగాన్ని డిజిటలైజేషన్ చేయడానికి భారీగా కేటాయింపులు జరిపారు. మానవ రహిత రైల్వే క్రాసింగ్‌లను ఎత్తివేయడానికి వీలుగా ఎస్కలేటర్ల నిర్మాణానికి, వైఫై, సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకి తొలి విడతలో రూ.1.48 కోట్లు కేటాయించారు. ముంబై రైల్ నెట్ వర్క్‌కి రూ.11000 కోట్లు, బెంగళూరు మెట్రోకి రూ.17000 కోట్లు కేటాయింపులు జరపడం ద్వారా ఈ మెట్రో నగరాల అవసరాలపై దృష్టి పెట్టారు. గ్రామాల్లో మరింతగా బ్రాండ్ బాండ్ విడ్త్ పెంచడానికి కేంద్ర ప్రభుత్వం 5 లక్షల వైఫై హాట్ స్పాట్స్‌ను ఏర్పాటు చేయాలని, తద్వారా అయిదు కోట్లమంది గ్రామీణ పౌరులకు అంతర్జాల అనుసంధానత కల్పించాలని ప్రతిపాదించగా, 2018-19 బడ్జెట్‌లో రూ.10 వేల కోట్లను టెలికాం మౌలిక సౌకర్యాల వృద్ధికి చేసిన కేటాయింపు భారత ప్రభుత్వ డిజిటల్ ఇండియా కార్యక్రమాన్ని బలోపేతం చేయనుంది.

చిన్న, మధ్య తరహా పరిశ్రమలు దేశంలోని పారిశ్రామిక రంగంలో 99 శాతం వాటా కలిగి ఉన్నాయని గుర్తించిన కేంద్ర ఆర్థిక మంత్రి వాటికి రుణ మద్దతు, పెట్టుబడి, వడ్డీ రాయితీలు, సరికొత్త ఆవిష్కరణల కోసం రూ.3794 కోట్లు కేటాయింపులు జరిపారు. ఎమ్ఎస్ఎమ్ఈల ప్లాంట్లు, మెషినరీ, పరికారాల ఏర్పాటుకి ఏటా పెట్టే పెట్టుబడిని రూ.50 కోట్ల నుంచి రూ.250 కోట్లకు పెంచడంతో పాటు వాటిపై పన్ను విధింపును 25 శాతానికి తగ్గించడం ద్వారా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను ప్రోత్సహించడమే కాకుండా, జీఎస్టీ చుట్టూ తిరిగే సరికొత్త పన్ను వ్యవస్థ నుంచి వాటికి మినహాయింపు ఇవ్వడం జరిగింది. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ముద్రా రుణాల కింద రూ.3 లక్షల కోట్లనను ఆర్థిక మంత్రి ప్రకటించారు. 2018-19 ఆర్థిక సంవత్సరంలో టెక్స్‌టైల్ రంగానికి జరిపిన రూ.7148 కోట్లు ఆ రంగం వృద్ధికి, ఉపాధి కల్పనకి దోహద పడనుంది.

**ఉపాధి రంగం:**

దేశంలో చదువుకున్న యువతలో భారీయెత్తున నెలకొన్న నిరుద్యోగ సమస్య వారిలో తీవ్రమైన అసంతృప్తికి కారణమవుతోంది. దీనిపై తక్షణమే స్పందించాల్సిన అవసరముంది. ఈ ఏడాది బడ్జెట్‌లో 70 లక్షల ఉద్యోగాల సృష్టికి ప్రత్యేక దృష్టి పెట్టారు. మౌలిక సౌకర్యాల రంగం, రహదారులు, రైల్వేలు, ఎయిర్‌పోర్టులు, హెలిపాడ్లు, గ్రామీణ సౌకర్యాల కల్పన, గ్రామీణ రహదారులను నగర దారులతో అనుసంధానం వంటి రంగాలకు భారీగా కేటాయింపులు జరపడం ద్వారా భారీగా ఉపాధి కల్పన జరగడంతో పాటు ప్రజల జీవనం మరింత నాణ్యతాభరితం కానుంది. ఉపాధి కల్పన కోసం బడ్జెట్‌లో తీసుకున్న చర్యలను అభినందిస్తూనే, ప్రభుత్వం ఒక జాతీయ కార్మిక ఎక్చేంజీ ఏర్పాటును కూడా పరిశీలించాలి. ఈ ఎక్చేంజీ ఏర్పాటును ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫైనాన్స్ ప్రతిపాదించింది. వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, మౌలిక సౌకార్యల కల్పన వంటి రంగాల్లో జరిపిన భారీ కేటాయింపులను ఒకవైపు అభినందిస్తూనే, మరోవైపు ద్రవ్య లోటును 3.3 శాతానికి పరిమితం చేసే విధంగా, జీడీపీ వృద్ధి

రేటు 7.2 శాతం నుంచి 7.4 శాతానికి పెంపొందించడానికి ఎలాంటి అదనపు పన్ను భారం పడకుండా కేంద్ర ఆర్థిక మంత్రి చూడాల్సి ఉంటుంది.

**పన్ను ప్రతిపాదనలు:**

స్థిరత్వం పాదుకొల్పడానికి పన్ను విధానంలో అతి తక్కువ మార్పులు చేయడమే ఎప్పటికీ అభిలషీయణం. దీనికి అనుగుణంగా, వ్యక్తిగత, కార్పొరేట్ పన్నుల్లో కేంద్ర ఆర్థిక మంత్రి ఎలాంటి మార్పులూ చేయలేదు. వేతన జీవులకు ఊరట కలిగించే విధంగా ప్రయాణ భత్యాలను వెనక్కి తీసుకోవాడానికి వీలుగా రూ.40,000ల స్టాండర్డ్ డిడక్షన్‌ను ప్రవేశపెట్టారు. అదే సమయంలో సీనియర్ సిటిజన్ల విషయంలోనూ వారి పోస్టాఫీసు, బ్యాంకు డిపాజిట్లపై వచ్చే పన్ను విధించే వడ్డీ ఆదాయ పరిమితిని రూ.10,000 నుండి రూ. 50,000లకు పెంచారు. సెక్షను 80డి కింద వైద్య వ్యయం లేదా ప్రీమియం పరిమితిని రూ.30,000 నుంచి రూ.50,000 లకు పెంచారు. ఇది మధ్య తరగతి జీవులకు ఊరటనిచ్చే అంశమే!

ఇప్పటి వరకు పన్ను మినహాయింపులో ఉన్న దీర్ఘకాల మూలధన రాబడులపై ఈక్విటీ ఆధారంగా పది శాతం పన్ను విధించారు. ఈ రంగంలో వస్తున్న రూ.3.6 లక్షల కోట్ల ఆదాయంపై ఎలాంటి పన్ను లేకపోవడం సహేతుకం కాదని గుర్తించారు. అయితే అక్టోబర్, 2004కి ముందు ఎల్‌టీసిజిపై ఉన్న 20 శాతం పన్నునే అమలు చేయాల్సి ఉండింది. అన్ని ఈక్విటి మ్యుచువల్ ఫండ్స్ ద్వారా వచ్చే డివిడెండ్స్‌పై 10 శాతం పన్ను విధించాలని తాజా బడ్జెట్ ప్రతిపాదించింది. మ్యుచువల్ ఫండ్స్‌లో ఉండే మొత్తంపై విధించే ఈ కోత అందులో మదుపు చేసిన వారికి సమానంగా పంపిణీ చేయాల్సి ఉంటుంది. దేశ వ్యాప్తంగా అమలు చేస్తున్న భారీ సామాజిక సంక్షేమ పథకాల అమలుకు రెవెన్యూ పెంపొందించు కోవడం కోసం ఒక శాతం విద్యా సెస్సు (పన్ను మీద పన్ను) విధించడం స్వాగతించదగ్గ పరిణామమే.



దేశంలో ఉపాధి కల్పన, నిరుద్యోగ నిర్మూలన కోసం ఏటా రూ.250 కోట్లు టర్నోవర్ ఉన్న చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు పన్నును 25 శాతానికి తగ్గించారు. ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించిన వ్యక్తిగత పన్ను రాయితీల కారణంగా రూ.5995 కోట్ల ఆదాయం తగ్గనుంది. అయినప్పటికీ, మేక్ ఇన్ ఇండియా మరియు ఆదాయ మార్గాలను పెంచుకోవడం కోసం కస్టమ్స్ డ్యూటీని పెర్ఫ్యూమ్స్, టాయిలెటరీల తయారీపై 10 శాతం, ఆటోమొబైల్ విడిభాగాలపై 5 శాతం, పాదరక్షలపై 10 శాతం, ఇమిటేషన్ జువెల్లరీపై 5 శాతం, ఎలక్ట్రానిక్స్, హార్డ్‌వేర్‌పై 5 శాతం, ఫర్నిచర్‌పై 10 శాతం, వాచీలు, క్లాకులపై 10 శాతం, ఆట బొమ్మలు, గేములపై 10 శాతం, టెక్స్‌టైల్‌పై 10 శాతం, కూరగాయల నుంచి తయారు చేసే వంట నూనెలపై 15 నుంచి 17. 5 శాతం పెంచడం జరిగింది. కేపిటల్ గూడ్స్, ఎలక్ట్రానిక్స్‌పై 5 శాతం, వైద్య పరికరాలపై 2.5 శాతం, రిఫ్రాక్టరీ ఐటమ్స్‌పై 2.5 శాతం కస్టమ్స్ డ్యూటీని తగ్గించారు. కస్టమ్స్ డ్యూటి పెరిగిన వస్తువులు ఖరీదు కానుండగా, మిగిలినవి చౌకగా లభించనున్నాయి.

**ముగింపు:**

ఈ తాజా కేంద్ర బడ్జెట్‌ను రూపొందించ డానికి ఆర్థిక మంత్రి విపరీతంగా శ్రమించారు. చక్కటి కార్యాన్ని నెరవేర్చారని చెప్పాలి. ఈ బడ్జెట్‌లో దేశంలోని 80 శాతం జనాభా అవసరాలను పరిగణనలోకి తీసుకున్నారు. 2018-19 కేంద్ర బడ్జెట్ ప్రజా అనుకూల, ప్రగతిశీల, సమతుల్యతతో కూడి ఉండి సాధారణంగా బడ్జెట్ నుంచి ఆశించే దానికి భిన్నంగా ప్రజాభిప్రాయాలకు ఇందులో అగ్రస్థానం ఇచ్చారు. అందరికి అందుబాటులో గృహ నిర్మాణం కోసం కేంద్ర ఆర్థిక మంత్రి సరైన దిశగా చర్యలు తీసుకున్నారు. తద్వారా రియల్ ఎస్టేట్ రంగం పుంజుకోనుంది. వృద్ధి రేటు కొత్త పుంతలు తొక్కనుంది. డిజిటల్ ఎకనామీ కూడా పెరగనుంది. అవరోధాలు తొలగిపోయి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సాకారం కానుంది. ప్రభుత్వం వ్యవసాయం, పారిశ్రామిక రంగాల్లో భారీగా వ్యయం చేయడం ద్వారా ఆయా రంగాల్లో ఆగిన వృద్ధి మళ్లీ పుంజుకోనుంది. దీని కోసం వ్యవసాయ రంగంలో నిర్మాణాత్మక సంస్కరణలను తీసుకొని రావాలి. ప్రస్తుతం ఉన్న వ్యవస్థ ప్రజల, ఆర్థిక వ్యవస్థ అవసరాలకు అనుగుణంగా లేదు. దీని కోసం నీతీ అయోగ్ విభిన్నంగా ఆలోచించి పరిష్కారాలను సాధించాలి. సత్ఫలితాలను సాధించడానికి ఉన్న వ్యవస్థను మార్చకుండా దీన్నే కొనసాగిస్తూ వచ్చినంత కాలంగా ఆశించిన ఫలితాలు సాధ్యం కావు.

చివరగా 2018-19 కేంద్ర బడ్జెట్‌ను 'గరీబీ హటావో, కిసాన్ బచావో బడ్జెట్'గా చెప్పవచ్చు! ■

# కేంద్ర బడ్జెట్ - సూక్ష్మ, చిన్నపరిశ్రమలు

– అనిల్ భరద్వాజ్



**బడ్జెట్ ప్రతిపాదనలో రుణ మద్దతు, మూలధనం, వడ్డీ రాయితీ, ఆవిష్కరణల కోసం MSME సెక్టార్‌కు రూ. 3,794 కోట్లు కేటాయించారు. గతంలో 50 కోట్ల రూపాయల కంటే ఎక్కువ టర్నోవర్ కలిగిన సంస్థలపై విధించే కార్పొరేట్ పన్నును 250 కోట్ల రూపాయలకు పైగా టర్నోవర్ కలిగిన సంస్థలకు వర్తింప జేయడమేగాక పన్ను శాతాన్ని కూడా 25 శాతం తగ్గించడం కూడా MSME విభాగానికి స్వల్పంగా లాభం చేకూరుస్తుంది.**

కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టిన 2018–19 సాధారణ బడ్జెట్‌లో వ్యవసాయం, గ్రామీణ రంగం, మౌలిక సదుపాయాలు, ఆరోగ్య పరిరక్షణ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా సూక్ష్మ, చిన్న పరిశ్రమల విభాగంపై ఎంతో బాధ్యత పెంచింది. ఈ వ్యాసం ముఖ్యంగా సూక్ష్మ చిన్న పరిశ్రమల విభాగంపై దృష్టి సారిస్తున్నది.

బడ్జెట్ ప్రవేశపెట్టిన మరుసటి రోజునే క్రిసిడెక్స్ ప్రారంభోత్సవ సందర్భంగా భారతీయ ఆర్థిక వ్యవస్థ పటిష్టత కోసం ఎంఎస్ఎంఈ ఒక యంత్రంలా పనిచేస్తుందని ప్రకటించారు. ఎట్టకేలకు ఆ విధంగా ఎంఎస్ఎంఈ విభాగానికి కొంత గుర్తింపు లభించినట్టయ్యింది. ప్రతి ఏటా భారతీయ ఉద్యోగ మార్కెట్లోకి ప్రవేశిస్తున్న సుమారు 10–12 మిలియన్ల మంది యువతకు తగినన్నీ ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నందున మన ఆర్థిక వ్యవస్థలో నెమ్మదిగా సంక్షోభం పెరుగుతోందనడంలో ఎటువంటి సందేహం లేదు. స్థూల జాతీయ ఉత్పత్తిలో వస్తూత్పత్తి వాటా కనీసం 25 శాతం వరకు ఉండాలని ప్రభుత్వాలు ఆశిస్తున్నప్పటికీ వాస్తవంగా చెప్పాలంటే వస్తూత్పత్తి వాటా 15–16 శాతం కంటే ఎక్కువగా నిలకడగా ఉండడం లేదు.

అయితే తగిన సంస్కరణలు లేకపోవడం వల్ల లేకుండా, ఎంఎస్ఎంఈ లలో లాభనష్టాల నిష్పత్తి క్రమంగా తగ్గిపోతూ వస్తున్నది. కానీ ఎన్నోఏళ్లుగా కొనసాగుతున్న ఈ యథాతథ స్థితిలో మార్పు తీసుకొచ్చే ప్రయత్నం ప్రారంభమైందని 2018–19 కేంద్ర బడ్జెట్ సూచిస్తోంది. పరిమితకాల ఉద్యోగాల భర్తీ లేదా తాత్కాలిక వ్యవధికి తగిన విధంగా ఉద్యోగాల భర్తీకి వస్త్రపరిశ్రమకు మాత్రమే అనుమతిస్తుండగా ఈ అవకాశాన్ని అన్ని రంగాలకు విస్తరిస్తామని ప్రకటించడం కార్మిక రంగంలో ప్రధానమైన సంస్కరణగా చెప్పుకోవచ్చు. ఈ చర్యవల్ల తప్పక ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

చాలా రంగాల్లో సీజనల్‌గా లేదా ముందువారిని అనుసరించి వరుసక్రమంలో (చక్రభ్రమణంలాగా) సాగే వ్యాపారాలు కావడం వల్ల తాత్కాలిక ప్రాతిపదికపై ఉద్యోగంలోకి తీసుకోవలసి ఉంది. అయితే తాత్కాలిక ఉద్యోగుల నియామకం చట్టబద్ధం కాకపోవడం వల్ల తాత్కాలిక ఉద్యోగాల భర్తీ జరగడం లేదు/ లేదా తాత్కాలిక ఉద్యోగులను తీసుకున్నా దాన్నిబహిర్గతపరచడం లేదు. అయితే కార్మిక సంఘాల ప్రతిఘటనవల్ల ఈ ప్రతిపాదన నిజంగా అమలు జరుగుతుందా అనేది సందేహాస్పదమే.

సెక్రెటరీ జనరల్, భారతీయ సూక్ష్మ, చిన్న & మధ్యతరహా పరిశ్రమల సమాఖ్య, న్యూఢిల్లీ.
E-mail : sg@fisme.org.in

కొత్త వ్యాపారాలను ప్రారంభించడానికి, ప్రస్తుతం ఉన్న వ్యాపారాలను మరింత ప్రోత్సహించడానికి వీలుగా అదనపు కార్మికులపై ఖర్చులను దాదాపు 130 శాతం మేరకు తగ్గించటానికి బడ్జెట్ ప్రతిపాదించింది. అంతే

అంతేగాకుండా కొత్త ఉద్యోగుల కోసం మూడేళ్లపాటు భవిష్యనిధి (ప్రావిడెంట్ ఫండ్) ఖర్చును కూడా ప్రభుత్వమే భరిస్తుంది. కార్ల ఉత్పత్తులలో విదేశీ దిగుమతులను తగ్గించి కార్మికులు అవసరమైన దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు 40 రకాలైన కార్ల ఉత్పత్తులపై కస్టమ్స్ డ్యూటీని 5 నుంచి 15 శాతం పెంచారు.

**దిగుమతుల నుండి మెరుగైన రక్షణను అందించి కార్మికులకు మేలుచేసే కార్యక్రమాలు:**

* శుద్ధి చేసిన ఆహార పదార్థాలు ;
* పరిమళ ద్రవ్యాలు, అలంకార వస్తువులు;
* మోటార్ వాహనాలు, విడిభాగాలు ;
* పాదరక్షలు ; వజ్రాలు, విలువైన రాళ్ళూ తదితర నగలు; ఎలక్ట్రానిక్స్, హార్డువేర్ పరికరాలు ; ఎల్సీడీ /ఎల్ఈడీ/ఓఎల్ఈడీ పానెల్స్, ఇతర విడిభాగాలు ; ఫర్నిచర్ ;
* చేతిగడియారాలు గోడ గడియారాలు ఇతర గడియారాలు ; చిన్నపిల్లల ఆట బొమ్మలు, మూడుచక్రాల బండ్లు, స్కూటర్లు, పెడల్ కార్లు, ఆటవస్తువులు, పరికరాలు ;
* జీడిపప్పు, పట్టుతీయని ఇతర పప్పులు, పోకలు ; వంట నూనెలు ; రిఫ్రాక్టరీ వస్తువులు (ఐటమ్స్ ఇటుకలు, టైల్స్ వగైరా) ; ఇతర వస్తువులు (కొవ్వొత్తులు, సన్ గ్లాసులు వగైరా) ;

అంతేకాక, సౌర బ్యాటరీలు/ప్యానెళ్లు/మాడ్యూల్స్, సి–ఇంప్లాంట్స్ తయారీకి ముడిపదార్థాలు, విడిభాగాలు, లేదా ఉపకరణాల తయారీకి సౌర ఘనపరిమాణపు గాజు తదితర వస్తువులు కస్టమ్స్ సుంకాల నుంచి మినహాయించబడ్డాయి.

కస్టమ్స్ సుంకం విధింపు విషయంలో 1991 నుండి అనుసరిస్తూ వచ్చిన సాంప్రదాయకమైన తగ్గింపు విధానాలకు భిన్నంగా స్వదేశీఉత్పత్తులను ప్రోత్సహించడానికి తగిన రీతిలో పెంచుకోవడానికి వీలుగా పునః సమీక్ష చేసుకోవడం అవసరమవుతుంది. ఇది భిన్నమైన ధోరణి అనిపించవచ్చు. కానీ సుంకాలు పెంచిన తర్వాత కూడా మనం ప్రపంచ వాణిజ్య సంస్థ డబ్ల్యూటీఓ సూచించిన పరిమితి (25 శాతం నుంచి 40 శాతం) కంటే చాలా తక్కువ స్థాయిలోనే ఉంటాము.

అయితే కొందరు నిపుణులు దీనిని తిరోగమన చర్యగా విమర్శించేందుకు కూడా ఎత్తుగడలు పన్నుతున్నారు. ఇది భారతీయ పరిశ్రమలను స్వీయ రక్షణ కోసం తాపత్రయపడే విధంగా తయారుచేస్తూ ప్రపంచవ్యాప్త పోటీనుంచి తప్పుకుంటున్న సంకేతాలు పంపుతున్నట్టున్నదా అనే అంశం పై ప్రశ్నించుకోవలసి వస్తుంది.

అంతేకాకుండా, దేశీయ పరిశ్రమలకు ఈ మెరుగైన రక్షణ సౌకర్యం దీర్ఘకాలం అందుబాటులోఉండకపోవచ్చు. భారతప్రభుత్వం దీనిపై ఇప్పటికే ప్రాంతీయ సమగ్ర ఆర్థిక భాగస్వామ్యాన్ని (RCEP – రీజినల్ కంప్రెహెన్సివ్ ఎకనామిక్ పార్టనర్ షిప్) సంప్రదిస్తున్నది. అంతే గాకుండా పది సభ్య దేశాలున్న ASEAN (అసోసియేషన్ ఆఫ్ సౌత్ ఈస్ట్ ఆసియన్ నేషన్స్) దేశాలతోబాటు చైనా, భారతదేశం, జపాన్, దక్షిణకొరియా, న్యూజీలాండ్ దేశాల మధ్య స్వేఛ్ఛా వాణిజ్య ఒప్పందం అమలులో ఉన్నది. ఇది చివరకు భవిష్యత్తులో ఏదో ఒక సమయంలో కస్టమ్స్ సుంకాలను శూన్యస్థాయికి తగ్గిస్తుంది.

మూడవది, ప్రభుత్వ రంగ బ్యాంకులు, కార్పొరేట్ సంస్థలు ట్రేడ్ ఎలక్ట్రానిక్ రేసీవబుల్ డిస్కౌంటింగ్ సిస్టమ్ (TReDS) కిందికి వస్తాయని చేసిన ప్రకటన ఎంతో కీలకమైనది. ఈ ఆన్ లైన్ బిల్లింగ్ రాయితీల వేదిక జీఎస్టీ నెట్‌వర్క్‌కు అనుసంధానించబడి ఉండడంవల్ల పెద్ద కొనుగోలుదారులు, MSME అమ్మకందారుల మధ్యలావాదేవీలు స్వయంచాలకంగా మారుతాయి. దీంతో MSMEల పెట్టుబడుల తనిఖీ సులభతరమవుతుంది. అయినప్పటికీ మరిన్ని చట్టబద్ధమైన చర్యలు ఆమోదం పొందగలవన్న ఆశాభావాన్ని భావనను తీసుకురావలసి ఉంటుంది.

నాలుగవది, బడ్జెట్ ప్రతిపాదనలో రుణ మద్దతు, మూలధనం, వడ్డీ సబ్సిడీ, ఆవిష్కరణల కోసం MSME సెక్టార్‌కు రూ. 3,794 కోట్లు కేటాయించారు. ఎంఎస్ఎంఈ రంగం చాలా పెద్దది కావడంవల్ల వివరాలను తెలియ కుండానే వ్యాఖ్యానించడం చాలా కష్టం గతంలో 50 కోట్ల రూపాయల కంటే ఎక్కువ టర్నోవర్ కలిగిన సంస్థలపై విధించే కార్పొరేట్ పన్నును 250 కోట్ల రూపాయలకు పైగా టర్నోవర్ కలిగిన సంస్థలకు వర్తింప జేయడమేగాక పన్ను శాతాన్ని కూడా 25 శాతం తగ్గించడం కూడా MSME విభాగానికి స్వల్పంగా లాభం చేకూరుస్తుంది. MSMEలలో 93 శాతం సంస్థలు ఒకే వ్యక్తి యాజమాన్యంలో ఉండేవే తప్ప భాగస్వామ్య సంస్థలుగాని లేదా కంపెనీలు కానీ కావు.


తక్కువ రేటింగ్ కలిగిన కంపెనీలు కూడా బాండ్ మార్కెట్ పొందటానికి అర్హులుగా గుర్తిస్తూ బడ్జెట్‌లో ప్రతిపాదించడం మరో మంచి అంశంగా పరిగణించాలి. అలా మరిన్ని సంస్థలు బాండ్ మార్కెట్‌లోకి ప్రవేశించే అవకాశం లభిస్తే MSME లకు మరిన్ని బ్యాంక్ నిధులు అందుబాటులోకి వస్తాయి.

మొత్తంమీద, బడ్జెట్ సానుకూల దిశలో ఉంది. వ్యవసాయరంగానికి, ఇతర మౌలిక సదుపాయాల కోసం భారీ కేటాయింపుల వల్ల డిమాండ్‌ను సృష్టించే అవకాశం ఉండడం వల్ల స్థూల జాతీయోత్పత్తి పెరుగుదలకు అవసరమైన అధ్యయనానికి ఆసరా లభిస్తుంది. ఇప్పుడు ఉద్యోగ సృష్టి కోసం అందరి దృష్టి MSMEల పైనే పడుతూండడం వల్ల పెద్ద సవాలును స్వీకరించాల్సి ఉంటుంది. అందువల్ల క్షేత్రస్థాయిలో పెట్టుబడులు పెరిగితే ఫలితాలు కూడా ఆశాజనకంగా ఉండగలవు. ■

జిడిపి వృద్ధి

# బడ్జెట్ - మౌలిక సదుపాయాల కల్పనలో సవాళ్లు

- జి. రఘురాం



**జి.డి.పి.లో పెరుగుదలను నమోదు చేయాలంటే మౌలిక సదుపాయాల రంగాలకు రూ. 50 లక్షల కోట్ల పెట్టుబడులు కావలసి ఉంటుందని ఆర్థిక మంత్రి జైట్లీ, తమ బడ్జెట్ ప్రసంగంలో వివరించారు. దేశంలోని అన్ని ప్రాంతాలకు రహదారులు, విమానాశ్రయాలు, రైల్వేలు, పోర్టులు, అంతర్గత జలరవాణా మార్గాలతో అనుసంధానం కలిగించి అన్ని ప్రాంతాలను సమీకృతం చేయడానికి సౌకర్యాల నాణ్యతను దృష్టిలో ఉంచుకొని నిర్మాణాలను చేపట్టాలని సూచించారు. దీనికి ప్రభుత్వం కట్టుబడి ఉందనీ, తగిన నిధులను సమకూరుస్తామని అన్నారు.**

కేంద్ర బడ్జెట్ 2018-19లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 5.97 లక్షల కోట్లు కేటాయించారు. కాగా 2017-18 ఆర్థిక సంవత్సరంలో వ్యయాన్ని రూ. 4.94 లక్షల కోట్లుగా అంచనా వేశారు. మౌలిక సదుపాయాల రంగానికి కేటాయింపుల మొత్తంలో పెరుగుదల మాత్రమే కాకుండా, మొత్తం బడ్జెట్ అంచనా వ్యయంలో వాటా రూపేణా కూడా పెరుగుదల కనిపించింది. రైల్వే, రోడ్డు రవాణా విమానయానరంగాలతో సహా అన్ని మౌలిక సదుపాయాల విభాగాలకు కేటాయింపులను గణనీయంగా పెంచారు. దీనిలో సింహభాగం భారతీయ రైల్వేలకు దక్కింది. ప్రస్తుత బడ్జెట్‌లో రైల్వే సామర్థ్యాన్ని మరింతగా పెంచడానికి తగిన నిధులను కేటాయించారు. అభివృద్ధి పనులలో భాగంగా రైలు మార్గాల డబ్లింగ్, మూడవ, నాలుగవ లైన్ల నిర్మాణం, 5 వేల కి.మీ.ల గేజ్ మార్పిడి, 600 ప్రధాన రైల్వే స్టేషన్ల అభివృద్ధి, ఆధునిక సౌకర్యాలతో రైలు బోగీల నిర్మాణం తదితర కార్యక్రమాలను చేపట్టనున్నారు. దేశమంతటా ఒకే బ్రాడ్ గేజ్‌లో రైలు మార్గాలను ఏర్పాటు చేయాలన్న కేంద్రప్రభుత్వ పథకం (యూనిగేజ్)లో భాగంగా గేజ్ మార్పిడికి నిధులు కేటాయించారు. ముంబాయి, బెంగళూరు నగరాలతో సహా అనేక ప్రధాన ప్రాంతాలలో సబర్బన్ రైలు సదుపాయాల కల్పన విస్తరణ పనులపై ప్రత్యేక దృష్టి సారించారు. ముంబాయిలో 55 వేల కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన ముంబాయి అర్బన్ ట్రాన్స్‌పోర్ట్ ప్రాజెక్ట్‌లోని 3వ దశలో భాగంగా ముంబాయికి నిధులు కేటాయించారు.

రహదారుల మౌలిక సదుపాయాల కల్పనకుగాను ఈ బడ్జెట్‌లో రూ.1.21 లక్షల కోట్లు కేటాయించారు. ఇదివరకే ఆమోదించిన రూ. 5.35 లక్షల కోట్ల "భారత్ మాల" ప్రాజెక్ట్‌లో భాగంగా ఈ కేటాయింపులుంటాయి. ఈ పథకంలో ఆర్థిక కారిడార్ల అభివృద్ధి, ప్రధాన జాతీయ రహదారుల సామర్థ్యాన్ని పెంచడం, సరిహద్దులలోను, తీర ప్రాంతం, ఓడ రేవులకు అనుసంధాన రహదారుల కల్పనలకు ప్రాధాన్యత ఇస్తారు. దీనికిగాను భారత రైల్వేతోపాటు, నేషనల్ హైవేస్ అధారిటీ ఆఫ్ ఇండియా (ఎన్.హెచ్.ఏ.ఐ.) తమ అంతర్గత మిగులు నిధులు, బడ్జెట్ కేటాయింపులతోపాటు ఇతర మార్గాల ద్వారా నిధులు సమీకరించుకోవాలని సూచించారు. రైల్వేలు సంప్రదాయంగా విడుదల చేస్తున్న బాండ్‌ల ద్వారా మాత్రమే కాకుండా, పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పి.పి.పి.) పథకాల ద్వారా కూడా నిధులు సమీకరించుకోవలసి ఉంటుంది. ఎన్.హెచ్.ఎ.ఐ. కూడా టోల్

సంచాలకులు, ఐ.ఐ.యం., బెంగుళూరు.
E-mail : graghu@iimb.ac.in

రుసుము వసూలు, ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్ (టి.వో.టి.) ద్వారాను దీనితోపాటు బదిలీ అంకాన్ని అధిగమించిన బి.వో.టి. (బిల్డ్, ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్) పథకాలలోని ఆస్తుల వినియోగం ద్వారా ఈక్విటీ ఫండ్‌ల ద్వారా మార్కెట్ నుండి నిధులు సమీకరించుకోవాలి. జలరవాణా రంగంలో "సాగరమాల" ప్రాజెక్ట్‌లో భాగంగా నిధులను వ్యయం చేయాలని నిర్దేశించారు. విమానయాన రంగంలో విమానాశ్రయాల సామర్థ్యాన్ని పెంచడం, నూతన విమానాశ్రయాల అభివృద్ధి, ఇంతవరకు వినియోగంలోనికి రాని విమానాశ్రయాలు, హెలిపాడ్‌లకు అనుసంధానం కలిగించడం తదితర కార్యక్రమాలను చేపడతారు. మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా 99 స్మార్ట్ సిటీలలోను, గ్రామీణ ప్రాంతాలలోను రహదారుల అభివృద్ధి, గృహనిర్మాణం, విద్యుత్ సరఫరా, శానిటేషన్, ఇరిగేషన్, త్రాగునీటి సరఫరా కార్యక్రమాలను చేపడతారు.

**నిధుల సక్రమ వినియోగానికి ఆటంకాలు**

బడ్జెట్‌లో కేటాయింపులు పెరిగినా, వీటి సక్రమ వినియోగంలో ఎదురయ్యే ఆటంకాలను అధిగమించడానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలి. దీనికి ఉదాహరణగా రైల్వే ప్రాజెక్టులను పేర్కొనవచ్చును. 2017-18 బడ్జెట్‌లో స్థూల బడ్జెటరీ కేటాయింపుల ద్వారా రైల్వేలకు రూ.55 వేల కోట్లు లభించినా, అంచనాల మేరకు ప్రస్తుత వ్యయం రూ. 42 వేల కోట్లకు మాత్రమే పరిమితమయింది. దీనితో 2018-19లో కూడా స్థూల బడ్జెట్ అనుబంధ కేటాయింపును రూ. 55 వేల కోట్లకు పరిమితం చేస్తూ, ఎటువంటి పెంపు లేకుండా గత సంవత్సర కేటాయింపులతో సమానంగా చేశారు. రైల్వేలు నిధులను సక్రమంగా పూర్తిగా వినియోగించుకోవడంలో అనేక సవాళ్లు ఎదురు కావడమే దీనికి కారణం. ప్రాజెక్ట్ డాక్యుమెంట్లను పూర్తి స్థాయిలో పటిష్టంగా రూపొందించకపోవడం, అనుమతులను శీఘ్రంగా పొందలేకపోవడం, లీగల్ మరియు జ్యుడిషియల్ అడ్డంకులు, మౌలిక సదుపాయాలను, ఆస్తులను సక్రమంగా, పూర్తిగా వినియోగించుకోలేకపోవడం వంటి వాటితో పాటు, మౌలిక సదుపాయాల కల్పనకు నిధుల సమీకరణకు అలసత్వం కూడా దోహదం చేసింది. అనుమతులు నిలిచిపోవడం, న్యాయపరమైన అవరోధాలు నిధుల పూర్తి వినియోగానికి అడ్డుగోడలుగా నిలిచాయి. అందుబాటులోని ఆస్తులను కాపాడుకొంటూ సక్రమంగా వినియోగించుకోవడానికి తీవ్రంగా కృషి చేయవలసి ఉంటుంది.

అదే సందర్భంలో అనేక ప్రాజెక్టులకు ఎదురైన న్యాయసంబంధ అవరోధాలను అధిగమించడంలో రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ పనితీరును ప్రశంసించవలసి ఉంటుంది. ఈ దిశగా ఆ శాఖ తీవ్రమైన కృషి చేసి అనేక సమస్యలను అధిగమించినా, మరి కొన్ని అపరిష్కృతంగానే ఉన్నాయి. బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయిస్తున్నా, ఆయా సంస్థల పనితీరును, ప్రాజెక్టుల ప్రగతిని, నిధుల వినియోగాన్ని పర్యవేక్షించే యంత్రాంగం లేకపోవడం శోచనీయం. పనులు పూర్తి చేయడంలో జాప్యాన్ని నివారించి, కారణాలను అన్వేషించి, పరిష్కరించడానికి మరింతగా కృషి చేయాలి. మౌలిక సదుపాయాలకు సంబంధించిన అన్ని విభాగాల పనితీరు ప్రగతిపై వార్షిక ఆర్థిక సర్వే నివేదికను పరిగణనలోనికి తీసుకోవాలి. ప్రతి విభాగానికి బడ్జెట్‌లో కేటాయించిన నిధులను, ఎటువంటి అలసత్వానికి తావు లేకుండా పూర్తి స్థాయిలో వినియోగించాలి. రైల్వేస్టేషన్లు, నూతన విమానాశ్రయాల అభివృద్ధికి ప్రతి సంవత్సరం నిధులు కేటాయిస్తున్నా ప్రగతి కానరావడం లేదు. గత బడ్జెట్‌లలో కాపలాదారులేని లెవెల్ క్రాసింగ్‌లను తొలగించడానికి "సేతు భారతం" ట్రాన్స్‌పోర్టేషన్ రిసెర్చ్ అండ్ అనలటిక్స్‌కు ప్రత్యేక యూనిట్ (ఎస్.యు.టి.ఆర్.ఎ.)ను ఏర్పాటు చేయడం, స్ట్రాటజిక్ టెక్నాలజీ అండ్ హోలిస్టిక్ అడ్వాన్స్‌మెంట్‌కు ప్రత్యేక రైల్వే సంస్థను ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలను చేపట్టినా వాటి ప్రగతి, నిర్వహణ నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ముందుకు సాగడం లేదు.

**నిధుల వినియోగానికి మార్గదర్శకాలు :**

రుణాల సమీకరణ అంశంలో, వివిధ రంగాలకు గత బడ్జెట్‌లలో నిర్దేశించిన లక్ష్యాలతో పూర్తి చేయవలసిన దీర్ఘకాలిక ప్రాజెక్ట్‌లయిన "ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన" (పి.ఎమ్.జి.ఎస్.వై.), సాగరమాల, హైస్పీడ్ రైల్, భారత్‌మాల ప్రాజెక్ట్‌లు పురోగతిలో ఉన్నాయి. హైస్పీడ్ రైల్, భారత్‌మాల ప్రాజెక్ట్‌లను వరుసగా 2017 సెప్టెంబరు, అక్టోబరు నెలలలో ప్రకటించారు. గతంలో చేపట్టిన నేషనల్ హైవేస్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌నే కొన్ని అంశాలను మెరుగుపరచడం ద్వారా భారత్‌మాలగా మార్పు చేశారు. ఇటువంటి సమగ్ర ప్రాజెక్ట్‌ను చేపట్టడం ద్వారా వివిధ విభాగాల నుండి ప్రతి సంవత్సరం వచ్చే డిమాండ్‌లను ఒకే ప్రాజెక్ట్ ద్వారా నిర్వహించి, ఈ పథకానికి స్థిరత్వం చేకూర్చారు. కాని ఎంత సమగ్రమైన ప్రాజెక్టును చేపట్టినా కొన్ని అవరోధాలు ఎదురవుతున్నాయి. ఉదాహరణకు, ప్రతి గ్రామ పంచాయతీకీ బ్రాడ్‌బాండ్ అనుసంధానం కలిగించాలనే లక్ష్యంతో చేపట్టిన నేషనల్ ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్ (భారత నెట్ ప్రాజెక్ట్)ను అమలు చేయడంలో ఎదురవుతున్న ఆటంకాలతో సమయపాలనలో జాప్యం చోటు చేసుకొంటున్నది. ఈ పథకం అమలును ప్రభుత్వరంగ సంస్థలకు అప్పగించడంతో, అవి ఈ పథకానికి తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదు.


గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన అంశంలో, ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన విజయవంతంగా పూర్తయింది. దీనిలో భాగంగా రెండవ దశ నిర్మాణ లక్ష్యం గడువు 2021 కాగా, దీనిని 2019 లోనే ముందుగానే పూర్తి చేయనున్నారు. దీనితో మూడవ దశను వెంటనే ప్రారంభించే అవకాశం లభించింది. గ్రామీణ ప్రాంతాలలోని మారుమూల ప్రాంతాలకు కూడా



# బడ్జెట్ 2018 - 19

## రైల్వేలు

* అధిక కేటాయింపులు : 2018-19 కేపెక్స్‌ను రూ. 1,48,528 కి పెంచారు.
* 600 మేజర్ రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి.
* 25 వేల కంటే ఎక్కువ ప్రయాణికులు ఉన్న రైల్వే స్టేషన్‌టటలలో ఎస్కలేటర్ల ఏర్పాటు.
* అన్ని రైల్లు, రైల్వే స్టేషన్‌లలో వైఫై, సి.సి. టివి కేమేరాలు ఏర్పాటు చేశారు.
* అన్ని సౌకర్యాలతో అధునిక రైళ్ల సెట్‌లను ఏర్పాటు.




రోడ్డు సౌకర్యం కల్పించడంతోపాటు మెరుగైన నిర్వహణ, సర్వీసులను కూడా అమలు చేస్తున్నారు.

గ్రామీణ విద్యుదీకరణలో భాగంగా, గ్రామ స్థాయి నుండి నివాసాలకు కనెక్షన్‌లు కల్పించే విధంగా పురోగమనం సాధించారు. శానిటేషన్ అంశంలో, అన్ని గ్రామాలలో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టడంతో పాటు, గ్రామీణులలో అవగాహన కల్పించడం ద్వారా బహిరంగ మలమూత్ర విసర్జనను అరికడుతున్నారు. దీనికిగాను విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

**వివిధ రవాణా రంగాల అనుసంధానం :**

దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో విమానాశ్రయాలను నిర్మించి, అధిక సంఖ్యలో వీటిని అనుసంధానించే కార్యక్రమాలు సంతృప్తికరంగా కొనసాగుతున్నాయి. కాని అన్ని విమానాశ్రయాలకు మెరుగైన రహదారులను కూడా నిర్మించినప్పుడే ఈ పథకం సఫలమవు తుంది. అధిక సంఖ్యలో ఎయిర్‌పోర్టులను నిర్మించడం వలన, అన్ని విమానాశ్రయాలలోను ప్రయాణీకుల సంఖ్య తగ్గిపోయే అవకాశముంది. దేశంలో రహదారులను మెరుగుపరచి, అన్ని ప్రాంతాలకు అనుసంధానం కలిగించడం వలన, విమానాలకు గిరాకీ తగ్గిపోయే ప్రమాదముంది. ఇది ఒక సమస్యగా పరిణమించే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా పరిశీలించాలి. ఉదాహరణకు హుబ్లీ, బెల్గాం నగరాల మధ్య దూరం 100 కిలోమీటర్ల కంటే తక్కువే. అంతే కాకుండా మెరుగైన రోడ్డు అనుసంధానం కూడా ఉంది. అయినా ఈ రెండు నగరాలలో ఆధునిక విమానాశ్రయాలు నిర్మించి, రోజుకు ఒకటి, రెండు విమానాలను నడపాలని సంకల్పిస్తు న్నారు. ఈ నగరాల మధ్య ప్రయాణ సమయం రెండు గంటలకంటే తక్కువగానే ఉంటుంది. దీనితో సరిపోల్చి చూస్తే బెంగళూరులోని కొన్ని ప్రాంతాల నుండి విమానాశ్రయానికి చేరడానికి రెండు గంటల కంటే ఎక్కువ సమయమే పడుతుంది. రోడ్డురవాణా సౌకర్యాలను సమీకృతం చేయడంతో, విమాన ప్రయాణాన్ని ప్రయాణీకులు నిరాదరించే అవకాశం ఉంది. కాని, పర్వత ప్రాంతాలలో తక్కువ దూరంలోనే అయినా విమానాశ్రయాలను నిర్మించవలసిన ఆవశ్యకత ఉంది. రవాణా రంగాల అను సంధానం అంశంలో, మెట్రో మరియు సాధారణ రైళ్లను ఒక దానితో మరొకటి అనుసంధాన మయ్యేలా నిర్మించవలసిన ఆవశ్యకత ఉన్నది. దీనికి చక్కని ఉదాహరణలు ఢిల్లీ, బెంగళూరు మెట్రో సర్వీసులు. వీటి నిర్మాణంలో రైళ్లతో అనుసంధానానికి ప్రాధాన్యత లేకపోవడం వలన ప్రయాణీకులు చిన్నచూపు చూస్తున్నారు. దానితో రైలు ప్రయాణీకులు మెట్రో సర్వీసులను వినియోగించడం లేదు. స్మార్ట్ సిటీలను అభివృద్ధి పరచడంలో, అనుసంధానం అంశాన్ని కూడా పరిశీలించవలసి ఉన్నది.

వివిధ మౌలిక సదుపాయాల అనుసంధానం అంశంపై, విద్యుత్ మరియు రవాణా రంగాల పాత్రను పరిశీలించాలి. ఈ అంశంలో కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. తగిన నిధులను కేటాయించడం ద్వారా రైల్వే విద్యుత్ లైన్లను అభివృద్ధి పరుస్తున్నారు. అదే విధంగా, 2030 సంవత్సరానికి అన్ని రహదారి వాహనాలను విద్యుత్ వినియోగ వాహనాలుగా మార్చాలని సంకల్పించారు. కానీ, పారిశ్రామిక రంగం దీనికి పూర్తిగా ప్రభుత్వంతో అంగీకరిం చడం లేదు. ఈ పథకం గడువులోగా అనుకున్న రీతిలో పూర్తవాలంటే అన్ని రకాల సాంప్రదాయ వాహనాలను విద్యుత్ వాహనాలుగా మార్చడం అనివార్యమని అంటున్నారు.

**ముగింపు :**

జి.డి.పి.లో పెరుగుదలను నమోదు చేయాలంటే మౌలిక సదుపాయాల రంగాలకు రూ. 50 లక్షల కోట్ల పెట్టుబడులు కావలసి ఉంటుందని ఆర్థిక మంత్రి జైట్లీ, తమ బడ్జెట్ ప్రసంగంలో వివరించారు. దేశంలోని అన్ని ప్రాంతాలకు రహదారులు, విమానాశ్రయాలు, రైల్వేలు, పోర్టులు, అంతర్గత జలరవాణా మార్గాలతో అనుసంధానం కలిగించి అన్ని ప్రాంతాలను సమీకృతం చేయడానికి గాను సౌకర్యాల నాణ్యతను దృష్టిలో ఉంచుకొని నిర్మాణాలను చేపట్టాలని సూచించారు. దీనికి ప్రభుత్వం కట్టుబడి ఉందనీ, తగిన నిధులను సమకూరుస్తామని తెలిపారు. నిధుల కేటాయింపులోను, పథకాల రూపకల్పన, నిర్వహణలోను ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొని నిర్ణీత వ్యవధిలో అన్ని పథకాలు పూర్తి చేస్తామని ప్రకటించారు.

■

పేదరిక నిర్మూలన

ప్రత్యేక వ్యాసం

# బడ్జెట్ - ఆహారభద్రత

- ఎమ్.ఎస్. స్వామినాథన్



**మన దేశంలో 8 వేల కిలో మీటర్ల పొడవైన సముద్ర తీరం ఉంది. కేరళ లోని కుట్టనాడులో మాదిరిగా సముద్ర జలాలను సాగు కోసం వినియోగించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. సముద్ర జలాలతో అటవీ వ్యవసాయ విధానంలో వివిధ పంటలతో పాటు చేపల పెంపకాన్ని చేపట్టవచ్చు. నగరాల్లో పెరుగుతున్న కూరగాయలు, పండ్ల ధరలను అదుపు చేయడానికి పట్టణాల పరిసర ప్రాంతాల్లో సాంకేతిక పరిజ్ఞానం, మార్కెటింగ్ సౌలభ్యం అందించి ఉద్యాన పంటలను ప్రోత్సహించడం ద్వారా కూరగాయల ధరలను అదుపు చేయవచ్చు.**

ఆకలిని రూపుమాపడానికి సామాజిక సహకారం అవసరమైన అన్ని కుటుంబాలకు ఆహార భద్రత కల్పిస్తూ పార్లమెంటు చట్టం చేసింది కేవలం మనదేశమేనేమో! అయినప్పటికీ ఆకలి, పౌష్టికాహార లోపం ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఫలితంగా మన బాలలు, స్త్రీ, పురుషులు పూర్తి స్థాయిలో భౌతికంగా, మానసికంగా ఎదగడానికి ఇది అవరోధంగా మారుతోంది. కేంద్ర బడ్జెట్‌ను అనుసరించి ఆర్థికంగా, శాస్త్రీయంగా మరింత దృష్టి పెట్టవలసిన కొన్ని అంశాలను ఈ వ్యాసంలో సూచిస్తాను.

**ధరల అనిశ్చితి:**

ధరల తీవ్ర అనిశ్చితి వల్ల మన రైతులు ఆదాయం కోల్పోయి నష్టపోవాల్సి వస్తోంది. టమోటా, ఉల్లిగడ్డలు, బంగాళ దుంపలు పండించే రైతులు నష్టపోతున్నారు. వీటికి తాత్కాలిక ఉపశమనం కలిగించే బదులు శాశ్వత పరిష్కారం కనుగొనవలసిన అవసరం ఉంది. పట్ణాల పరిసరాల్లో ఉద్యాన పంటలను ప్రోత్సహించడం ద్వారా దీనిని పరిష్కరించవచ్చు. పట్టణాల పరిసరాల్లో ఉన్న ఖాళీ ప్రదేశాలలో, భవనాల పై కప్పులపై ఖాళీ జాగాలలో టమోటా, ఉల్లి, మిరప తదితర నిత్యావసర కూరగాయలను పండించవచ్చు. దీనివల్ల రెండు రకాల ప్రయోజనాలు ఉన్నాయి. ఒకవైపు ధరల స్థిరీకరణకు దోహదపడుతుంది, మరోపక్క ఇది నిరంతర పౌష్టికాహార భద్రత కలిగించడానికి తోడ్పడుతుంది.

**కోస్తా ప్రాంత అభివృద్ధికి సముద్ర జలాలతో సాగు:**

మన దేశంలో 8 వేల కిలో మీటర్ల పొడవైన సముద్ర తీరం ఉంది. కేరళ లోని కుట్టనాడులో మాదిరిగా సముద్ర జలాలను సాగు కోసం వినియోగించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. సముద్ర జలాలతో అటవీ వ్యవసాయ విధానంలో వివిధ పంటలతో పాటు చేపల పెంపకాన్ని చేపట్టవచ్చు. ప్రపంచవ్యాప్తంగా 97 శాతం నీరు సాగర జలాలే. సముద్ర జలాలతో వివిధ రకాల పంటలను పండించడంలో భారత్ ఇతర దేశాలకు ఆదర్శంగా నిలబడవచ్చు. దీనివల్ల కోస్తా ప్రాంతాల్లో ఆదాయం పెరగడంతోపాటు సునామీ వంటి ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేలా దోహద పడుతుంది. ఎమ్.ఎస్. స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సముద్ర జలాలతో వ్యవసాయానికీ, సముద్ర గర్భంలో సాగుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉంది. ఈ సంస్థ సహకారంతో శిక్షణ పొందే అవకాశాలు కూడా ఉన్నాయి. శిక్షణ కార్యక్రమంలో మద

వ్యవస్థాపక ఛైర్మన్, ఎం.ఎస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్, చెన్నై
E-mail : swami@mssrf.res.in

అడవుల సంరక్షణ కూడా భాగమే.

**చిరు ధాన్యాల జాతీయ సంవత్సరం:**

కేంద్ర ప్రభుత్వం 2018ని జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించింది. రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు తదితర చిరు ధాన్యాలను పండించడంలో తమిళనాడు అగ్రగామిగా నిలుస్తోంది. కొల్లే కొండ ప్రాంతంలో ఇందుకు అవసరమైన సారవంతమైన నేల ఉన్నది. చిరు ధాన్యాల సంరక్షణకు ఈ ప్రాంతం దోహదపడుతుంది. దీనికి తోడు అల్పాహారానికి ఉపయోగపడే వివిధ రకాల చిన్న తరహా ఆహార శుద్ధి పరిశ్రమలు ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

**పశు గణాభివృద్ధి, చేపల పెంపకం:**

ప్రభుత్వం కిసాన్ కార్డులను పంటలు పండించే రైతులకే కాకుండా కోళ్లు, చేపల ఉత్పత్తిలో ఉన్న వారికి కూడా అందించాల్సిన అవసరం ఉంది. పశు గణాభివృద్ధి కింద గొర్రెలు, మేకల పెంపకం, పౌల్ట్రీ ఉత్పత్తుల వల్ల రైతులకు అదనపు ఆదాయం సమకూరుతుంది. సముద్రంలో చేపల వేటకు వెళ్ళని మత్స్యకార కుటుంబాలకు కొంత ఆదాయం పొందే వెసులుబాటు కలుగుతుంది.

**బయోమాస్ పార్కు:**

జీవ వ్యర్థాల (బయోమాస్)ను సద్వినియోగం చేసుకోవడం వల్ల రైతులు ఆదాయాన్ని పెంచుకోవచ్చు. వరి గడ్డి, ధాన్యం ఊక, తవుడు, ధాన్యం గింజలకు అదనపు విలువ జోడించి ఉత్పత్తులు తయారు చేయవచ్చు. పప్పు ధాన్యాలకు కూడా జీవ పార్కులు ఏర్పాటు చేయవచ్చు. బయోమాస్ లో ప్రతి భాగం నుండి రైతులు ఆదాయాన్ని, ఉపాధిని పొందవచ్చు.

**వాతావరణాన్ని అలవాటు చేసుకోవడం:**

ప్రతి బ్లాక్/మండల స్థాయిలో విపత్తుల నిర్వహణ పరిశోధన & అభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయడం చాలా ముఖ్యం. ప్రతి కేంద్రంలో శిక్షణ పొందిన విపత్తు నిర్వాహకులు ప్రతి గ్రామ పంచాయతీ నుండి ఒక్కో మహిళ, ఒక్కో పురుషుడిని నియమిస్తే బాగుంటుంది. వాతావరణ మార్పు తీవ్ర విపత్తుగా పరిణమించే అవకాశాలు ఉన్నాయి. విపత్తు నిర్వహణకు, వాతావరణాన్ని అలవాటు చేసుకోవడానికి సత్వరమే తగిన చర్యలను చేపట్టవలసిన అవసరం ఉంది. ఎం.ఎస్. స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఎమ్ఎస్ఎస్ఆర్ఎఫ్)లో శిక్షణ ఇవ్వడానికి వసతులు ఉన్నాయి.

**పొలం బడుల ఏర్పాటు:**

ప్రతిభావంతులైన రైతుల పొలాల్లో పొలం బడులు ఏర్పాటుచేసి రైతుల ద్వారా ఇతర రైతులకు బోధించాలి. దీనివల్ల రైతులకు సాగులో మెళకువలు, నైపుణ్యం పెంపొందుతాయి.

**పట్టణాల పరిసరాల్లో ఉద్యాన పంటల విప్లవం:**

దేశంలో పట్టణీకరణ పెరిగిపోవడంతో నగరాల్లో ఆహార ద్రవ్యోల్బణం సమస్య అధికమవుతోంది. నగరాల్లో పెరుగుతున్న కూరగాయలు, పండ్ల ధరలను అదుపు చేయడానికి పట్టణాల పరిసర ప్రాంతాల్లో సాంకేతిక పరిజ్ఞానం, మార్కెటింగ్ సౌలభ్యం అందించి ఉద్యాన పంటలను ప్రోత్సహించడం ద్వారా కూరగాయల ధరలను అదుపు చేయవచ్చు. ఉత్పత్తులను వికేంద్రీకరించడం – ఇజ్రాయిల్‌లో మాదిరిగా సహకార మార్కెటింగ్ వ్యవస్థను ప్రోత్సహిస్తే బాగుంటుంది. పట్టణాలు, వాటి పరిసరాల్లో 'ఉద్యాన పంటల విప్లవం' తీసుకు వస్తే స్థిరమైన ధరలు వినయోగదారులకు అందుబాటులోకి వస్తాయి. ఎరువులు, రసాయనాల అవశేషాలు లేకుండా, అత్యంత నాణ్యమైన ఆహారం లభించేలా చేయాలి. పట్టణాల్లో ప్రజలు ప్రత్యేకమైన ఆహారం – ముఖ్యంగా పండ్లు, కూరగాయలను ఆశిస్తుంటారు. పట్టణ పరిసరాల్లో సాగు కార్యక్రమం చేపట్టడానికిదే మంచి తరుణం. ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) ద్వారా చిరు ధాన్యాలు తదితర గింజ ధాన్యాలను కూడా పంపిణీ చేయాలని జాతీయ ఆహార భద్రతా చట్టం 2013లో పేర్కొన్నారు. కర్ణాటక తదితర రాష్ట్రాల్లో రాగులు, ఇతర చిరు ధాన్యాల సాగు విస్తీర్ణం పెరిగే అవకాశమున్నదని ఇటీవల మీడియాలో వచ్చింది. ఇటువంటి పంటలను ప్రోత్సహించడానికి గిట్టుబాటు ధరలు, సమర్థవంతమైన సేకరణ ఎంతో కీలకమైన అంశాలు. కర్ణాటక ప్రభుత్వం రాగులు క్వింటాలుకు రూ. 2 వేల చొప్పున లక్ష టన్నులు సేకరించింది. సేకరణ, వినియోగం పెరిగితే రైతులు అటువంటి పంటలను ఎక్కువ పండిస్తారు. ఎంఎస్ఎస్ఆర్ఎఫ్ సంస్థ 1992 నుంచి తమిళనాడులోని కొల్లి కొండల్లో, ఒడిశాలోని కోరాపుట్ లో వివిధ రకాల చిరుధాన్యాల వాణిజ్య అవకాశాలను ప్రోత్సహించి, వాటి సంరక్షణకు కృషి చేస్తోంది.

జాతీయ ఆహార భద్రతా చట్టం 2013 కింద చౌక ధరల దుకాణాల ద్వారా పంపిణీ చేసే ఆహార జాబితాలో రాగులు, జొన్నలు, సజ్జలు తదితర చిరు ధాన్యాలు ఉన్నాయి. ఇటువంటి చిరు ధాన్యాలు పౌష్టికతను కలిగి ఉండడమే కాకుండా వర్షపాత సంబంధిత వాతావరణ మార్పులను కూడా తట్టుకోగలవు. ఇటువంటి పంటలను భారీ ఎత్తున మెట్ట ప్రాంతాల్లో సాగు చేయాలంటే, వాటికి మార్కెటింగ్ సౌకర్యం ఉండేలా మనం చూడాలి. రాగులు, జొన్నలు, సజ్జలు తదితర చిరుధాన్యాల ఆధారిత ఆహార శుద్ధి సంస్థలు ఎన్నో వస్తున్నాయి. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద, పాఠశాల ఆహార పథకం కింద పోషకాలు ఉన్న చిరు ధాన్యాలను కూడా జోడించేలా చేయాలి. ప్రభుత్వం ఇటువంటి పంటలను 'ముడి ధాన్యాలు' అని పేర్కొనడం మానాలి. వీటిని 'వాతావరణ అనుకూల పోషక చిరు ధాన్యాలు' గా పేర్కొనాలి. ఈ దశాబ్దంలో ఒక ఏడాదిని తక్కువ వినయోగం ఉన్న జీవ సమృద్ధి పంటల అంతర్జాతీయ సంవత్సరంగా పాటించాలని మనం ఐక్యరాజ్య సమితికి ప్రతిపాదించాలి. వచ్చే ఏడాది పప్పు ధాన్యాల అంతర్జాతీయ సంవత్సరం. పప్పు ధాన్యాల సాగును, వినియోగాన్ని ప్రోత్సహించడానికి

## బడ్జెట్ 2018 - 19
### వ్యవసాయం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ

#### గ్రామీణ వ్యవసాయ మార్కెట్లు (గ్రామ్స్)

* వ్యవసాయ మార్కెటింగ్ మౌలిక సదుపాయల అభివృద్ధికి 2,000 కోట్ల రూపాయలతో నిధి.
* ఈ-నామ్ ఎలక్ట్రానిక్ అనుసధానం, వ్యవసాయ ప్రాథమిక మార్కెటింగ్ కమిటీలకు నిబంధనల సడలింపు
* రైతులు తమ పంటలను నేరుగా వినియోగదారులకు, టోకుగా అమ్మడానికి వీలుగా సౌకర్యాలు.


విధానపరమైన మద్దతు తెలపాలి. దీనివల్ల మన దేశంలో అత్యధిక సంఖ్యలో పౌష్టికాహార లోపం ఉన్న బాలలు, మహిళలు ఉన్నారనే అపవాదును రూపు మాపగలం.

మరో అత్యవసరమైన అంశం ఏమిటంటే, ఈ "అనాథ పంటల" దిగుబడిని పెంచడానికి పరిశోధనల కోసం పెద్ద మొత్తంలో పెట్టుబడులు అవసరమవుతాయి. అధిక దిగుబడి, మార్కెటింగ్ హామీ లభిస్తే సన్నకారు రైతులు ఈ పంటల సాగు పట్ల ఆకర్షితులు అవుతారు. పంట చేతికొచ్చే సమయంలో దాని నిర్వహణే సమస్యగా మారింది. ప్రస్తుతం ఉత్పత్తి, కోత సమయంలో ఉపయోగించే సాంకేతికతల మధ్య వ్యత్యాసం వల్ల ఉత్పత్తి దారులకు, వినియోగదారులకు నష్టం కలుగుతోంది. అందుకే ఆహార శుద్ధి పరిశ్రమల ఏర్పాటు అత్యంత ఆవశ్యకతగా పరిణమించింది. అదృష్టవశాత్తూ, 2018-19 కేంద్ర బడ్జెట్‌లో ఆహార సంరక్షణ, ఆహార శుద్ధికి తగినంత ప్రాధాన్యత ఇచ్చారు. పంట నూర్పిడికి వినియోగించే సాంకేతికతలో పెట్టుబడులను ప్రోత్సహించడానికి విలువ సమృద్ధి ఉత్పత్తుల తయారీ అవసరం. శీతల గిడ్డంగుల, శీతల గొలుసుల ఆవశ్యకత ఉన్నది. పంజాబ్, హర్యానా ప్రాంతంలో శీతల గిడ్డంగులు అందుబాటులో ఉండి ఉంటే, ఇటీవల పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్, బీహార్ లలో ఉత్పన్నమైన బంగాళ దుంప కొరత సంక్షోభాన్ని నివారించగలిగేవారు. త్వరగా పాడైపోయే సరుకుల సంరక్షణకు సాంకేతికత, ప్రభుత్వ విధానం, రైతుల భాగస్వామ్యం అన్నీ కలిస్తే ఈ సమస్యను రూపుమావవచ్చని నేను భావిస్తున్నాను.

ఇటీవల నేషనల్ జియోగ్రాఫిక్ పత్రిక (ఫిబ్రవరి 2018) సంచికలో "చైనాకు ఎవరు తిండి పెడతారు" అన్న ప్రశ్నను లేవనెత్తింది.

తక్కువ భూమి నుండి అత్యధిక జనాభాకు ఆహారం అందించాల్సిన అవసరం ఉన్న మన దేశంలో "భారత్ కు ఎవరు తిండి పెడతారు" అన్న ప్రశ్నను మనందరం అడగవలసిన ఆవశ్యకత ఉన్నది. ఈ సమస్యను పరిష్కరించే దిశగా ప్రస్తుత బడ్జెట్ ప్రక్రియను ప్రారంభించింది.

■




### ప్రధానమంత్రి పరిశోధక పారితోషిక పథకం:

విద్వత్తుగల శాస్త్ర సాంకేతిక పరిశోధక విద్యార్థులకు నెలకు 70-80 వేల పారితోషికంతో పాటు, విదేశాలలో పరిశోధన అవకాశాలు పొందిన వారికి అదనంగా రెండు లక్షల రూపాయల సహాయాన్ని అందించేందుకు ఈ పథకాన్ని ప్రకటించారు. ఐఐటి, ఐఐఎస్, ఐఐఎం వంటి ఉన్నత విద్యా సంస్థలలో పోస్టుగ్రాడ్యుయేషన్లో 8.5 కన్నా అధికంగా సి.జి.పి.ఎ. పొందిన విద్యార్థులు దీనికి అర్హులు.

### యోజన చందాదారులకు సూచన:

యోజన తెలుగు మాస పత్రిక డిజిటలైజ్ అయింది. దీనితో ఒక సంవత్సర చందాదారునికి సాలుకు 12 సంచికలు పంపటానికి మాత్రమే వీలవుతుంది. అనగా ఇప్పటి వరకు జరుగుతున్నట్లుగా సంచిక అందలేదని తెలిపితే మరో కాపీని పంపటానికి ఇకపై వీలవదు. కనుక చందాదారులు తమ చిరునామాకు సంబంధించిన పోస్టల్ విభాగంతో తమ ఏర్పాట్లు తామే గట్టిగా చేసుకోవాలి, గమనించగలరు.

– సీనియర్ ఎడిటర్

# ప్రజారోగ్యానికి మోగిన ఢంకా

– ప్రొఫెసర్ శ్రీనాథ్ రెడ్డి



**2018–19 కేంద్రబడ్జెట్ ప్రజారోగ్యానికే పెద్దపీట వేసింది. వైద్యవ్యవస్థల్లో సామర్థ్యాలను విశేషంగా పెంచాల్సి ఉంటుంది. 2020 నాటికి మొత్తం బడ్జెట్‌లో ఆరోగ్య రంగం కేటాయింపులు ఎనిమిది శాతాన్ని మించగల రీతిలో బడ్జెట్ కేటాయింపులు పెంచాలని రాష్ట్రాలను ఎన్‌హెచ్‌పి కోరుతోంది. కేంద్రప్రభుత్వం తన వంతుగా ప్రజారోగ్యంపై పెట్టుబడిని పెంచుతున్నందుకు దీటుగా రాష్ట్రాలు కూడా పెంచడం అత్యంత అవసరం. ఈ చర్యలన్నింటినీ సమీకృతంగా చేపట్టగలిగినప్పుడే సార్వత్రిక ఆరోగ్య కవరేజ్ కల్పన బాటలో నిర్దేశిత సమయంలో భారత్ పురోగమించి విజయం సాధించగలుగుతుంది.**

గత దశాబ్ది కాలంగా ప్రజారోగ్య రంగంపై ఆసక్తి గల వర్గాలు బడ్జెట్లకు ముందు ప్రకటించే ఆశలు, బడ్జెట్ ప్రతిపాదనల అనంతరం వెలిబుచ్చే అభిప్రాయాలపై మీడియాలో వచ్చిన వార్తల్లోని పదాలను తదుపరి సంవత్సరాల్లో కేంద్ర బడ్జెట్లలో యథాతథంగా ఉపయోగించడం పరిపాటి అయింది. కనీసం రానున్న బడ్జెట్లో అయినా ఆరోగ్య రంగానికి కేటాయింపులు గణనీయంగా పెంచాలన్న ఆకాంక్ష బడ్జెట్లకు ముందు వెలువరించడం, ఆ ఆకాంక్ష తీరకపోవడంతో బడ్జెట్ అనంతరం ఆక్రోశం ప్రకటించడం సాధారణంగా మారిపోయింది. అయితే జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ లేదా నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌ఎం), తదుపరి కార్మిక శాఖ నిర్వహణలో రాష్ట్రీయ స్వాస్థ్య బీమా యోజన (ఆర్‌ఎస్‌బిఎవై) ప్రకటించిన సమయాల్లో కొంత ఆనందం వ్యక్తం అయింది. ఆ రెండు సందర్భాలు మినహా బడ్జెట్లలో ఆరోగ్య రంగం నిర్లక్ష్యానికి గురవుతూనే ఉంది. ఈ విషయంలో 2018 బడ్జెట్ భిన్నంగా నిలిచింది. ఆరోగ్య సంరక్షణ రంగానికి చెందిన పలు ప్రధాన చొరవలతో ఆ రంగంలోని వృత్తి నిపుణులు, మీడియా, ప్రజల్లో బడ్జెట్ ఎంతో ఉత్సుకత రేకెత్తించింది. ఎంతో ఆశావహమైన ఈ ప్రతిపాదనల నుంచి ఆరోగ్య సంరక్షణకు ఎంత ప్రయోజనం చేకూరుతుంది, ఎలా చేకూరుతుంది అనే అంశంపై చర్చలకు కూడా తావిచ్చింది. ప్రభుత్వం బడ్జెట్లో ప్రకటించిన ఈ రెండు చొరవలు ఆయుష్మాన్ భారత్ కార్యక్రమం కింద ఒకే ఛత్రం కిందకు తీసుకువచ్చారు. దేశంలోని లక్షన్నర ఆరోగ్య ఉపకేంద్రాలను సమగ్ర ప్రాథమిక ఆరోగ్య రక్షణ (సిపిహెచ్‌సి) ప్రోత్సాహక పథకం కింద ఆరోగ్య మరియు వెల్‌నెస్ సెంటర్లుగా (హెచ్‌డబ్ల్యుసి) మార్చనున్నట్టు ప్రకటించారు. ఈ కోవలోని రెండో కార్యక్రమానికి జాతీయ ఆరోగ్య సంరక్షణ పథకం (ఎన్‌హెచ్‌పిఎస్) అని నామకరణం చేశారు. దీని కింద దేశంలోని 10 కోట్లకు పైగా నిరుపేద కుటుంబాల సభ్యులకు వైద్యం కోసం ఆస్పత్రిలో చేరాల్సివస్తే ఏడాదికి 5 లక్షల రూపాయల కవరేజ్ కల్పిస్తారు.

ప్రాథమిక ఆరోగ్య సర్వీసుల కోసం ప్రస్తుతం పని చేస్తున్న ఎన్‌ఆర్‌హెచ్‌ఎం కోసం ఏర్పాటైన వేదిక పైనే సిపిహెచ్‌సిని నిర్మిస్తారు. ఎన్‌ఆర్‌హెచ్‌ఎం కేవలం శిశు, మాతృత్వ ఆరోగ్య సర్వీసులకే పరిమితం కాగా 2017 జాతీయ ఆరోగ్య విధానం కింద అమలుపరుస్తున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమం (ఎన్‌హెచ్‌ఎం) నిరంతర, సమగ్ర ప్రాథమిక ఆరోగ్య రక్షణకు ఒక సాధనంగా నిలుస్తుంది. అంటే ఇంతవరకు ఎవరూ పెద్దగా దృష్టి సారించని అంటువ్యాధులు కాని వ్యాధులు (ఎన్‌సిడి), మానసిక ఆరోగ్య

అధ్యక్షులు, పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా సంస్థ, న్యూఢిల్లీ.
E-mail : ksrinath.reddy@phfi.org

సమస్యలకు కూడా ఈ సేవలను విస్తరించాల్సి ఉంటుంది. స్థూలంగా చెప్పాలంటే మాతృత్వ, శిశు ఆరోగ్య సేవలు, అంటువ్యాధులు కానివి, అంటువ్యాధులు అన్నీ ఒక్కటిగా మారి సామాజిక ఆరోగ్య ప్రచార ప్రయత్నాలకు కొత్త ఉత్తేజం ఇచ్చే ఒక వేదికగా ఎన్‌హెచ్‌ఎం మారుతుంది.

దీర్ఘకాలిక మొండి వ్యాధులకు ద్వితీయ, తృతీయ స్థాయిల్లో చికిత్స అందించిన అనంతరం వైద్యుల సలహా మేరకు చికిత్సానంతర ప్రాథమిక ఆరోగ్య సంరక్షణకు దీర్ఘకాలిక, నిరంతర సంరక్షణ అవసరం అవుతుంది. శిశుజననం అనంతర ఆరోగ్య సంరక్షణ సేవలు, క్షయ, హెచ్‌ఐవి-ఎయిడ్స్‌కు అందిస్తున్న చికిత్సలో భాగంగా చికిత్సానంతర సందర్శనలు ఇప్పటివరకు ఉన్నప్పటికీ తీవ్రత అధికంగా ఉన్న కేసులకు మాత్రమే అవి పరిమితం అయ్యాయి. రక్తపోటు, మానసిక ఆరోగ్య రుగ్మతలు తీవ్రంగా ఉన్న పరిస్థితుల్లో కూడా దీర్ఘకాలిక ఆరోగ్య సంరక్షణ అవసరం పెరుగుతోంది. ఆరోగ్య ప్రచారోద్యమంలో భాగంగా సామాజిక స్థాయి ఆరోగ్య విద్యా కార్యక్రమాలు, ఆరోగ్య సంరక్షణ కేంద్రం స్థాయిలో వ్యక్తిగత కౌన్సెలింగ్ వంటి సేవలు ప్రాథమిక ఆరోగ్య విభాగంలో ఇప్పటివరకు నిర్లక్ష్యానికి గురవుతూ వస్తున్నాయి. సమాజంలో ఆరోగ్యవంతమైన ఆహారాలు, నిరంతర వ్యాయామ కార్యక్రమాల కోసం ప్రచారం జరుగుతున్న తీరులోనే పొగాకు దురలవాటు నుంచి దూరం చేసే సేవలు కూడా చేపట్టాల్సిన అవసరం ఉంది.

ఆరోగ్య ఉపకేంద్రాలను హెచ్‌డబ్ల్యుసిలుగా మార్చాలన్న ప్రతిపాదన సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సంరక్షణకు, దాని కొనసాగింపునకు బాటలు వేస్తుంది. మౌలిక ఆరోగ్య సేవలను గ్రామీణ ప్రజల ముంగిటికి తెస్తుంది. ఆరోగ్య కేంద్రం స్థాయిలో అందించే ఆరోగ్య వసతులకు తోడుగా స్థానిక సమాజం స్థాయిలో కూడా సేవలు విస్తరించడం వల్ల ఆరోగ్య సంరక్షణ, వ్యాధుల నివారణ ప్రచారం బలోపేతం అవుతుంది. ప్రస్తుత సిబ్బందికి అదనంగా నర్సు ప్రాక్టీషనర్ల సహాయంతో ఫిజిషియన్ రహితంగా సేవలందించే సంస్థల ప్రవేశం వల్ల హెచ్‌డబ్ల్యుసి స్థాయిలో అత్యవసర ఔషధాలు, వ్యాధి నిర్ధారణ సేవలు ఉచితంగా అందించే వీలు కలుగుతుంది. అలాగే ప్రస్తుతం అమలు జరుగుతున్న వివిధ వ్యాధి నిరోధక కార్యక్రమాలు డెలివరీ పాయింట్ వద్ద సమీకృతం అవుతాయి. ఇంతవరకు సమీకృతం కాకుండా వేర్వేరుగా ఉండిపోయిన గణాంకాలు, సమాచారాన్ని సమాచార సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో హెచ్‌డబ్ల్యుసిలు సమీకృతం చేయగలుగుతాయి. ఆరోగ్య సూచికల సమర్థ పర్యవేక్షణకు ఇది దోహదపడుతుంది. టెలీమెడిసిన్, మొబైల్ ఫోన్ టెక్నాలజీలను సమర్థవంతంగా ఉపయోగించుకుని సుదూర ప్రాంతాల్లోని వైద్యుల సేవలను కూడా చేరువ చేయడం సాధ్యమవుతుంది.

హెచ్‌డబ్ల్యుసిలను చైతన్యవంతం చేయడం ఆహ్వానించదగిన పరిణామమే అయినప్పటికీ ప్రాథమిక ఆరోగ్య సేవలు బలోపేతం చేసే కృషి ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలకు కూడా విస్తరించాలి. అయితే జాతీయ ఆరోగ్య కార్యక్రమానికి చేసిన బడ్జెట్ కేటాయింపులు మాత్రం ప్రభుత్వం ప్రకటించిన కట్టుబాట్లకు దీటుగా లేవు. వాస్తవానికి కేటాయింపులు గత ఏడాది బడ్జెట్ సవరణల అంచనాల కన్నా2.1 శాతం తగ్గాయి. ఎన్‌హెచ్‌ఎంలో అంతర్భాగం అయిన పట్టణ ఆరోగ్య కార్యక్రమాన్ని బడ్జెట్లో పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. పట్టణ ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం రూపకల్పన, వితరణ రెండూ నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు పెరిగిపోవడం, పట్టణాల్లో మురికివాడలు తామరతంపరగా పెరిగిపోవడం, అల్పాదాయ వర్గాల సంఖ్య కూడా పెరిగిపోవడం వంటి పరిణామాలన్నీ గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు కూడా ప్రాథమిక ఆరోగ్య సేవలను విస్తరించా ల్సిన ఆవశ్యకతను ఎత్తి చూపుతున్నాయి. ఇప్పుడు పట్టణ జనాభాకి కూడా హెచ్‌డబ్ల్యుసిల అవసరం ఉంది. ప్రయత్నాలు విస్తరిస్తున్న కొద్ది హెచ్‌డబ్ల్యుసిల కోసం చేసిన 1200 కోట్ల రూపాయల కేటాయింపును పెంచాల్సి ఉంటుంది.

హెచ్‌డబ్ల్యుసి వ్యవస్థను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడానికి మానవ వనరులు ఒక ప్రధాన సవాలు. డాక్టర్లు తగినంత సంఖ్యలో అందుబాటులో లేకపోవడం పిహెచ్‌సిలకు పెద్ద అవరోధంగా ఉండగా హెచ్‌డబ్ల్యుసిలను నాన్ ఫిజిషియన్ ఆరోగ్య నిపుణులతోనే నడపాల్సి ఉంటుంది. ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ అవసరాలు తీర్చడానికి ప్రత్యేకంగా రూపొందించిన మూడు సంవత్సరాల డిగ్రీ చదివిన నర్సు ప్రాక్టీషనర్లు, కమ్యూనిటీ హెల్త్ అసిస్టెంట్లతో మధ్యశ్రేణి ఆరోగ్య నిపుణులను తయారుచేయాల్సిఉంది. ఆయుష్ గ్రాడ్యుయేట్లకు (సాంప్రదాయిక వైద్యవిధానాల్లో శిక్షణ పొందిన వారు) అల్లోపతిక్ వైద్యంలో బ్రిడ్జి కోర్సు నిర్వహించి వారి సేవలు ఉపయోగించుకోవాలన్న ప్రతిపాదన వివాదాస్పదమైనది. అయితే వారికి పోటీ సామర్థ్యం గల సాంప్రదాయిక వైద్య విధానాల్లో చికిత్స అందించేందుకు ఆయుష్ ప్రాక్టీషనర్లను హెచ్‌డబ్ల్యుసిల్లో నియమించడం ఆదర్శనీయంగా ఉంటుంది. ఆక్సిలరీ నర్సులతో పాటు మగ మల్టీపర్పస్ వర్కర్లను కూడా నియమించాల్సిన అవసరం ఉంది. అలాగే ఔషధాలు అందించడంతో పాటు వైద్యపరీక్షలు కూడా నిర్వహించే సామర్థ్యాలున్న లాబ్ టెక్నీషియన్లను కూడా నియమించాలి. హెచ్‌డబ్ల్యుసిలకు అవసరం అయిన మానవ వనరులను తయారుచేసుకోవడం ఒక పెద్ద ప్రయత్నమే అయినప్పటికీ ఆ ప్రయత్నం వల్ల చాలా మంది యువతకు ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తాయి. దాని వల్ల సమాజానికి చేరువలోనే ఆరోగ్య సంరక్షణ అందించడం సాధ్యం అవుతుంది.

రాష్ట్రీయ స్వాస్థ్య బీమా యోజన (ఆర్ఎస్‌బివై) నుంచి నేర్చుకున్న పాఠాలు, అనుభవాలపై ఎన్‌హెచ్‌పిఎస్ నిర్మాణం జరుగుతుంది. ఆర్ఎస్‌బివై ద్వారా పేదలకు ద్వితీయ శ్రేణి ఆరోగ్య సంరక్షణ అందుబాటులోకి వచ్చినా దాని వార్షిక పరిమితి ఒక్కో కుటుంబానికి 30 వేల రూపాయలే. కొన్ని రాష్ట్ర

ప్రభుత్వాలు ఒక్కో కుటుంబానికి ఏడాదికి లక్ష నుంచి మూడు లక్షల రూపాయల వరకు కవరేజ్ కల్పిస్తున్న రాష్ట్రస్థాయి ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలతో అది పోటీ పడాల్సివస్తుంది. ప్రధానంగా చేతి నుంచి భరించిన ఆరోగ్య సంరక్షణ వ్యయాలకు, అత్యవసర వైద్య వ్యయాలకు, వైద్యవ్యయాల కారణంగా ఏర్పడే పేదరికానికి అది రక్షణ కల్పించడంలేదు. అయితే ప్రభుత్వ, ప్రైవేటు వైద్య నిపుణులను కూడగట్టగలగడం, శక్తివంతమైన సమాచార సాంకేతిక వ్యవస్థ ఏర్పాటు చేసుకోవడం ఆర్ఎస్‌బివై నుంచి అందుకునే అనుభవం. ప్రాథమిక ఆరోగ్య సంరక్షణలోని ఈ అనుసంధానతా లోపమే కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కల్పిస్తున్న ఆరోగ్య బీమా పథకాల ప్రభావం జనాభా ఆరోగ్య సూచికలపై పెద్దగా లేకపోవడానికి కారణం.

ఎన్‌హెచ్‌పిఎస్ 10 కోట్ల పేద, నిరాదరణకు గురవుతున్న వర్గాల కుటుంబాలకు ఏడాదికి ఐదు లక్షల రూపాయల కవరేజ్ కల్పిస్తుంది. దీని వల్ల ఆరోగ్య సంరక్షణ భారంతో కుటుంబాలు కుంగిపోవడాన్ని నివారించడం సాధ్యమవుతుంది. కాని ఔట్ పేషెంట్ వ్యయాలకు ఎలాంటి కవరేజ్ ఇవ్వకపోవడం వల్ల చేతి నుంచి చేసే వ్యయాలను మాత్రం నిలువరించడం సాధ్యం కాదు. హెచ్డబ్ల్యుసి, ఇతర ప్రాథమిక ఆరోగ్య వసతుల పటిష్ఠం చేసే చర్యల్లో భాగంగా ఈ అంశాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలి. ద్వితీయ, తృతీయ శ్రేణి వైద్య అవసరాలు తగ్గాలన్నా, మరింత అడ్వాన్స్‌డ్ చికిత్సకు రిఫరెన్స్‌లను నిరోధించగలగాలన్నా ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ సేవల సమర్థత పెంచాలి. సమర్థవంతమైన ప్రాథమిక ఆరోగ్య సర్వీసులు అందుబాటులో లేకపోవడం వల్ల ఎన్‌హెచ్‌పిఎస్ పై భారం పెరిగిపోయి ఆరోగ్య బడ్జెట్ తరిగిపోయే ప్రమాదం ఉంది. అలాగే ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ, ప్రభుత్వ ఆస్పత్రుల పటిష్ఠీకరణ కోసం నిధుల కొరత ఏర్పడుతుంది.

ఈ ఏడాది అక్టోబర్‌లో ప్రారంభం కాబోయే ఈ పథకానికి బడ్జెట్లో కేటాయించింది రెండు వేల కోట్ల రూపాయలు మాత్రమే అయినప్పటికీ ఎన్‌హెచ్‌పిఎస్ పూర్తి స్థాయిలో ఆచరణీయం అయ్యే సమయానికి నిధుల అవసరం ఐదు నుంచి ఆరు రెట్లు పెరుగుతుంది. ఈ పథకానికి రాష్ట్ర ప్రభుత్వాలు 40 శాతం వాటా అందించాల్సి ఉంటుంది. వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు అమలుపరుస్తున్న రాష్ట్రస్థాయి బీమా పథకాలను ఎన్‌హెచ్‌పిఎస్ లో విలీనం చేయడాన్ని ప్రోత్సహిస్తారు. దీని వల్ల వనరులు విస్తరించడంతో పాటు కవరేజ్ ఇవ్వాల్సిన జనాభా పరిమాణం కూడా పెరుగుతుంది. అదే సమయంలో ఇలాంటి విలీనం వల్ల రాష్ట్ర సరిహద్దులు దాటి తిరుగుతూ ఉండే వారికి పోర్టబులిటీ ఏర్పడుతుంది. అయితే ఇందుకోసం దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న రాజకీయ పక్షాల మధ్య ఏకాభిప్రాయ సాధన అవసరం.

జాతీయ ఆరోగ్య పరిరక్షణ పథకం (ఎన్‌హెచ్‌పిఎస్) కోసం ఎంపిక చేసిన ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల నుంచి సేవలు న్యాయబద్ధంగా కొనుగోలు చేయడానికి వ్యూహాత్మక కొనుగోలు విధానం అనుసరించనున్నారు. కవర్ చేయాల్సిన వ్యాధులు, పరీక్షలు, చికిత్సల ఎంపిక కూడా చాలా కీలకం. ప్రమాణాత్మకమైన క్లినికల్ మేనేజ్‌మెంట్ మార్గదర్శకాలను, నాణ్యతా ప్రమాణాలను, ప్రజారోగ్యంపై దాని ప్రభావాన్ని కూడా మదింపు చేసుకోవాల్సి ఉంటుంది. అలాగే ఎవరైనా ఫ్రాడ్‌కు పాల్పడితే దాన్ని గుర్తించగల, ఫిర్యాదుల సమర్థ పరిష్కార యంత్రాంగాలను అభివృద్ధి చేయాలి. ప్రజలు సమర్థవంతంగా దీన్ని వినియోగించుకోవాలంటే అధిక సంఖ్యలో ప్రజా భాగస్వామ్యం సాధించేందుకు ఎన్‌హెచ్‌పిఎస్ అందించే ప్రయోజనాలపై ప్రజలను చైతన్యవంతులను (బీమా అక్షరాస్యత) చేయాలి. అన్ని రకాల రక్షణలు ఏర్పాటు చేసుకోకపోతే కృత్రిమ డిమాండు (అనవసర వైద్య పరీక్షలు, చికిత్సలు) పెరిగిపోయి వ్యయాలు అదుపు తప్పిపోయే ప్రమాదం ఉంది.

ఎన్‌హెచ్‌పిఎస్ నిర్వహణ ఒక ట్రస్టు లేదా బీమా కంపెనీ ద్వారా చేపడతారు. అయితే అమలులో అవసరమైన వారి ఎంపిక బాధ్యత మాత్రం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకే వదిలివేస్తారు. ప్రభుత్వం ఏర్పాటు చేసే ట్రస్టు అయితే వ్యయాలపై అదుపు ఉంచుతూ మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించే ఆస్కారం ఉంటుంది. అదే వ్యూహాత్మక సేవల కొనుగోలు, చెల్లింపుల విభాగంలో ముందస్తు అనుభవం కలిగి ఉన్న బీమా కంపెనీ అయితే నిర్వహణ వ్యయాలు అధికంగా ఉంటాయి. వినియోగ రేట్లు పెరిగిన కొద్దీ ప్రీమియం కూడా అధికంగా డిమాండు చేయవచ్చు. ఈ రెండు మార్గాల్లో ఏది ఎంచుకున్నా ప్రీమియం చెల్లించేది మాత్రం ప్రభుత్వమే. వ్యక్తిగత బీమా పథకాలకు ఇది భిన్నంగా ఉన్నప్పటికీ రిస్క్ పూలింగ్ సిద్ధాంతం రెండింటికీ సమానంగానే వర్తిస్తుంది. రిస్క్ పూల్ ఎంత పెద్దగా ఉంటే క్రాస్ సబ్సిడీ అంత ఆరోగ్యవంతంగా ఉండి ప్రీమియం తక్కువ స్థాయిలో ఉంచేందుకు వీలు కలుగుతుంది. ఎన్‌హెచ్‌పిఎస్ పేదలు, నిరాదరణకు గురవుతున్న వర్గాల కుటుంబాలకే పరిమితం అయినప్పటికీ ప్రభుత్వ పన్ను ఆదాయాల నుంచే దీనికి కావలసిన నిధులు అందించవలసి ఉంటుంది గనుక ఈ రెండు వర్గాల్లోకి రాని వారు కూడా ఎన్‌హెచ్‌పిఎస్ నిర్ణయించిన ప్రీమియం చెల్లించడం ద్వారా దీని పరిధిలోకి వచ్చే ప్రయత్నం చేయవచ్చు.

మరింత ఎక్కువ సంఖ్యలో ప్రాథమిక వైద్యులు, స్పెషలిస్టులను తయారుచేసుకోవలసిన అవసరానికి దీటుగానే జిల్లా స్థాయి ఆస్పత్రులను కూడా పటిష్ఠం చేసుకోవాల్సిన అవసరం ఉంది. అప్‌గ్రేడ్ చేసిన జిల్లా ఆస్పత్రులకు అనుబంధంగా 24 కొత్త వైద్య కళాశాలలు ఏర్పాటు చేయనున్నట్టు బడ్జెట్లో ప్రకటించారు. ప్రతి మూడు పార్లమెంటరీ నియోజకవర్గాలకు ఒక వైద్యకళాశాలను కూడా ప్రతిపాదించారు. ప్రైవేటు రంగ పెట్టుబడులు కొన్ని రాష్ట్రాలకే పరిమితం అయినందు వల్ల ప్రభుత్వం వీటి కోసం అధికంగా ఖర్చు చేయాల్సి


ఉంటుంది. గత ఏడాది సవరించిన అంచనాల కన్నా స్థూల బడ్జెట్ కేటాయింపుల్లో పెరుగుదల కేవలం 2.8 శాతమే. కొత్త వైద్యకళాశాలల ఏర్పాటుకు కేటాయింపులు 12.5 శాతం తగ్గించారు. బడ్జెట్ కేటాయింపులు ఏడాదికేడాది పెంచుకుంటూ పోకపోతే 2025 నాటికి ప్రజారోగ్యంపై ప్రభుత్వ వ్యయాలను జిడిపిలో 2.5 శాతానికి పెంచడం అసాధ్యమే అవుతుంది.

ఆరోగ్య రంగం తీరును నిర్దేశించగల కొన్ని సామాజిక, పర్యావరణ అంశాలపై కూడా బడ్జెట్లో దృష్టి పెట్టారు. క్షయ వ్యాధిగ్రస్తుల్లో పౌష్టికాహారం పెంచేందుకు నెలవారీ స్టైపెండ్‌ను 500 రూపాయలకు పెంచడం ద్వారా ఈ ఏడాది 600 కోట్ల రూపాయలు కేటాయిస్తున్నట్టు ప్రకటించారు. దీని వల్ల వారిలో వ్యాధినిరోధకత పెరిగి చికిత్సకు మంచి ఫలితం లభిస్తుంది. మరిన్ని మరుగుదొడ్లు నిర్మించడం ద్వారా స్వచ్ఛభారత్ కార్యక్రమంలో అంతర్భాగం అయిన పారిశుధ్యం విస్తరణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారు. దీని వల్ల బహిరంగ మలమూత్ర విసర్జన ద్వారా ఆరోగ్యానికి కలిగే హాని తగ్గుతుంది. దేశంలో ప్రజారోగ్యాన్ని దెబ్బ తీస్తున్న రెండో మహమ్మారి వాయుకాలుష్యం. వ్యవసాయ వ్యర్థాలను కాల్చివేయడానికి బదులు సమర్థ వంతంగా నిర్మూలించే విధానాలు అమలు పరిచేందుకు ఢిల్లీ చుట్టుపక్కల రాష్ట్రాలకు ఆర్థిక సహాయం ప్రకటించారు. మరింత అధిక సంఖ్యలో గ్రామీణ మహిళలకు వంటగ్యాస్ కనెక్షన్లు అందించేందుకు ఉజ్వల స్కీమ్ విస్తరించబోతున్నారు. బయోమాస్ ఇంధనాలు కాల్చడం వల్ల ఏర్పడే పొగ ద్వారా సంక్రమించే వ్యాధుల నుంచి వారి పిల్లలకు రక్షణ కలుగుతుంది. వాయు కాలుష్యాన్ని అరికట్టినట్టయితే శ్వాసకోశ వ్యాధులు, హృద్రోగం ముప్పు తగ్గడంతో పాటు బాల్యదశలోనే వచ్చే ఉబ్బసం, శ్వాసకోశ సంబంధిత అంటువ్యాధులు, మధుమేహం అదుపు చేయగలుగుతారు.

2018 కేంద్రబడ్జెట్ ప్రజారోగ్యానికే పెద్దపీట వేసింది. ఇప్పటి నుంచి కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లలో ఆరోగ్య రంగానికి కేటాయింపులు పెంచే తీరు పైనే ఎంతో ఆశలు రేకెత్తించే ధోరణిలో ప్రకటించిన ఈ పథకం విజయవంతం కావడం అనేది ఆధారపడి ఉంటుంది. అలాగే వైద్యవ్యవస్థల్లో సామర్థ్యాలను విశేషంగా పెంచాల్సి ఉంటుంది. 2020 నాటికి మొత్తం బడ్జెట్‌లో ఆరోగ్య రంగం కేటాయింపులు ఎనిమిది శాతాన్ని మించగల రీతిలో బడ్జెట్ కేటాయింపులు పెంచాలని రాష్ట్రాలను ఎన్‌హెచ్‌పి కోరుతోంది. కేంద్రప్రభుత్వం తన వంతుగా ప్రజారోగ్యంపై పెట్టుబడిని పెంచుతున్నందుకు దీటుగా రాష్ట్రాలు కూడా పెంచడం అత్యంత అవసరం. అలాగే అధిక నాణ్యత గల సేవలందించేందుకు బహుళ స్థాయిల్లో బహుళ సామర్థ్యాలు గల కార్మికశక్తిని తయారుచేసుకునేందుకు పెట్టుబడులు పెంచడం కూడా అవసరం. నియంత్రణ, పర్యవేక్షణ వ్యవస్థలను కూడా బలోపేతం చేయాలి. ఈ చర్యలన్నింటినీ సమీకృతంగా చేపట్టగలిగినప్పుడే సార్వత్రిక ఆరోగ్య కవరేజ్ కల్పన బాటలో నిర్దేశిత సమయంలో భారత్ పురోగమించి విజయం సాధించగలుగుతుంది. ఇప్పుడే దానికి ఢంకా బజాయించారు, ఇక ఆ దిశగా ప్రయాణం ప్రారంభం కావాలి. ■

---


## ఆయుష్మాన్ భారత్ యోజన:




ఇటీవల కేంద్ర ఆర్థిక మంత్రి బడ్జెట్లో ప్రకటించిన బృహత్ ఆరోగ్య పథకం, "ఆయుష్మాన్ భారత్ యోజన" వల్ల 50 కోట్లమందికి పైగా ప్రజలకు ప్రయోజనం కలుగుతుంది. దేశ ఆరోగ్య రంగంలో ఇదో బృహత్తర పథకం. దేశంలో అనేకమంది మధుమేహం, కేన్సర్, కిడ్నీ, గుండె జబ్బులు వంటి తీవ్ర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. వీరికి, పేదరికపు రేఖకు దిగువునున్న కుటుంబానికి ఐదు లక్షల రూపాయల చొప్పున వైద్య ఖర్చులనందించేందుకు ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ జాతీయ ఆరోగ్య పరిరక్షణ కార్యక్రమం కింద 10 కోట్ల కుటుంబాలకు పేదలకు ఆరోగ్యభద్రత కల్పిస్తారు. రూ. 1200 కోట్ల వ్యయంతో 1.5 లక్షల వెల్‌నెస్ కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. ఈ కేంద్రాలలో ఉచితంగా వైద్య సేవలను, మందులను అందచేస్తారు. అరుణాచల్ ప్రదేశ్‌లో ఒక వైద్య విద్యాలయానికి శంఖుస్థాపన చేస్తూ, ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ పథకం ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య పథకమనీ, ఇంత భారీ పథకాన్ని అమలుచేయడంలో ప్రైవేటు పెట్టుబడులకు ప్రోత్సాహముంటుందని కూడ అన్నారు.

# ప్రగతి పథంలో భారతీయ జిల్లాలు

- అమితాభ్ కాంత్



కేంద్ర ప్రభుత్వం ఇటీవల, "ప్రగతిపథంలో ఔత్సాహిక జిల్లాల రూపాంతరం" అనే ఒక కార్యక్రమాన్ని ప్రారంభించింది. క్విట్ ఇండియా ఉద్యమ 75వ వార్షికోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి జిల్లా కలెక్టర్లతో ఒక వీడియో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన, "అత్యంత వెనుకబడిన నూరు జిల్లాలను అభివృద్ధి పథాన నడపగలిగితే, మొత్తం దేశం అభివృద్ధి చెందుతుంది" అన్నారు. మొత్తంమీద ఒక విజయవంతమైన పల్స్ పోలియో వంటి కార్యక్రమాన్ని ఉదాహరణగా తీసుకుంటే తేలిందేమంటే, ప్రజా ప్రాతినిధ్యం లేకుండా ఏ కార్యక్రమం, పథకం విజయవంతం కాదు అని.

మన ఆర్థిక వ్యవస్థ, వేగంగా ప్రగతి పథంలో దూసుకుపోతున్నది. ప్రపంచ బ్యాంకు, మూడీస్ పెట్టుబడిదారుల సేవ కేంద్రం వంటి అంతర్జాతీయ సంస్థలు మన ఆర్థిక వ్యవస్థ 2018లో మళ్ళీ పుంజుకుని ప్రగతి వేగాన్ని అందుకుంటుందని అంచనా వేశాయి. ప్రపంచ బ్యాంకువారి, "సులువుగా వ్యాపారం చేసే వెసులుబాటు" సూచిలో మనదేశం భారీ ప్రగతితో 42వ స్థానానికి చేరింది. ఆర్థిక ప్రగతి సూచికలన్నీ అశావహంగా ఉండగా, మన సామాజిక రంగం మాత్రం బారీ సవాళ్ళను ఎదుర్కొంటున్నది. మానవాభివృద్ధి నివేదికలో మొత్తం 188 దేశాలలో, మనదేశం 131వ స్థానంలో ఉన్నది. ఐక్యరాజ్యసమితి అభివృద్ధి మండలివారి ప్రపంచ ఆహారసూచిలో 119 దేశాలలో, 100వ స్థానంలో ఉన్నది. జాతీయ కుటుంబ–ఆరోగ్య తాజా సర్వే ప్రకారం, మన దేశంలో ప్రతి రెండవ మహిళ రక్త హీనతతో బాధపడుతున్నది. ప్రతి మూడవ బాలుడు/బాలిక పెరుగుదల లోపంతో బాధపడుతున్నారు. ప్రతి నాలుగవ బాలుడు/ బాలిక పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. ప్రతి ఐదవ బాలుడు/బాలిక నిస్సత్తువతో డస్సిపోయి ఉన్నారు. దేశంలో నిర్వహించిన ఇతర సర్వేలుకూడ ఇలాంటి నిరాశాజనక ఫలితాలనే చూపుతున్నాయి.


అయితే కొంత లోతుగా పరికించినట్లయితే, ఈ ఫలితాలన్నీ, జాతీయ స్థాయిలో కనిపించేటంత ఆందోళనకరం ఏమీ లేవని తెలుస్తున్నది. ఉదాహరణకు, పెరుగుదల లోపించిన పిల్లల శాతం కేరళలో 19.7, బీహార్‌లో 48.3, తక్కువ బరువు ఉన్న పిల్లలు మిజోరంలో 11.9శాతం, జార్ఖండ్ లో 47.8 శాతం, శిశు మరణాల రేటు, ప్రతి వెయ్యి జననాలకు అండమాన్–నికోబార్ దీవులలో 11.9 శాతం, ఉత్తరప్రదేశ్‌లో 64 శాతం, మాతృమరణాల రేటు ప్రతి లక్షమంది తల్లులకు కేరళలో 61 మంది, అసోంలో 300 మంది. మొత్తం నాలుగైదు జిల్లాలలోని గణాంకాలు మొత్తం దేశ ముఖచిత్రాన్నే తప్పుగా చూపుతున్నాయి. ఒకడుగు ముందుకేస్తే, వివిధ ప్రభుత్వ పథకాలన్నింటినీ నిష్పాక్షిక పర్యవేక్షణతో 3–5 సంవత్సరాల గడువులో ఖచ్చితంగా అమలు చేయాలి. దేశంలోని వివిధ ప్రాంతాలలో వివిధ రకాలుగా ఉన్న సామాజిక, ఆర్థికవృద్ధి ప్రమాణాలను 1960 ల్లోనే ప్రభుత్వం గమనించింది. మొదట్లో వెనుకబడినవిగా గుర్తించిన జిల్లాలు బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ వంటి కొద్ది రాష్ట్రాలకు చెందినవి మాత్రమే (అందుకే ఈ నాలుగు రాష్ట్రాలను అకాలంలో బీమారు రాష్ట్రాలనే వారు).

ముఖ్య కార్యనిర్వహణాధికారి, నీతీ అయోగ్.
E-mail : amithabh.kant@nic.in

వివిధ కమిటీలు సిఫారసు చేసిన పథకాలు, కార్యక్రమాలు వర్గాల వారీగా, ప్రాంతాల వారీగా అమలవుతున్నాయి. వీటన్నిటిపైనా ఒక కేంద్రీకృత నియంత్రణ లోపించింది. కేటాయించిన నిధులలో, కొంత శాతం మాత్రమే లక్షిత వర్గాలకు చేరుతున్నట్లు నివేదికలు తెలియచేస్తున్నాయి. అంతే కాదు, వీటి అమలు ఫలితాలపై విశ్వసనీయ సమాచారం దొరకడం కూడ గగనమైంది. మరొక సమస్య ఏమంటే ఒక ప్రాంతంలో ఒక సమస్యకు ఒక నిర్దుష్ట పరిష్కారం జవాబయితే, అదే మంత్రం మరో చోట ఇటువంటి సమస్య పరిష్కారానికి పనిచేయదు. మొత్తంమీద ఒక విజయవంతమైన పల్స్ పోలియో వంటి కార్యక్రమాన్ని ఉదాహరణగా తీసుకుంటే తేలిందేమంటే, ప్రజా ప్రాతినిధ్యం లేకుండా ఏ కార్యక్రమం, పథకం విజయవంతం కాదు అని.

అభివృద్ధి పథంలో ఇలా ఎదురౌతున్న గుణపాఠాలన్నింటినీ నేర్చుకుంటూ, కేంద్ర ప్రభుత్వం ఇటీవల, "ప్రగతిపథంలో ఔత్సాహిక జిల్లాల రూపాంతరం" అనే ఒక కార్యక్రమాన్ని ప్రారంభించింది. క్విట్ ఇండియా ఉద్యమ 75వ వార్షికోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి జిల్లా కలెక్టర్లతో ఒక వీడియో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన, "అత్యంత వెనుకబడిన నూరు జిల్లాలను అభివృద్ధి పథాన నడపగలిగితే, మొత్తం దేశం అభివృద్ధి చెందుతుంది" అన్నారు. ఈ నూతన కార్యాచరణకు, కేంద్ర రాష్ట్ర పథకాలను కలిపి ఉమ్మడిగా అమలుచేయడం, సంబంధిత అధికారులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందినవారు కలిసికట్టుగా పథకాల అమలును పర్యవేక్షించడం, ఎక్కడ ఏ పథకం ఎంతమేరకు అవసరమో అంతే అమలుచేయడం, అభివృద్ధి కార్యక్రమాల అమలులో జిల్లాల మధ్య పోటీలను నిర్వహించడం మొదలైన అంశాలను సిద్ధంచేశారు.

ఈ కార్యక్రమం క్రింద, మొత్తం 115 జిల్లాలను, 28 రాష్ట్రాలనుండి కనీసం ఒక రాష్ట్ర నుండి ఒక్క జిల్లా చొప్పున ఎంపికచేసి, వాటిలో 30 జిల్లాలను నీతి ఆయోగ్, 50 జిల్లాలను వివిధ కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వశాఖలకు అమలుకు నిర్దేశించారు. దాని అమలుకు అందుబాటులో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వద్ద ఉన్న సమాచారంపై ఆధారపడ్డాయి. మిగిలిన 35 జిల్లాలను, కేంద్ర దేశీయ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, వామపక్ష తీవ్రవాద ప్రభావిత జిల్లాలుగా గుర్తించింది. ఒక్కొక్క జిల్లాకూ, నీతీ ఆయోగ్ కార్యక్రమాలను నిర్దేశిస్తుంది. ఆయా జిల్లాలలో సమీకృత కార్యాచరణకోసం, రాష్ట్రాలకు కేంద్రం ప్రాధాన్యతా రంగాలను 2022 వరకు అభివృద్ధికి అవసరమైన మద్దతునిస్తుంది. ఈ ఎంపికచేసిన జిల్లాలలోని అభివృద్ధి కార్యక్రమాల పనితనాన్ని, అంచనా వేసేందుకు నీతీ ఆయోగ్, "Management Information Systems -- MIS" ను వినియోగిస్తుంది.




ఈ జిల్లాలలో ప్రధాన పరిణామ ప్రాధాన్యతలుగా ఉత్తమ ఫలితాలనిస్తున్న రంగాల పనితనాన్ని మదింపుచేసి, సంవత్సరానికొకసారి ప్రత్యేక ప్రోత్సాహకాలను అందిస్తారు. ప్రజల జీవన ప్రమాణాలనూ, కనీస ప్రాథమిక సౌకర్యాలను అభివృద్ధిచేసి, తద్వారా సామాజిక సూచికలను పెంచడమే దీని లక్ష్యం. ఇందుకోసం, ఆరోగ్యం-పౌష్టికాహారం, విద్య, వ్యవసాయం-జలవనరులు, ఆర్థిక సమ్మిళిత కార్యక్రమాలను గుర్తించారు. సమాజంలోని అన్ని వర్గాలను, ఈ కార్యక్రమాల అమలులో భాగస్వాములను చేశారు. ఆరోగ్యం రంగంలో ప్రగతి సూచికలంటే, మాతా-శిశు ఆరోగ్యం, శిశువుల పౌష్టికాహారం, అప్పుడే పుట్టిన శిశువుల ఆరోగ్యం, టీకీకరణ వంటివి. అలాగే, విద్యారంగంలోని పాఠశాలల్లో చేరే పిల్లల సంఖ్య, బడులలోని కనీస సౌకర్యాలు, పిల్లల అధ్యయన వేగం, అక్షరాస్యత శాతం, విద్యాహక్కు అమలు వంటి అంశాలలో ప్రగతి కనిపిస్తే ఆ రంగం అభివృద్ధి సాధించినట్లే. అలాగే, ప్రాథమిక సౌకర్యాలలో, రోడ్లు, గౌరవగృహాల అందుబాటు, నివాసగృహాలు, నీరు-విద్యుత్తు అవసరమైనంత ఉండటం మొదలైనవి. ఈ కార్యక్రమం అమలును పర్యవేక్షించడానికి, కేంద్ర (సంయుక్త కార్యదర్శి స్థాయి అధికారిని), రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఉన్నతాధికారులను సంయుక్తంగా నియమించడం ఈ కార్యక్రమంలోని ప్రత్యేకత. ఈ అధికారులు తమ ఉన్నత అనుభవాన్ని రంగరించి, జిల్లా అధికారులకు సక్రమ అమలులో సహాయ పడతారు. మొత్తం జాతీయ స్థాయిలో ఈ కార్యక్రమ అమలును, ఒక కార్యదర్శుల స్థాయి సంఘం పర్యవేక్షిస్తుంటుంది. దీని అనుభవాల నుండి, ఆవసరమైన విధానపరమైన మార్పులను అమలుచేస్తారు. అదే మార్గంలో రాష్ట్రాలు కూడా తమ ప్రధాన

| వ్యవసాయం జల వనరులు | | | | |
|---|---|---|---|---|
| క్రమ సంఖ్య | సూచికలు | వ్యవసాయ సూచికలో ప్రాధాన్యత | సంయుక్త సూచికలో మొత్తంగా ప్రాధాన్యత | మూలం /కాలపరిమితి (అన్ని సూచికలను సర్వే ద్వారా ప్రమాణికరించాలి) |
| 1 | జల సానుకూల పెట్టుబడులు, ఉపాధి | 30 | 6 | |
| 1(a) | 1 (a) సూక్ష్మ సేద్యం కింద సాగు విస్తీర్ణం శాతం | 17.5 | 3.5 | సంబంధిత అధికారి, జిల్లా కలెక్టరు & సర్వే /ప్రతి నెలా |
| 1(b) | 1 (b) MGNREGA ద్వారా పునరుద్ధరించిన జల వనరుల పెరుగుదుల శాతం | 12.5 | 2.5 | సంబంధిత అధికారి, జిల్లా కలెక్టరు& సర్వే /ప్రతి 6 నెలలకు |
| 2 | పంటల బీమా-ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన (PMBY) కింద సాగు విస్తీర్ణం శాతం | 15 | 3 | సంబంధిత అధికారి, జిల్లా కలెక్టరు & సర్వే /ప్రతి 6 నెలలకు |
| 3 | క్రియాశీలక పెట్టుబడుల వినియోగం, పంపిణి | 17.5 | 3.5 | |
| 3(a) | 3 (a) పంట రుణాల పెరుగుదల శాతం | 7.5 | 1.5 | సంబంధిత అధికారి, జిల్లా కలెక్టరు & సర్వే /ప్రతి నెలా |
| 3(b) | 3 (b) ధ్రువీకరించిన నాణ్యమైన విత్తనాల పంపిణి | 7.5 | 1.5 | సంబంధిత అధికారి, జిల్లా కలెక్టరు & సర్వే/ప్రతి6నెలలకు |
| 3(c) | 3 (c) ఎరువుల వాడకంలో పెరుగుదల | 2.5 | 0.5 | సంబంధిత అధికారి, జిల్లా కలెక్టరు & సర్వే/త్రైమాసికం |
| 4 | ఇ -నాం (eNAM)తో అనుసంధానమైన జిల్లా వ్యవసాయ మార్కెట్‌లో లావాదివీల సంఖ్య | 10 | 2 | సంబంధిత అధికారి, జిల్లా కలెక్టరు & సర్వే /ప్రతి నెలా |
| 5 | ధరలలో తేడా శాతం (పంట ధర (FHP), కనీస మద్దతు ధర (MSP)ల మధ్య వ్యత్యాసం) | 5 | 1 | సంబంధిత అధికారి, జిల్లా కలెక్టరు & సర్వే /ప్రతి నెలా |
| 6 | జిల్లాలో మొత్తం సాగు విస్తీర్ణంలో అధిక ధరల పంటల వాటా శాతం | 2.5 | 0.5 | సంబంధిత అధికారి, జిల్లా కలెక్టరు /6 నెలలకు |
| 7 | ధాన్యం, గోధుమల వ్యవసాయ ఉత్పాదకత | 5 | 1 | సంబంధిత అధికారి, జిల్లా కలెక్టరు & సర్వే /6నెలలకు |
| 8 | టీకాలు వేసిన పశువుల శాతం | 7.5 | 1.5 | సంబంధిత అధికారి జిల్లా కలెక్టరు/ప్రతి నెలా |
| 9 | కృత్రిమ వీర్య విస్తరణ | 5 | 1 | సంబంధిత అధికారి జిల్లా కలెక్టరు/ప్రతి నెలా |
| 10 | మొదటి దశతో పోల్చినపుడు రెండవ దశలో పంపిణీ చేసిన భుసార పరీక్ష కార్డుల సంఖ్య | 2.5 | 0.5 | సంబంధిత అధికారి జిల్లా కలెక్టరు/ప్రతి నెలా |
| | మొత్తం | 100% | 20% | |

కార్యదర్శుల నేతృత్వంలో ఒక కార్యదర్శుల కమిటీని ఏర్పాటు చేస్తుంది. జిల్లా స్థాయి సంఘం, కార్యక్రమ అమలు గురించి ఒక నివేదిక తయారుచేసి, అందుబాటులో ఉన్న వనరుల ఆధారంగా 2022 నాటికి అమలుకోసం ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తారు. కేంద్ర ప్రతినిధి కనీసం రెండు నెలలకొకసారైనా తనకు కేటాయించిన జిల్లాను సందర్శించి, అక్కడ అమలవుతున్న కార్యక్రమ తీరును గమనించి, నీతీ అయోగ్ కోసం ఒక నివేదికను సిద్ధం చేస్తాడు. ఈ నివేదికను పరిశీలించిన నీతీ అయోగ్ కార్యదర్శుల కమిటీకి తన రిపోర్ట్‌ను అందచేస్తుంది. పైన చెప్పినట్లు, మొత్తం 115 జిల్లాలలో నీతీ అయోగ్ 30 జిల్లాలను, దేశీయ వ్యవహారాల మంత్రిత్వ శాఖ 35 జిల్లాలను, మిగిలిన అంటే, వామపక్ష తీవ్రవాద ప్రభావిత 55 జిల్లాలో ఈ పథకం అమలును కేంద్ర ఆరోగ్య-కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, మానవవనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ, మహిళా-శిశు సంక్షేమ శాఖ, పంచాయతీ రాజ్, వ్యవసాయ-రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, తాగు నీరు-పారిశుధ్య మంత్రిత్వ శాఖ, విద్యుత్ విభాగం, సామాజిక న్యాయం-గిరిజన సంక్షేమ మంత్రిత్వ శాఖలు పర్యవేక్షిస్తుంటాయి. ఈ కార్యక్రమ అమలు ఫలితాల విశ్లేషణ, పర్యవేక్షణ ఏప్రిల్ 01, 2018 నుండి మొదలవుతుంది. ఈ విధంగా వెనుకబడిన జిల్లాలను ప్రగతి పథంలో నడిపించడం మనదేశంలో కొత్తేమీ కాదు కానీ, ఈ ప్రభుత్వం ఈ పథకాన్ని విలక్షణంగా అమలు చేస్తున్నది. ఏమంటే విజేతలు కొత్త పనులేమీ చేయరు కానీ పాత పనులనే విభిన్నంగా చేస్తారు" కదా! ■

దేశంలోని 115 ప్రగతిశీల జిల్లాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయనగరం, విశాఖపట్నం, కడప జిల్లాలు ఉన్నాయి. తెలంగాణలోని భూపలపల్లి, ఖమ్మం, కొమరం భీమ్ జిల్లాలు ఉన్నాయి.

# జిల్లా అభివృద్ధి-అనుసంధాన నియంత్రణ సంఘం (దిశ)


దేశవ్యాప్తంగా పేదరిక నిర్మూలనకు, ప్రాంతీయ అభివృద్ధికీ అనేక కార్యక్రమాలు అమలవుతున్నాయి. వీటన్నింటినీ సరైన రీతిలో అనుసంధానంచేసి, సమర్థవంతమైన పర్యవేక్షణలో అమలుచేస్తే మరింత మెరుగైన ఫలితాలను సాధించవచ్చనే లక్ష్యంతో కేంద్రప్రభుత్వం 2018 నుండి జిల్లా స్థాయిలో ఒక అనుసంధాన-నియంత్రణ సంస్థను ఏర్పాటుచేస్తున్నది. ప్రతి జిల్లాలోనూ, ఇంతవరకు పనిచేస్తున్న జిల్లా విజిలెన్స్ కమిటీ స్థానంలో ఇది పనిచేస్తుంది. ఆయా జిల్లాలకు చెందిన సీనియర్ పార్లమెంటు సభ్యుల అధ్యక్షతన, 17 మంది సభ్యులతో ఈ సంఘం పనిచేస్తుంది. జిల్లాలోని సీనియర్ పార్లమెంటు సభ్యుడు ఛైర్మన్ గాను, మరో పార్లమెంటు సభ్యుడుంటే ఆయన కో-ఛైర్‌పర్సన్ గానూ వ్యవహరిస్తారు. అదే జిల్లాలో రాజ్యసభ సభ్యుడుంటే, అతను కూడ కో-ఛైర్మన్‌గా వ్యహరిస్తాడు. ఒకవేళ జిల్లాలోని లోక్సభ సభ్యునికన్నా, రాజ్యసభ సభ్యుడు సీనియర్ అయితే, అతనే, ఛైర్మన్‌గా వ్యవహరిస్తాడు. జిల్లా కలెక్టర్, మెంబర్ సెక్రటరీగానూ, ఆయన పరోక్షంలో జిల్లాపరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి మెంబర్ సెక్రటరీగా వ్యవహరిస్తాడు.

ఇతర సభ్యులుగా, జిల్లాకు చెందిన శాసన సభ్యులందరూ, ఒక రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి, జిల్లాలోని అన్ని మునిసిపాలిటీల మేయర్లు (వారిలో కనీసం ఒకరు మహిళ), ఇద్దరు మహిళలతో సహా, ఐదుగురు ఎంపికచేసిన గ్రామ సర్పంచులు, స్వతంత్ర్య జిల్లా కౌన్సిల్ ఏదైనా ఉంటే, దాని అధినేతలు, అన్ని మధ్యంతర పంచాయతీల ఛైర్మన్లు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ డైరక్టర్, జిల్లాలోని ప్రముఖులు, విద్యావంతులు, సామాజిక కార్యకర్తలనుండి కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ ఎంపికచేసిన నలుగురు సభ్యులుంటారు.

వ్యక్తులు, షెడ్యూల్డు కులాలు/జాతులకు చెందిన ఒక మహిళా ప్రతినిధి, జిల్లాలోని లీడ్ బ్యాంకు అధికారి, జిల్లాలోని ఇతర కార్యక్రమాల పర్యవేక్షకులు మొదలైనవారు సభ్యులుగా ఉంటారు. జిల్లాలో అమలయ్యే ప్రతి పథకము/కార్యక్రమము, అమలుచేసేది కేంద్రమైనా, రాష్ట్రమైనా ఈ సంఘం పర్యవేక్షణకిందకు వస్తుంది. ఈ సంఘం కనీసం ప్రతి మూడు నెలలకు ఒకసారైనా సమావేశమవ్వాలి. అవసరమైతే ఇంకా ఎక్కువసార్లు సమావేశం కావచ్చు. సమావేశపు తేదీ, ప్రదేశం అందరు సభ్యులకూ, కనీసం 15 రోజుల ముందు మెంబర్ సెక్రటరీ తెలియచేయాలి. ఇలా జరిగిన ప్రతి సమావేశం తీర్మానాలనూ, అందరు సభ్యులకూ 30 రోజులలోపు తెలియచేయాలి. జిల్లా పరిషత్, లేక జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ప్రతి సమావేశానికీ రూ. రెండు లక్షలకు మించకుండా నిధులు ఖర్చుచేయాలి. ■

## మీకు తెలుసా?

### జాతీయ బులియన్ విధానం.



కేంద్ర ఆర్థిక మంత్రి తన 2018-19 బడ్జెట్ ప్రసంగంలో జాతీయ బులియన్ విధానాన్ని ప్రకటించారు, ప్రజలు ఎటువంటి ఆక్షేపణలు లేకుండా ఈ స్వర్ణ ద్రవీకరణ ఖాతాలను నిర్వహించుకోడానికి అనువైన వాతావరణాన్ని కల్పిస్తానని వాగ్దానం చేశారు. సువర్ణ మనేది అంతర్జాతీయంగా ఆమోదించిన మారకం. దీనివల్ల ఇంతవరకూ బులియన్ మర్కెట్‌లో ఉన్న మధ్యవర్తుల ప్రమేయం తగ్గి, పరిశ్రమ మరింతగా ప్రభవిస్తుంది. గ్రామీణ ప్రాంతాలకు బంగారాన్ని ఒక వ్యాపారవేత్త ద్వారా చేరవేయడం సులువు. మధ్య దళారులు ఎక్కువైనకొద్దీ, అనవసర లావాదేవీలుకూడ పెరుగుతాయి. ఇలా గ్రామీణ ప్రాంతానికే ప్రాధాన్యమెందుకంటే, దేశంలోని మొత్తం బంగారం మార్కెట్‌లో 65 శాతం గ్రామీణ ప్రాంతాలలోనే జరుగుతున్నది. మొదటిసారిగా బులియన్ మార్కెట్ విధానాన్ని కేంద్రం 2015-16 బడ్జెట్‌లో ప్రకటించింది. కుటుంబాల వద్దనున్న బంగారానికి తగిన రక్షణ కల్పించడంతో పాటు, దానిని ప్రయోజనకరంగా వినియోగించుకునే విధంగా మద్దతునివ్వడం ఈ విధాన లక్ష్యం. అంతేకాక, దేశంలోకి బంగారం దిగుమతులను తగ్గించి, దేశీయ వినియోగాన్ని కూడ నియంత్రించాలనేది ప్రభుత్వ సంకల్పం. నిజానికి మనదేశం, చైనా తరువాత ప్రపంచంలోని అతిపెద్ద సువర్ణ వినియోగదారు. ఈ జాతీయ బులియన్ విధానం, ప్రజలకు తమవద్దనున్న బంగారాన్ని ప్రభుత్వం వద్ద తాకట్టు పెట్టడం ద్వారా అదనంగా వడ్డీ ఆదాయాన్ని అందచేయాలనేది లక్ష్యం.

ప్రభుత్వం వద్ద నిల్వచేసుకున్న బంగారానికి ప్రభుత్వ హామీ తోపాటు, యజమానికి గడువు పూర్తయిన పిదప, తిరిగి బంగారం రూపంలో గానీ, నగదు రూపంలో గానీ చెల్లిస్తుంది. మామూలుగా మన భారతీయుల్లో ఉన్న అలవాటు ఏమంటే, తమ బంగారాన్ని బ్యాంకు లాకర్లలో దాచి, తిరిగి బ్యాంకులకే లాకర్ల అద్దె రూపంలో డబ్బు చెల్లించడం. కేవలం పెళ్ళిళ్ల వంటి ఉత్సవాలలోనే ధరించడం మనకలవాటు. వినియోగించని, పాత బంగారాన్ని అనవసరంగా లాకర్లలోనో, ఇంట్లోనో పడేసి ఉంచడం కంటే, దాన్ని సద్వినియోగం చేయడం మేలుకదా! దీనివల్ల మనకు వడ్డీ రావడమేకాదు,

***తరువాయి 56 పేజీలో***

యోజన సంపాదకవర్గం.
E-mail : yojana_telugu@yahoo.co.in

## సాధారణ బడ్జెట్ 2018-19 ముఖ్యాంశాలు

* కనీస మద్దతుధర ప్రకటించని ఖరీఫ్ పంటలకు, సాధారణంగా రబీ పంటలో వలెనే, వారి ఉత్పత్తి వ్యయానికి ఒకటిన్నర రెట్లుగా నిర్ణయించారు. 2014-15 లోని రూ. 8.5 లక్షల కోట్లుగా ఉన్న సంస్థాగత వ్యవసాయ రుణాలను 11 లక్షల కోట్లకు పెంచారు.
* 22 వేలగ్రామీణ వాణిజ్య కూడలులను గ్రామీణ వ్యవసాయ మార్కెట్లుగా అభివృద్ధిచేస్తారు.
* రైతులు, వినియోగదారులు ఉభయుల ప్రయోజనంకోసం టమాటో, ఉల్లిపాయ, బంగాళ దుంపల మరింత ఉత్పత్తి, వినియోగం కోసం "ఆపరేషన్ గ్రీన్"ను ప్రారంభించారు.
* మత్స్య, పశు పరిశ్రమలకోసం రూ. 10 వేల కోట్లతో రెండు నూతన పథకాలను ప్రకటించారు. పునర్వ్యవస్థీకరించిన జాతీయ వెదురు కార్యక్రమం కోసం రూ. 1290 కోట్లు కేటాయించారు.
* మహిళా స్వయంసహాయక బృందాలకు రుణాలను గత సంవత్సరమున్న రూ. 42,500 కోట్లనుండి, రూ. 75,000 ల కోట్లకు పెంచారు.
* దిగువ, మధ్యతరగతి కుటుంబాలన్నింటికీ గృహ విద్యుత్తు, వంటగ్యాసు, గౌరవ గృహాలను ఏర్పాటుచేసే లక్ష్యంతో ఉజ్వల, సౌభాగ్య, స్వచ్ఛభారత్ మిషన్‌ల లక్ష్యాలను మరింత పెంచారు.
* ఆరోగ్యం, విద్య, సామాజిక భద్రతలకు కేటాయింపు రూ. 1.38 లక్షల కోట్లు. ప్రతి గిరిజనవాడలోనూ ఒక్కొక్క ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాలలను 2022 నాటికి ఏర్పాటుచేస్తారు.
* పేదరికపు రేఖకు దిగువనున్న 10 లక్షల కుటుంబాలకు ఆరోగ్య రక్షణకు, కుటుంబానికి ఐదు లక్షల రూపాయలగరిష్టపరిమితితో ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య పథకాన్ని ప్రారంభించారు.
* ఆర్థికలోటును 3.5 శాతానికి నియంత్రించగలిగారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి ఇది 3.3 శాతంగా ఉండగలదని అంచనా.
* ప్రాథమిక సౌకర్యాలకు రూ. 5.97 లక్షల కోట్ల కేటాయింపు. పది పర్యాటక కేంద్రాలను ప్రపంచ స్థాయి కేంద్రాలుగా అభివృద్ధికి ప్రతిపాదన.
* కృత్రిమ మేధస్సుపై నీతి ఆయోగ్ జాతీయ కార్యక్రమం.రోబోటిక్స్, కృత్రిమ మేధస్సు, ఇటర్నెట్ ఆఫ్ థింగ్స్ పై ఉన్నత సాంకేతిక కేంద్రాల ఏర్పాటు.
* 72,500ల కోట్ల లక్ష్యాన్ని అధిగమించి, పెట్టుబడుల ఉపసంహరణ లక్ష కోట్లకు చేరింది.
* సమగ్ర బులియన్ విధాన రూపకల్పన.
* వ్యవసాయ ఉత్పత్తుల కంపెనీలకు వందకోట్ల వార్షిక టర్నోవరు ఉంటే ఐదు సంవత్సరాలవరకు నూరుశాతం పన్ను మినహాయింపు.
* పాదరక్షలు, తోలు పరిశ్రమలలో ఉపాధిని ప్రోత్సహించడానికి సెక్షన్ 80 JJAA మినహాయింపు 150 రోజులవరకు పొడిగింపు.
* సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించడానికి ఇంతవరకు 25శాతం పన్ను మినహాయింపును పొందే కంపెనీల పరిమితిని రూ. 50 కోట్ల టర్నోవరు నుండి, రూ. 250 కోట్ల టర్నోవర్‌కు పెంపు.
* ప్రస్తుతమున్న రవాణా భత్యం, వైద్యఖర్చుల చెల్లింపులకు బదులుగా రూ. 40,000 ల ప్రామాణిక తగ్గింపు.
* వృద్ధులకు పోస్టాఫీసులు, బ్యాంకులలోని డిపాజిట్లపై మినహాయింపు రూ. 10, వేల నుండి, రూ. 50, వేలకు పెంపు. సెక్షన్ 194 A ప్రకారం చేసే ముందుస్తు పన్ను మినహాయింపు రద్దు. వైద్య, ఆరోగ్య బీమాల పన్ను మినహాయింపు సెక్షన్ 80 డి కింద 30,000 ల నుండి, రూ. 50,000 లకు పెంపు. కొన్ని కీలక వ్యాధుల నివారణలో వైద్యఖర్చులపై పన్ను మినహాయింపు పరిమితిని రూ. 60,000 ల నుండి రూ. 80,000 లకు పెంచారు.
* వ్యక్తిగత, కార్పోరేట్ పన్నులపై విద్యా సెస్సును 03 శాతం నుండి నాలుగు శాతానికి పెంచారు. ■

**పన్నువసూళ్లు**

# నల్లధనాన్ని అరికట్టేందుకే పారదర్శకమైన పన్ను విధానం


- రమేశ్ కుమార్ యాదవ్
- రోహిత్ దేవ్ ఝా




**పెట్టుబడులను స్టాక్ మార్కెట్‌కు తరలించి నగదు ఆస్తులుగా చూపడం ద్వారా దాని ప్రభావం ఉత్పాదక రంగం మీద పడింది. పన్ను మినహాయింపు వెసులుబాటును ఉపయోగించుకొని రూ. 3 లక్షల 67 వేల కోట్ల పన్నులకు ఎగనామం పెట్టారు. ఈ గణన ఒక్క 2016-17 సంవత్సరానికి సంబంధించినదే. అలా అక్రమంగా లాభాలు ఆర్జించినవారిలో బడా కార్పొరేట్ సంస్థలు, పరిమిత బాధ్యత గల భాగస్వామ్య సంస్థలే (LLPs) ఎక్కువగా ఉన్నాయి. దీనివల్ల మన ఆర్థిక వ్యవస్థ కొన్నేళ్లుగా ఎంత నష్టపోతోందో ఊహించుకోవచ్చు.**

మన ఆర్థిక వ్యవస్థను పట్టి పీడిస్తున్న నల్లధనాన్ని క్రమంగా రూపు మాపడమే భారత ప్రభుత్వ ప్రాధాన్యాల్లో మొట్టమొదటి అంశం. ఇందులో ఎక్కడా రాజీపడే ప్రసక్తేలేదు. ఇందుకోసం జస్టిస్ ఎం.బి. షా నేతృత్వంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పరిశోధనా విభాగం (సిట్) తన పని తాను చేసుకుపోతోంది. బ్లాక్ మనీ అనేది మన దేశ ఖజానాను పీల్చి పిప్పి చేయడమే కాదు... సమాజ వ్యవస్థకు విఘాతం కలిగిస్తుంది. రాచపుండు లాంటి అవినీతి పుట్టుకకూ కారణమవుతున్నది. ఫలితంగా ప్రజాస్వామ్య ఉనికికే ప్రమాదం ఏర్పడుతున్నది. అంతేకాదు... పౌరుల్లో కొత్త విషయాలు అన్వేషించాలన్న జిజ్ఞాసను చంపేస్తున్నది. వారిలోని సృజనాత్మక శక్తులను వృథాగా మారుస్తున్నది. అలాంటి భయానక ప్రమాదాలను నివారించేందుకే పన్ను విధానంలో పారదర్శకత పెంచే సరికొత్త విధానాల రూపకల్పన జరిగింది. ఆ ప్రయత్నాలు ఫలించడం వల్లే 2018లో సరళతర వ్యాపారం (ease of doing business) లో అనూహ్య ప్రగతిని సాధించాం. ప్రపంచ బ్యాంకు వెలువరించిన 100 దేశాల జాబితాలో భారత్ ఒకేసారి 30 స్థానాలు ముందుకెళ్ల గలగడం విశేషం. ఆర్థిక వ్యవస్థ నిర్వహణకు సంబంధించి మిగతా పది అనుబంధ సూచీల్లోనూ భారత్ గణనీయమైన ప్రగతి సాధించింది. పన్నుల చెల్లింపు కేటగిరీలో ఇంతకుముందు 172వ స్థానంలో ఉన్న మన దేశం ఇప్పుడు 119వ స్థానానికి ఎగబాకింది.

**వ్యాపార సులువు గరిష్ఠ పనితనం (డి.టి.ఎఫ్.)**





ప్రధాన సంచాలకులు, ఆదాయపన్ను (విచారణ) విభాగం, న్యూఢిల్లీ. E-mail : rky1961@gmail.com
సహాయ సంచాలకులు, ఆదాయపన్ను (విచారణ) విభాగం, న్యూఢిల్లీ. E-mail : rohit@gmail.com

## ఫలిస్తున్న నిర్ణయాలు


పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ వంటి చారిత్రక నిర్ణయాల తరువాత సత్ఫలితాలు రావడం మొదలైంది. 2017–18 ఆర్థిక సర్వే కూడా ఆ అంశాలనే రూఢి చేస్తోంది. జీఎస్టీ అమలు తరువాత పరోక్షపన్ను చెల్లించేవారి సంఖ్య 50 శాతం పెరగగా ప్రత్యక్ష పన్నులు చెల్లించేవారి సంఖ్య 2016 నవంబరు నాటికి అదనంగా 18 లక్షలు పెరగడం గమనించాలి.

జీఎస్టీ అమల్లోకి వచ్చిన తరువాత పన్ను




చట్రంలో కొత్తగా చేరినవారు 85.51 లక్షలుగా నమోదైంది. ఆ సంఖ్య జీఎస్టీకి ముందు 66.26 లక్షలు మాత్రమే ఉండేది. ఇప్పుడు దేశం మొత్తమ్మీద పన్ను చెల్లించేవారి సంఖ్య 8.27 కోట్ల మందికి పెరగడం గమనించాలి. జీఎస్టీ అమల్లోకి రాకముందు వ్యక్తిగత పన్ను చెల్లింపులు గత ఏడేళ్ల సగటుతో చూస్తే 1.1 కి మాత్రమే పరిమితమైంది. అమల్లోకి వచ్చిన ఈ రెండేళ్లలోనే గణనీయమైన పురోగతి కనిపించింది. 2016–17లో 1.95 ఉంటే 2017–18లో 2.11 పాయింట్లకు పెరిగింది. ఆదాయ పన్ను శాఖ చేపడుతున్న చర్యల కారణంగానే ఈ ప్రగతి సాధ్యమైందని వేరే చెప్పక్కర్లేదేమో.

పెద్దనోట్ల రద్దు తరువాత నల్లధనాన్ని సంస్కరించే చర్యలు తీవ్రమయ్యాయి. పన్ను ఎగవేతదారులు, బినామీ ఖాతాలు కలిగినవారు, పన్ను పరిధిలోకి రాకుండా తప్పించుకునేవారిపై కేంద్ర ప్రత్యక్ష పన్నుల విభాగం కొరడా ఝుళిపించింది. ఆపరేషన్ క్లీన్ మనీ పేరుతో వారి ముందున్న అన్ని మార్గాలనూ మూసేసింది. ఆపరేషన్ సవ్యంగా సాగేందుకు ముఖ్యమైన మూడు ప్రాతిపదికలను ఎంచుకున్నారు. అవి.. నిజాయతీగా పన్ను కట్టేవారు, పౌరుల నుంచి అందే తోడ్పాటు, ఆపరేషన్లో నిరంతర ఫీడ్ బ్యాక్. నల్లధనాన్ని నిరోధించే ఈ ఆపరేషన్లో పన్ను కట్టేవారికి పెద్దగా ఇబ్బందులు లేకుండానే ఐటీ విభాగం సక్రమంగా వ్యవహరిస్తూండడం విశేషం.




పెద్ద నోట్ల రద్దు తరువాత ఐటీ విభాగం యాక్షన్ టీములు సోదాలు తీవ్రతరం చేశాయి. ఆ సోదాలు ఏకంగా 158 శాతం పెరిగాయి. ఇందుకోసం పని చేసిన జట్ల సంఖ్యను 447 నుంచి 1152కి పెంచారు. ఇక జప్తు చేసిన ఆస్తుల విలువ రూ. 712 కోట్ల నుంచి రూ. 1469 కోట్లకు పెరిగింది. అంటే 106 శాతం పెరుగుదల నమోదైంది. ఇక వివరాలు నమోదు కాని ఆస్తుల విలువ రూ. 9654 కోట్ల నుంచి రూ. 1392 కోట్లకు ఎగబాకింది. ఇది 44 శాతం అధికం అన్నమాట. నమోదైన పెరుగుదల అంతా ఈ రెండేళ్ల కాలానికి సంబంధించినదే అని గర్తించాలి.

## ఆస్తుల బినామీ వ్యవహారాలపై ఉక్కుపాదం

**1988లో వచ్చిన బినామీ ఆస్తుల నిర్వహణ చట్టాన్ని 2016లో సవరిస్తూ మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. అలాంటి ఆస్తుల్ని విచారణ కోసం స్వాధీనం చేసుకునే వెసులుబాటుతో పాటు 7 ఏళ్ల వరకు కఠిన కారాగార శిక్ష విధించే అవకాశాన్ని కూడా చట్టబద్ధం చేశారు. బినామీ ఆస్తుల నిర్వచనాన్ని మరింత విస్తృతం చేయడం కూడా ఈ చట్టంలోని కీలకాంశం.** దేశవ్యాప్తంగా బినామీ ఆస్తుల అంతు చూసేందుకు 24 యూనిట్లు నెలకొల్పారు. వాటి ఆధ్వర్యంలో జరిగిన దాడుల్లో 900కు పైగా కేసులు బుక్కయ్యాయి. రూ. 3,500 కోట్ల ఆస్తులు జప్తు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విదేశాల్లో మూలుగుతున్న నల్లధనం

**దేశ సరిహద్దులు దాటి విదేశీ బ్యాంకుల్లో డబ్బు దాచుకునేవారి ఆట కట్టించేందుకు 2015లో ప్రత్యేకమైన చట్టం తీసుకొచ్చారు. ఆ చట్టం ప్రకారం నల్లధనం దాచినట్టు రుజువైన వారికి 3 నుంచి 10 ఏళ్ల వరకు కఠిన కారాగార శిక్ష విధించవచ్చు. 2002లో వచ్చిన మనీ లాండరింగ్ నిరోధక చట్టం ప్రకారం పన్ను ఎగవేతదారులు శిక్షార్హుల వుతారు.** మరోవైపు ఇటీవల పనామా పేపర్లలో లీకైనవారి మూలాలు కనుక్కునేందుకు కేంద్ర ప్రత్యక్ష పన్నుల విభాగం (సీబీడీటీ) ఛైర్మన్ ఆధ్వర్యంలో పలు ఏజెన్సీలను నియమించారు. విదేశాల్లోని రహస్య ఖాతాల్లో గత మూడేళ్లలోనే మనవాళ్లు వేల కోట్లు జమ చేశారు. క్లిష్టతరమే అయినా వారిని కూడా పన్ను పరిధిలోకి తెచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇందుకోసం 148 దేశాలతో భారత్ సమాచార మార్పిడి ఒప్పందాలు కుదుర్చుకుంది. అలాగే నేరస్తుల సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకునేందుకు 39 దేశాలతో అంగీకారం కుదుర్చుకుంది. ఈ నెట్ వర్క్ ను భారత్ ఇంకా బలోపేతం చేసుకుంటోంది.

## రహస్య కంపెనీలపై చర్యలు

ఊరూ పేరూ లేని రహస్య కంపెనీలు కోకొల్లలుగా ఉన్నాయి. వీటి మూలాలు కనుక్కోవడం కూడా ఆదాయపన్ను శాఖకు కష్టతరంగా మారింది. కార్పొరేట్ చట్టాల్లో

ఉన్న లొసుగుల కారణంగా ఇలాంటి రహస్య కంపెనీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. వందలాది కంపెనీలు ఒకే అడ్రస్ మీద రిజిస్టర్ అయి ఉన్నాయి. నయా పైసా పెట్టుబడి లేకుండా, ఒక్క ఉద్యోగి కూడా పని చేయకుండా కేవలం రికార్డుల మీదనే కంపెనీలు చలామణీ అవుతున్నాయి. ఊరూ పేరూ లేని అనామకులు కూడా డజన్లకొద్దీ కంపెనీల్లో డైరెక్టర్లుగా నమోదై ఉన్నారు. ఇలాంటి రహస్య కంపెనీల వ్యవహారాలన్నీ బోగసే కావడం గమనార్హం. తప్పుడు బిల్లులు సమర్పించి ఉత్తుత్తి పెట్టుబడులు పెట్టినట్టు నమ్మించి ఆర్థిక సంస్థల నుంచి రుణాలు కొట్టేశారు. సంఖ్యానేకంగా ఉన్న ఇలాంటి కంపెనీల మూలాలు తవ్వడం తలకు మించిన భారంగా మారింది. ఒకవేళ అడపాదడపా కేసుల్లో మూలాలు చిక్కినా ఇప్పుడున్న నిబంధనల మేరకు వారి చట్టవ్యతిరేక కార్యకలాపాలను అంచనా వేయడం దాదాపు అసంభవంగా తయారైంది. అందుకే రెవెన్యూ సెక్రటరీ, కార్పొరేట్ ఎఫైర్స్ సెక్రటరీ సంయుక్త ఆధ్వర్యంలో భారత ప్రధాని ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేశారు. అలాంటివారిపై నిఘా కోసం ఇతర దర్యాప్తు సంస్థల సహాయం కూడా తీసుకుంటారు. న్యాయ విభాగంలోని పలు సంస్థల సమన్వయంతో ఈ దర్యాప్తు విస్తృత స్థాయిలో జరుగుతుంది.

దేశ, విదేశాల్లో ఉన్న రహస్య కంపెనీల భరతం పట్టేందుకు ఇప్పుడున్న అన్ని చట్టాలనూ పకడ్బందీగా అమలు చేస్తున్నారు. విదేశాల్లో దాచిన నల్లధనంపై పన్ను విధిస్తూ 2015లో తీసుకొచ్చిన చట్టం, బినామీ ఖాతాల నిర్వహణను మరింత కఠినతరం చేస్తూ 1988లో తీసుకొచ్చిన సవరణ చట్టం, 1961లో వచ్చిన ఆదాయపన్ను సవరణ చట్టం... ఇలా అనేక చట్టాలను క్రోడీకరించి ఒకే కంపెనీ చట్టం తరహాలో రూపొందించే ప్రయత్నం జరిగింది. కంపెనీల సమర్థవంతమైన నిర్వహణకు, అవసరమైన సవరణలు కూడా చేపట్టేందుకు సులభమైన వేదికగా పీఓఈఎం (Place Of Effective Management) అనే భావన మొగ్గ తొడిగింది. రహస్య కంపెనీలు, అధికార కంపెనీలు, బినామీ లావాదేవీలు, విదేశీ ఖాతాల్లో నల్లధనం దాచేవారు... ఇలా పేరు ఏదైనా వారందరినీ 'లాభార్జిత యజమానులు' అన్న ఒకే గొడుగు కిందికి తీసుకొచ్చి దానికి సరికొత్త నిర్వచనం ఇచ్చే ప్రయత్నం జరుగుతోంది. అంతేకాదు.. ఈ వ్యవహారాల నియంత్రణ కూడా సులభతరం చేసే కసరత్తు నడుస్తోంది. కొత్త కంపెనీలు పెట్టేవారు కూడా ఎలక్ట్రానిక్ పద్ధతిలో కేవైసీ సమర్పిస్తే సరిపోతుంది. ఈ వేదికే కంపెనీలకు పాన్ కార్డు జారీ చేస్తుంది. డైరెక్టర్లందరికీ ఆధార్ అనుసంధానం కూడా తప్పనిసరి చేస్తూ నిర?యం తీసుకున్నారు. రహస్య కంపెనీలపై కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కొరడా ఝుళిపించిన ఫలితంగా 2017లో 2.24 లక్షల కంపెనీలు రద్దయ్యాయి. వాటి బ్యాంక్ అకౌంట్లు స్తంభించిపోయాయి. వాటి స్థిర, చరాస్తుల నిర్వహణ కూడా నిలిచిపోయింది. ఆయా కంపెనీల్లో ఉన్న 3.09 లక్షల మంది డైరెక్టర్లకు ఈ నిర?యం శరాఘాతంగా మారింది. టాస్క్ ఫోర్స్ దాడుల ఫలితంగా దాదాపు 3 వేల మంది వ్యక్తులు ఒక్కొక్కరు 20 కంపెనీల్లో డైరెక్టర్లుగా చెలామణీ అవుతున్నట్టు తేలింది. ఇది కంపెనీల చట్టం అనుమతిస్తున్న పరిమితుల కన్నా ఎంతో ఎక్కువ. మోసపూరిత లావాదేవీలు నిర్వహిస్తున్న వారి మీద కేసులు బుక్ చేసి దర్యాప్తు కొనసాగుతోంది.

కంపెనీల ఖాతాల్లో పారదర్శకతను పరిశీలించి, అవి పక్కాగా ఉన్నాయో లేదో చూసి అవసరమైన చర్యలు వెంటనే తీసుకునేలా జాతీయ స్థాయిలో ఎన్.ఎఫ్.ఆర్.ఎ (National Financial Reporting Authority) అనే వ్యవస్థ రూపొందుతోంది. ఇందుకోసం కేంద్ర ప్రత్యక్ష పన్నుల విభాగానికి, కార్పొరేట్ ఎఫైయిర్స్ మంత్రిత్వ శాఖకు మధ్య సమాచారం ఇచ్చిపుచ్చుకునేలా అంగీకారం కుదిరింది. అంతేకాదు.. నిశిత నియంత్రణ కోసం పాన్ కార్డు తరహాలో కార్పొరేట్ ఐడెంటిటీ నెంబర్ (సి.ఐ.ఎన్.), డైరెక్టర్ ఐడెంటిటీ నెంబర్ (డి.ఐ.ఎన్.) కేటాయిస్తారు. ఇక 2002 నాటి మనీ లాండరింగ్ నిరోధక చట్టాన్ని సవరించాలని 2018 ఆర్థిక చట్టంలోనే పేర్కొనడం జరిగింది. దీనివల్ల కార్పొరేట్ స్థాయిలో జరిగే అవినీతి అంతా కంపెనీల చట్టంలోని సెక్షన్ 447 కింద నేరుగా విచారించే వీలు చిక్కుతుంది. దీంతో మోసగాళ్ల మీద చర్యలు తీసుకునేలా ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ED)కి కంపెనీల రిజిస్ట్రార్ సిఫార్సు చేయడం సులువవుతుంది. ఫలితంగా మనీలాండరింగ్ ద్వారా సరిహద్దులు దాటే నల్లధనం మీద నిఘా ఏర్పడుతుంది.

## ప్రాజెక్ట్ ఇన్ సైట్

ఆర్థిక మోసాలు అరికట్టి రెవెన్యూ వసూళ్లు పెంచేందుకు భారత ప్రభుత్వం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా ఉపయోగించుకుంటోంది. ఈ విషయంలో దేశంలోని అన్ని విభాగాల్లోకెల్లా కేంద్ర ప్రత్యక్ష పన్నుల విభాగం ఉపయోగించుకునే డాటా మైనింగ్, బిజినెస్ అనలటిక్స్ పద్ధతులు చాలా విస్తృతమైనవి. ప్రాజెక్ట్ ఇన్ సైట్ గా పిలుస్తున్న ఈ వ్యవస్థ ఈ సంవత్సరమే పూర్తిస్థాయిలో వాడకంలోకి వస్తుంది. ఇన్ సైట్ ద్వారా పన్ను వివరాలు సమర్పించని 60 లక్షల మంది మోసగాళ్లను ఈపాటికే గుర్తించడం జరిగింది. వారి ద్వారా రూ. 26,425 కోట్ల పన్ను బకాయిలు వసూలు చేయడం జరిగింది.

## బడ్జెట్ 2018-19

దేశ ఆర్థిక వ్యవస్థను ప్రక్షాళన చేసే దిశగా ప్రత్యక్ష పన్నులకు సంబంధించి కొన్ని కీలకమైన ప్రతిపాదనలు ఈ బడ్జెట్లోనే ప్రవేశపెట్టడం జరిగింది. దీర్ఘకాల మదుపు ద్వారా వచ్చే లాభాలపై పన్ను వేయడం, కంపెనీలు తప్పనిసరిగా రిటర్న్ దాఖలు చేసేలా చర్యలు తీసుకోవడంతో ఆర్థిక వ్యవస్థలో పారదర్శకత పెరుగుతుంది.

## తప్పనిసరి పన్ను

పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చే రహస్య

కంపెనీల ఆట కట్టించేందుకు ఈ బడ్జెట్లోనే మరో కీలకమైన నిర్ణయం తీసుకున్నారు. ఆ ప్రకారం రిజిస్టర్ అయిన ఏ కంపెనీ అయినా అది ఆర్జిస్తున్న లాభాలతో ప్రమేయం లేకుండా ఐటీ రిటర్న్ దాఖలు చేయాల్సి ఉంటుంది. ఇప్పటివరకు రూ. 3 వేల వరకు ఉన్న మినహాయింపు కూడా ఇకపై ఉండదు. అన్ని కంపెనీలు కూడా రిటర్న్ దాఖలు చేయాల్సిందే.

### ఎల్టీసీజీ హేతుబద్ధీకరణ

దీర్ఘకాల మదుపు ద్వారా వచ్చే లాభాలపై పన్ను లేకపోవడం మన దేశ ఆదాయ పన్ను విభాగం చరిత్రలోనే అతిపెద్ద లోపం. దీనివల్ల వేలకోట్ల బ్లాక్ మనీ స్టాక్ మార్కెట్ లావాదేవీల్లో సురక్షితంగా కొనసాగుతోంది. నయా పైసా నగదు లేకపోయినా కొందరు షేర్ బ్రోకర్లతో కుమ్మక్కయిన ఇన్వెస్టర్లు వారి నల్లధనాన్ని దీర్ఘకాల మదుపు కింద లాభాలుగా చూపించారు. ఇలాంటి అక్రమ చర్యలు ఇకపై సాగవు. ఎల్టీసీజీ నుంచి మినహాయింపు ఇవ్వడం అనేది మోసగాళ్లకు గొప్ప వరంగా మారిందని బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి జైట్లీ అభిప్రాయ పడ్డారు. పెట్టుబడులను స్టాక్ మార్కెట్‌కు తరలించి నగదు ఆస్తులుగా చూపడం ద్వారా దాని ప్రభావం ఉత్పాదక రంగం మీద పడింది. పన్ను మినహాయింపు వెసులుబాటును ఉపయో గించుకొని రూ. 3 లక్షల 67 వేల కోట్ల పన్నులకు ఎగనామం పెట్టారు. ఈ గణన ఒక్క 2016-17 సంవత్సరానికి సంబంధించినదే. అలా అక్రమంగా లాభాలు ఆర్జించినవారిలో బడా కార్పొరేట్ సంస్థలు, పరిమిత బాధ్యత గల భాగస్వామ్య సంస్థలే (LLPs) ఎక్కువగా ఉన్నాయి. దీనివల్ల మన ఆర్థిక వ్యవస్థ కొన్నేళ్లుగా ఎంత నష్టపోతోందో ఊహించు కోవచ్చు. షేర్ బిజినెస్‌లో ఇదంతా ఓ వ్యవస్థీకృతమైన పద్ధతిలో జరుగుతూ వస్తోంది. ప్రముఖమైన 140 మంది వాటాదార్లు సెబీని తెలివిగా ప్రభావితం చేస్తున్నట్టు ఆదాయ పన్ను శాఖ గుర్తించిందని ఆర్థిక శాఖ సహాయ మంత్రి సంతోష్ గంగ్వార్ పార్లమెంట్లో ప్రకటించడాన్ని గమనించాలి. ఐటీ శాఖ సూచనలతో అప్రమత్తమైన సెబీ అలాంటి 13 కంపెనీలకు నోటీసులిచ్చి 1336 ఖాతాలను రద్దు చేసింది.

కేవలం సెక్యూరిటీ ట్రాన్సాక్షన్ టాక్స్ (STT) మాత్రమే చెల్లించి ఎల్టీసీజీ పన్ను నుంచి మినహాయింపు పొందేందుకే ఏర్పాటైన వాటాదార్ల మీద ప్రభుత్వం కొరడా విసిరింది. పన్ను విధానాన్ని హేతుబద్ధీకరించడంలో భాగంగా దీర్ఘకాల మదుపులో వచ్చే లాభాలు రూ. లక్ష దాటినవారి మీద 10 శాతం పన్ను విధించారు. అలా అదనపు లాభాలు ఆర్జించకుండా అడ్డుకట్ట వేశారు. అయితే ఈ సంవత్సరం జనవరి మాసాంతం వరకు వచ్చిన లాభాల మీద ఎలాంటి చర్యలూ చేపట్టకుండా ఉపశమనం కలిగించారు.

### ఈ-అసెస్‌మెంట్

ప్రభుత్వానికి ఉండే విచక్షణాధికారాలను సరిగా ఉపయోగించుకోలేకపోతే పారదర్శకమైన పాలన దుర్లభం. సమర్థవంతమైన నిర్వహణకు సాంకేతిక పరిజ్ఞానాన్ని మేళవించి ఈ-గవర్నెన్స్ చేపట్టడం ద్వారా పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెరిగాయి. ఈ-గవర్నెన్స్‌ను చక్కగా ఉపయోగించుకోవడంలో ఆదాయ పన్ను శాఖ అన్ని శాఖల కన్నా ముందుంది. ఈ-టీడీఎస్, ఆన్ లైన్లో ఆదాయ పన్ను రిటర్న్ దాఖలు చేయడం, బ్యాంకులకు ఎలక్ట్రానిక్ పద్ధతిలో చెల్లింపులు.... ఇలాంటి కార్య కలాపాలన్నీ ఒకే మార్గంలోకి తీసుకురావడంతో సమయం, ఖర్చు తగ్గడమే కాక ఆర్థిక విభాగానికి, పన్ను చెల్లింపుదారులకు మధ్య స్నేహపూర్వక వాతావరణం పెరుగుతోంది. ఆర్థిక శాఖకు అనుసంధానంగా పని చేస్తున్న సంప్రదింపుల కమిటీ సమావేశంలో ఈ-గవర్నెన్స్ పనితీరుపై ఆర్థిక మంత్రి స్వయంగా పేర్కొన్న విషయాన్ని ఇక్కడ గమనించాలి. గతేడాది 97 శాతం ఐటీ రిటర్న్ ఎలక్ట్రానిక్ పద్ధతిలోనే జరిగాయని, వాటిలో 92 శాతం ఫైలు 60 రోజుల్లోనే క్లియర్ అవగా 90 శాతం ఫైళ్లకు తిరిగి చెల్లింపులు కూడా జరిగి పోయాయని జైట్లీ చెప్పారు. ఇక 2016లో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన ఈ-అసెస్ మెంట్ (ఎలక్ట్రానిక్ పద్ధతిలో ఖాతాల మదింపు) ప్రక్రియను 2017లో దేశంలోని 102 పట్టణాలకు విస్తరించారు. దీనివల్ల పన్ను చెల్లింపుదారులు ఐటీ శాఖ కార్యాలయాలకు వ్యక్తిగతంగా హాజరు కావాల్సిన శ్రమ తప్పింది. అందుకే ఈ-అసెస్ మెంట్ ప్రక్రియను దేశవ్యాప్తం చేయాలని ఇటీవలి బడ్జెట్ లోనే జైట్లీ ప్రతిపాదించారు. మరో అడుగు ముందుకేసిన ఆర్థిక మంత్రి 1961 నాటి ఆదాయపన్ను చట్టానికి సవరణలు ప్రతిపాదిస్తూ ఓ కొత్త పథకాన్ని పరిచయం చేశారు. వ్యక్తులు భౌతికంగా హాజరయ్యే పరిస్థితులను శూన్యం చేస్తూ ఈ-అసెస్ మెంట్ ప్రక్రియ జరగాలని నిర్దేశించారు. దీనివల్ల ఖాతాల మదింపులో సమర్థత, పారదర్శకత మరింత పెరుగుతాయి.

అయితే ఈ-అసెస్‌మెంట్ (Faceless e-assessment)ను ఇంకా ప్రకటించాల్సి ఉంది. అయితే అది అమల్లోకి వస్తే దాని ఫలితాలు ఎంత మెరుగ్గా ఉంటా యనేది మాత్రం ఊహించుకోవచ్చు. ఇంగ్లాండ్ వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో మానవ రహిత మదింపు ప్రక్రియ గణనీయ ఫలితాలిస్తోంది. కంపెనీల ఖాతాలు, పన్ను చెల్లింపుదారుల ఖాతాలను వ్యక్తులతో ప్రమేయం లేకుండానే వేర్వేరు బృందాలు వేర్వేరు చోట్ల, వేర్వేరు స్థాయిల్లో పరీక్షిస్తాయి. పరిశీలిస్తాయి. మదింపు వేస్తాయి. దీనివల్ల ఐటీ శాఖపై పన్ను చెల్లింపుదారులకు నమ్మకం కుదురుతుంది. ఖాతాల పరిశీలనా క్రమంలో ఎదురయ్యే సాధక బాధకాలకూ అవకాశం ఉండదు.

### ట్రస్టులు, సేవాసంస్థల దుర్వినియోగానికి చెక్

పలు సేవా సంస్థలు, ట్రస్టుల ముసుగులో కూడా లావాదేవీలు దారి తప్పుతున్నాయి. 2012-13 నుంచి 2015-16 వరకు మూడేళ్ల కాలంలో ప్రైవేట్ హెల్త్ కేర్ సెక్టార్లో జరిగిన ఆర్థిక వ్యవహారాలను కాగ్ పరిశీలించింది.

అందులో జులై 2016 నుంచి నవంబర్ 2016 వరకు కేవలం 4 నెలల కాలంలో వివిధ ట్రస్టులు ఎగవేసిన పన్నును కాగ్ ఎత్తిచూపింది. ఇప్పుడున్న నిబంధనల ప్రకారం చారిటబుల్ సంస్థలకు వచ్చిన ఆదాయం మీద పన్ను వర్తించదు. ఈ వెసులుబాటును ఆసరా చేసుకొని అనేక స్వచ్ఛంద సంస్థలు పన్ను ఎగవేతకు పాల్పడుతున్నట్లు కాగ్ పరిశీలనలో తేలింది. అందుకే ఆ సంస్థలు అందుకునే విరాళాల మీద గతేడాది బడ్జెట్లో పరిమితి విధించారు. రూ. 10 వేల వరకు ఉన్న నగదు పరిమితిని రూ. 2 వేలకు తగ్గించడం జరిగింది. అయితే సంస్థలు చేసే ఖర్చుల మీద మాత్రం పరిమితులు విధించలేదు. దీన్ని మరో అవకాశంగా తీసుకున్న ట్రస్టు యాజమాన్యాలు నగదును భారీగా దారి మళ్లించాయి. ట్రస్టుల ఖర్చులను ఆడిట్ చేసి విచారించడం ప్రాక్టికల్‌గా సాధ్యమయ్యే పని కాదు. అందువల్ల నగదు దుర్వినియోగాన్ని నియంత్రించేందుకు ఈ సంవత్సర బడ్జెట్లో కొన్ని పరిమితులను ప్రతిపాదించారు. రూ. 10 వేలకు మించి చేసే నగదు చెల్లింపులు చెల్లనేరవు. అదే సమయంలో ఆ మొత్తం మీద పన్ను వర్తిస్తుంది. అంతేగాక సంస్థలు టీడీఎస్ సమర్పించని మొత్తాల్లో 30 శాతానికి అడ్డుకట్ట పడటమే కాక దానికీ పన్ను వర్తిస్తుంది. ఇక చాలా స్వచ్ఛంద సంస్థలకు, వాటి పదాధికారులకు అసలు పాన్ కార్డులే లేవు. అందువల్ల వారి జమాఖర్చుల గురించి ఐటీ విభాగానికి అసలేమీ తెలియదు. అందుకే ప్రతి స్వచ్ఛంద సంస్థ కూడా ఒక సంవత్సరంలో రూ. 2.5 లక్షలు ఆ పైబడి కార్యకలాపాలు నిర్వహిస్తే పాన్ కార్డుకు దరఖాస్తు చేసుకోవాలన్న ప్రతిపాదనను ఈ బడ్జెట్లో పొందుపరచారు. అంతేకాదు... సంస్థల డైరెక్టర్లు, భాగస్వాములు, కీలక హోదాల్లో ఉన్నవారు, పదాధికారులు... ఇలా సంస్థకు బాధ్యత వహించే ఎవరైనా పాన్ కార్డుకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

### చేయాల్సింది ఎంతో ఉంది

ఆదాయ పన్ను చెల్లింపుల్లో ఉన్న లొసుగులను పూడ్చివేసే ప్రక్రియ వేగంగా సాగుతోంది. ఇందుకోసం 1961 నాటి ఆదాయ పన్ను చట్టాన్ని పునః పరిశీలించాలంటూ గతేడాది నవంబర్లో భారత ప్రధాని ఇచ్చిన పిలుపుతో ఆరుగురు సభ్యులతో ఓ కమిటీ ఏర్పాటైంది. ఆ కమిటీకి కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు నుంచి ఒకరు కన్వీనర్ గా వ్యవహరిస్తారు. శాశ్వత ఆహ్వానితుడి హోదాలో మరో నిపుణుడు ప్రధాన ఆర్థిక సలహాదారుగా బాధ్యత వహిస్తారు. వీరి ఆధ్వర్యంలో దేశ ఆర్థిక అవసరాలు తీర్చే కొత్త ఆదాయ చట్టం ముసాయిదా రూపొందుతుంది. విదేశాల్లో సత్ఫలితాలిస్తున్న పన్నుల విధానాలు, వాటి స్ఫూర్తిని మన దేశానికి అన్వయించుకోవడం వంటి అంశాల మీద వారు సమగ్రంగా అధ్యయనం చేసి 6 నెలల్లో నివేదిక సమర్పిస్తారు.

నల్లధనం మీద ప్రారంభించిన మెరుపుదాడి భారత ఆర్థిక వ్యవస్థను పది కాలాల పాటు పరిరక్షిస్తుంది. దీంతో క్రమంగా నల్లధనం అంతరించి ప్రతి పైసా కూడా పవిత్రంగా మారుతుంది. దేశ ప్రజలంతా నిజాయతీని పండుగలా జరుపుకునే రోజు వస్తుంది. సాంకేతిక విప్లవాన్ని ఉపయోగించుకొని ప్రజలకు మరిన్ని వనరులు సమకూర్చడమే బ్లాక్ మనీ మీద ఆదాయ పన్ను శాఖ సాధించే విజయంగా చరిత్రలో నిలిచిపోతుంది. ■

**FORM IV**

Statement about Ownership and other particulars about **Yojana (Telugu)** (To be published in the first issue every year after the last day of February)

| | | | |
|---|---|---|---|
| 1. | Place of Publication | : | Hyderabad |
| 2. | Periodicity of Publication | : | Monthly |
| 3. | Printer's Name | : | Dr. Sadhana Rout |
| | Nationality | : | Indian |
| | Address | : | Publications Division, Soochna Bhavan, New Delhi - 110 003. |
| 4. | Publisher's Name | : | Dr. Sadhana Rout |
| | Nationality | : | Indian |
| | Address | : | Publications Division, Soochna Bhavan, New Delhi - 110 003. |
| 5. | Editor's Name | : | Vedagiri Vijaya Kumar |
| | Nationality | : | Indian |
| | Address | : | Publications Division, Room No.205, 2nd Floor, CGO Towers,Kavadiguda, Hyderabad Pin- 500080 |
| 6. | Name & Address of Individual who own the newspaper and Partner or shareholder holding more than one Percent of the total capital. | : | Wholly owned by Ministry of Information & Broadcasting, Government of India, New Delhi - 110 001. |

I, **Sadhana Rout** , hereby declare that the particular given above are true to the best of my Knowledge and belief.

(Dr.Sadhana Rout )

Dated: Signature of Publisher

రెట్టింపు ఆదాయం

# 2018-19 కేంద్ర బడ్జెట్ - రైతుల ప్రయోజనాలు భద్రం

- డాక్టర్ జెపి మిశ్రా
- శివాలికా గుప్తా



**2018-19 సంవత్సరం బడ్జెట్‌లో దేశంలో వ్యవసాయ రంగంపై దీర్ఘకాలికమైన ప్రభావాన్ని చూపే ప్రతిపాదనలు ఎన్నో ఉన్నాయి. వ్యవసాయాన్ని వాణిజ్యంగా బడ్జెట్ గుర్తించింది. ప్రభుత్వం ప్రకటించిన పథకాల ఫలితాలు రైతులకు చేరేట్టు, వారే లబ్ధిదారులయ్యేట్టు చేయడానికి ఈ బడ్జెట్‌లో ప్రతిపాదనలు చేశారు. ముఖ్యంగా, చిన్న, మధ్యతరగతి రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రతిపాదనలు చేశారు. కౌలుదారులకు రుణ సదుపాయాన్ని కల్పించేందుకు ఈ బడ్జెట్‌లో, సామాజిక ప్రతిపత్తిని కల్పించేందుకు, వారి పిల్లలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రతిపాదనలు చేశారు.**

సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ ని సాకారం చేసేందుకు 2018-19 కేంద్ర బడ్జెట్‌లో అమోఘమైన కసరత్తు జరిగింది. వ్యవసాయాధారిత ఆర్థిక వ్యవస్థను మెరుగు పర్చేందుకు, సమ్మిళితానికీ, ఆవిష్కరణలకు దోహదం చేసేందుకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చారు ఉత్పత్తిని పెంచడం కన్నా, ఆదాయాన్ని పెంచే విషయమై అధిక ప్రాధాన్యం ఇచ్చారు. ఒకప్పుడు ఆహార కొరతను ఎదుర్కొన్న మన దేశం దానిని అధిగమించి ఆహార ధాన్యాల ఉత్పత్తిలో మిగులు సాధించింది. ఆ తర్వాత వాటిని ఎగుమతి చేసే స్థాయికి ఎదిగింది. అయితే, సాంకేతిక రంగంలో సాధించిన అద్భుతమైన ఫలితాలు వ్యవసాయ రంగానికి ఇంకా చేరడం లేదు. దేశంలో చాలా ప్రాంతాల్లో పొలాలకు తగినంత నీరు అందడం లేదు. కమతాల పరిమితి తగ్గి పోవడం,వనరులు తరిగి పోవడం, వ్యవసాయోత్పత్తి సాధనాల ధరలు ఆకాశాన్ని అంటడం, వ్యవసాయ కూలీల రేట్లు పెరగడంతో ఈరంగం ద్వారా ఆదాయం బాగా తగ్గిపోయింది. ఈ నేపథ్యంలో రైతుల ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం తీవ్రంగా యోచిస్తోంది. ప్రభుత్వ వ్యూహం దీనిపైనే కేంద్రీకృతం అయి ఉంది. 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ప్రధాని ప్రకటించారు. దానిని సాధించే దిశగానే ఈ బడ్జెట్‌ను రూపొందించడం జరిగింది. వ్యవసాయరంగానికి సంబంధించిన మొత్తం వ్యూహం రైతు సంక్షేమం లక్ష్యంగా రూపొందించడం జరిగింది. రైతుల కష్టాలు, కన్నీళ్ళు తుడవడానికి దోహదం చేసే రీతిలో ఈ వ్యూహాన్ని రూపొందించడం జరిగింది. ఉత్పత్తి, ప్రక్రియ, మార్కెట్‌తో అనుసంధానం ప్రధానాంశాలుగా ప్రస్తావించారు. ఇందుకోసం మార్కెట్లలో మౌలిక సదుపాయాలు, ప్రాసెసింగ్, విలువల జోడింపు, వ్యవసాయ వ్యాణిజ్యం రైతుల సంక్షేమ చర్యలతో పాటు బహుముఖీనం చేయడం ఈ వ్యూహంలో ప్రధానాంశాలు.

### బడ్జెట్‌లో భారీ కేటాయింపులు

ఎంతో కాలంగా నిర్లక్ష్యానికి గురి అవుతున్న వ్యవసాయ రంగానికి ఆర్థిక మంత్రి ఈసారి బడ్జెట్‌లో ఇవ్వాల్సినంత ప్రాధాన్యం ఇచ్చారు. రైతుల కష్టాలను తీర్చేందుకు ఆర్థిక మంత్రి 2018-19 బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇచ్చారు. రైతుల దుస్థితిని పారద్రోలడానికి బహుముఖమైన దాడి చేశారు. ఆయన ప్రతిపాదనలన్నీ సమ్మిళితంపై కేంద్రీకృతం అయి ఉన్నాయి. అలాగే, కొత్త ఆవిష్కరణలకు ఊతాన్ని ఇచ్చే రీతిలో ఉన్నాయి. ఆదాయాన్ని పెంచడం, పెట్టుబడులు, గ్రామీణ మౌలిక సదుపాయాలపై ఆయన దృష్టిని కేంద్రీక

సలహాదారు (వ్యవసాయం) నీతీ ఆయోగ్, న్యూఢిల్లీ. E-mail : mishrajaip@gmail.com
నిపుణురాలు, నీతీ ఆయోగ్, న్యూఢిల్లీ.

రించారు. బడ్జెట్ పత్రంలో వ్యవసాయ రంగానికి, అనుబంధ రంగాలకూ కేటాయింపులు 15 శాతం ఉన్నాయి. ఇవి కొద్దిగా తక్కువ కనిపించవచ్చు కానీ, అంతర్గత ప్రాథమ్యాలను నిశితంగా పరిశీలిస్తే ప్రభుత్వం రైతుల కష్టాలు తొలగించేందుకు పంటల బీమాకు 22 శాతం హెచ్చుగా నిధులు కేటాయించింది. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనకు గత సంవత్సరం కన్నా ఎక్కువగా కేటాయింపులు చేశారు. అలాగే, సేంద్రీయ వ్యవసాయం విలువ, ఉన్నత ప్రమాణాల వస్తువులు, కీలకమైన సాధనాలు, సేవలు, వ్యవసాయ రుణాలు, మొదలైనవి పరిశీలిస్తే వ్యవసాయ రంగానికి ప్రభుత్వం ఎంత ప్రాధాన్యం ఇస్తోందో స్పష్టం అవుతోంది. ఇంత రైతులు ఎక్కువ నష్టపోతున్నారు. ఇలాంటి కడగండ్లను తీర్చేందుకు ఆర్థికమంత్రి ఈ బడ్జెట్‌లో అత్యధిక ప్రాధాన్యం ఇచ్చారు.

ఈసారి బడ్జెట్‌లో ఆహార శుద్ధి మంత్రిత్వ శాఖకు ఎక్కువ కేటాయింపులు చేశారు. 2017-18 సంవత్సరంలో చేసిన కేటాయంపుల కన్నా దాదాపు వంద శాతం ఎక్కువ. 2016-17 సంవత్సరం వ్యయం వివరాలు, 2017-18 సవరించిన అంచనాలు, 2018-19 బడ్జెట్‌లో కేటాయింపులను నిశితంగా పరిశీలిస్తే ప్రభుత్వం ప్రాథమ్యం ఏ రీతిగా ఉందో స్పష్టం అవుతోంది. వ్యవసాయ రంగానికి చెందిన అన్ని విభాగాలకు ఈసారి హెచ్చు కేటాయింపులు జరిగాయి. (పట్టిక-1) గతంలో కేటాయింపు కేటాయింపులకు భిన్నంగా ఈసారి అత్యధికంగా కేటాయింపుల జరిగాయి. అదే సందర్భంలో రైతులు ఆదాయ లక్ష్యాలను సాధించడంలో ఎక్కడ వెనకబడుతున్నారో గుర్తించడం జరిగింది. ఇందుకు కారణాలను సంగ్రహించింది.

ఈ రంగంలో ఎన్నో తేడాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. 2011 గణాంకాల ప్రకారం దేశంలో 55 శాతం మంది వ్యవసాయదారులు వ్యవసాయ కూలీలు. ఎస్.ఈ.సి.సి 2011 గణాంకాల ప్రకారం 56.4 శాతం గ్రామీణులు భూమి లేని నిరుపేదలు. 16.44 మిలియన్ కార్మికులు పశువులను మేపుకోవడంపై జీవనం సాగిస్తున్నారు. తర్వాత చేపలవేటపైనా జీవనం సాగిస్తున్నారు. 2018-19 సంవత్సరం బడ్జెట్‌లో

**పట్టిక - 1, వ్యవసాయ, వ్యవసాయ వాణిజ్యరంగాలలో కీలక విభాగాలపై ప్రత్యేక దృష్టి**

| ప్రాధాన్య రంగం | భారత ప్రభుత్వ కార్యక్రమం | 2016-17 | 2017-18 | 2018-19 | శాతంలో మార్పు |
|---|---|---|---|---|---|
| నష్టాల నిర్వహణ | పిఎం ఫసల్ బీమా యోజన | 11,051.00 | 10,699.00 | 13,000.00 | 22 శాతం |
| సేంద్రీయ వ్యవసాయం | ఈశాన్య రాష్ట్రాలో సేంద్రీయ ఉత్పత్తుల అభివృద్ధి | 48.20 | 100 | 160 | 60 శాతం |
| అధిక విలువ నిత్యావసరాలు | పండ్ల తోటల అభివృద్ధి మిషన్ | 1,493.07 | 2,190.00 | 2536 | 16 శాతం |
| నాణ్యతగల సాధనాలు | విత్తనాలు, మొక్కలు | 167.85 | 480.00 | 332.00 | -31 శాతం |
| | సశ్యరక్షణ | 137.86 | 62.66 | 129.25 | 106 శాతం |
| | వ్యవసాయ విస్తరణ | 590.46 | 821.00 | 1,020.00 | 24 శాతం |
| | క్షేత్ర యాంత్రీకరణ | 366.93 | 776.71 | 1,165.29 | 50% |
| జల సానుకూల | పిఎంకెఎస్‌వై హర్ ఖేత్‌కో పానీ | 439.8 | 1888 | 2600 | 79 శాతం |
| పెట్టుబడులు | పిఎంకెఎస్‌వై ప్రతి బొట్టుకూ అధిక పంట | 1991.25 | 3000 | 4000 | 33% |
| తక్కువ వడ్డీతో పంట రుణాలు | రైతులకు వ్యవసాయ రుణాలు | 900000 | 1000000 | 1100000 | 10 శాతం |
| శ్వేత విప్లవం | పశుగణ మిషన్ | 1309.16 | 1632.97 | 2219.89 | 36 శాతం |
| నీలి విప్లవం | మత్స్యపరిశ్రమ సమగ్ర అభివృద్ధి | 387.81 | 301.73 | 642.61 | 113 శాతం |
| ఆహార శుద్ధి & విలువ జోడింపు | పిఎం కిసాన్ సంపద యోజన | - | - | 1313.08 | - |

వరకూ ఆహార శుద్ధి, విలువల జోడింపులకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వలేదు. విత్తనాల కోసం ఏటా రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. ముఖ్యంగా, నాణ్యమైన విత్తనాలు దొరకకపోవడం, కల్తీ విత్తనాల ప్రభావం వల్ల లకు నోచుకోని విభాగాలకు ఈసారి ఎక్కువ కేటాయింపులు జరిగాయి. సమ్మిళితమైన అభివృద్ధి సాధన దిశగా ఈ కేటాయింపులు జరిగాయి. వ్యవసాయ రంగానికి గతంలో చేసిన దేశంలో వ్యవసాయ రంగంపై దీర్ఘకాలికమైన ప్రభావాన్ని చూపే ప్రతిపాదనలు ఎన్నో ఉన్నాయి. వ్యవసాయాన్ని వాణిజ్యంగా బడ్జెట్ గుర్తించింది. ప్రభుత్వం ప్రకటించిన పథకాల

ఫలితాలు రైతులకు చేరేట్టు, వారే లబ్ధిదారుల య్యేట్టు చేయడానికి ఈ బడ్జెట్ లో ప్రతిపాదనలు చేశారు. ముఖ్యంగా, చిన్న, మధ్యతరగతి రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రతిపాదనలు చేశారు. అలాగే, మత్స్యకారులు, పశుగణాభివృద్ధి రంగంలో ఉపాధి పొందేవారు, ఆహార శుద్ధి, గ్రామీణ అనుసంధాన రంగాలలో వారికి ప్రయోజనం చేకూర్చేందుకు ఈ బడ్జెట్‌లో ప్రతిపాదనలు చేశారు. కౌలుదారులకు మేలు చేకూర్చేందుకు కూడా ప్రతిపాదనలు చేశారు. దేశంలో 50 శాతం మందికి ఈ రంగం ఇప్పటికీ ఉపాధి కల్పిస్తోందన్న విషయం తెలిసిందే. గ్రామీణాభి వృద్ధికి వ్యవసాయ, అనుబంధ పరిశ్రమల వృద్ధే కీలకం. ఇప్పటికీ 70 శాతం జనాభా గ్రామాల్లోనే జీవనం సాగిస్తున్నారు.

రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసేందుకు ఈ బడ్జెట్ లో ప్రభుత్వం స్పష్టమైన ప్రతిపాదనలు చేసింది. ఇంతవరకూ వ్యవసాయోత్పత్తినీ, ఉత్పాదకతనూ పెంచేందుకు మాత్రమే పరిమితమైన ప్రభుత్వం, ఇప్పుడు రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసేందుకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను పొందుపర్చారు. గడిచిన మూడు సంవత్సరాల్లో పంటనూర్పిళ్ళ తర్వాత రైతులకు వ్యవసాయ అనుబంధ రంగాలు ఏవిధంగా ఉపయోగ పడుతున్నదీ లోతుగా పరిశీలించిన తర్వాత ఈ రంగాలకు ఈ బడ్జెట్‌లో తగినన్ని నిధులు కేటాయించడం జరిగింది. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండో సంవత్సరంలో ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని ప్రకటించారు. రైతుల ఆర్థిక పరిస్థితి భద్రంగా ఉండేట్టు చూడటమే ఈ పథకం ముఖ్యోద్దేశ్యం. ఈ పథకం దేశంలోని మొత్తం రైతు జనాభాలో 26.50 శాతం మందికి వర్తిస్తోంది. 2017 ఖరీఫ్‌లో రుణాల పరిధిలోకి రాని రైతులలో ఆరు రెట్లు మంది వచ్చారు. సూక్ష్మ సేద్యం, భూసార పరిరక్షణ, సేంద్రీయ వ్యవసాయం. ఇవి వ్యవసాయ రంగంలో సుస్థిరత్వానికి అండగా నిలిచాయి. భూసార కార్డులను ప్రవేశపెట్టడం వల్ల రైతులకు ఎంతో మేలు జరిగింది. ఇంతవరకూ 11.5 కోట్ల భూసార కార్డుల పంపకం జరిగింది. 470 మార్కెట్లను ఈ – నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్ ప్లాట్ ఫారమ్ (ఈనామ్)లకు అనుసంధా నించడం జరిగింది. పశుసంతతి రక్షణకు చర్యలు సూచించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్ళేందుకు వీలుగా రహదారుల నెట్ వర్క్ ను వృద్ధి చేసేందుకు ప్రణాళికలను రూపొందిం చారు. వ్యవసాయోత్పత్తులను మార్కెట్లకు తరలించేందుకు రహదారుల అభివృద్ధి చాలా అవసరం. ప్రధాన ఉత్పత్తి కేంద్రాలను ఆహార శుద్ధి కేంద్రాలతో అనుసంధానం చేయడానికి ప్రధానమంత్రి కిసాన్ సంపద యోజన సరైన సాధనంగా ఉపయోగపడుతుంది.

కౌలుదారులకు రుణ సదుపాయాన్ని కల్పించేందుకు ఈ బడ్జెట్లో ప్రతిపాదనులు చేశారు. కౌలుదారులకు సామాజిక ప్రతిపత్తిని కల్పించేందుకు, వారి పిల్లలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రతిపాదనలు చేశారు. మత్స్యపరిశ్రమ, పశుగణాభివృద్ధి వృత్తులపై ఆధారపడే వారికి కూడా ప్రోత్సాహం ఇచ్చుందుకు ప్రతిపాదనలు చేశారు. ఈ రెండు రంగాల్లో ప్రజల భాగస్వామ్యం పెరగాలనీ, పెట్టుబడులు అధికం కావాలని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. ఈ రెండు రంగాలకు వెయ్యికోట్లతో కార్పస్ ఖాతాను తెరుస్తున్నట్టు పదికోట్ల మంది గృహస్తులకు జాతీయ ఆరోగ్య రక్షణ పథకాన్ని వర్తింపజేయనున్నట్టు ఆర్థిక మంత్రి ప్రకటించారు.

## మార్కెట్ మరియు అందరికీ గిట్టుబాటు ధర కనీస మద్దతు ధర సమ్మిళితం

రైతులకు కనీస మద్దతు ధర లభించేట్టు చూడటానికి ప్రభుత్వం ఇప్పటికే చర్యలు తీసుకుంటోంది. ఎంపిక చేసిన పంటలకు కనీస మద్దతు ధర చెల్లిస్తోంది. ఉత్పత్తి వ్యయంలో రైతులకు తగినంతగా రాయితీలు, ప్రోత్సాహం ఇవ్వడం లేదన్న విమర్శలు ఉన్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని నీతి ఆయోగ్ ఇందుకు ప్రత్యామ్నాయ మార్గాలను సూచించింది. మద్దతుధర రైతుకు చేరేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. మధ్యప్రదేశ్‌లో అమలులో ఉన్న భవంతర్ యోజన పథకాన్ని (ధరలో తేడా చెల్లింపు) ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం పరిశీలిస్తోంది. వ్యవసాయ వ్యయం కన్నా 50 శాతం ఎక్కువగా ఉండేట్టు ఇప్పటికే చర్యలు తీసుకుంది. వ్యవసాయ రంగంతో సహా వివిధ రంగాల్లో కృత్రిమ నిఘాపై పరిశీలన జరపాల్సిందిగా నీతి ఆయోగ్‌ని కోరడం జరిగింది. దీని వల్ల వనరులను గరిష్టస్థాయిలో వినియోగించుకోవ డానికి వీలవుతుంది.

## పొలాలకు చేరువలోనే మార్కెట్

మార్కెట్‌లు చేరువలో లేకపోవడం వల్లే మద్దతు ధరకూ, రైతులు పొందుతున్న ధరకూ మధ్య తేడా ఉంటోంది. రైతులలో 85 శాతం మంది చిన్న మధ్యతరహా రైతులే. వారికి మార్కెట్లు అందుబాటు చాలా పరిమితంగా ఉంటుంది. అంటే, మార్కెట్లకు తమ ఉత్పత్తులను చేరవేసుకోలేని స్థితిలో ఉంటారు. టోకు మార్కెట్లకు, రైతులకూ మధ్య దూరం వల్లే రైతులకు గిట్టుబాటు ధరలు లభించడం లేదు. గ్రామీణ సంతలను గ్రామీణ వ్యవసాయ మార్కెట్లుగా వాటి ప్రతిపత్తిని పెంచేందుకు ప్రభుత్వం రెండు వేల కోట్ల రూపాయిలను కేటాయించింది. ఇవి బహుళ ప్రయోజనకరంగా పని చేస్తాయి. రైతులు పండించిన పంటను పెద్ద మార్కెట్‌కు చేరేట్టు చేయడంలో ఇవి కీలకంగా వ్యవహరిస్తాయి. ఈ మార్కెట్ కమిటీలనూ రైతుల ఆవాసాలకూ సరైన రహదారి సౌకర్యాలను కల్పించేందుకు ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన మూడవ దశ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది.

## గొలుసు వ్యవస్థను విలువకట్టడం

గ్రామాల్లో వ్యవసాయ, వ్యవసాయేతర రంగాల్లో జీవనం సాగించే వారి కష్టానికి తగిన ప్రతిఫలం దక్కేలా చేయడంపై ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటోంది. రైతులకు గిట్టుబాటు ధర లభించేట్టు చేయడమే దీని ఉద్దేశ్యం. ఇందు

కోసం క్లస్టర్ల ఆధారిత విధానాన్ని అనుసరించాలని నిర్ణయించింది. రైతుల ఉత్పత్తి కంపెనీలకు ఈ విషయంలో ప్రముఖ పాత్ర ఉంది. రైతులకు యాజమాన్యపరంగానూ, సాంకేతిక పరంగానూ సలహాలు ఇస్తూ వారికి రావల్సిన ఆదాయం దక్కేట్టు చేయడమే ఈ కంపెనీల ఉద్దేశ్యం. ఈ కంపెనీల్లో వంద కోట్ల కన్నా తక్కువ టర్నోవర్ ఉన్నవాటికి వంద శాతం పన్ను మినహాయింపు ఇస్తారు. ఉల్లి, బంగాళాదుంప, టమాటోలు సంవత్సరం పొడవునా సరఫరా అయ్యేందుకు కొత్తగా ఏర్పాటు చేసిన ఆపరేషన్ గ్రీన్స్‌లకు ఈ కంపెనీలు మూలాలుగా ఉంటాయి. ఉల్లి, బంగాళాదుంప, టమాటోల నిల్వకు, ప్రాసెసింగ్‌కు 500 రూపాయిలతో ప్రత్యేక కార్పస్‌ను ఏర్పాటు చేశారు. ఆహార శుద్ధి రంగానికి కేటాయింపులు చాలా ముఖ్యమైనవి. ఇవి తయారీ, వ్యవసాయ రంగాల్లో 8.80 శాతం, 8.30 శాతం స్థూల విలువ జోడింపు (గ్రాస్ వాల్యు ఎడిషన్ – జివిఏ) కలిగి ఉంటున్నాయి. వ్యవసాయోత్పత్తుల ఎగుమతుల సామర్థ్యాన్ని 2017–18 లో 715 కోట్లు ఉండగా, 2018–19లో 1400 కోట్లకు పెంచారు. ఎగుమతుల సరళీకరణ చర్యల ద్వారానూ, 42 మెగా ఫుడ్ పార్క్ లలో పరీక్షించే మౌలిక సదుపాయాల ద్వారాను ఎగుమతులను పెంచాలని నిర్ణయించారు.

## ఎక్కువ విలువ గల ఉత్పత్తులు

పండ్ల తోటలు, వైద్య, సుగంధ ద్రవ్య మొక్కల ఉత్పత్తులను పెంచేందుకు ఈ బడ్జెట్‌లో ప్రత్యేక శ్రద్ధ కనబర్చారు. వ్యవసాయాధారిత ఆదాయాన్ని పెంచడం కోసం చర్యలు ప్రతిపాదించారు. మూలికలు, ఔషధ మొక్కల పెంపకానికి రూ. 8వేల కోట్లు కేటాయించారు. మన దేశంలో లభ్యమయ్యే అత్తర్లు, సెంట్లు విలువ 3,169 మిలియన్ల అమెరికన్ డాలర్లు ఉంటుందని ఆర్థిక ఇంటిలిజెన్స్ యూనిట్ అంచనా వేసింది. ఆపరేషన్ గ్రీన్ కార్యక్రమం పండ్లతోట పెంపకాన్ని వృద్ధి చేయడానికి తోడ్పడుతుంది. ఔషధ, సుగంధ మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు 200 కోట్లు కేటాయించారు. వ్యవసాయ రంగంలో డిమాండ్, సరఫరాల అంచనాకు గడిచిన రెండు సంవత్సరాలుగా నీతి ఆయోగ్ సంబంధిత మంత్రిత్వ శాఖల అధికారులతో చర్చలు జరిపింది.

## సహజవనరుల సుస్థిర నిర్వహణ

ధరలు, ఉత్పాదకత, ప్రోత్సాహకాల ను 2018–19 బడ్జెట్లో జాగ్రత్తగా సమన్వయ పర్చారు. ఆధునిక సుస్థిర నిర్వహణా సామర్థ్యాలకు అనుగుణంగా వీటిని సమానంగా సమన్వయ పర్చారు. సేంద్రీయ వ్యవసాయానికి సంస్థలు సరైన వాహకాలుగా పనిచేస్తాయి. వెయ్యిహెక్టార్ల చొప్పున సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు నిధులు కేటాయించారు. ఈశాన్య రాష్ట్రాల్లో ఆర్గానిక్ వాల్యూ చైన్ డవలెప్‌మెంట్‌కు కేటాయింపులను 60 శాతం పెంచారు. సేంద్రియ ఉత్పత్తులను, ఆసియాన్ దేశాలకు యాక్ట్ ఈస్ట్ విధానం పరిధిలోకి వచ్చే దేశాలకూ ఎగుమతి చేసేందుకు తగిన నిధులు కేటాయించారు. పిఎంకెఎస్‌వై– హర్ ఖేత్ కో పానీ, పిఎంకెఎస్‌వై "ప్రతి బొట్టుకు మరింత పంట" కింద జల సానూకూల పెట్టుబడులను 38, 33 శాతం పెంచారు. ప్రధానమంత్రి కృషి సించయ యోజన పథకాన్ని భూగర్భజలాల క్షీణతను ఎదుర్కోవడానికి అమలు జేస్తారు. ఈ పథకం పరిధిని పెంచారు. దేశంలో 96 జిల్లాల్లో 30 శాతం భూములకు కూడా నీరు సక్రమంగా అందని భూముల్లో భూగర్భజలాలను పెంచేందుకు ఈ పథకాన్ని అమలు జేస్తారు.

ఢిల్లీలో శీతాకాలంలో వాయు నాణ్యత తగ్గిపోవడం వంటి సమస్యలను ఎదుర్కోవడానికి ప్రత్యేక సబ్సిడీ యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తారు రైతులు సౌరశక్తిని విద్యుత్ గ్రిడ్ లకు విక్రయించేందుకు తగిన ఏర్పాట్లు చేస్తారు. ఆర్గానిక్ బయో ఆగ్రో వనరుల (గోబర్ ధన్) పథకాన్ని ప్రకటించారు. ఈ పథకం కింద పశువుల పేడను, ఘనవ్యర్థాలను కంపోస్ట్‌గా వాడేందుకు, ఎరువులు, బయోగ్యాస్, బయో సిఎన్జిలుగా వడేందుకు వినియోగిస్తారు. దేశంలో 115 జిల్లాలను ఈ కార్యక్రమం అమలుకు నీతి ఆయోగ్ ఎంపిక చేసింది.

## ముగింపు

వ్యవసాయం పరిశ్రమగా సుస్థిరీకరణకు గ్రామీణ ప్రాంతాల్లో వాతావరణ సమతుల్య స్థితి సానుకూలంగా ఉండాల్న వాస్తవాన్ని కేంద్ర బడ్జెట్ ఎటువంటి సందేహం లేకుండా గుర్తించింది. దీర్ఘకాలిక సాగునీటి నిధికి తొలి కార్పొస్‌గా రూ. 20,000 కోట్లను ఇదివరకే ప్రకటించిన కేంద్రం ఈ పథకాలను కొనసాగించాల్సిన అవసరాన్నీ నొక్కి వక్కాణించింది. విద్యుత్, వంటగ్యాస్ కనెక్షన్లు, పారిశుధ్యం., గృహవసతి, ఆరోగ్య వంటి కార్యక్రమాలకు బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది. జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్‌కు గత సంవత్సరం కన్నా కేటాయింపులను 28 శాతం పెంచారు. జాతీయ వెదురు మిషన్‌ను ప్రక్షాళన చేశారు. దీనికి 1290 కోట్లను కేటాయించారు. వ్యవసాయ, వ్యవసాయేతర ఆదాయాన్ని పెంచడానికీ, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పనకు ఇది ఎంతో ఉపయోగపడుతుంది. స్వల్ప వ్యవధిలో ఫలితాలను సాధించడానికి వీలుగా నిధుల కేటాయింపు జరిగింది. పంట విజ్ఞానం, పశు విజ్ఞానంపై పరిశోధనలకు ఈ సారి బడ్జెట్లో కేటాయింపులను వరుసగా 78, 47 శాతాలకు పెంచారు. వ్యవసాయ వృద్ధికి ఇవి ఎంతో ఉపయోగం. ఈ కేటాయింపుల తీరు పరిశీలిస్తే, గ్రామీణ వ్యవసాయాభివృద్ధి రంగాల పై కేంద్రం దృష్టిని కేంద్రీకరించిందని స్పష్టం అవుతోంది. ముఖ్యంగా, రైతుల సంక్షేమం, సమ్మిళిత అభివృద్ధి, ఆవిష్కరణలు, ఉపాధి, సుస్థిర అభివృద్ధిలకు ప్రాధాన్యం ఇచ్చింది. ఆయా రంగాలకు కేటాయింపులు సక్రమంగా వినియోగమైతే, అభివృద్ధిలో నూతన శకానికి నాంది అవుతుంది. ముఖ్యంగా, సమ్మిళిత అభివృద్ధికి దోహదం చేస్తుంది.

■

# కేంద్ర బడ్జెట్ - ఒక పరిశీలన

- ఆచార్య ఎ.కె. వాసుదేవాచారి




**కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెటు గణాంకాలు అన్నీ కూడా దేశాభివృద్ధికి దోహదకారిగా ఉన్నట్లు కన్పించినా, కేటాయింపులలో సవరణలు జరగకుండా వ్యయం చేయగలుగుతామా లేక సవరణలు చేయడం, ఫలితంగా వాస్తవ గణాంకాలలో చేసిన వ్యయాలలో పెనుమార్పులుంటాయా అనేది మనం గమనించాల్సిన అంశం. బడ్జెట్‌లోని కేటాయింపులు ఆయారంగాలలో వంద శాతం వ్యయం జరిగేటట్లు ప్రభుత్వాలు చూసినపుడే ఫలితాలు ఆశించినట్లుగా ఉంటాయి.**

కేంద్ర బడ్జెటు ఎంతో పెద్ద కసరత్తు. బడ్జెటులోని నిర్ణయాలు దేశంలోని వివిధ రంగాల మీద ఎంత ప్రభావాన్ని చూపిస్తుందనేది ప్రాధాన్యం కలిగి ఉంటుంది. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరి స్పష్టమవుతుంది. సామాన్యుల నుండి అసామాన్యుల వరకు అందరూ కూడా తమపై బడ్జెటు ప్రభావం ఎలా ఉండబోతుందనే ఉత్కంఠతో ఎదురు చూస్తుంటారు.

ఈ బడ్జెటు స్వతంత్ర భారతంలో ఇంత వరకు ప్రవేశ పెట్టిన 88 బడ్జెటులకన్నా భిన్నమైనదిగా భావించవచ్చును. ఎందుకంటే, ప్రముఖ పన్నుల సంస్కరణల అనంతరం బడ్జెటులో రాబోయే కీలక మార్పులను ఇది ప్రతిబింబించిదనవచ్చు. అంతేకాక ఎంతో మంది ఇది కర్షక బడ్జెటు కాబోతుందా, ఆకర్షక బడ్జెటు కాబోతుందా అని ఆలోచిస్తున్న తరుణంలో ప్రధాన మంత్రి మోదీ అన్నట్లుగా "అభివృద్ధిని, రైతుల, వ్యాపారుల, సామాన్యుల హితంగా" ఉండే బడ్జెటుగా రూపకల్పన జరిగిందని చెప్పవచ్చు. అంతే కాక "గ్రామాలను భారతీయ ఆత్మగా వర్ణించిన" బాపూజీ ఆశయాన్ని సాధించేదిగా కూడా ఉన్నదని భావించవచ్చు.

కేంద్ర బడ్జెటు 2018-19లో రూ॥లు 24.42 లక్షల కోట్ల అంచనాలతో లోక్‌సభలో విత్తమంత్రి ప్రవేశపెట్టారు. తద్వారా అరుణ్‌జైట్లీ వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, ఆరోగ్యం, విద్య, ఉపాధి, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, మౌలిక సదుపాయాల రంగాలకు ప్రాధాన్యం ఇవ్వడం ఈ బడ్జెటు లక్ష్యంగా నిర్దేశించారు. కేంద్ర బడ్జెటు సమగ్ర స్వరూపాన్ని క్రింది పట్టిక ద్వారా అర్థం చేసుకోవచ్చు.

**కేంద్ర బడ్జెటు సమగ్ర స్వరూపం (రూ॥ కోట్లలో)**

| | 2016-17 వాస్తవ గణాంకాలు | 2017-18 అంచనాలు | 2017-18 సవరించిన అంచనాలు | 2018-19 అంచానాలు |
|---|---|---|---|---|
| రెవెన్యూ వసూళ్ళు | 13,74,203 | 15,15,771 | 15,05,428 | 17,25,738 |
| మూలధన వసూళ్ళు | 6,00,991 | 6,30,964 | 7,12,322 | 7,16,475 |
| **మొత్తం వసూళ్ళ** | **19,75,194** | **21,46,735** | **22,17,750** | **24,42,213** |
| మొత్తం వ్యయం | 19,75,194 | 21,46,735 | 22,17,750 | 24,42,213 |
| రెవెన్యూ లోటు | 3,16,381 | 3,21,163 | 4,38,877 | 4,16,034 |
| ద్రవ్య లోటు | 5,35,618 | 5,46,531 | 5,94,849 | 6,24,276 |
| ప్రాథమిక లోటు | 54,904 | 23,453 | 64,006 | 48,481 |

అర్థశాస్త్ర శాఖాధ్యక్షులు, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.
E-mail : profakvchary@gmail.com

బడ్జెటులోని ముఖ్యమైన అంశాలను ఒకసారి, గమనిస్తే ఏ రంగానికి ఎంత ప్రాధాన్యత ఇచ్చారనేది మనం గ్రహించవచ్చును.

- 2018–19లో రైతులకు ఖరీఫ్ పంటలో, పెట్టుబడులకు మించి కనీస మద్దతు ధర నివ్వడం.
- వ్యవసాయ ఋణాలు పెంచడం.
- జాతీయ ఆరోగ్య రక్షణ పథకం ప్రకటన. తద్వారా దేశంలో 50 కోట్ల మంది పేదలకు ఆరోగ్య రక్షణ కలుగుతుంది.
- రూ. 1.69 లక్షల కోట్లకు చేరనున్న ఆహార రాయితీ.
- ఉద్యోగ భవిష్యనిధికి, అందరు కొత్త ఉద్యోగుల తరపున 12 శాతం వరకు చెల్లించనున్న ప్రభుత్వం.
- మౌళిక సదుపాయల కల్పనకు రూ. 5.97 లక్షల కోట్ల కేటాయింపు.
- రూ. 80,000 లక్షల కోట్లకు పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా రాబట్టడం.
- 600 ప్రధాన రైల్వే స్టేషన్లను అభివృద్ధి పరచడం.
- రూ. 2.62 లక్షల కోట్లు రక్షణ రంగానికి కేటాయింపు.
- వ్యవసాయ రుణాల లక్ష్యం రూ॥ లక్ష కోట్ల పెంపు.
- వ్యక్తిగత ఆదాయ పన్ను స్లాబులలో ఎలాంటి మార్పులేదు.
- రూ. 40,000/- ప్రామాణిక తగ్గింపు ప్రకటన.
- విద్యాసెస్సు 4 శాతం పెంపు.
- రూ॥ 1,46,500 కోట్లలో రైల్వే బడ్జెటు ప్రకటన.
- ఎస్సి, ఎస్టిలకు రూ॥ 10,527 కోట్ల పెంపుదల.
- సబ్సిడీలు నేరుగా లబ్దిదారులకు అందేలా ప్రత్యక్ష నగదు బదిలీలు.
- అధికాదాయం ఉన్నవారికి వంట గ్యాస్ రాయితీలో కోత.
- మహిళా సంక్షేమం పథాకాలకు 4 శాతం కేటాయింపుల పెంపు
- సాగునీటి ప్రాజెక్టులకు ప్రధాన మంత్రి కృషిసించాయి యోజన క్రింద నిధుల కూర్పు.
- రాష్ట్రాలకు కేంద్ర పన్నుల్లో 42 శాతం పంపిణీకి 14వ ఆర్థిక సంఘం సిపార్సుకు ఆమోదం.
- విద్యకు రూ॥ 85,010 కోట్ల కేటాయింపు గతఏడాది కన్నా రూ॥ 3,141 కోట్లు అధికం.
- 2018లో ప్రారంభించిన, మేకిన్ ఇండియా కార్యక్రమాన్ని కొనసాగించడం.
- ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన ద్వారా నల్లధనాన్ని వెలికి తీయడం.
- రూ॥ 250 కోట్ల టర్నోవర్ ఉన్న కంపెనీలకు కార్పోరేటు పన్నును 25 శాతానికి తగ్గించడం తద్వారా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధికి చేయూత నివ్వడం.
- రూ॥ లక్షకు పైబడ్డ ఈక్విటీ లాభలపై 10 శాతం ధీర్ఘకాల మూలధన లాభాల పన్ను ప్రకటన.
- క్రిప్టో కరెన్సీకి చట్టబద్ధత లేదని ప్రకటన.
- ప్రాంతీయ విమానయన (ఉడాన్) క్రింద పలు ప్రాంతలల్లో విమానాశ్రయాల ఏర్పాటుకు ప్రకటన.
- మూడు సాధారణ బీమా సంస్థల విలీనం.

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెటు గుణాంకాలు అన్నీ కూడా దేశాభివృద్ధికి దోహదకారిగా ఉన్నట్లు కన్పించినా, ఇదే గణాంకాలు లేదా కేటాయింపులలో సవరణలు జరగకుండా వ్యయం చేయగలుగుతామా లేక సవరణలు చేయడం ఫలితంగా వాస్తవ గణాంకాలలో వాస్తవంగా చేసిన వ్యయాలలో పెను మార్పులుంటాయా అనేది మనం గమనించాల్సిన అంశం. ఎందుకంటే కేటాయింపులకు వాస్తవ వ్యయాల మధ్య అంతరం ఉంటే ఈ బడ్జెటు కేటాయింపులకు అర్థం ఉండదు. కావున ప్రభుత్వాలు బడ్జెట్‌లోని కేటాయింపులు ఆయారంగాలలో వంద శాతం వ్యయం జరిగేటట్లు చూసినపుడే ఫలితాలు ఆశించినట్లుగా ఉంటాయి.

ఈ కేటాయింపులు తత్ఫలితంగా చేయబోయేవ్యయాలు రెవెన్యూ, మూలధన వసూళ్ళపై ఆధారపడి, ఉంటాయనేది గమనించాలి. ఒక వేళ వసూళ్ళు ఆశించిన రీతిలో రాబట్టలేక పోతే, విదేశీ ఋణాలు, లోటు ద్రవ్య విధానం లేదా అధిక పన్ను పోటు ద్వారా ఆదాయాన్ని రాబట్ట వలసి వస్తే ఆర్థికాభివృద్ధికి అది అవరోధకంగా మారుతుండటం కూడా పరిపాటి. కావున పైన వివరించిన రెండు అంశాల వివరణ ద్వారా బడ్జెటు ప్రతిపాదిన మాత్రమే కాదు, దాని ఆచరణ ఎంత ముఖ్యమో గ్రహించాలి. ఎందుకంటే ఈ బడ్జెటులో అనుకున్నట్లుగా ప్రస్తుత ఆర్థిక సం॥నికి ద్రవ్యలోటు లక్ష్యాన్ని చేరడం కఠినతరమే. స్థూలదేశీయోత్పత్తిలో ద్రవ్యలోటును 3.5 కన్నా తగ్గించడం సాధ్యం కాకపోగా, ఆర్థిక 2019–20లో కూడా ద్రవ్యలోటు అంతకన్నా తగ్గకపోవచ్చును.

ఆరోగ్య పథకం ఆశయం మంచిదైనా, నిధులు ఎక్కడి నుండి వస్తాయనేది సందేహస్పదమే. అంతేకాక జీఎస్టి ఆదాయ వసూళ్ళు కూడా ప్రస్తుతం జీడిపిలో 2 శాతం గానే ఉన్నాయి. ఇవి ఇంకా పెరగాల్సి ఉన్నది. ఎందుకంటే చాలా వరకు పరోక్షపన్నులన్నీ జీఎస్టిలోనే కలిసి ఉన్నాయి. భవిష్యత్తులో పెట్రోలియం ధర 82 డాలర్లకు పెరిగే అవకాశ ముంది. అలాంటి పరిస్థితులలో దానిపై సబ్సిడీ భారం అదనంగా ప్రభుత్వం భరించాల్సి ఉంటుంది.

పై వివిధ అంశాల పరిశీలన దృష్ట్యా, బడ్జెటులో ప్రతిపాదించిన కేటాయింపులు వంద శాతం వ్యయాలుగా మారాలంటే వసూళ్ళు అధికంగా ఉండేట్లుగా చూసుకుంటూనే, ఏ ఏ పథకాల ప్రకటన భవిష్యత్తులో ఎంత భారమవుతుందో ఆలోచించి గణాంకాల సవరణ మరియు ఆచరణ ఉంచాల్సి ఉంటుంది. ■



# విజ్ఞాన విపంచి

ప్రాతూరి పోతయ్య శర్మ

**1) సుమారు 58.8 అడుగుల ఎత్తున్న లార్డ్ బాహుబలి, గోమటేశ్వరకి 2018లో మహా మస్తకాభిషేకం నిర్వహించిన, శిలా విగ్రహం ఎక్కడుంది ?**

ఎ) శ్రావణ బెల్ గోలా, హసన్ జిల్లా, కర్ణాటక (వింధ్య గిరి హిల్స్ )

బి) బోధన్, తెలంగాణా

సి) పాట్నా డి) సారనాథ్

**2) వింటర్ ఒలింపిక్ గేమ్స్, 2018లో ఎక్కడ నిర్వహించారు?**

ఎ) వాంకోవర్

బి) ప్యాంగ్ చెంగ్, దక్షిణ కొరియా

సి) బీజింగ్ డి) సోచి

**3) 'న్యూక్లియర్ ఫుట్ బాల్' ఎవరితో పాటే ప్రయాణిస్తుంటుంది?**

ఎ) USA అధ్యక్షుడితో పాటు

బి) జపాన్ ప్రధాన మంత్రి

సి) సౌత్ ఆఫ్రికా అధ్యక్షుడు

డి) ఇండోనేషియా అధ్యక్షుడు

**4) గుజరాత్‌లో రూ. 100 కోట్ల బడ్జెట్‌తో 'స్వదేశీ దర్శన్ స్కీం'లో వేటిని అభివృద్ధి చేస్తారు ?**

ఎ) కీర్తి తోరణ్, శర్మిష్ఠ సరస్సు, హాటకేశ్వర్ గుడి

బి) హెరిటేజ్ సర్క్యూట్:.. వాద్నగర్ నుండి మేధేరా సూర్య దేవాలయం

సి) చారిత్రాత్మక మెట్ల బావి డి) పైవన్నీ

**5) క్వీన్ ఆలియా ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ ఎక్కడుంది?**

ఎ) సౌదీ అరేబియా బి) అమ్మన్, జోర్డాన్

సి) కువైట్ డి) అబూ ధాబి

**6) పామీర్ నాట్ (పామీర్ ముడి) ఏ పర్వతాలు కలిసే చోట ఏర్పడింది?**

ఎ) టియన్ షాన్, కారకోరం, కున్లున్

బి) హిందూ కుష్ సి) పామిర్ సిస్టం

డి) పైవన్నీ (ఇది తజికిస్తాన్‌కి తూర్పున ఉన్న గోర్నో – బదక్షాన్ అటానమస్ రీజియన్‌లో ఉంది)

**7) నీతీ ఆయోగ్, మినిస్ట్రీ అఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, వరల్డ్ బ్యాంకు తయారు చేసిన 'హెల్తీ స్టేట్స్, ప్రోగ్రెసివ్ ఇండియా' రిపోర్ట్ ప్రకారం (2015-16) ఏ రాష్ట్రము అగ్రస్థానంలో ఉంది?**

ఎ) కేరళ బి) పంజాబ్

సి) తెలంగాణా డి) ఆంధ్ర ప్రదేశ్

**8) పామీర్స్‌లో నివసించే ట్రైబ్స్ (తెగలు) ఏవి ?**

ఎ) కిర్గిజ్ తెగ, వాఖీ తెగ బి) భిల్లులు

సి) నాగాలు డి) తోడాలు

**9) ఈ కింది వాటిల్లో ఏది స్టాక్ ఎక్స్ఛేంజ్?**

ఎ) బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజ్

బి) నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్

సి) మెట్రోపాలిటన్ స్టాక్ ఎక్స్ఛేంజ్

డి) పైవన్నీ

**10) ఇండియా హెల్త్ ఫండ్ (IHF) వివరాలేవీ?**

ఎ) టాటా ట్రస్ట్, గ్లోబల్‌ఫండ్‌తో కలిసిస్థాపించారు?

బి) క్షయ, మలేరియా వంటి వ్యాధుల నివారణ కోసం వాడే మందులపై పరిశోధన

సి) పైన చెప్పిన పరిశోధన చేసే వ్యక్తులకు, సంస్థలకు సాయం లభిస్తుంది.

డి) పైవన్నీ

జవాబు : డి

**11) 'ఘాతక్' ఏమిటి ? వివరాలు ఏవి ?**

ఎ) మల్టీ – కాలిబర్ రైఫిల్ ఇది

బి) దీన్ని DRDO అభివృద్ధి చేసింది

సి) కజిరంగా నేషనల్ పార్క్‌లో ఉండే ఖడ్గమృగాల రక్షణ కోసం దీన్ని వాడదలచుకున్నారు.

డి) పైవన్నీ

**12) మానస్ నేషనల్ పార్క్ ఎక్కడ ఉంది?**

ఎ) ఉత్తరాఖండ్ బి) అస్సాం

సి) ఉత్తర ప్రదేశ్ డి) రాజస్థాన్

**13) హీలియో సింక్రనస్ ఆర్బిట్ (సూర్యునితో అనుసంధానమైన కక్ష్యలో) (దాదాపు 500 కి.మీ. ఎత్తులో) ఉంది 'పిక్–శాట్' (ఉపగ్రహం) వివరాలేవీ?**

ఎ) ఇది ఫ్రెంచ్ వాళ్ళది

బి) దీన్ని ISRO తన PSLV రాకెట్ ద్వారా జనవరి 12, 2018 నాడు ప్రయోగించింది.

సి) దీని బరువు 3.5 కిలోగ్రాములు (క్యూబ్ శాట్). ఇది 63 కాంతి సంవత్సరాల దూరంలో ఉన్న 'బీటా పిక్టోరిస్' అనే నక్షత్రాన్ని అధ్యనం చేస్తుంది (ఈ నక్షత్రం 20 మిలియన్ సంవత్సరాల వయసు గల నూతన నక్షత్రం)

డి) పైవన్నీ

**14) ఎరువులపై రాయితీకి అందజేసే ప్రత్యక్ష ప్రయోజన బదిలీ పథకం ఏ రాష్ట్రాలలో అమలు చేస్తున్నారు?**

ఎ) తమిళనాడు బి) కర్ణాటక

సి) కేరళ డి) పై అన్నింటిల్లో

**15) '38వ పార్లల్' (నార్త్ ) ఏ దేశాల మధ్య సరిహద్దు తెల్పుతోంది?**

ఎ) ఉత్తర కొరియా అండ్ దక్షిణ కొరియా

బి) ఇటలీ & పోలాండ్

సి) కెనడా & USA

డి) సౌత్ ఆఫ్రికా & కెన్యా

**16) ఈ కింది వాటిల్లో ఏది కరెక్ట్ ? (పుస్తకాలు : రచయితలు)**

ఎ) 'ఎలక్షన్ అట్లాస్ అఫ్ ఇండియా' : R.K. థుక్రాల్

బి) 'మై ఎనిమీస్ ఎనిమి' : అవినాష్ పలి వాల్

సి) 'అవర్ టైం హాజ్ కం' : అలిస్సా ఆయ్ రైస్

డి) పైవన్నీ

**17) కొరియా అక్షర మాలను 'హంగుల్' అంటారు. వింటర్ ఒలింపిక్స్ 2018 ప్రారంభోత్సవ వేడుకల్లో 'హంగుల్' అక్షర మాలిక వరుస ప్రకారం గ్రీస్ దేశం తర్వాత ఏ దేశాల పేర్లు వచ్చాయి?**

ఎ) ఘనా బి) నైజీరియ

సి) సౌత్ కొరియా, నెదర్ లాండ్స్

డి) పైవన్నీ వరుసగా

**18) వింటర్ ఒలింపిక్స్‌లో ఏ క్రీడలలో పోటీలు నిర్వహిస్తారు ?**

ఎ) స్కయాథ్లాన్ బి) ఐస్ హాకీ

సి) ఐస్ స్కేటింగ్

డి) పైవన్నీ (పోటీలన్నీ ప్రధానంగా ఐస్ మీద ఆడే ఆటలలోనే నిర్వహిస్తారు)

**19) 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న హౌరా బ్రిడ్జి వివరాలేవీ?**

ఎ) నిర్మాణం పూర్తయ్యాక, దీన్ని 03.02.1943 నాడు ప్రారంభించారు.

బి) దీని కోసం 26,500 టన్నుల స్టీల్ వాడారు

సి) ఇది సస్పెన్షన్ టైపు , బాలెన్స్ డ్ కాంటీ లీవర్ బ్రిడ్జి డి) పైవన్నీ

**20) 'స్టార్ మాన్' అనే బొమ్మ మనిషిని స్పేస్ స్పోర్ట్స్ కార్‌లో, ఏ రాకెట్ ద్వారా ఇటీవల అంతరిక్ష ప్రయాణంలో పంపించారు?**

ఎ) స్పేస్ X ఫాల్కన్ హెవీ రాకెట్, USA

బి) NASA సి) ESA డి) ఇరాన్

**21) 'ఆపరేషన్ కాక్టస్' అనే సైనిక చర్యను 1988లో ఏ దేశ రాష్ట్రపతికి సాయంగా చేశారు ?**

ఎ) శ్రీలంక బి) మాల్దీవులు

సి) బంగ్లాదేశ్ డి) ఆఫ్ఘనిస్తాన్

**22) సర్దార్ షాం సింగ్ అట్టారి ఎవరి ఆర్మీలో జనరల్‌గా పని చేసి (172 ఏళ్ల క్రితం) అమరుడయ్యాడు ?**

ఎ) మహారాజ రంజిత్ సింగ్

బి) అక్బర్ సి) షాజహాన్

డి) ఔరంగజేబ్

**23) కైలాస మానస సరోవర యాత్ర చేసేందుకు అనుకూలమైన 'లీపు లేఖ్' మార్గం ఏ రాష్ట్రం నుండి ఉంది?**
ఎ) సిక్కిం బి) ఉత్తరాఖండ్
సి) హిమాచల్ ప్రదేశ్ డి) జమ్మూ & కశ్మీర్

**24) అరుణాచల్‌ప్రదేశ్‌లోని 'సెలా' ఉంది. 13,700 అడుగుల ఎత్తున ఉన్న 'సెలా' వద్ద 1962 యుద్ధంలో ఒంటరిగా 300 మంది చైనా సైనికులను నిలువరించిన వీర జవాన్ ఎవరు?**
ఎ) రైఫిల్ మాన్ జస్వంత్ సింగ్ రావత్
బి) ఖరక్ సింగ్ సి) హరి సింగ్ నల్వా
డి) నౌ నిహాల్ సింగ్

**25) ఇంగ్లీష్ భాషలో షేక్స్పియర్ రాసిన నాటకాలు ఏవి?**
ఎ) 'కింగ్ లియర్' బి) 'మాక్ బెత్'
సి ) 'రిచర్డ్ III' డి) పైవన్నీ

**26) 1918లో జన్మించిన బాల సరస్వతి ఏ కళా రంగంలో ప్రఖ్యాతి చెందింది?**
ఎ) యుద్ధ విద్య
బి) భరత నాట్యం (ఇతర నాట్య రీతులు కూడా)
సి) క్రీడలు డి) నౌకాయానం

**27) క్రీస్తు శకం 640లో చైనా యాత్రికుడు హుయిన్ సాంగ్ (గ్జువాన్ జాంగ్), గుజరాత్‌లోని నేటి ఏ ప్రాంతాన్ని సందర్శించి దాన్ని 'ఆనంద్ పూర్' అని వివరించాడు?**
ఎ) సాంచి బి) వాద్ నగర్
సి) సారనాథ్ డి) గయా

**28) లిక్విడ్ నాచురల్ గ్యాస్ (LNG) వాడకాన్ని ఏ తూనికల ప్రమాణంలో తెల్పుతారు?**
ఎ) mm scmd (మిలియన్ మెట్రిక్ స్టాండర్డ్ క్యూబిక్ మీటర్ పర్ డే) (భారతదేశం 140 mm scmd LNG వాడుతోంది)
బి) చదరపు అడుగులు
సి) చదరపు కిలో మీటర్లు డి) చదరపు మైళ్ళు

**29) 2018లో భారతదేశం అండర్ - 19 క్రికెట్‌ను బే ఓవల్, న్యూజీలాండ్‌లో గెల్చుకుంది. గతంలో ఇలాంటి విజయాలు ఎప్పుడు లభించాయి ?**
ఎ) 2000 (మొహమ్మద్ ఖైఫ్ సారథ్యం)
బి) 2008 (విరాట్ కోహ్లి సారథ్యం)
సి) 2012 (ఉన్ ముక్త్ చాంద్ సారథ్యం)
డి) పైవన్నీ (ఈ సారి 2018లో ప్రిద్వి షా సారథ్యంలో మనోజ్ కల్రా, షుబ్ మాన్ గిల్, అనుకుల్ రాయ్ విజయం తెచ్చారు)

**30) ఆయుష్మాన్ భారత్ ప్రోగ్రాంలో భాగమైన నేషనల్ హెల్త్ ప్రొటెక్షన్ స్కీం (NHPS) ద్వారా 10 కోట్ల కుటుంబాలకు వైద్య సహాయం లభిస్తుంది. ఏటా ప్రతి ఒక్క కుటుంబానికి సెకండరీ, టెర్షియరి హాస్పిటలై జేషన్ ఖర్చులో ఎంత ఆర్థిక సహాయం లభిస్తుంది? (రూ. లక్షలలో)**
ఎ) 5 బి) 10 సి) 15 డి) 20

**31) డోమో డేవోవో ఎయిర్ పోర్ట్ ఏ నగరంలో ఉంది ?**
ఎ) బెర్లిన్ బి) మాస్కో సి) జెనీవా డి) రోమ్

**32) ఉరాల్ పర్వతాలలో ఉన్న నగరం ఏది ?**
ఎ) ఆస్థానా బి) ఓర్‌స్క్, రష్యా
సి) షాంఘై డి) బాకు

**33) పాకిస్తాన్ మానవ హక్కుల కార్యకర్త అస్మా జహంగీర్ విశేషలేవి?**
ఎ) 1952 - 2018 జీవిత కాలం
బి) భారత్ - పాకిస్తాన్ మధ్య శాంతి కోసం విశేష కృషి చేసింది
సి) రామన్ మెగ్ సేసే అవార్డు లభించింది
డి) పైవన్నీ

**34) భారతదేశం తీసుకున్న విదేశీ అప్పులు / రుణాలు, దేశ GDPలో ఎంత శాతం ఉన్నాయి?**
ఎ) 15 శాతం బి) సుమారు 18 శాతం
సి) 5 శాతం డి) 12 శాతం

**35) 'స్టాండింగ్ డిపాజిట్ ఫెసిలిటీ స్కీం' ను దేనిలో ప్రారంభించాలని ప్రతిపాదించారు?**
ఎ) RBI బి) SEBI
సి) CCI డి) IRDAI

**36) ఈ కింది వాటిల్లో ఏది కరెక్ట్ ?**
ఎ) MSS : మార్కెట్ స్టెబిలైజేషన్ స్కీం
బి) LAF : లిక్విడిటీ అడ్జస్ట్మెంట్ ఫెసిలిటీ
సి) CRR : కాష్ రిజర్వు రేషియో
డి) పైవన్నీ

**37) బైయన్నియల్ ఇండియా స్టేట్ అఫ్ ఫారెస్ట్ రిపోర్ట్ (2017) ప్రకారం భారతదేశంలో అటవీ ప్రాంతం 2015 - 2017 మధ్య కాలంలో ఎంతకు పెరిగింది?**
ఎ) 21.53 శాతం (7,08,273 చదరపు కిలోమీటర్లు)
బి) 33 శాతం సి) 50 శాతం డి) 10 శాతం

**38) కొర్తాల్లయార్ బేసిన్‌లో ఉన్న 'అత్తిరాం పక్కం' పురావస్తు ప్రదేశం, చెన్నైకి ఎంత దూరంలో ఉంది? (కి.మి.లలో )**
ఎ) 60 బి) 15 సి) 20 డి) 25

**39) ఈ కింది వాటిల్లో ఏది కరెక్ట్? (నిరంకుశ చక్రవర్తులు : శాసనాలు)**
ఎ) అశోక చక్రవర్తి శాసనాలు : పలు భాషలలో చెక్కించ బడ్డాయి, ధర్మం ప్రకటిస్తూ
బి) చక్రవర్తి క్విన్ షిన్ హువాన్ గ్ డి : శాసనాలలో ఒకే భాష ఒకే లిపి వాడబడింది
సి) రోమన్ చక్రవర్తి డొమిశియన్ : శాసనాలు చెక్కించాడు, అధికారం ప్రకటిస్తూ
డి) పైవన్నీ (కాని అశోకుడు మొదట నిరంకుశు డైనా, కళింగ యుద్ధం తర్వాత మారిపోయాడు, ప్రజల శాంతి/క్షేమం కోసమే తాను అని తెల్పుకున్నాడు)

**40) 2018 ఆస్ట్రేలియా ఓపెన్ పురుషుల సింగిల్స్‌లో గెల్చిన రోజర్ ఫెదరర్, ఇప్పటివరకు 20 టైటిల్స్ గెల్చుకుని ఎవరికన్నా ఎక్కువగా ఉన్నాడు?**
ఎ) రాఫెల్ నాడాల్ బి) పీట్ సాంప్రాస్
సి) రాయ్ ఎమెర్సన్ డి) పై అందరూ

**41) ఇనీషియల్ కాయిన్ ఆఫరింగ్స్ (ICOs) వివరాలేవీ?**
ఎ) ఇవి అధికంగా స్పెక్యులేషన్ ఉన్న పెట్టుబడులు (రిస్క్ అత్యధికం)
బి) వీటినే టోకెన్ సేల్స్ (లేక) కాయిన్ సేల్స్ అంటారు
సి) బిట్ కాయిన్ లేక వర్చ్యువల్ కరెన్సీలు అనే వీటికి బంగారం వంటి వాటి సపోర్ట్ లేదు
డి) పైవన్నీ

**42) 2018-19 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వపు , డిజ్ఇన్వెస్ట్ మెంట్ లక్ష్యం ఎంత? (రూ. కోట్లలో)**
ఎ) 1,00,000 బి) 80,000
సి) 72,500 డి) 40,000

**43) కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ 2018-19 ప్రకారం భారత దేశ GDP వృద్ధి రేటు ఎంత?**
ఎ) 7 శాతం - 7.5 శాతం బి) 6.5 శాతం
సి) 6 శాతం డి) 8 శాతం

**44) SBI 2016-17లో ఎన్ని కోట్ల రూపాయల విలువ గల బాడ్ లోన్స్‌ను మాఫీ చేసింది?**
ఎ) 20,339 బి) 81,683
సి) 27,231 డి) 34,409

**45) మాక్ లోడ్ గంజ్, హిమాచల్ ప్రదేశ్‌లో సెంట్రల్ టిబెటన్ గవర్నమెంట్-ఇన్-ఎగ్జైల్ ఉంది. ఈ కింది వాటిల్లో ఏది కరెక్ట్?**
ఎ) భారత దేశం లో సుమారు 1.10 లక్షల టిబెట్ కాందిశీకులు 45 సెటిల్మెంట్ ప్రదేశాలలో నివశిస్తున్నారు
బి) ఫారినర్స్ యాక్ట్ 1946 ప్రకారం ప్రొటెక్టెడ్ ఏరియా పర్మిట్ తీసుకోవాలి , విదేశాల నుండి వచ్చిన వారు , వీరిని సందర్శించాలంటే
సి) 1959లో దలై లామా రావటంతో వీరు కూడా భారతదేశానికీ వలస వచ్చారు
డి) పైవన్నీ

**46) గోల్కొండ కోటలో & నయ ఖిల్లాలో ఉన్న బూర్జ్‌ల పేర్లేవి?**
ఎ) మజ్ను బూర్జ్ బి) ఖైరత్ ఖాన్ బూర్జ్
సి) నిషాన్ బూర్జ్ డి) పైవన్నీ

**47) ఇటీవల 250వ రెజిమెంటల్ డే జరుపుకున్న మరాఠా లైట్ ఇన్ఫాంట్రీ వివరాలేవీ ?**
ఎ) క్రీస్తు శకం 1768 సంవత్సరంలో మొదలయ్యి, తర్వాత కాలంలో జంగీ పల్టన్ అని పిలవబడేది
బి) దీనికి 56 యుద్ధ గౌరవాలు, 10 థియేటర్ గౌరవాలు లభించాయి
సి) దీనిలో 21 రెగ్యులర్ బెటాలియన్లు ఉన్నాయి
డి) పైవన్నీ

**48) భూటాన్‌తో సరిహద్దు లు గల రాష్ట్రాలు ఏవి? (సరిహద్దు పొడవు కి.మీ.లలో, బ్రాకెట్ లో తెల్పబడింది )**
ఎ) అస్సాం (267 కి.మీ.)
బి) అరుణాచల్ ప్రదేశ్ (217 కి.మీ.)

సి) పశ్చిమ బెంగాల్ (183 కి.మీ.) & సిక్కిం (32 కి.మీ.)
డి) పైవన్నీ
(మొత్తం సరిహద్దు పొడవు : 699 కి.మి.)

**49) అడ్వాంటేజ్ అస్సాం గ్లోబల్ సమ్మిట్, 2018 ఎక్కడ నిర్వహించారు ?**
ఎ) గౌహతి బి) గాంగ్టక్
సి) షిల్లాంగ్ డి) అగర్తల

**50) ఎన్ని రకాల పోలియో వైరస్‌లు ఉన్నాయి? (ప్రస్తుత పరిస్థితి ఏమిటి )**
ఎ) వైల్డ్ పోలియో వైరస్ 2 (WPV-2) (నియంత్రించ బడింది)
బి) WPV-1 & WPV-3 (పాకిస్తాన్ & ఆఫ్ఘనిస్తాన్‌లో కనిపిస్తున్నాయి)
సి) వాక్సిన్ డి రైవ్డ్ పోలియో వైరస్ (UDPV) కూడా అప్పుడప్పుడు సోకుతుంది
డి) పైవన్నీ

**51) విదిష , మధ్యప్రదేశ్‌లో ఉన్న ఉదయగిరి గుహల ఆలయాల వివరాలు ఏవి?**
ఎ) గుప్తుల కాలంలో (క్రీస్తు శకం 350 – క్రీస్తు శకం 550 మధ్య కాలంలో) నిర్మించారు
బి) బెట్వా & బెస్ నదుల మధ్య ప్రాంతంలో ఉన్నాయి
సి) కర్కాటక రేఖకు దగ్గరలో ఉన్నాయి
డి) పైవన్నీ

**52) పని చేసి వేతనాలు తీసుకునే ఉద్యోగస్తుల ఆదాయంలో ఎంత మొత్తాన్ని , 'స్టాండర్డ్ డిడక్షన్' గా, 2018–19 కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించారు?**
ఎ) రూ.40,000/– బి) రూ.60,000
సి) రూ.70,000 డి) ఇవేవి కావు

**53) రైతుల కోసం వ్యవసాయ రుణాల కోసం 2018–19 కేంద్ర బడ్జెట్‌లో ఎంత కేటాయించారు (లక్షల కోట్ల రూపాయలలో)?**
ఎ) 8.5 బి) 11 సి) 10 డి) 5

**54) డిజిటల్ ఇండియా ప్రోగ్రాంకి 2018–19 కేంద్ర బడ్జెట్‌లో ఎంత కేటాయించారు (కోట్ల రూపాయలలో)**
ఎ) 1,425.63 బి) 3,073
సి) 864.22 డి) 425

**55) MUDRA యోజన కింద 2018–19 కేంద్ర బడ్జెట్‌లో ఎంత మొత్తాన్ని కేటాయించారు, రుణాల కోసం? (లక్షల కోట్ల రూపాయలలో)**
ఎ) 3 బి) 5 సి) 6 డి) ఇవేవి కావు

**56) గతంలో 'పాల ఉత్పత్తి' కోసం మొదలు పెట్టిన 'ఆపరేషన్ ఫ్లడ్' మాదిరిగా, కేంద్ర ప్రభుత్వం 2018–19లో 'ఆపరేషన్ గ్రీన్స్' చేపట్ట దలిచారు. రు.500 కోట్లతో మొదలు పెట్టే దీనిలో, పండించిన ఏ పంటలను, వాటి రేట్లను కాపాడుతూ రైతులకు, వినియోగదారులకు లబ్ధి చేకూరుస్తారు ?**
ఎ) టమోటా బి) పొటాటో
సి) ఉల్లిపాయలు డి) పైవన్నీ

**57) లాంగ్ టర్మ్ కాపిటల్ గెయిన్స్ టాక్స్ (LTCG) ను 2018–19 లో ఎంత రేట్‌లో వసూలు చేస్తారు , (ఒక లక్ష రూపాయలకు మించి వచ్చిన లాభంపై)?**
ఎ) 10 శాతం బి) 20 శాతం
సి) 30 శాతం డి) ఇవేవి కావు

**58) ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సర్వీస్ సెంటర్ (IFSC) ఎక్కడుంది ?**
ఎ) GIFT సిటీ, గుజరాత్ బి) నోయిడా
సి) ఆగ్రా డి) చండీఘర్

**59) ఏ ప్రభుత్వ రంగ జనరల్ ఇన్సూరెన్సు కంపెనీలకు విలీనం చేసి, ఒకే కంపెనీగా రూపొందిస్తారు?**
ఎ) ఓరియంటల్ ఇన్స్యూరెన్సు కంపెనీ
బి) యునైటెడ్ ఇండియా ఇన్స్యూరెన్సు కంపెనీ
సి) నేషనల్ ఇన్స్యూ రెన్సు కంపెనీ
డి) పైమూడు

**60) ఈ కింది వాటిల్లో ఏది కరెక్ట్? (పుస్తకాలు : రచయితలు)**
ఎ) 'రైల్వేస్ & ది రాజ్ : హౌ ది ఏజ్ అఫ్ స్టీమ్ ట్రాన్స్ ఫార్మ్డ్ ఇండియా' : క్రిస్టియన్ వోల్మర్
బి) 'ది గ్రోత్ డెలూషన్...' : డేవిడ్ పిల్లింగ్
సి) 'ఫెర్రీ మాన్...' : క్లైయిర్ మెక్ ఫాల్
డి) పైవన్నీ

**61) పార్లమెంట్ సభ్యుల (MP) ల నెల జీతం ఎంత?**
ఎ) బేసిక్ శాలరీ : రూ. 50,000/–
బి) కాన్స్టిట్యుయెన్సి అలవెన్సు : రూ. 45,000 /
సి) రోజుకి రూ. 2,000/– అలవెన్సు, పార్లమెంటరీ సమావేశాలు జరుగుతున్నపుడు
డి) పైవన్నీ (త్వరలో జీతాలు పెరగవచ్చును)

**62) జనవరి 31, 2018 నాడు ఏర్పడిన 'సూపర్ బ్లూ మూన్' వివరాలు ఏవి?**
ఎ) ఇది ఆరంజ్ / ఎరుపు రంగులో కనిపించింది
బి) సూర్యుడు, చంద్రుడు, భూమి ఒకే లైన్‌లోకి రావటం వలన, సాధారణంగా గ్రహణాలు ఏర్పడతాయి
సి) భూమి యొక్క నీడలోకి చంద్రుడు రావటం వల్ల , ఇది ఏర్పడింది (సుమారు ఒక గంట 16 నిముషాల పాటు ఉంది)
డి) పైవన్నీ

**63) 2015లో భారత దేశం R&D మీద GDPలో ఎంత శాతం ఖర్చు చేసింది?**
ఎ) 0.5 శాతం బి) 1 శాతం
సి) 2.5 శాతం డి) 3 శాతం

**64) 2018లో గ్రామీ అవార్డులు ఎవరెవరికి వచ్చాయి?**
ఎ) బ్రూనో మార్స్ : (24 ఖ మేజిక్) ఆల్బం అఫ్ ది ఇయర్ బీ రికార్డు అఫ్ ది ఇయర్, సాంగ్ అఫ్ ది ఇయర్
బి) అలేస్సియా కారా : బెస్ట్ ఆర్టిస్ట్
సి) ఎడ్ షీరన్ : బెస్ట్ పాప్ ఆల్బం (డివైడ్)
డి) పైవన్నీ

**65) ఎకనామిక్ సర్వే 2017–18 రిపోర్ట్ కవర్ పేజిని ఏ రంగులో ముద్రించారు?**
ఎ) పింక్ బి) ఎల్లో సి) బ్లాకు డి) బ్లూ

**66) సుప్రీమ్ కోర్ట్ న్యాయ మూర్తిని ఇంపీఛ్‌మెంట్ చేయటం గురించి, భారత రాజ్యాంగంలో ఎన్నవ ఆర్టికల్‌లో ఉంది?**
ఎ) 124 (4) బి) 224 సి) 225 డి) 325

**67) ఉపగ్రహం ప్రయోగంలోనూ, రాకెట్‌ల ప్రయోగం లోనూ ఖర్చు తగ్గించటానికి, ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ ఎలాంటి నూతన విధానాలను అమలు చేస్తోంది?**
ఎ) మీనియేచరైజ్డ్ ఏవియోనిక్స్
బి) అడ్వాన్స్‌డ్ ఎలక్ట్రానిక్స్
సి) ఎలక్ట్రికల్ ప్రోపల్షన్ సిస్టం (EPS)
డి) పైవన్నీ

**68) లావా వెదజల్లుతున్న మాయన్ అగ్నిపర్వతం ఎక్కడుంది?**
ఎ) కాగ్ సావా రూయిన్స్, దరాగా, ఫిలిప్పైన్స్
బి) జపాన్ సి) ఇండోనేషియా డి) మలేషియా

**69) KUSUM (కిసాన్ ఊర్జా సురక్షా ఏవం ఉద్ధాన్ మహాభియాన్)తో రైతుల కోసం సోలార్ విద్యుత్తు ఉత్పత్తి కోసం ఏ పనులు చేపట్టనున్నారు?**
ఎ) బీడు పడ్డ భూములలో 10,000 MW సోలార్ ప్లాంట్‌లు నిర్మించటం
బి) ఇప్పుడున్న 7250 MW పంప్‌లను సౌరశక్తితో నడిచే పంప్‌లుగా మార్చటం
సి) 17.5 లక్షల సోలార్ పంప్‌లు పంచటం
డి) పైవన్నీ.

## జవాబులు (మార్చి – 2018)

| | | | |
|---|---|---|---|
| 1–ఎ | 19–డి | 37–ఎ | 55–ఎ |
| 2–బి | 20–ఎ | 38–ఎ | 56–డి |
| 3–ఎ | 21–బి | 39–డి | 57–ఎ |
| 4–డి | 22–ఎ | 40–డి | 58–ఎ |
| 5–బి | 23–బి | 41–డి | 59–డి |
| 6–డి | 24–ఎ | 42–బి | 60–డి |
| 7–ఎ | 25–డి | 43–ఎ | 61–డి |
| 8–ఎ | 26–బి | 44–ఎ | 62–డి |
| 9–డి | 27–బి | 45–డి | 63–ఎ |
| 10–డి | 28–ఎ | 46–డి | 64–డి |
| 11–డి | 29–డి | 47–డి | 65–ఎ |
| 12–బి | 30–ఎ | 48–డి | 66–ఎ |
| 13–డి | 31–బి | 49–ఎ | 67–డి |
| 14–డి | 32–బి | 50–డి | 68–ఎ |
| 15–ఎ | 33–డి | 51–డి | 69–డి |
| 16–డి | 34–బి | 52–ఎ | |
| 17–డి | 35–ఎ | 53–బి | |
| 18–డి | 36–డి | 54–బి | |

■

### ప్లాస్టిక్ ఆధార్ కార్డులు వద్దు:





ఆధార్ కార్డుల జారీ, పర్యవేక్షణ సంస్థ యు.ఐ.డి.ఏ.ఐ. ప్లాస్టిక్ లామినేషన్ చేసిన ఆధార్ కార్డులను ఉపయోగించవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేసింది. లామినేట్ చేసిన కార్డు నుండి క్యూ.ఆర్. కోడ్‌ను చదవడం వీలవదనీ, అనధీకృత షాపులలో కార్డు తీసుకుంటే, మన వ్యక్తిగత సమాచారం బయటి వ్యక్తులకు చేరే ప్రమాదమున్నదనీ హెచ్చరించింది. సాధారణ కాగితంపై ముద్రించినా, డౌన్‌లోడ్ చేసుకున్న ఆధార్ లేక, ఎం- ఆధార్‌లను వినియోగించ వచ్చని సిఫారసు చేసింది. యు.ఐ.డి.ఏ.ఐ. ముఖ్య కార్య నిర్వహణాధికారి డా. అజయ్ భూషణ్ పాండే కార్డును పోగొట్టుకుంటే మరల https://eaadhaar. uidai.gov.in వెబ్ సైటు నుండి ఉచితంగా ఎన్నిమార్లయినా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలియచేశారు.

### సాంకేతికతతో పెరిగిన టీకీకరణ:




అనేక వినూత్న పద్ధతులలో, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ, చంటి పిల్లల టీకీకరణను సమగ్రం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతున్నది. ఈ ఇమ్యునైజెషన్ కార్యక్రమం ద్వారానే మనం పోలియో, ధనుర్వాతం వంటి ప్రాణాంతక వ్యాధులను నిర్మూలించుకోగలిగాము. నూరుశాతం లక్ష్యసాధనకోసం మామూలు టీకీకరణలో మిగిలిపోతున్న పిల్లలకోసం మిషన్ ఇంద్ర ధనుష్ వంటి కార్యక్రమాలను కూడ అమలుచేస్తున్నాం. అయినప్పటికీ, ఇంకా కొందరు పిల్లలు మిగిలిపోతూనే ఉన్నారు. ఈ లక్ష్య సాధన ప్రధానంగా టీకా మందు లభ్యత, మారుమూల ప్రాంతాలకు సైతం వెళ్ళగల మానవ వనరుల అందుబాటుపై ఆధారపడి ఉంటుంది. సరైన ఉష్ణోగ్రతలో మందును క్లిష్ట ప్రాంతాలకు తీసుకువెళ్ళడం ప్రధాన సవాలుగా మారింది. ఈ లోపాలను సరిదిద్దడానికి ప్రభుత్వం 2015లో ఎలక్ట్రానిక్ వాక్సిన్ ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్ (Electronic Vaccine Intelligence Network -e-VIN) ను ప్రారంభించింది. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందిన ఈ సాంకేతికత, అట్టడుగు స్థాయి ఆరోగ్య కార్యకర్తలకు మిక్కిలి సౌకర్యవంతంగా ఉంటుంది. దీనిలో ప్రతిరోజూ పనిపూర్తికాగానే, కార్యకర్త ఆ రోజు ఎంత మందును వినియోగించాడో e-VIN లో నమోదు చేస్తాడు. ఇది వెంటనే జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారుల దృష్టికి వెళుతుంది. తదనుగుణంగా అధికారులు సరఫరాలను నిర్వహిస్తారు. ఈ కార్యక్రమం 2015 లో మొదలైనప్పటినుండి మొత్తం 12 రాష్ట్రాలలో 371 జిల్లాలలో అమలవుతున్నది.

### యాంటీబయాటిక్‌ల వినియోగం:




మనదేశంలో వినియోగంలోనున్న యాంటీబయోటిక్ మందులలో 64 శాతం సరైన ప్రమాణాలతో ధృవీకరించినవి కాదని బ్రిటన్‌కు చెందిన క్వీన్ మేరీ విశ్వవిద్యాలయ బృందం ప్రకటించింది. అనేక బహుళజాతి సంస్థలు ఎటువంటి ప్రమాణాలనూ పాటించకుండా ఇలాంటి యాంటీబయోటిక్ మందులను ఉత్పత్తి చేస్తున్నాయని ఈ బృందం అంటున్నది. వ్యాధుల నివారణలో పెరుగుతున్న డ్రగ్ రెసిస్టెన్స్, అంటే క్రిములు మందులకు లొంగకపోవడం ప్రధాన సమస్యగా మారిందనీ, విచక్షణలేకుండా యాంటీబయోటిక్ మందులు వాడితే ఈ సమస్య మరింత తీవ్రమవుతుందనీ ఈ బృందం అధ్యయనంలో తేలింది. ప్రభుత్వం ఆమోదించని మందుల సరఫరా, అమ్మకం మనదేశంలో చట్టవిరుద్ధమైనప్పటికీ, 2007-12 సంవత్సరాల మధ్య మనదేశంలో అమ్మిన మందులలో 67 శాతం Central Drugs Standard Control Organization వారి అనుమతి లేనివేనని తేలింది.


### స్వచ్ఛభారత్ విజయాలు:

నాలుగు సంవత్సరాల క్రితం





దేశవ్యాప్తంగా మొదలైన స్వచ్ఛభారత్ ఉద్యమం ఫలితాలనిస్తున్నది. ఇప్పటికే సిక్కిం, హిమాచల్ ప్రదేశ్, కేరళ, ఉత్తరాఖండ్, హర్యానా, గుజరాత్, చండీగఢ్, దామన్-దియ్యూ, అరుణాచల్ ప్రదేశ్, చత్తీస్గఢ్, మేఘాలయ వంటి మొత్తం 11 రాష్ట్రాలు బహిరంగ మలవిసర్జన లేని రాష్ట్రాలుగా ప్రకటించ బడ్డాయి. అదే విధంగా తమిళనాడులోని మధురై జిల్లాలోని మొత్తం 420 గ్రామాలూ బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా రికార్డయ్యాయి. ఈ మొత్తం గ్రామాలలో 97 శాతం మందికి స్వంత "గౌరవ గృహాలు" ఉన్నాయనీ, మిగిలిన 03 శాతం మంది సామాజిక "గౌరవగృహాల"ను వినియోగిస్తున్నారనీ, మధురై జిల్లా కలెక్టర్ వీరరాఘవరావు తెలియచేశారు.

### ప్రభుత్వంపై నమ్మకం:




తమను పరిపాలిస్తున్న ప్రభుత్వంపై ప్రజలు అధికంగా నమ్మకం ఉంచిన దేశాలలో మనదేశం మూడవ స్థానంలో ఉన్నది. గ్లోబల్ ట్రస్ట్ ఇండెక్స్ వారి అధ్యయనం ప్రకారం, మొదటి రెండు స్థానాలలో ఇండోనేషియా, చైనాలు ఉన్నాయి. పెట్టుబడులు, వాణిజ్యం, మీడియా, స్వచ్ఛంద సంస్థల కార్యక్రమాలలో గత సంవత్సరం అమలైన పెద్దనోట్ల రద్దు, జి.ఎస్.టి. ల వల్ల గత సంవత్సరపు మొదటి స్థానం నుండి మనదేశం ఈ సంవత్సరం మూడవ స్థానానికి తగ్గింది. పెద్దన్న అమెరికా ఆసియా పసిఫిక్ వాణిజ్యకూటమి నుండి వైదొలగడం వల్ల అధమ స్థాయికి చేరింది.

### జాతీయ సౌరవిద్యుత్ నిధి:




అంతర్జాతీయ సౌరకూటమి నేతృత్వంలో మన దేశం కేంద్ర సౌర అభివృద్ధి నిధిని 350 మిలియన్ల అమెరికన్ డాలర్లతో ప్రారంభించనున్నది. సౌర విద్యుత్తు ఉత్పతికి, సంస్థలకు, వ్యక్తులకు ప్రోత్సాహాన్ని ఇచ్చేందుకు ఈ నిధిని వినియోగిస్తారు. క్రమంగా సంప్రదాయిక ఇంధనవనరుల స్థానంలో పునరుత్పాదక ఇంధన వనరులను అభివృద్ధి చేయడం లక్ష్యంగా ప్రభుత్వం అనేక చర్యలను చేపడుతున్నది. 2020 నాటికి, 175 గిగావాట్ల సౌరవిద్యుత్తును ఉత్పత్తి చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. అంతర్జాతీయ ఇంధన సంస్థ, గ్రీన్ క్లైమేట్ ఫండ్ లు కూడ ఈ కార్యక్రమంలో పాలుపంచుకుంటాయి.

### చిన్నపొదుపు మొత్తాల చట్టానికి సవరణ:




కేంద్ర ప్రభుత్వం చిన్న పొదుపు మొత్తాల చట్టానికి సవరణ చేసింది. ఇంతవరకూ విడివిడిగా ఉన్న చిన్న పొదుపు మొత్తాలు, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండులను కలిపి ఒకటిగా చేసింది. ప్రజల పొదుపు మొత్తాల నిర్వహణకు అనేకరకాల చట్టాలు ఉండటం లేనిపోని సంకోచాలకు తావిస్తుందని భావించి, ఈ చర్య తీసుకున్నారు. ఇంతవరకూ చిన్న పొదుపు మొత్తాలను కోర్టు తీర్పులకు హామీగా పెట్టడం వీలయేదికాదు. ఇప్పుడు ఈ లక్ష్యంతోనే ఈ సవరణ చేశారన్న ఆరోపణను ఖండిస్తూ, కేంద్రం చిన్న మొత్తాలకు ఈ రక్షణ ఇక ముందు కూడ కొనసాగుతుందని తెలియచేసింది. అయితే ఇకపై కనీసం ఐదు సంవత్సరాల కాలపరిమితితో ప్రారంభించే పిపిఎఫ్ ఖాతాలను అర్థాంతరంగా మూసివేయడం కుదరదు. గతంలో చిన్న పొదుపు మొత్తాలను, మైనర్లు, మానసిక స్థితి సరిగా లేనివారు ప్రారంభించే అవకాశముండేదికాదు. ఇప్పుడు ఈ సౌలభ్యాన్ని కలగచేశారు. ఈ చిన్న పెట్టుబడిదారుల ఫిర్యాదుల పరిష్కారానికి నూతన చట్టంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ■

## గమనిక:

యోజన పత్రిక యాజమాన్యం వీలైనంతవరకు సంచికను సకాలంలో పాఠకులకు అందచేయాలని కృషిచేస్తుంది. అయితే, అనేక కారణాలవల్ల, చందా కట్టిన వెంటనే పాఠకులకు పత్రికను పంపటం వీలుకాదు. చందావివరాలు మాకు చేరాలి, ఆ సమయానికి సంచిక అందుబాటులో ఉండాలి. ఈ కారణాలవల్ల ఆన్‌లైన్ చందాదారులకు ఒక్కొక్కసారి చందా కట్టిన 15, 20 రోజుల తరువాతనే సంచికను పంపటం వీలవుతుంది. యోజన తెలుగు పత్రికకు 20వ తేదీ తరువాత అందిన చందాలకు, ఆ తరువాత నెలనుండే సంచికను పంపడం వీలవుతుంది. పత్రికను ఎప్పుడూ, సాధారణ పోస్టు ద్వారానే పంపుతాము. దీనికి రికార్డేమీ ఉండదు. ఒకవేళ ఎవరికైనా పత్రిక అందకపోతే, బదులుగా మరో సంచికను పంపడం లేదా చందాను సర్దుబాటు చేయడం వీలుకాదు. చందాదారులే తమ చిరునామా సరిచూసుకోవడం, స్థానిక పోస్టుమ్యాన్‌తో మాట్లాడటం చేయాలి. గమనించగలరు.

**– సీనియర్ సంపాదకుడు**

# దేశప్రజల దృష్టిని ఆకర్షించిన సమ్మక్క-సారలమ్మ జాతర

తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన సమ్మక్క-సారలమ్మ జాతర జనవరి 31 నుంచి ఫిబ్రవరి 3 వరకు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగింది. మేడారం అడవులలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ జాతర గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పడుతుంది. ఈ జాతరకు కోటి 25 లక్షల మంది భక్తుల తరలివచ్చినట్లు అంచనా. తెలంగాణ రాష్ట్రం నుంచే కాకుండా ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఝార్కండ్, ఒడిషా, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుంచి కూడా లక్షల సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు.

**స్థల పురాణం..**

సమ్మక్క, సారలమ్మల గద్దెలు ఎందుకు ఏర్పాటయ్యాయి. దీని వెనక ఉన్న చరిత్ర ఏమిటని పరిశీలిస్తే ఈ ఇద్దరు గిరిజన యువతులు కూడా అప్పటి కాకతీయ రాజుల నియంతృత్వ విధానాలపై తిరగబడి తమ గిరిజన తెగలను రాచరిక పాలన నుంచి విముక్తం చేయడానికి పోరాడి వీరమరణం పొందిన వీరనారీ మణులని తెలుస్తున్నది. ఇప్పటి ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న మేడారం ప్రాంతాన్ని పూర్వకాలంలో గిరిజన రాజు పాలించే వారు. ఇతని కూతురు సమ్మక్క, ఆమె కూతురు సారలమ్మ. ఇది కాతీయ సాంమ్రాజ్యంలో సామంత రాజ్యంగా ఉండేది. కాకతీయ రాజులు పన్నులు చెల్లించాలని గిరిజన రాజులను ఒత్తిడి చేయడంతో అప్పటికే పంటలు నష్టపోయి ఉన్న ప్రజలు పన్నులు కట్టడానికి నిరాకరించారు. దీనితో కోపోద్రిక్తులైన కాకతీయ రాజులు వీరి గిరిజన రాజ్యంపై దండెత్తి రాగా జరిగిన పోరాటంలో వీర మరణం పొందిన వీరనారీమణులే ఈ సమ్మక్క-సారలమ్మలు. వీరి త్యాగానికి గుర్తుగా గిరిజనులు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి వారిని స్మరించుకుని జాతర నిర్వహిస్తారు. జంపన్న వాగు పక్కన ఉన్న గద్దెలపై గిరిజన యువతులైన సమ్మక్క-సారలమ్మలను ప్రతిష్టించి పూజిస్తారు.

**భక్త జనులతో పోటెత్తిన మేడారం**

సమ్మక్క-సారలమ్మ జాతరకు ఈ సారి భక్త జనులు పోటెత్తారు. జారత ప్రారంభానికి వారం రోజుల ముందునుంచే ప్రజలు సమ్మక్క-సారలమ్మ గద్దెలను సందర్శించి మొక్కులు తీర్చుకోవడం ప్రారంభించారు. మొత్తంగా జాతర పూర్తయ్యే సరికి సుమారు ఒక కోటీ 25 లక్షల మంది గద్దెలను సందర్శించి, జాతరకు వచ్చినట్లు ప్రభుత్వం అంచనా వేసింది. భక్తుల సందోహాన్ని ముందే ఊహించిన ప్రభుత్వం వారికి అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పించింది. జాతరలో ప్రాథమిక చికిత్స ఏర్పాట్లు, జంపన్నవాగులో నీటిని ప్రజలకు అందుబాటులో ఉంచడం, స్నానఘట్టాల ఏర్పాటు, కుళాయిలు ఏర్పాటు చేయడం, ఆర్టీసీ ద్వారా ప్రజా రవాణా సౌకర్యం కల్పించడం, విద్యుత్ కాంతులతో అడవిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వెలుగులు విరజిమ్మేలా చేయడం తదితర సౌకర్యాల కల్పనతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేసింది. ముఖ్యంగా పోలీసుశాఖ ఎంతో కృషిచేసి శాంతిభద్రతలను కాపాడింది. కోటిమందికి పైగా భక్తులు వచ్చినా కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంది.

ఉత్సవానికి వచ్చిన ముఖ్యమంత్రి మాట్లాడుతూ 200 కోట్లతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయ నున్నట్లు ప్రకటించాడు. తెలంగాణ కుంభమేళగా గుర్తింపు తెచ్చుకున్న ఈ జాతర రాబోయే కాలంలో ప్రపంచ ప్రజల దృష్టిని ఆకర్షిస్తుందనడంలో సందేహంలేదు. ■

### విదేశాలలో వైద్యవిద్యాభ్యాసానికి ఎన్.ఈ.ఈ.టి. పరీక్ష తప్పనిసరి:

ఈ సంవత్సరం నుండి, అంటే 2018 నుండి విదేశాలలో వైద్యవిద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు ఎన్.ఈ.ఈ.టి. పరీక్ష పాసవడం తప్పనిసరి. ఈ మేరకు, భారతీయ వైద్య మండలి చేసిన సిఫారసులను ఆమోదిస్తూ, కేంద్ర ఆరోగ్య-కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆదేశాలను జారీ చేసింది. ఇంతవరకు ఈ పరీక్షను కేవలం దేశీయ వైద్యవిద్యకే పరిమితం చేశారు. కానీ, విదేశాలలో వైద్య విద్య ప్రవేశపరీక్షకు, తగిన సంసిద్ధత లేకుండా హాజరయి, కనీసం సగం మందికూడ ఉత్తీర్ణులవడంలేదు. ఈ పరిస్థితిని నివారించడానికి ప్రభుత్వం ఈ ఆదేశాలను జారీచేసింది.

తెలంగాణ రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ సౌజన్యంతో....

# కేంద్ర బడ్జెట్ 2018-19 వయోవృద్ధులకు ఏమిస్తోంది?

- సుమతి కులకర్ణి



**2001లో దేశ జనాభాలో 70.6 మిలియన్లుగా ఉన్నవీరి సంఖ్య 2011 నాటికి 104 మిలియన్లకు చేరింది. 2026 నాటికి ఇది 173 మిలియన్లకు చేరుతుందని అంచనా! వీరిలో 45 శాతం మంది పేదరిక రేఖకు దిగువన ఉన్నవారు, లేదా అంత్యోదయ ప్రయోజనం పొందుతున్న వారు. 23 శాతం మందికి ఎటువంటి ఆస్థులూ లేవు. 43 శాతం మందికి ఎటువంటి ఆదాయమూ లేదు. 50 శాతం మంది ఆర్థికంగా పూర్తిగా ఇతరులపై ఆధారపడినవారు.**

కంటి ముందున్న యదార్థాలు, మనం ఆశిస్తున్న లక్ష్యాలను చూస్తే, కేంద్ర సాధారణ బడ్జెట్‌ను రూపొందించడంపైకి కనిపించినంత సులభ మేమీ కాదని మనకు తెలుస్తుంది. బాలలు, యువకులకు సంబంధించిన పథకాలు ఎలాగైనా ప్రాధాన్య క్రమంలో ముందువరుసలో ఉంటాయి. ఎందుకంటే, వారే దేశ భవిష్యత్తు కనుక. వీరిపై సరైన పెట్టుబడి లేకుండా, మానవ వనరుల ప్రయోజనాన్ని దేశం పొంద జాలదు. అదే సమయంలో, దేశ జనాభాలో 09 శాతంపైగా ఉన్న 60 సంవత్సరాలు పైబడిన వృద్ధుల కోసం కూడ ప్రభుత్వం కొంత చొరవ తీసుకోవాల్సి ఉంటుంది. 2001లో దేశ జనాభాలో 70.6 మిలియన్లుగా ఉన్నవీరి సంఖ్య 2011 నాటికి 104 మిలియన్లకు చేరింది. 2026 నాటికి ఇది 173 మిలియన్లకు చేరుతుందని అంచనా! ఇంత భారీ సంఖ్యలో ఉండే వృద్ధుల జనాభాకు ఉన్న ఆర్థిక నేపథ్యాన్ని పరిశీలించడం అవసరం. వీరిలో 45 శాతం మంది పేదరికపు రేఖకు దిగువన ఉన్నవారు, లేదా అంత్యోదయ ప్రయోజనం పొందుతున్న వారు. 23 శాతం మందికి ఎటువంటి ఆస్థులూ లేవు. 43 శాతం మందికి ఎటువంటి ఆదాయమూ లేదు. 50 శాతం మంది ఆర్థికంగా పూర్తిగా ఇతరులపై ఆధారపడినవారు. 27 శాతం మంది షెడ్యూల్డు కులాలు, జాతులకు చెందినవారు. వీరిలో మూడవవంతు మందికి నెలసరి ఖర్చు, వెయ్యి రూపాయలకన్నా తక్కువ. కనుకనే, కేంద్ర బడ్జెట్‌లో ఏ అంశాలు, కేటాయింపులు వీరికి మేలు చేస్తాయో పరిశీలించ వలసి ఉన్నది.

**పన్ను చెల్లించే వృద్ధులకు ప్రయోజనాలు:**

ఆదాయపు పన్ను చట్టం, సెక్షన్ 80టిటిఏ ప్రకారం పన్ను రాయితీ పొందే వడ్డీ ఆదాయ పరిమితిని ప్రస్తుతపు రూ. 10,000/-ల నుండి, రూ. 50,000/- లకు పెంచారు. ఇది కేవలం పొదుపు ఖాతాలకే కాక, ఫిక్సిడ్ డిపాజిట్లకు కూడ వర్తిస్తుంది. దీనితో అధికశాతం వృద్ధులు పన్ను పరిధి నుండి మినహాయించబడతారు. ఒక అధికారిక సర్వే ప్రకారం, 21 శాతం మంది గ్రామీణ వృద్ధులు, 28 శాతం మంది పట్టణ వృద్ధులకు బ్యాంకు ఖాతాలున్నాయి.

- వైద్య బీమా పన్ను పరిధిని సెక్షన్ 80 డి కింద రూ. 30,000/- ల నుండి, రూ. 50,000/- లకు పెంచారు.
- తీవ్ర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వృద్ధులకు వైద్యఖర్చుల పన్ను పరిమితిని ప్రస్తుతమున్న రూ. 60,000/- ల నుండి లక్ష రూపాయలకు పెంచారు. అదే 80 సంవత్సరాలు దాటిన వృద్ధులకైతే, ఈ పరిమితిని రూ. 80,000/- లుగా నిర్ణయించారు.

మాజీ సంచాలకులు, అభివృద్ధి అధ్యయనాల విభాగం, ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ పాపులేషన్ సైన్సెస్, ముంబాయి.
E-mail : sumati2610@gmail.com

- ఉద్యోగస్తులకు ప్రస్తుతమున్న ప్రయాణ భత్యం, మెడికల్ అలవెన్సుల స్థానంలో ప్రామాణిక మినహాయింపును రూ. 40,000/-లుగా నిర్ణయించారు. ఉద్యోగస్తుల జీతాలు, వేతనాలతో పాటు, పదవీ విరమణ చేసినవారి పెన్షన్ కూడ ఆదాయపు పన్ను పరిధిలోకి వస్తుంది కనుక, ఈ వృద్ధులకు కూడ ఈ ప్రయోజనం అందుతుంది. ఈ విధంగా మిగిలిన సొమ్మును ఆరోగ్యబీమాకు వెచ్చించవచ్చు.

**ప్రధానమంత్రి వయవందన యోజన ప్రయోజనాలు:**

మే, 2017 లో కేవలం ఒక్క సం॥నికే అని ప్రారంభించిన ఈ పథకాన్ని, ప్రస్తుత బడ్జెట్‌లో 2020 వరకు పొడిగించారు. ఈ పథకం కింద పెట్టుబడి పరిమితిని రూ. 7.5 లక్షల నుండి రెట్టింపుచేశారు. 60 సంవత్సరాలు దాటిన వారికోసం జీవితబీమా సంస్థ నిర్వహించే ఈ పథకం పది సంవత్సరాల కాలపరిమితితో లబ్దిదారులు జీవించి ఉంటే, పెన్షన్‌ను వాయిదాలతో సహా (లబ్దిదారులు ఎంపిక చేసుకున్న విధానంలో) చెల్లించడమే కాక, ఈ పదేళ్ళ కాలపరిమితిలో లబ్దిదారుడు మరణిస్తే, వారసులకు పూర్తి మొత్తాన్ని చెల్లిస్తారు. ఈ పథకంలో లబ్దిదారునికి అందే తన పెట్టుబడి మొత్తాలకు పన్ను వర్తిస్తుంది. పదేళ్ళపాటు, 08 శాతం తగ్గకుండా ప్రయోజనాన్ని అందివ్వడం ఈ పథకం ప్రత్యేకత. అయితే ఈ ప్రయోజనం కొందరు వృద్ధులకు ప్రయోజనకారి అయినప్పటికీ, మొత్తంమీద, చాలా కొద్ది శాతం మందికే ఈ ప్రయోజనం లభిస్తుంది. గ్రామీణ ప్రాంతాలలోని వ్యవసాయ నేపథ్యం నుండి వచ్చిన వృద్ధులకు ఈ ఆదాయపు పన్ను ప్రయోజనాలు పెద్దగా ఉపయోగంలేదు. BKPAI (Building a Knowledge Base on Population Aging in India) వారి అంచనాల ప్రకారం, గ్రామీణప్రాంతాలలోని పది శాతం వృద్ధులు, పట్టణ ప్రాంతాలలోని 16 శాతం మంది వృద్ధులు ఉద్యోగ పెన్షలను పొందుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో దాదాపు 42 శాతం మంది, పట్టణ ప్రాంతాలలో 47 శాతం మంది వృద్ధులకు ఎటువంటి ఆదాయమూ లేదు. కేవలం 12.5 శాతం మంది గ్రామీణ వృద్ధులు, 17 శాతం మంది పట్టణ వృద్ధులు మాత్రం రూ. 50,000/-ల లోపు వార్షిక ఆదాయాన్ని పొందుతున్నారు.

**జాతీయ ఆరోగ్యరక్షణ పథకం ప్రయోజనాలు:**

నిజానికి అధికశాతం వృద్ధులకు ప్రయోజనకారి, అతి పెద్ద ప్రభుత్వ పథకం ఆయుష్మాన్ పథకం. అయితే, ఇది కేవలం వృద్ధులకే కాక, పేదరికపు రేఖకు దిగువన ఉన్న అందరికీ సంబంధించినది. అయితే ఈ కార్యక్రమం విజయవంతం అయితే, వృద్ధులకు కూడ ప్రయోజనకారే కదా! సాధారణంగా వృద్ధులు కేవలం ఆర్థికంగానే కాక, ఆరోగ్య పరంగా అశక్తులవడం వల్ల, లేదా శారీరక వైకల్యం వల్ల మరొకరిపై ఆధారపడుతుంటారు. BKPAI వారి సర్వేప్రకారం 50 శాతం పైగా వృద్ధులకు ఆరోగ్య సమస్యలున్నాయి. వీరిలో 60 శాతంపైగా అంధులు. ఈ బడ్జెట్ ఈ అంశానికి ప్రాధాన్యమిచ్చి, పేదరికపు రేఖకు దిగువనున్న 10 కోట్ల కుటుంబాలకు, తీవ్ర అనారోగ్యం లేదా ఆపరేషన్లకోసం ఐదు లక్షల రూపాయల బీమా సదుపాయాన్ని ప్రకటించింది. ప్రస్తుతం అమలులో ఉన్న రాష్ట్రీయ స్వాస్థ్య బీమా యోజన పథకం స్థానంలో ఈ నూతన పథకం అమలవుతుంది. ఈ పథకానికి కేంద్రం అప్పుడే రూ. 2,000ల కోట్లు కేటాయించింది. ఈ సంవత్సరాంతానికి ఈ కేటాయింపు రూ. 12,000 ల కోట్లకు చేరగలదని అంచనా! ప్రస్తుతం ఆదాయపు పన్నును లెక్కించడంలో ఉన్న 03 శాతం విద్యా సెస్సును 04 శాతం చేయడం ద్వారా ఈ పథకానికి నిధులను సమకూరుస్తారు. వ్యయంలో 40 శాతాన్ని రాష్ట్రాలు భరించాల్సి ఉంటుంది.

**పథకం పరిమితులు:**

ప్రపంచంలోని అతి పెద్ద ఈ ఆరోగ్య పథకాన్ని ప్రపంచంలోని అతిపెద్ద డంబంగా చాలా మంది అభివర్ణించారు.

- రాష్ట్రీయ స్వాస్థ్యబీమా యోజన పథకం కేటాయింపులను రూ. 470 కోట్లనుండి 2000 ల కోట్లకు పెంచారు. అదే రేట్లప్రకారం ఈ నూతన పథకానికి దాదాపు 30,000/-ల కోట్లు అవసర పడతాయని అంచనా!
- రాష్ట్రాలు తమ పరిమిత వనరులతో ఈ రూ. 40 శాతం వ్యయాన్ని భరించడం సందేహమే!
- అమలు విధానం చాలా అస్పష్టంగా ఉన్నది. రాష్ట్రాలు ఈ పథకాన్ని, బీమా సంస్థలద్వారా అమలుచేయాలా లేక స్వతంత్ర్య ప్రతిపత్తి గల సంస్థల ద్వారా అమలు చేయాలో తెలియడం లేదు. ఒక కుటుంబం సాలుసరి చెల్లించాల్సిన బీమా ప్రీమియం రూ. 1082/- సరిపోతుందో లేదో తెలియదు.
- జాతీయ ప్రతిచయన సంస్థ సర్వే ప్రకారం, రాష్ట్రీయ స్వాస్థ్యబీమా యోజన పథకం కనిష్టస్థాయిలో, అంటే కేవలం 1.2 శాతం గ్రామీణ కుటుంబాలకు, 6.2 శాతం పట్టణ కుటుంబాలకు మాత్రమే తన సేవల నందించింది. ఈ పథకంవల్ల కుటుంబాలకు, తాము చేసే ఆరోగ్య వ్యయం ఏమీ తగ్గలేదు. ఇక ఈ నూతన పథకం విషయానికి వస్తే, ఇదికేవలం ఆసుపత్రి ఖర్చులను మాత్రమే అందిస్తుంది. అంటే ఇది మొత్తం వైద్య వ్యయంలో మూడవ వంతు మాత్రమే!
- ఇక వృద్ధుల విషయానికి వస్తే, గత సంవత్సరం కేవలం 10 శాతం మంది వృద్ధులు మాత్రమే ఆసుపత్రుల పాలయ్యారు. అదికూడ వారి అంత్య దశలో!

ఇన్ని ఆటంకాలున్నప్పటికీ, వైద్యానికి ఈ బడ్జెట్ పెద్దపీట వేయడం ఎంతో ముదావహం. ఇది ప్రజలకు, ముఖ్యంగా వృద్ధులకు ఎంతో మేలు చేస్తుంది.

■

**లింగ సమానత్వం**

**అంతర్జాతీయ మహిళా దినోత్సవ ప్రత్యేక వ్యాసం**

# మార్పులతో ముందుకు - మహిళాసాధికారత ఎంతవరకు

- ప్రొఫెసర్. జి. సంధ్యారాణి
- డా॥ యమ్. పద్మావతి



**నూతన జాతీయ విధాన ముసాయిదా ప్రధానంగా మహిళల అక్రమ రవాణాపై దృష్టి సారించి అక్రమ రవాణాను అరికట్టే విధానంలో సత్వర న్యాయం కోసం నారీ అదాలత్, కుటుంబ న్యాయస్థానాలను పటిష్ఠం చేయాల్సి ఉంది. స్త్రీలకు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో సమాన అవకాశాలు కల్పించే విధంగా మార్పులు తీసుకొని రావాలి. దేశంలో ఈ మార్పు నేడు స్పష్టంగా కనిపిస్తున్నది. ఆశించినంత వేగంగా కాకపోయినా సమాజ ధృక్పథంలో మార్పు వస్తున్నది. స్త్రీల విద్య, ఆరోగ్యం, ఉపాధి అంశాలలో నిర్ణయాత్మక మార్పులు చేసుకుంటున్నాయి.**

ప్రతి సంవత్సరం మార్చి 8న ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ మహిళాదినోత్సం జరుపుకొంటున్నాము. ఈ రోజులలో మహిళలు అన్ని రంగాలలో ముందుకు దూసుకుపోతున్నా ఒకప్పటి పరిస్థితులు వేరుగా ఉండేవి. పురుషులతో సమానమైన వేతనాలు, సమాన పని సమయం కోసం అమెరికాలోని పశ్చిమ పెన్సిల్వేనియాలోని ఒక బట్టల మిల్లులో మొదటి సారిగా మహిళలు సమ్మె, ఆందోళనల బాట పట్టారు. చివరకు 1857 మార్చి 8న ఈ సమ్మె విజయవంతమై అక్కడి మహిళలకు పురుషులతో సమాన గౌరవం దక్కింది. అప్పటి నుండి మార్చి 8వ తేదిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరపడం మొదలుపెట్టారు.

దేశం, జాతి, భాష, సాంస్కృతిక భేద భావాలకు తావు లేకుండా మహిళలందరూ ఒక చోట చేరి ఉత్సవాన్ని ఘనంగా చేసుకొంటు న్నారు. 1910లో కొపెన్ హెగనలో సోషలిస్ట్ ఇంటర్నేషనల్ వారు మార్చి 8న మహిళా దినోత్సవం జరిపారు. 1911లో ఆసియా, డెన్మార్క్, జర్మనీ, స్విట్జర్లాండ్ దేశాల్లో మహిళా దినోత్సవం నాడు తమ హక్కుల కొరకు లక్షలాదిగా మహిళలు ర్యాలీలో పాల్గొని ఈ రోజుకు ప్రాముఖ్యత పెరిగేలా అన్ని దేశాలలో మహిళా దినోత్సవం జరపడం మొదలైంది. 1977లో ఐక్యరాజ్యసమితి మార్చి 8న మహిళా దినోత్సవం అధికారికంగా ప్రకటించింది. అప్పటి నుండి మహిళలు సాధించిన విజయాలకు చిహ్నంగా సాధికారతను పొందే క్రమంలో ప్రతి యేటా మార్చి 8న విశ్వవ్యాప్తంగా అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని జరుపు కుంటున్నారు.

భారతదేశంలో తొలిగా అహ్మదాబాద్‌లో అనసూయ సారాభాయి టెక్స్‌టైల్స్ లేబర్ అసోసియేషన్ అనే పేరుతో మహిళాకార్మికులను సంఘటితం చేసిన నేతలలో సుశీలాగోపాలన్, విమలారణడివే, కెప్టెన్ లక్ష్మి సెహగల్, అహల్యా రంగ్నేకర్, పార్వతీ కృష్ణన్ ప్రముఖులు. ఈ పోరాటాల ఫలితంగానే స్వాతంత్ర్యం తరువాత కార్మికుల బ్రతుకుల మెరుగయ్యాయి. కార్మికుల పని పరిస్థితులు, వేతనాలు, మహిళా కార్మికుల గురించి చట్టాలను చేశారు. 1991లో ప్రారంభమైన సరళీకరణ విధానాల ప్రభావం వలన ప్రైవేటు రంగం బలపడడంలో మహిళా కార్మికుల చట్టాల అమలు కుంటుపడింది. దీనికి వ్యతిరేకంగా మహిళలు పోరటంలో పాల్గొనడం, మరియు నేతృత్వం వహించడం మొదలైనవి చేశారు.

1996 నుండి 2017 వరకు అంతర్జాతీయ మహిళదినోత్సవానికి ఐక్యరాజ్యసమితి మహిళా

ప్రొఫెసర్, మహిళా అధ్యయన విభాగం, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి.
E-mail: sandhyagudipadu@gmail.com
అసిస్టెంట్ ప్రొఫెసర్, మహిళా అధ్యయన విభాగం, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి.

సాధికారతకు వివిధ అంశాలను గుర్తించి వాటికోసం ప్రతి సంవత్సరము ఒక్కొక్క అంశాన్ని అధికారిక నేపథ్యంగా ఎంచుకొని దానికోసం పనిచేస్తున్న ఉద్యమకారులను సత్కరించడం జరుగుతున్నది. 20 సంవత్సరాల కాలంలో ఎంతమంది ఉద్యమకారులు మహిళా సాధికారతం కోసం కృషిచేశారు.

**రాజకీయంగా**

మన దేశ జనాభాలో 48.46 శాతం మహిళలు ఉన్నారు. రాజకీయ అధికారాన్ని పరిశీలిస్తే పార్లమెంటులో కేవలం 12 శాతం మాత్రమే మహిళలు ఉన్నారు. ప్రభుత్వంలో మహిళా ప్రాతినిధ్యంపై ఐక్యరాజ్య సమితి చేపట్టిన సర్వేలో భారతదేశం 148వ స్థానంలో వున్నది. స్వాతంత్ర్యానంతరం మహిళలకు రాజకీయ అవకాశాలు కల్పించాల్సిన అవసరాన్ని గుర్తించి 73, 74 రాజ్యాంగ సవరణలతో మహిళలను స్థానిక సంస్థలలో 33 శాతం రిజర్వేషన్లు కల్పించారు. కాని రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాలలో మహిళలు స్వతంత్ర నిర్ణయాలు తీసుకుని వాటిని స్వేచ్ఛగా అమలుచేసినప్పుడే మహిళలకు నిజమైన సాధికారత సాకారమౌతుంది.

**సామాజిక, ఆర్థికము**

కల్పనాచావ్లా, సునీతా విలియమ్స్ వంటి గొప్ప వనితలు అవకాశం వస్తే అంతరిక్షానికైనా దూసుకెళ్ళగల సత్తా తమకు ఉందని నిరూపించారు. వారు సమాజానికి స్ఫూర్తిగా నిలిచారు. అయినప్పటికీ సమాజంలో మహిళలను ద్వితీయ స్థాయిలోనే గుర్తించడం జరుగుతున్నది. ఎన్ని విజయాలు సాధించినా మహిళల స్థానం పురుషుడు తర్వాతే అనే భావం కనబడుతుంది. పురుషులతో సమానంగా అన్ని రంగాలలో మహిళలు ఆసక్తి చూపిస్తున్నా తగినంత ప్రోత్సావం కనిపించడం లేదు. స్త్రీ, పురుషుల మధ్య అంతరాలను తగ్గించేందుకు ప్రభుత్వం కృషిచేస్తుంది. కానీ సమాజంలో కూడ ఆశించిన మార్పు వస్తేనే అందరూ కలలుగనే మహిళా సాధికారత ఫలవంతం అవుతుంది. మహిళలకు ఆర్థిక స్వావలంబన అత్యవసరం.

**విద్య**

గ్రామీణ ప్రాంతాలలో బాలికల విద్య తక్కువగా ఉన్నది. ప్రాథమిక స్థాయిలో పాఠశాలలో చేరుతున్న బాలికలు 88.7 శాతం గాను, మధ్యమిక విద్యకు చేరే సరికి 51.93 శాతం, ఉన్నత విద్య 32.6 శాతం మాత్రమే మిగులుతున్నారు. 8వ తరగతి దాటిన బాలికలలో ప్రతి ఐదుగురిలో ఒకరు పాఠశాల మానేస్తున్నారు. "బేటీ బచావో, బేటీ పఢావో" వంటి కార్యక్రమాల ద్వారా బాలికా విద్యను ప్రోత్సహిస్తూ లక్ష్యసాధనకు కృషి చేస్తున్నారు. ఇది ఒక ఆరోగ్యకరమైన పరిణామం.

**ఆరోగ్యం**

ఆరోగ్య విషయంలో మహిళలు కొంత వివక్షకు గురువతున్నారు. పౌష్టికాహార లోపం వల్ల దేశంలో మూడింట ఒక వంతు మహిళలు తక్కువ బరువుతో ఉన్నారు. ప్రతి ఇద్దరిలో ఒకరు రక్తహీనతతో బాధపడుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా మాతృమరణాల్లో 17 శాతం మన దేశంలోనే నమోదవుతున్నాయి. ప్రతి లక్ష కాన్పులకు 174 మంది తల్లులు కన్ను మూస్తున్నారు. ఇలా ఏటా దేశంలో 45 వేల మంది చనిపోతున్నారు. దేశంలో 70 నుండి 80 శాతం వైద్య అవసరాలకు ఆసుపత్రులు వున్నా పేదలు నాణ్యమైన వైద్యానికి నోచుకోలేకపోతున్నారు. మహిళలు కూడా ఆరోగ్యం కోసం కొంత శ్రద్ధ చూపవలసివున్నది. వైద్య సేవలను మెరుగు పరచుటకు కేంద్ర ప్రభుత్వం 2005లో జాతీయ గ్రామీణ ఆరోగ్య కార్యక్రమం ప్రారంభించి ప్రభుత్వ ఆసుపత్రుల్లో సురక్షిత ప్రసనాల కోసం 'జనని సురక్ష యోజన', 'జనని శిశు సురక్ష', వంటి కార్యక్రమములను అమలు చేస్తుంది.

**వ్యాపార రంగంలో స్త్రీలు**

ఇటీవల కాలంలో స్త్రీలు వ్యాపార రంగంలో కూడా రాణిస్తున్నారు. భారీ పరిశ్రమలు మొదలుకొని చిన్నతరహా, కుటీర పరిశ్రమలను ఏర్పాటుచేసి తమ సామార్థ్యాలను నిరూపిస్తు న్నారు. 2005 యం.యస్.యం.ఇ. చట్టం వలన కూడా వ్యాపార రంగంలో మహిళల శాతం పెరిగింది. బ్యాకింగ్ వ్యవస్థలో మహిళలు కార్య నిర్వహణ అధికారులుగా చక్కగా పనిచేస్తూ బ్యాంకులను లాభాల బాటలో నడిపిస్తున్నారు. కిరణ్ మజుందార్‌షా, షెహనాజ్ హుస్సేన్, ఇందిరనూయి, చందాకొచ్చర్ ఇందుకు ఉదాహరణ.



**స్వయం సహాయక బృందాలు**

ఈ బృందాలలోని స్త్రీలు కేవలం పొదుపుకు పరిమితం కాకుండా, బ్యాంకుల నుండి రుణ సహాయం పొంది సూక్ష్మ, కుటీర, చిన్నతరహా పరిశ్రమలను స్థాపిస్తున్నారు. రుణాలను సకాలంలో తీర్చి, వ్యక్తిగత బృంద పరిశ్రమలను మరింత విస్తృతం చేస్తూ వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా వస్తువుల ఉత్పత్తి మార్కెట్‌ను కైవసం చేసుకుంటున్నారు.

**ఉద్యోగం**

సివిల్ సర్వీస్ వంటి అత్యున్నత ఉద్యోగల్లో 17.5 శాతం, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 7.02 శాతం మహిళలు ఉన్నారు. కానీ కార్పొరేటు సంస్థల బోర్డు సభ్యుల్లో 7.7 శాతం, బోర్డు ఛైర్మెన్‌లలో 2.7 శాతం మాత్రమే మహిళలు వున్నారు.


**వ్యవసాయం**

మహిళలు వ్యవసాయ రంగంలో అన్ని విధాల శ్రమిస్తున్నారు. కాని వారికి తగిన కూలీ లభించడం లేదు. మహిళలు సమాన ఉపాధి అవకాశాలు, సమాన వేతనాల కోసం

రాజ్యంగంలో 39ఎ, 39డి ఆర్టికల్స్‌ను పొందు పరిచారు. కాని ఇది కేవలం ప్రభుత్వ కార్య క్రమములకే పరిమితం అవుతున్నది. కుటీర పరిశ్రమల నుండి, కార్పొరేట్ సంస్థల వరకు స్త్రీ, పురుషుల మధ్య వేతన వ్యత్యాసం 20 నుండి 50 శాతం వరకు ఉంటున్నది.

**ముసాయిదాలో ప్రధానాంశాలు**

2001లో రూపొందించిన జాతీయ మహిళా విధానాన్ని సవరించి 2016లో ఒక ముసాయిదాను రూపొందించారు. మహిళా హక్కులను కాపాడుతూ వారిని సమాజిక అభివృద్ధిలో సమ్మిళితం చేయటమే వీరి ఉద్దేశ్యం. ఇందులో పామ్ రాజ్‌పుట్ కమిటీ సూచనలకు ప్రాధాన్యం ఇచ్చారు. జాతీయ మహిళా విధానం ప్రకారం మాతా, శిశు మరణాల నివారణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. మారుమూల ప్రాంతాలలోని ప్రజలకు వైద్యం అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా, తగిన రవాణా సౌకర్యాలను కల్పించాలి.




అన్ని వయసుల వారికీ బలవర్ధక పౌష్టికాహారం అందించాలి. 60 సంవత్సరాలు దాటిన మహిళలకు వృద్ధాప్య సేవలు అందించాలి. పాఠశాల దూరంగా ఉండడంతో చాలా మంది బాలికలు సెకండరీ విద్యతో (డ్రాపౌట్) విరమించుకున్నారు. రవాణా సాధనాలను (మినీబస్సులు) అందుబాటులోకి తీసుకొని వచ్చి డ్రాపౌట్స్‌ను తగ్గించాలి. స్త్రీల గౌరవం పెంపొందించే విధానంలో పురుషులకు సామాజిక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి.

సంతానం లేని మహిళలు, అద్దె గర్భంపై ఆధారపడుతున్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని గర్భాన్ని మోసే తల్లి, సంతానం పొందే మహిళకు సంబంధించిన హక్కుల గురించిన ముసాయిదాను రూపొందించారు. వితంతువులకు, విడాకులు పొందిన వారికీ, ఒంటరి మహిళలకు సామాజిక భద్రత కల్పించాలని ప్రతిపాదించారు.

నూతన జాతీయ విధాన ముసాయిదా ప్రధానంగా మహిళల అక్రమ రవాణాపై దృష్టి సారించి అక్రమ రవాణాను అరికట్టే విధానంలో సత్వర న్యాయం కోసం నారీ అదాలత్, కుటుంబ న్యాయస్థానాలను పటిష్ఠం చేయాల్సి ఉంది. స్త్రీలకు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో సమాన అవకాశాలు కల్పించే విధంగా మార్పులు తీసుకొని రావాలి.

అందులో భాగంగా ప్రపంచ దేశాలు ఈ సాధికారత నేపథ్యంతో "మీటూ" నినాదంతో అమెరికా, "యో తాంబియన్" నినాదంతో స్పెయిన్, దక్షిణ అమెరికా, "క్విల్లా వోల్టాచీ" ఇటలీ, "బాలెన్స్ టాన్పోర్" నినాదంతో ఫ్రాన్స్. "అనౌకామన్" నినాదంతో అరబ్ రాజ్యాలు. "నీ ఉన్ మెనోస్" నినాదంతో అర్జంటీనా దేశాలు ముందుకు వెళ్తున్నాయి.

దేశంలో ఈ మార్పు నేడు స్పష్టంగా కనిపిస్తున్నది. ఆశించినంత వేగంగా కాకపోయినా సమాజ దృక్పథంలో మార్పు వస్తున్నది. స్త్రీల విద్య, ఆరోగ్యం, ఉపాధి అంశాలలో నిర్ణయాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ మార్పు ఇలాగే కొనసాగాలంటే అందరి సహకారం కావాలి. స్త్రీలతో పాటు, పురుషులు కూడా వారి సహాయ సహకారాలను అందించాలి. మూఢనమ్మకాలు, అవిద్య బారి నుండి ప్రజలు బయటపడాలి. అప్పుడే లింగ వివక్షత సమూలంగా నిర్మూలించ బడుతుంది. అందరూ ఎదురుచూస్తున్న సమ సమాజం ఏర్పడుతుంది. అందులో భాగంగా మహిళాభ్యుదయం కోసం పనిచేసే కార్యకర్తలను ప్రోత్సహిస్తు ఆరోజు కోసం అందరం చేతులు కలిపి మనవంతు కృషి చేద్దాం. ■



### అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా:

మనమీద మనకు నమ్మకముంటే ఎంతటి ఆటుపోట్లనైనా ఎదుర్కో వచ్చని నిరూపిస్తున్నది ఈ మహిళ. మధ్యప్రదేశ్‌కు చెందిన సంధ్య 2017లో భర్తను కోల్పోయింది. ఆమె చదువుకోలేదు. భర్త సైతం కూలీగానే తన బతుకును నెట్టుకొచ్చాడు. తన ముగ్గురు పిల్లల బాధ్యతను దృష్టిలో పెట్టుకుని ఆమె, ఏమాత్రం స్థైర్యం కోల్పోకుండా దేశంలోని మొదటి మహిళా రైల్వే కూలీగా తన జీవన గమనాన్ని పునఃప్రారంభించింది. ప్రతిరోజూ కట్ని నుండి జబల్పూర్‌కు 45 కి.మీ. ప్రయాణించి, గౌరవంగా తన జీవనభృతిని ఆర్జిస్తున్నది. ఆమెకు తలమీద మాత్రమే భారం ఉంటుంది. మనస్సులో కాదు. ఇంతటి మానసిక స్థైర్యం ఉన్న శ్రీమతి సంధ్య ఎంతైనా అభినందనీయురాలు.

# విద్య - వైద్యంపై బడ్జెట్ ప్రభావం

– డా॥ కోటు ప్రసాద్



**ప్రపంచం మొత్తం మీద వైద్య ఆరోగ్య రంగం, ఐటి రంగం, చమురు, ఆటోమొబైల్ రంగాల కన్నా పెద్దది. ప్రపంచంలోనే ఐదవ అతి పెద్ద ఉద్యోగ కల్పన రంగంగా బ్రిటన్ జాతీయ ఆరోగ్య సర్వీస్ వర్ధిల్లుతోంది. అమెరికా బ్యూరో ఆఫ్ లేబర్‌స్టాటిస్టిక్స్ ప్రకారం వేగంగా అభివృద్ధి చెందుతున్న 20 వృత్తుల్లో 9 ఆరోగ్య భద్రతకు చెందినవే, "దురదృష్టవశాత్తు భారతదేశంలో ఆ తొమ్మిది ఆరోగ్య భద్రతకు చెందిన వృత్తులో ఏ ఒక్క దానికీ శిక్షణ కానీ, లైసెన్సింగ్ వ్యవస్థ కానీ లేదు.**

కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రతిపాదించిన నూతన "ఆయుష్మాన్ భారత్" ఆరోగ్య బీమా పథకాన్ని వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి అమలు పరచాలని ప్రభుత్వం నిర్ణయించింది. అత్యంత ఖరీదైన వైద్య సేవలను సైతం పేద ప్రజల ముంగిటకు తీసుకొచ్చేందుకు ఉద్దేశించిన పథకమే "ఆయుష్మాన్ భారత్". కొత్త బడ్జెట్‌లో ప్రకటించిన ఈ పథకం పకడ్బందీ కార్యాచరణకు అవసరమయిన కసరత్తును త్వరగా పూర్తి చేయాలని భావిస్తుంది. ఆరోగ్య రంగంలో విప్లవాత్మకమైనదిగా భావిస్తోన్న "ఆయుష్మాన్ భారత్" ప్రపంచములోనే అతి పెద్ద వైద్య పథకం. జాతీయ ఆరోగ్య భద్రత పథకం పేరుతో అమలు చేయబోయే ఈ బృహత్తర కార్యక్రమాన్ని 'మోదీ కేర్' గా కూడా వ్యవహరిస్తున్న తొలి దశలో 10 కోట్ల నిరుపేద కుటుంబాలకు ప్రయోజనం కల్పిస్తున్నారు.

**ఏయే వ్యాధులకు :**

అన్ని రకాల తీవ్రమైన వ్యాధులు, ప్రమాదాలు, అత్యవసర సేవలను దీని కిందికి తెస్తారు. అన్నీ రకాల చికిత్సలకు ప్రభుత్వం ముందున్నగానే ప్రామాణిక ధరలు నిర్ణయిస్తుంది. అన్ని రకాల మాధ్యమిక, సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించే ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు ఇందుకులో అవకాశం కల్పిస్తారు. ఈ నెట్‌వర్కులో చేరిన ఆసుపత్రులు అందించే సేవల నాణ్యతను బట్టి గ్రేడులను ఇస్తారు. నాణ్యతను పెంచుకోవడానికి ప్రభుత్వ ఆసుపత్రులకు ప్రోత్సాహకాలు అందిస్తారు.

కొన్ని లక్షల కుటుంబాలు ఆసుపత్రుల్లో చికిత్సల కోసం ఆస్తులను సైతం అమ్ముకున్నారని ఈ విధానంపై ప్రభుత్వం అధ్యయనం చేసి పేద, మధ్య తరగతి ఆర్థిక అందుబాటులోని కుటుంబాలను ఆదుకునేందుకు ఈ పథకాన్ని ప్రకటించారు. ప్రస్తుతం ఆర్‌ఎస్‌బిలో సాలీనా కేవలం 30 వేల రూపాయల ప్రయోజనాన్ని మాత్రమే నిరుపేదలకు అందిస్తున్నారు. "అనేక రాష్ట్ర ప్రభుత్వాలు సైతం ప్రత్యామ్నాయ ఆరోగ్య పరిరక్షణ పథకాలను ప్రవేశపెట్టాయని ఆయన గుర్తు చేశారు. మంచి సమర్థవంతమైన సేవలనందించేందుకు కేంద్ర రాష్ట్రాలు సంయుక్తంగా పనిచేయాల్సిన అవసరం ఎంతో ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో మంచినైపుణ్యమైన ఆసుపత్రులు ఏర్పాటు కావాలని, మొదటి, రెండోతరం నగరాల్లో ఇప్పటికే మంచి ఆసుపత్రులు ఉన్నాయన్నారు. వివిధ జిల్లాల్లో ఆసుపత్రులు ఏర్పాటనేది సమాఖ్యతత్వంలోనే ఇమిడి ఉంటుదని, అంటే కేంద్రం, రాష్ట్రాల సంయుక్త సహకారం ఎంతైనా అవసరమని నిర్ణయించారు.

విద్యావేత్త, విజయవాడ.
E-mail : prasad_kotu@rediffmail.com

ప్రపంచం మొత్తం మీద వైద్య ఆరోగ్య రంగం మిగతా ఐటి రంగం, చమురు, ఆటోమొబైల్ రంగాల కన్నా పెద్దది. అమెరికా, బ్రిటన్ దేశాల్లో భారీగా ఉద్యోగాలు కల్పించేది వైద్య ఆరోగ్యరంగమే. ప్రపంచంలోనే అయిదవ అతి పెద్ద ఉద్యోగ కల్పన రంగంగా బ్రిటన్ జాతీయ ఆరోగ్య సర్వీస్ వర్థిల్లుతోంది. భారతదేశంలోని ప్రతిష్టాత్మక ఉత్పత్తిదారులైన మారుతి సంస్థ నేరుగా 13,500 మందికే ఉద్యోగం కల్పిస్తోంది. రూ. 66,500 కోట్ల ఆదాయం అర్జిస్తోంది. నారాయణ హెల్త్ రూ. 1878 కోట్ల ఆదాయంతో 15,500 మందికి ఉద్యోగాలు సమకూర్చుతోంది. అందువల్ల వైద్య రంగం ఎలాంటి తేడా లేకుండా భారీ సంఖ్యలో ఉద్యోగాలు అగ్రశ్రేణి కంపెనీలకు కల్పిస్తోంది. ముఖ్యంగా నైపుణ్యం అంతగాలేని వారికే కాక, కనీస నైపుణ్యం లేని యువకులకు కూడా అవకాశం కల్పిస్తోంది. "మంగళూరులో కొత్తగా పుట్టిన పసికందులను వారి తల్లులను సంరక్షించడానికి '40 డే లేడీస్' పేరున ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు. ఈ ఒక్క 40 రోజుల పనికే వారు రూ. 55,000 ఆదాయం ఆర్జించగలుగుతున్నారు. వీరి అర్హత ఏమంటే ఒకసారి వీరు తమకుతాము మాతృత్వాన్ని పొంది ఉండడమే. ఈ ఉద్యోగాలు గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే మహిళలకు అన్ని విధాలా అనుకూలంగా ఉంటాయి. అయితే దేశంలో కాబోయే తల్లులు 10 శాతం మంది మాత్రమే ఈ సర్వీస్‌ను పొందడానికి సిద్ధపడుతున్నారు. కానీ ఇటువంటి ఉద్యోగాలు కొన్ని లక్షలు ఉన్నాయి. ఈ అవకాశాన్ని పెంపొందించు కోవాలంటే స్వల్పకాల శిక్షణ అవసరం. అంతే కాకుండా ప్రమోట్ చేయడానికి, మానిటర్ చేయడానికి ఇంటరాక్టివ్ పోర్టల్ అవసరం.

సాధారణంగా ప్రతి డాక్టర్ వెనుక నలుగురు టెక్నిషియన్లు, అయిదుగురు అడ్మినిస్ట్రేటివ్ సిబ్బంది ఉండాలి. వీరంతా ప్రాక్టిస్ పెట్టడానికి లైసెన్సు కావాలి. అమెరికా బ్యూరో ఆఫ్ లేబర్‌స్టాటిస్టిక్స్ ప్రకారం వేగంగా అభివృద్ధి చెందుతున్న 20 వృత్తుల్లో 9 ఆరోగ్య భద్రతకు చెందినవే, "దురదృష్టవశాత్తు భారతదేశంలో ఆ తొమ్మిది ఆరోగ్య భద్రతకు చెందిన వృత్తులో ఏ ఒక్క దానికి శిక్షణ కానీ, లైసెన్సింగ్ వ్యవస్థ కానీ లేదు. నైపుణ్యం పెంపొందించుకోడానికి చట్ట ప్రకార వ్యవస్థ ఏర్పాటు కావటం ముఖ్యం. గ్రామీణ పేదల శిక్షణ పొందాలంటే ఖర్చు అన్నది పెద్ద సవాలు". దేశం మొత్తం మీద గృహవైద్య సదుపాయంలో శిక్షణ ఇచ్చే సామర్థ్యం కలిగిన కనీసం ఐదు వేల ఆస్పత్రులు ఉన్నాయి. వీటికి గ్రామీణ పేద ప్రజలు శిక్షణ పొందడానికి వీలుగా ప్రభుత్వం కానీ దాతలుకానీ గ్రాంట్లు ద్వారా లేదా రుణాల ద్వారా ఆర్థిక సాయం అందించవలసి ఉంటుంది." భారతదేశంలో రెండు మిలియన్ల మంది నర్సులు అవసరం కాగా మిగతా ప్రపంచానికి 9 మిలియన్ నర్సులు కావలసి వస్తారు. దేశంలో నర్సింగ్ వృత్తి ప్రతిభావంతగా లేదు. ఎందుకంటే కెరీర్‌లో ప్రగతి లేదు.

అమెరికాలో రోగికి మత్తు ఇచ్చే అనస్థెటిక్ ప్రక్రియల్లో 67 శాతం అనెస్థిటిక్ నర్సులే చేస్తుంటారు. ఆరోగ్యభద్రతా సేవలను క్రమబద్దీకరించడం తప్పనిసరి. ప్రపంచ బ్యాంకు అంచనాల ప్రకారం మొత్తం మీద గత 13 ఏళ్లుగా 80.2 మిలియన్ హెల్త్ వర్కర్లకు డిమాండ్ ఉంటోంది. సంపన్న దేశాల్లో హెల్త్‌కేర్ ఉద్యోగాలు అంత ఆకర్షిణీయమైనవి కావు. అందువల్ల గ్రామీణ యువతనే డాక్టర్లుగా నర్సులుగా పారామెడిక్స్‌గా తయారు చేయడానికి మనం శిక్షణ ఇవ్వాలి. క్యూబా 45 వేల ఫిజిషియన్ల నుంచి 29.7 బిలియన్ డాలర్లను పొందగలుగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా అవసరాలకు తగినట్టు 5 మిలియన్ల మంది డాక్టర్లు, నర్సులు, పారామెడిక్స్‌కు శిక్షణ ఇవ్వడానికి 600 జిల్లా ఆస్పత్రులను మెడికల్ నర్సింగ్, పారామెడికల్ స్కూళ్లుగా మార్చు చేయాలి. వీరు ప్రతి సంవత్సరం కొంత వ్యవధిలో 100 బిలియన్ డాలర్ల విలువైన విదేశీ కరెన్సీని ఆర్జించ గలుగుతారు.

ఆధునిక వైద్య విద్యాలయాలను నిర్మించాలంటే రూ. 400 కోట్ల కన్నా ఎక్కువ వ్యయం కావు. అమెరికా దేశం కోసం డాక్టర్లను శిక్షణ ఇవ్వడానికి కరీబియన్ ప్రాంతంలో 35 మెడికల్ స్కూళ్లు నడుస్తున్నాయి. ఈ మెడికల్ స్కూళ్లు షాపింగ్‌మాల్స్‌లో 50 వేల చదరపు అడుగుల అద్దె స్థలంలో ఉంటున్నాయి.

అక్కడ బోధించేవారిలో ఎక్కువ మంది భారతీయులే కావడం విశేషం. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో 60 జిల్లా ఆస్పత్రులను 50 కోట్లు పెట్టుబడి మెడికల్ స్కూళ్ళుగా మార్చు చేసి డాక్టర్లు, నర్సులు, పారామెడికల్స్‌కు శిక్షణ ఇవ్వవచ్చు. అయితే ప్రవేశ పరీక్షల్లో ఉత్తీర్ణత పొందడానికి ప్రాథమికంగా శిక్షణ పొందవలసి ఉంటుంది. ఈ నేపథ్యంలో పేద కుటుంబాలకు చెందిన వారికి డాక్టర్లుగా శిక్షణ ఇవ్వడం అవసరం. దురదృష్టవశాత్తూ భారతీయ వైద్య విద్య మేధావుల వ్యవహారంగా తయారయింది. పాశ్చాత్య దేశాల మార్కెట్‌ను అధిగమించేలా సమాంతర వైద్య విద్యను సృష్టిస్తూ ఎక్కువ నాణ్యత, సమర్థతను కల్పించవచ్చు.

అదే సమయంలో మన గ్రామీణ ఆర్థిక స్థితిని బాగా ప్రభావితం చేయవచ్చు. "చైనా ఏ విధంగా తయారు చేస్తుందో అదే రీతిలో ప్రపంచానికి సేవా ఉత్పదక రంగంగా భారత్‌ను రూపొందించవలసి ఉంది". విదేశీ ఆరోగ్య కార్యకర్తలకు మిగతా రంగాల కన్నా వేతనం ఎక్కువ. కేమన్ దీవుల్లోని ఆస్పత్రిలో పనిచేసే 24 ఏళ్ళ కేరళ నర్సు ఇటీవలనే తన తల్లితండ్రులను డిస్నీలాండ్‌కు హాలీడే టూర్‌లో తీసుకెళ్ళడం గమనించవలసిన విషయం. రెండు మిలియన్ పడకలకన్నా ఎక్కువగా ఉన్న భారతదేశంలో ప్రపంచ స్థాయి నైపుణ్యం కలిగిన హెల్త్ వర్కర్లుగా సులువుగా శిక్షణ ఇవ్వవచ్చు.

**"అయితే వైద్య విద్యలోనూ, నర్సింగ్ శిక్షణలోనూ ప్రస్తుతం ఉన్న విధానాలను కొంచెం మార్పు చేయకతప్పదు. "మేక్ ఇన్ ఇండియా" మాదిరిగానే 'సెర్వెడ్ బై ఇండియన్స్'**

**అన్నది మన నినాదం కావాలి.** పారిశ్రామిక విప్లవాన్ని మనం కోల్పోయాం", కానీ ఆరోగ్య భద్రత విప్లవాన్ని మనం విడిచి పెట్టకూడదు. దీనికి ధనం అవసరం లేదు. దయ, కనికరం ఉన్న యువత అవసరం. అటువంటి యువశక్తి మనకు పుష్కలంగా ఉంది.

కేంద్ర బడ్జెట్ 2018-19లో ఈ ఆరోగ్య రక్షణ పథకాన్ని 'మోడీకేర్' గా ప్రభుత్వం పేర్కొంటోంది. ప్రతి కుటుంబానికి తీవ్ర అనారోగ్యాలకు ఉచిత చికిత్స కోసం ఏడాదికి రూ. 5 లక్షల ఆరోగ్య కవరేజీతో 10 కోట్ల కుటుంబాలకు లేదా దాదాపు 50 కోట్ల మందికి ఈ ఆరోగ్య రక్షణ బీమా అందిస్తారు. 2018-19 లో ఈ పథకానికి రూ. 2 కోట్ల కేంద్ర నిధుల కేటాయింపును ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రకటించింది. కానీ పథకం అమల్లోకి వచ్చిన సంవత్సరంలో ఈ కార్యక్రమానికి మరిన్ని నిధులు అందే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

ప్రస్తుతం అనేక రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని రూపాల్లో ఆరోగ్య బీమాను అందిస్తున్నాయి. కానీ ఈ ఆరోగ్య రక్షణ పథకాలు సాధారణంగా, పేలవంగా అమలవుతున్నాయి. కాగా పథక సమాచారం తెలిసిన ప్రభుత్వ అధికారి ఒకరు మాట్లాడుతూ కొత్త పథకం కింద, ఒక్కో కుటుంబానికి భీమా వ్యయం దాదాపు రూ. 1,100 గా ఉంటుందని ప్రభుత్వ అంచనా అని తెలిపారు. అయితే ఆరోగ్య చికిత్సలకు సంబంధించి భారీ వ్యవయాన్ని ఎదుర్కొంటున్న గ్రామీణ ప్రాంతాల్లో ఓటర్లను ఆకట్టుకునేందుకు ఆరోగ్య రక్షణ కార్యక్రమాన్ని ప్రకటించినట్లుగా కనిపిస్తోంది. అయితే 2018-19 సంవత్సరానికి ఈ కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం రూ. 2 వేల కోట్ల నిధులు సమకూర్చ గలదా. అని విమర్శకులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఇవిలాఉండగా, ఆరోగ్య పథకానికి ప్రీమియంలతో రూ. 11 వేల కోట్లు అవసరం కాగా, 29 రాష్ట్రాల నిధితో కేంద్ర ప్రభుత్వం రూ. 7 వేల కోట్లు అందచేస్తుంది. బడ్జెట్‌లో కేటాయించిన రూ. 2 వేల కోట్లపైనా కేంద్ర ప్రభుత్వం రూ. 5 వేల కోట్లు కేటాయిస్తుంది. రానున్న నెలల్లో ఈ పథకానికి సంబంధించి పూర్తి వివరాలు అందుబాటులోకి వస్తాయని అధికారి చెప్పారు. 'ఈ ఆరోగ్య రక్షణ కార్యక్రమ నిధికి ప్రభుత్వ ఆరోగ్య భీమా కంపెనీలు వెంటనే అంగీకారం తెలిపాయి' అని వివరించారు. ఆస్పత్రులు, వైద్యులు కొరత ఎదుర్కొంటున్న దేశ ప్రజారోగ్యంపై జీడీపీలో ఇప్పటికే సుమారు 1 శాతం మాత్రమే ఖర్చు చేస్తున్నారు. ప్రపంచంలోనే ఇది అతి తక్కువగా ఉంది. 2018-19 బడ్జెట్‌లో దేశం ఆరోగ్య రంగానికి రూ. 54,667 కోట్లు 11.5 శాతంగా మోడీ ప్రభుత్వం ప్రకటించింది.

**ఇక ఆరోగ్య బీమాపై ప్రకటించిన పథకాలు కొత్తవేమీ కాదు. గతంలో ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్య శ్రీ, "గుజరాత్ 'చింతన' పథకాల వల్ల ప్రజలు వైద్యంపై పెట్టే ఖర్చు పెద్దగా తగ్గలేదు. కానీ ప్రైవేటు, కార్పోరేటు ఆసుపత్రులు, బీమా కంపెనీలు విపరీతంగా లాభపట్టాయి. కార్పోరేటు హాస్పటల్స్ వసూలు చేసే బిల్లులు పైన ప్రభుత్వ నియంత్రణ లేనంత కాలం ఈ దోపిడీ కొనసాగుతునే ఉంటుంది.** గ్రామాల్లో ప్రాథమిక వైద్యశాలలో ప్రభుత్వ పని మెరుగు పర్చటానికి నిధులు కేటాయించ పోవటం విచారకరం.

**విద్యారంగం :**

* కొత్తగా విద్యావ్యవస్థల, మౌలిక సదుపాయాలు పునరుత్తేజ (రైజ్) కార్యక్రమం.
* వచ్చే నాలుగేళ్లలో రూ. లక్ష కోట్ల పెట్టుబడి.
* ప్రతిభావంతులైన వెయ్యి మంది బీటెక్ విద్యార్థులకు ప్రధాన మంత్రి విశిష్ట సభ్యత్వాలు.
* నల్లబల్లల స్థానంలో క్రమేణా డిజిటల్ బోర్డులు.
* గిరిపుత్రులకు ఏకలవ్య గురుకుల పాఠశాలలు.
* భోధనలో నాణ్యత పెంచేందుకు ఉపాధ్యాయులకు శిక్షణ.
* మరిన్ని ప్లానింగ్, ఆర్కిటెక్చర్ విద్యా సంస్థల ఏర్పాటు.

దేశంలో ప్రతి చిన్నారికి విద్యావకాశాలను అందిచటంతో పాటు వారి చదువులు నాణ్యమైనవిగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యించింది. అదే సమయంలో ఆధునిక వసతులు కల్పన, ఉన్నత విద్యలో సంస్కరణలు, డిజిటలీకరణలకు ప్రాధాన్యత నిచ్చింది. ఉన్నత విద్యా సంస్థల నిధుల కొరత సమస్యను అధిగమించేందుకు కొత్త మార్గాన్ని ప్రతిపాదించింది. పాఠశాల విద్యలో ఉపాధ్యాయుల శిక్షణకు అధిక ప్రాధాన్యమిస్తున్న ప్రభుత్వం ఏకీకృత బీఎడ్ కార్యక్రమాన్ని ముందుకు తెచ్చింది. విద్యా బోధనలో ఆధునిక సాంకేతికతను పూర్తి స్థాయిలో వినియోగించనుంది. తరగతి గదుల్లో నల్లబల్లల స్థానంలో డిజిటల్ బోర్డులు రానున్నాయి.

అశిక్షుతులైన 13 లక్షల మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చేందుకు విద్యా హక్కు చట్టానికి చేసిన సవరణను ఆర్థిక మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను వారి నివాస ప్రాంతాలకు సమీపంలోనే అందించేందుకు ఏకలవ్య గురుకుల పాఠశాలలను రాష్ట్రాల భాగస్వామ్యంతో నెలకొల్పనున్నారు. ఈ లక్ష్యాన్ని 2022 కల్లా పూర్తి చేయాలని నిర్దేశించారు. దేశంలోని ప్రతిష్టాత్మక విద్యా సంస్థలో పరిశోధనలకు మౌలిక వసతుల కల్పనకు అవసరమైన భారీ నిధులు సమకూర్చేందుకు "విద్యా వ్యవస్థల మౌలిక సదుపాయాల పునరుత్తేజం" (రైజ్) కార్యక్రమాన్ని ప్రతిపాదించారు. వచ్చే నాలుగేళ్ళలో రూ. లక్ష కోట్ల పెట్టుబడులను ప్రతిపాదించారు. దీని కోసం ఉన్నత విద్య పెట్టుబడుల సంస్థ (హయ్యర్ ఎడ్యుకేషన్ ఫైనాన్సింగ్ ఏజెన్సీ - హెచ్ఈఎఫ్ఏ) ఆవిర్భవించనుంది.

* కొత్తగా రెండు పూర్తిస్థాయి స్పా (స్కూల్

ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్) ల స్థాపన, స్వయం ప్రతిపత్తి గల మరో 18 స్పాలను ఐఐటీలు, ఎన్ఐటీల ప్రాంగణాల్లో నెలకొల్పటం.

* దేశంలోని ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థల్లో బిటెక్ చదివే వెయ్యి మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రధాన మంత్రి విశిష్ట ఫెలోషిప్ పథకం కింద ఐఐటీలు, ఐఐఎస్సీ (ఇండియన్ ఇనిస్టిట్యూట్స్ ఆఫ్ సైన్సెస్) లలో పీహెచ్‌డీలు చేసే అవకాశం, పరిశోధకత్వానికి ఆకర్షణీయమైన ఉపకారవేతనాలు అందజేస్తారు.
* వైద్యులు, రోగుల నిష్పత్తి మధ్య అంతరాన్ని తగ్గించేందుకు కనీసంగా ప్రతి మూడు పార్లమెంటరీ నియోజకవర్గాల పరిధిలో కొత్తగా ఒక వైద్య కళాశాలను ఏర్పాటు.
* ఉన్నత విద్యలో పెద్ద ఎత్తున సంస్కరణలను ప్రవేశ పెట్టే దిశగా ఈ రంగంలో మౌలిక వసతుల అభివృద్ధికి నిధులను సమకూర్చేందుకు సరికొత్త నమూనాను అనుసరించనున్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో నడిచే ఐఐటీలు, తమకు అవసరమైన మొత్తం నిధుల్లో 25 శాతం వరకూ ఆ విధానంలో సేకరిస్తారు.
* 2020 నాటికి 50 కోట్ల మంది యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలన్న లక్ష్యంతో 2015 లో ఎన్డీయే సర్కారు 'నైపుణ్య భారత్'కు పునాది వేసింది. దీని కింద ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన (పీఎంకేవీపై 2.0), దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన, జాతీయ శిక్షణ ప్రోత్సాహక పథకం తదితర కార్యక్రమాలను చేపట్టింది.

### పీఎంకేవీపై కింద ఏం చేశారు ?

* 2017 మే వరకు 28 లక్షల మందికిపైగా యువతకు వివిధ అంశాల్లో నైపుణ్య శిక్షణ.
* 2016-17 లో 5,57,787 మంది, 2017-19 లో 4,37,440 మంది.
* 2018 జనవరి నాటికి వీరిలో 2,30,601 మందికి ఉద్యోగాల కల్పన.

### ఉద్యోగాల్లో మనమెక్కడ ?

15-19 ఏళ్ల భారతీయ యువతలో 30.83 శాతం మందిని నిరుద్యోగం, అవిద్య, శిక్షణలేమి (నీట్) పీడిస్తోంది. ఆర్థిక సహకారాభివృద్ధి సంస్థ (ఓఈసీడి) సభ్య దేశాల సగటు నీట్ కంటే భారత్‌వి రెండు రెట్లు ఎక్కువ. చైనా నీట్ కంటే మూడు రెట్లు అధికం.

| | నీట్ శాతం | |
|---|---|---|
| చైనా | : | 11.22 |
| రష్యా | : | 14.04 |
| బ్రెజిల్ | : | 19.04 |
| భారత్ | : | 30.83 |
| దక్షిణాఫ్రికా | : | 36.65 |
| ఓఈసీడి సగటు | : | 14.56 |

### ఎన్‌టీఏ కి నిధుల మద్దతేదీ ?

జాతీయస్థాయి ప్రవేశ పరీక్షల నిర్వహణకు ప్రత్యేకంగా జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ) ను ఏర్పాటు చేసిన కేంద్రం బడ్జెట్‌లో నామమాత్రపు నిధులతో సరిపెట్టింది. మన విద్యా రంగంలో వెనకబాటు తనాన్ని తొలగించి ఒకవైపు పూర్వవైభవం తీసుకొచ్చేందుకు, మరోవైపు అంతర్జాతీయ ప్రమాణాలను అందుకునేందుకు కేంద్రం కసరత్తులు ఆరంభించింది. ఇందుకోసం గత ఏడాదిలో కొన్ని కీలక చర్యలు తీసుకుంది.

* 2024 నాటికి కొత్తగా 6 ఐఐటీలను ప్రారంభించటం.
* కొత్త ఐఐటీలకు రూ. 20 వేల కోట్లు వెచ్చించటం.
* 900 కేంద్రాల్లో విద్యార్థులు – నిపుణులు అనుసంధానానికి చర్యలు (అటల్ ఇన్నోవేషన్ మిషన్ కింద)
* 201.50 మిలియన్ డాలర్ల ఐడిఏ రుణంలో రాష్ట్రాల్లో సాంకేతిక విద్య బలోపేతానికి చర్యలు.
* కొత్తగా 50 కేంద్రీయ విద్యాలయాలు రూ. 1,160 కోట్ల వ్యయం.
* కొత్తగా 4,000 పీజీ సీట్లు 2017-18 లోనే అందుబాటులోకి విద్యోదయానికి ఆరు అశ్వాలు.

### గురువుల్లేని చదువులు:

### ఆచార్య పదవుల ఖాళీలు

| | | |
|---|---|---|
| * కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో | : | 53.28% |
| * ఐఐటీల్లో | : | 35% |
| * యన్.ఐ.టీ లలో | : | 47% |
| * ఐఐఎంలలో | : | 26.01% |

### కళాశాలల సాంద్రత:

18-23 ఏళ్ల వయసున్న ప్రతి లక్షమందికి అందుబాటులో ఉన్న కాలేజీలు

| | | |
|---|---|---|
| సగటు | : | 28 |
| కనీస్థం | : | బిహార్ – 7 |
| గరిష్టం | : | తెలంగాణ – 59 |
| ఏపీ | : | 45 |

### ప్రైవేట్ ఎక్కువ:

* దేశంలో 77.8% కళాశాలలు ప్రైవేటు యాజమాన్యల చేతిలో ఉన్నాయి.
* ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో అత్యధికంగా 81% కళాశాలల్ని పూర్తిగా ప్రైవేటు యాజమాన్యాలే నిర్వహిస్తున్నాయి.

### దేశంలో ఉన్నత విద్య ఎలా:

విశ్వ విద్యాలయాలు : 864, కళాశాలలు : 59.3 శాతం, స్వయం ప్రతిపత్తి విద్యా సంస్థలు : 11,669, మహిళా విద్యా సంస్థలు : 9.3 శాతం, పీహెచ్‌డీ కోర్సులున్నవి : 2.6 శాతం, పీజీ కోర్సులు అందిస్తున్నవి : 36.7 శాతం, జీడీపీలో పరిశోధనలకు వెచ్చిస్తున్నది. భారత్ : 0.85 శాతం, చైనా : 2.1 శాతం, అమెరికా : 2.74 శాతం, జపాన్ : 3.58 శాతం, ద. కొరియా : 4.29 శాతం.

''విద్యార్థులను పాఠశాలలకు తీసుకురావడంతో సఫలమయ్యాం. అయితే నాణ్యమైన విద్యనందించటం ఇప్పటికీ సవాల్‌గానే ఉంది. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు పాఠశాల విద్యను విభాగాల వారీగా కాకుండా ఏకఖండంగా సమగ్ర దృష్టితో చూడాలి. విద్యను డిజిటలీకరించే చర్యలను వేగవంతం చేయాలి. నల్లబల్లల నుంచి క్రమంగా డిజిటల్ బోర్డులకు మళ్ళాలి". ■

# తెల్లదొరల పాలిట తెలుగు సింహగర్జన!

**- టంగుటూరి శ్రీరామ్**




**ఒక యువ దేశ భక్తుడు నడిరోడ్డున కాల్పులలో చనిపోయి రక్తపు మడుగులో పడిఉన్నాడు. అది తెలుసుకుని ప్రకాశంగారు కోపంతో నిప్పులు చిందుతూ ఆ దేశ భక్తుని గుండెలకు హత్తుకోవాలని దూసుకు పోతుంటే హఠాత్తుగా ఒక సిపాయి తుపాకితో ప్రకాశంగారి గుండెకు నేరుగా గురిపెట్టి "ఆగు" అని అరిచాడు. సింహాన్ని ఆపడము ఎవరితరం? 'దారి వదులు' గర్జించాడు ప్రకాశం. "వీల్లేదు పంతానికి వేళ్తే కాల్చేస్తాను" భయపెట్టాడు తుపాకి గురి పెడ్తూ ఆ సిపాయి. "నీకు ధైర్యం ఉంటే కాల్చు" రెట్టింపు స్వరంతో మళ్ళీ ప్రకాశంగారి గర్జన!**

సరిగ్గా తొంభై ఏళ్ళ క్రితం. స్వాతంత్ర సమరం ముమ్మరంగా జరుగుతున్న రోజులవి! ఫిబ్రవరి 3, 1928 సైమన్ కమీషన్ భారతగడ్డపై అడుగు పెట్టిన రోజు, "సైమన్ గో బ్యాక్" హర్తాళ్ రోజు. ఒక తెలుగు సింహం బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన రోజు. ఈ హర్తాళ్ రోజు నుంచి ఉద్భవించిన సింహమే 'ఆంధ్రకేసరి' టంగుటూరి ప్రకాశం పంతులు.

స్వాతంత్ర్య సమరం ముమ్మరంగా జరుగతున్న రోజులలో 1927-28 సం॥లో బ్రిటిష్‌వారు మనదేశానికి ఒక కీడు తలపెట్టారు. అదే 'సైమన్ కమీషన్' భారతావనికి అవసరమైన చట్ట సవరణలను. సంస్కరణలను సూచించేం దుకు సర్‌సైమన్ ఆధ్వర్యంలో ఏడుగురి సభ్యులతో ఒక కమీషన్‌ను మన దేశానికి పంపింది. ఆ ఏడుగురిలో ఒక్కరైనా భారతీయుడు లేరు. ఈ విషయం యావత్ భారతావనినీ కలవర పరిచింది. దేశమాత కన్నెర్ర చేసింది. అన్ని రాజకీయ పార్టీలు ఏకమై 'సైమన్ కమీషన్'ను నిషేధించాయి. బహిష్కరించాల్సిందిగా అధిష్టాన కాంగ్రేస్ తిర్మానించింది. అసలు ఈ కమీషన్‌ను ఎవరు కోరారు? ఎవరిని సంప్రదించారు? మన దేశ రాజ్యాంగాన్ని సవరించడానికి వారెవరు? కమిషన్‌ను నల్ల జెండాలతో వ్యతిరేక నినాదాలతో తరిమి వేయడమే కాక ఏ విధమైన సమాచారం, నివాసం, ఆహారం కూడా దక్కనీయ కూడదని తీర్మానించింది ఉద్యమ అధిష్ఠానం. ఈ శాంతి సమరం ఒక అపూర్వ ఘట్టం.

దక్షిణ భారతంలో ఈ ఉద్యమ బాధ్యత శ్రీ టంగుటూరి ప్రకాశం గారికీ, శ్రీ శ్రీనివాస అయ్యంగారికీ అప్పగించింది. కాని అధిష్ఠానం జరగబోయే భీభత్సానికి భయపడి హర్తాళ్‌ను ఉపసంహరింపవలసిందిగా ద్వితీయ తీర్మానం చేసింది. ప్రకాశం గారు ఆశ్చర్య పోయారు. తన జన్మలో ఏనాడు, ఎటువంటి పరిస్థితులలోనూ, ఒక సారి కమిట్ అయితే వెనుకంజ వేయడ మనేదే లేదు. నేనున్నా అంటూ మద్రాస్‌లో ప్రధమ తీర్మానం ప్రకారం హర్తాళ్ జరపవల సిందిగా ఒక్కడే మద్రాస్ పౌరులకు పిలుపు నిచ్చారు.

పంతులు గారి పిలుపుకు మద్రాస్ యావత్తూ ఉత్సాహానందాలతో ఊగిపోయింది. దేశం మొత్తం చెన్నపట్నంవైపే చూడసాగింది. పిల్లలు, పెద్దలు, మహిళలు, వృద్ధులు, కార్మికులు వ్యాపారస్తులు, ఇలాగ ఉదయాన్నే సమస్త ప్రజానీకం సముద్ర కెరటాల్లా వీధులోకి చొచ్చుకొచ్చేసింది. బ్రిటిష్ ప్రభుత్వం అడుగు డుగునా పోలీసులనే కాక, మిలటరీని కూడా మొహరించింది. ప్రజల నినాదాలు, ఉద్రేకావే శాలు పెరుగుతున్నాయి. ఇంకో పక్క అసాంఘిక శక్తులు అల్లర్లలకు పాల్పడుతున్నారు.

ప్రధాన కార్యదర్శి, ప్రకాశం అభివృద్ధి అధ్యయన సంస్థ, హైదరాబాద్.
E-mail : tanguturi01@gmail.com

ప్రభుత్వం తొందరపాటుతో 'కనబడితే కాల్చివేత' ఆదేశాన్ని జారీ చేసింది. ప్రకాశంగారు స్వయంగా ఉద్యమంలో పాల్గొనడానికి వీధుల్లోకి వచ్చారు. పోలీసులు ఆయన కారుని ఆపేసారు. కాలినడక మొదలుపెట్టారు ప్రకాశంగారు. ప్రజల్లోకి దూసుకుపోతున్నారు. అందరూ ప్రకాశంగారిని వారిస్తున్నా దూసుకుపోతున్నారు. రహదార్లను, ముఖ్యద్వారాలను బారికేడ్స్‌తో మూసేసారు. ముఖ్యంగా హైకోర్ట్ దగ్గర దుండగులు వాహనాలను కాల్చడము. దుకాణాలను ధ్వంసం చేయడము మొదలుపెట్టారు. ఒక యువ దేశ భక్తుడు నడిరోడ్డున కాల్పులలో చనిపోయి రక్త మడుగులో పడి ఉన్నాడు. అది తెలుసుకుని ప్రకాశంగారు కోపంతో నిప్పులు చిందుతూ ఆ దేశ భక్తుని గుండెలకు హత్తుకోవాలని దూసుకు పోతుంటే హఠాత్తుగా ఒక సిపాయి తుపాకితో ప్రకాశంగారి గుండెకు నేరుగా గురిపెట్టి "ఆగు" అని అరిచాడు. సింహాన్ని ఆపడము ఎవరితరం? 'దారి వదులు' గర్జించాడు ప్రకాశం "వీల్లేదు పంతానికెళ్తే కాల్చేస్తాను" భయపెట్టాడు తుపాకి గురి పెడ్తూ ఆ సిపాయి. "నీకు ధైర్యం ఉంటే కాల్చు" రెట్టింపు స్వరంతో మళ్ళీ ప్రకాశంగారి గర్జన, తన గుండెను తుపాకి గుండుకు సరాసరిగా చూపుతూ. అంతా నిశబ్దం క్షణం క్షణం ఉత్కంఠ ఇంతలో పక్కనే ఉన్న యువకుడు ఇలా అరిచాడు. "ఆయన నీకు తెలీదల్లే ఉంది. ఆయనే మా ప్రకాశం పంతులు గారు ఆయనే ఆంధ్రకేసరి దమ్ముంటే ఇప్పుడు కాల్చు". అంతే మళ్ళీ అంతటి ఆందోళనలోనూ నిశబ్ధం, సిపాయికి చెమటలు మొదలైనాయి, తుపాకి దించి, దారి వదులుతూ వణుకుతున్న కంఠంతో అల్లర్లు లేకుండా శాంతిగా ఉండమని చెప్పండి. అంటూ ప్రాధేయపడ్డాడు. ప్రకాశం గారు ఒక్క అడుగున ఆ దేశభక్తుడి దగ్గరకు దూకాడు. "ఆంధ్రకేసరి జిందాబాద్. సైమన్ గో బ్యాక్" "ఆంధ్రకేసరి జిందాబాద్. సైమన్ గో బ్యాక్". నినాదాలు అంబరాన్ని అంటాయి. ఆ యువకుడిని చేతుల్లోకి తీసుకొని వాపోయాడు పంతులుగారు. హృదయానికి హత్తుకున్నారు. ప్రజలకు శాంతియుతంగా, అహింసా మార్గాన గాంధీ మార్గాన హర్తాళ్‌ను విజయవంతం చేయమని విజ్ఞప్తి చేసాడు. బ్రిటిష్ ప్రభుత్వానికి ఆశ్చర్యం కొలుపుతూ, హర్తాళ్ సాయంత్రం వరకూ జరిగింది. ఎలాంటి, అల్లర్లు, హింసా కాండగాని జరగలేదు. ఈ అసమాన, అపూర్వ సంఘటన దేశం మొత్తం దశదిశలా వ్యాపించింది. చివరకు "సైమన్ కమీషన్" భారతావనిలో విఫలమైనదిగా చరిత్రలో నిలిపి పోయింది. "సైమన్ తిరిగిపో" హర్తాళ్ నుంచి దేశం మొత్తంలో ఇద్దరు కేసరులను ఉద్భవిం చారు. ఆంధ్రకేసరి ప్రకాశం పంతులుగారు దక్షిణాన అయితే "పంజాబ్ కేసరి" లాలా లజపతి రాయ్ ఉత్తారాన! వీరిద్దరు దేశభక్తికి, ధైర్యసాహసాలకు, త్యాగనిరతికీ పట్టుదలకు పెట్టింది పేరు. వీరిరువురు స్వాతంత్ర సమరంలో అగ్రగణ్యులు, పైగా మంచి మిత్రులు కూడా. అందుకే పంతులుగారు అగ్రనాయకులైన మహాత్మగాంధీ, పండిట్ నెహ్రూ, ఉక్కుమనిషి డా॥ రాజేంద్రప్రసాద్ మొదలగు వారి సరసన చరిత్రలో నిలిచిపోయారు.

*27వ పేజీ తరువాయి...*

**మీకు తెలసా?**

ధరపెరిగినప్పుడు నగదు రూపంలో అదనపు ఆదాయంకూడ వస్తుంది. నగలు, నాణేలు, ఏరూపంలో ఉన్నా, బంగారాన్ని, ఈ పథకం కింద జమచేయవచ్చు. అయితే రాళ్లతో ఉన్న బంగారాన్ని మాత్రం అనుమతించరు. కనీసం 30 గ్రాములకు తగ్గకుండా ఎన్ని కేరెట్లదయినా జమచేయవచ్చు. గరిష్ట పరిమితి లేదు. ఈ పథకంలో మూడురకాల కాల పరిమితులున్నాయి. ఏ కాలపరిమితినెంచుకున్నా, అంతకుముందే బంగారాన్ని వాపసు తీసుకుంటే నామమాత్రపు జరిమానా ఉంటుంది. ఖాళీగా ఇంట్లో పడుండే బంగారానికి 0.5 శాతం నుండి, 2.5 శాతం వరకు వడ్డీ వస్తుంది. స్వల్పకాలీన వడ్డీరేట్లను సంబంధిత బ్యాంకులే నిర్ణయిస్తే, మధ్యకాలీన, దీర్ఘకాలిక వడ్డీ రేట్లను మాత్రం కేంద్రప్రభుత్వం నిర్ణయిస్తుంది. స్వల్పకాలిక డిపాజిట్లకు వడ్డీని నగదు రూపంలో లెక్కించరు. బంగారం గ్రాములలోనే లెక్కిస్తారు. అంటే వడ్డీ సాలుకు ఒక్క శాతం అనుకుంటే, 100 గ్రాములకు, ఒక గ్రాము అదనంగా ఇస్తారు. మధ్య, దీర్ఘకాలిక వడ్డీలను మాత్రం నగదురూపంలోనే లెక్కిస్తారు. దేశవ్యాప్తంగా 330 స్వచ్ఛతను లెక్కించే కేంద్రాలను ఏర్పాటుచేస్తారు. ఇలా లెక్కించి స్వచ్ఛతకు వినియోగదారునికి రశీదును కూడ ఇస్తారు. ఈ రశీదును బ్యాంకులో జమచేసి, సర్టిఫికేట్ ను పొందవచ్చు. ఈ డిపాజిట్లు ఆర్జించే ఆదాయంపై మూలధన పన్ను చెల్లించ నవసరంలేదు. ఆదాయపు పన్ను, సంపద పన్ను కూడ చెల్లించనవసరంలేదు.

యోజన
ఏప్రిల్, 2018 సంచిక
ఈశాన్య రాష్ట్రాలు

# వ్యవసాయంపై బడ్జెట్ ప్రభావం

– పి. పార్వతి



**దేశంలో 24 పంటలకు మాత్రమే కనీస మద్ధతు ధర అమలవుతున్నది. ఇందులో ధాన్యం, గోధుమలను మాత్రమే భారత ఆహార సంస్థ కనీసం మద్ధతు ధరకు కొనుగోలు చేస్తోంది. మిగిలిన పంటల ఉత్పత్తులకు ధర పడిపోయినప్పుడు కనీసం మద్ధతు ధరకు కొనే యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. దేశంలో రైతుకు ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు సమస్యల నుంచి త్వరగా బయట పడేటందుకు కావలసిన విధంగా బడ్జెట్ కేటాయింపులు చేయటం జరిగింది. వ్యవసాయ రుణానికి 11 లక్షల కోట్లు కేటాయించారు.**

ఆదాయాన్ని బట్టి వ్యయాన్ని, అవసరాన్ని బట్టి ప్రాధాన్యతలను ఇస్తూ, ఆశలకు, అవకాశలకు మధ్య బేరీజు వేస్తూ, దేశ ప్రజల ఆకాంక్షలపై పన్నీరు చిలకిస్తూ, రేడియోలకు చెవులప్పగించి, టెలివిజన్‌లకు కళ్ళప్పగించి చూస్తున్న సగటు మధ్యతరగతి జీవులకు ఊరటనిస్తూ, నవీన ఉన్నత వర్గాలకు ఉత్సాహాన్ని కించిత్తు నిస్తేజాన్ని కలిగిస్తూ సాగే ఇంద్రజాలికుని టోపి, శాంతాక్లాజ్ బహుమతుల కోటు, అల్లావుద్దీన్ అద్భుత దీపం, యేడాదికో సారి సమర్పించే వార్షిక బడ్జెట్.

పాలకులు పాలితుల ప్రతినిధులు, ప్రభుత్వాలు ప్రజల ఆకాంక్షల హరివిల్లు. ప్రతి ప్రభుత్వానికి తమకంటూ కొన్ని ప్రాధాన్యతలు ఉంటాయి. దృష్టి సారించక తప్పని అంశాలూ ఉంటాయి. ఉత్పత్తి రంగాలకు ప్రోత్సహిస్తూ, సేవారంగాలు, ఇతర రంగాలనుండి నిధులు సమీకరించుకుంటూ, సంక్షేమపథకాల ద్వారా సామాన్య జనాన్ని ఆదుకునే ప్రయత్నం చేయటం ప్రభుత్వ విధి. అయితే మెజారిటీగా ఉన్న గ్రామీణ భారతం చూపు మాత్రం వ్యవసాయము, దాని అనుబంధ రంగాలకు ఏమిచ్చారనే దానిమీదే ఉంటుంది. నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇతర బడ్జెట్‌ల కంటే ఈ బడ్జెట్ వ్యవసాయ రంగంపై ఆశల వర్షం కురిపించిందనే చెప్పాలి. వ్యవసాయరంగ ప్రాధాన్యాలను, అన్నదాతల చేయూతకు ఇచ్చిన వరాలను, మనం తినే మెతుకులు అందించే వారికి బతుకులు మార్చేందుకు ఈ బడ్జెట్ ఎలా ఉపయోగపడుతుందో సవివరంగా తెలుసు కుందాం.

గ్రామీణ అభివృద్ధి వ్యవసాయ రంగాలపై బడ్జెట్‌లో ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు, వ్యవసాయానికి ప్రాధాన్యం ఇవ్వాలని ఎంతో కాలంగా అందరూ ఎదురు చూస్తున్నారు. ఈ రంగాలను బలోపేతం చేయడానికి బడ్జెట్‌లో తీసుకున్న చర్యలు గిరాకీని పెంచుతాయి. వ్యవసాయ రంగం క్లిష్ట పరిస్థితుల్లో ఉందని ఇప్పటికి గుర్తించిన ప్రభుత్వం పరిష్కారం దిశగా ముఖ్యమైన నిర్ణయాన్ని ప్రకటించింది. గిట్టుబాటు ధరలు లేక అల్లాడుతున్న రైతులకు ఉపశమనం కలిగించే చర్య చేపట్టింది. ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధరను సాగు వ్యయం కన్నా కనీసం 1 1/2 రెట్లు అధికంగా స్థిరపరచనున్నట్లు వెల్లడించింది. రబీ పంటలకు ఇప్పటికే వర్తింపజేసిన ఈ సూత్రాన్ని తాజాగా ఖరీఫ్ పంటలకు ప్రకటించడంతో దాదాపు పంటలన్నింటికీ గిట్టుబాటు ధర కల్పించి నట్లైంది. 2022 నాటికి రైతుల ఆదాయాన్ని

సంచాలకులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పబ్లిక్ లైబ్రరీలు, విజయవాడ.
E-mail : pravathi063@gmail.com

రెట్టింపు చేయాలనే ప్రభుత్వం లక్ష్యాన్ని సాధించే దిశగా ఇక కీలక ముందడుగుగా సమస్యల సుడినుంచి వ్యవసాయ రంగాన్ని ఒడ్డున పడేయడానికి పలు చర్యలను ప్రభుత్వం ప్రకటించింది. వ్యవసాయ రుణాల లక్ష్యం వచ్చే ఆర్థిక సంవత్సరానికి 10 శాతానికి అంటే 11 కోట్ల లక్షలకు కేటాయించడం సంతోషించదగ్గ విషయం. వాటితో పాటు పంటలకు అవసరమైన ఎరువులు, పురుగు మందులపై రాయితీలు పెంచినట్లయితే బాగుండేది. త్వరగా పాడైపోయే బంగాళదుంప, టమాట ఉల్లి పంట పంటల ధరల్లో అనూహ్య హెచ్చు తగ్గుల సమస్యల పరిష్కారాన్ని ఆపరేషన్ గ్రీన్స్ పేరుతో 500 కోట్లు కేటాయించారు. కౌలు రైతులకు రుణ సౌకర్యం కల్పించడానికి వీలుగా తగిన యంత్రాంగాన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు నీతీ ఆయోగ్ ప్రకటించింది. ఔషధ, సుగంధ మొక్కల వ్యవస్థీకృత సాగుకు సంబంధిత పరిశ్రమకు 200 కోట్లు కేటాయించారు.

* వినియోగదారులకు రైతులు నేరుగా విక్రయించుకోవడానికి వీలుగా 22 వేల గ్రామీణ సంతలు, గ్రామీణ వ్యవసాయ మార్కెట్లు (గ్రామ్స్)గా అభివృద్ధి చేస్తున్నారు.
* మత్స్య, పశుపాలన రైతుల పెట్టుబడి అవసరాలు తీర్చడానికి కిసాన్ క్రెడిట్ కార్డుల సౌకర్యం కల్పించడం జరిగింది. ఈ రెండు రంగాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ. 10 వేల కోట్లు కేటాయించారు.
* ఆకుపచ్చ బంగారమని పిలచే వెదురు రంగాన్ని సమగ్రంగా ప్రోత్సహించేందుకు రూ. 12 వేల కోట్లతో పునర్వ్యవస్థీకరించిన జాతీయ వెదురు కార్యక్రమం ప్రారంభిస్తారు. అటవీయేతర భూముల్లో పెంచే వెదురును చెట్ల నిర్వచనం నుంచి మినహాయించేందుకు సూచించారు.
* పెద్ద క్లస్టర్‌లో సేంద్రీయ సాగు చేసే రైతు, ఉత్పత్తి సంస్థ (ఎఫ్‌పీఓ)లు, గ్రామీణ ఉత్పత్తి సంస్థ (పిపీఓ)లకు ప్రోత్సాహం ఇస్తారు.
* జాతీయ గ్రామీణ జీవనోపాధి కార్యక్రమం క్రింద మహిళా స్వయం సహాయక సంఘాలు కూడా సేంద్రీయ సాగు చేసేలా ప్రోత్సాహం ఇస్తున్నారు.
* పరిమళ ద్రవ్యాలు, సుగంధ నూనెలు, సంబంధిత ఇతర ఉత్పత్తులు చేసే చిన్న, కుటీర పరిశ్రమలకు సహాయం.
* వాయు కాలుష్యంతో సతమతమవుతున్న హరియాణా, పంజాబ్, ఉత్తర్‌ప్రదేశ్, ఢిల్లీకి ఊపిరి నందించడానికి, పంట వ్యర్థాల సమస్య పరిష్కారం కోసం అవసరమయ్యే యంత్రాలను రాయితీపై అందించడానికి ప్రత్యేక పథకాన్ని రూపొందిస్తారు.
* దేశంలోని రైతుల్ని ఆదుకునేందుకు కేంద్రం వివిధ పథకాల్ని అమలు చేస్తోంది. అనేక రాయితీలను కల్పిస్తోంది. మద్దతు ధరలు పెంచడం వల్ల రైతుల పరిస్థితి మెరుగుపడుతుంది. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడానికి సాగునీటి కల్పన వంటి ఇతర చర్యలు కూడా తీసుకోవడం జరిగింది.
* గత బడ్జెట్‌తో పోలిస్తే లక్ష కోట్ల రూపాయలకు రుణాలను పెంచడం రైతులకు కలిసివస్తుంది. రైతుల రుణ లభ్యత మరింత పెరుగుతుంది. రైతులకు బ్యాంకుల నుంచి తక్కువ వడ్డీకి రుణాలు లభించడంతో సకాలంలో ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేయుడానికి వెసులుబాటు కలుగుతుంది.
* ప్రైవేట్ వ్యక్తులు అందించే అధిక వడ్డీ రుణాల నుంచి ఉపశమనం లభిస్తుంది.
* రైతులందరికీ కిసాన్ కార్డులు ఇస్తామని ప్రకటించడం కర్షకులకు కలిసి వస్తుంది.
* చేపలు, పశువుల పెంపకం దారులకు కూడా కిసాన్ క్రెడిట్ కార్డులు ఇస్తామని ప్రకటించడంతో తీర ప్రాంతాల్లో వేల మంది ఆక్వా రైతులకు లబ్ధి చేకూరుతుంది.
* మత్స్య, పశుసంవర్ధక శాఖకు 10 వేల కోట్లతో నిధి ఏర్పాటు చేయడంతో ఈ రంగంలో పరిశోధనలు విస్తృతమై విప్లవాత్మకమైన మార్పులు రానున్నాయి.
* ఆహారశుద్ధి, వాణిజ్య శాఖలతో కలిసి వ్యవసాయ ఉత్పత్తుల క్లష్టర్లను ఏర్పాటు చేస్తామని ప్రకటించటంతో ఉద్యాన, వాణిజ్య పంటల రైతులకు మార్కెట్ అవకాశాలు విస్తృతం అవుతున్నాయి.

### మార్కెట్‌లో మధ్యవర్తుల నుండి విముక్తి:

రైతులు పండించిన పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు చెల్లించకుండా మధ్య వర్తులు లబ్ధిపొందేలా ఉన్నా మార్కెటింగ్ వ్యవస్థలో మార్పులు తీసుకువస్తామని బడ్జెట్‌లో స్పష్టత ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లోని చిన్న మార్కెట్లను గ్రామీణ వ్యవసాయ మార్కెట్లుగా అభివృద్ధి చేస్తామని ప్రకటించడంతో రైతులు స్థానికంగానే వారి ఉత్పత్తులను విక్రయించుకోవచ్చు. వీటితో పాటు ఈ-ఎన్.ఎ.ఎం. విధానమును మరిన్ని మార్కెట్లకు విస్తరించడం వల్ల సరుకు అమ్మిన 24 గంటలల్లోగా రైతుల ఖాతాల్లో సొమ్ము జమచేస్తారు. ఇవన్నీ పక్కాగా అమలు చేస్తే రైతులకు గిట్టుబాటు ధరలు లభించడంతోపాటు అధిక వసూళ్ళకు అడ్డుకట్టబడుతుంది. ఈ విధానంలో మధ్యవర్తుల దోపిడి అడ్డుకట్టబడి రైతులకు లబ్ధి చేకూరుతుంది. ఖరీఫ్ పంటలకు ఉత్పత్తి ఖర్చుకు 1.5 రెట్లు కలిపి కనీసం మద్దతు ధర నిర్ణయిస్తామని ప్రకటించారు. అయితే దేశంలో 24 పంటలకు మాత్రమే కనీస మద్ధతు ధర అమలవుతున్నది. ఇందులో ధాన్యం, గోధుమలను మాత్రమే భారత ఆహార సంస్థ కనీసం మద్ధతు ధరకు కొనుగోలు చేస్తోంది. మిగిలిన పంట ఉత్పత్తులకు ధర పడిపోయి నప్పుడు కనీసం మద్ధతు ధరకు కొనే యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. దేశంలో రైతుకు ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు సమస్యల నుంచి త్వరగా బయట పడేటందుకు కావలసిన

విధంగా బడ్జెట్ కేటాయింపులు చేయటం జరిగింది. వ్యవసాయా రుణానికి 11 లక్షల కోట్లు కేటాయించారు. మార్కెట్‌కు అభివృద్ధికి 2 వేల కోట్లు, ఫుడ్ ప్రాసెసింగ్‌కు 14 వందల కోట్లు, మత్స్య ఉత్పత్తులు అభివృద్ధికి 10 వేల కోట్లు కేటాయించారు. మన దేశంలో 60 శాతానికి పైగా మత్స్య ఉత్పత్తులు మన రాష్ట్రం నుంచే వెళ్తున్నాయి. 100 కోట్లు టర్నోవర్ కలిగిన వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు పన్ను మినహాయింపును ఇచ్చారు. బడ్జెట్ చాలా వరకు గ్రామీణ భారతం, వ్యవసాయ రంగంపై ఎక్కువగా దృష్టి సాధించినట్లు కనిపిస్తుంది. మన దేశ ఆర్థిక వ్యవస్థ 80 శాతము వ్యవసాయంపై ఆధారపడి ఉంది. రైతులకు కనీస అమ్మకం ధర ఒకటిన్నర రెట్లు పెంచి కొనుగోలు చేస్తే రైతులు గ్రామాల ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. దానిద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ కూడా మెరుగవుతుంది. గ్రామాల్లోనే 60 శాతం భారత్ జనాభా నివశిస్తుంది. అభివృద్ధికి అంటుకట్టేం దుకు అనేక నిర్మాణాత్మక పథకాలకు శ్రీకారం చుట్టారు. రైతులను గ్రామీణ ఉత్పత్తి సంస్థలను పటిష్టంగా తీర్చిదిద్దే చర్యలు చేపట్టారు. జాతీయ వెదురు మిషన్‌కు నిధులు పెంచారు. అత్యాధునిక సాంకేతిక సాధన సంపత్తితో మెగా ఫుడ్ పార్కులను ఏర్పాటు చేసి వ్యవసాయ ఎగుమతులకు ప్రోత్సాహం కల్పించాలని తీర్మానించారు. ఆహార శుద్ధి పరిశ్రమలకు చేయూతగా నిలవడం, వ్యవసాయ, పశుసంవర్థక విభాగాల మెరుగుదలకు మౌలిక సరుకుల నిధిని ఏర్పాటు చేయడం వంటివి ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాలు. మహాత్మాగాంధీ 150వ జయంతి వత్సరాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం గ్రామీణ జౌళి పరిశ్రమపై మరింత శ్రద్ధ కనబరచి ఉంటే మరింత సమయోచితంగా ఉండేది. గ్రామీణ వికాసానికి, పల్లెలతో ముడిపడిన వ్యవసాయానికి ఊతమిస్తూ ప్రజల ఆరోగ్య భద్రతకు పెద్ద పీట వేసే దిశగా అరుణ్ జైట్లీ బడ్జెట్ అడుగులు వేసింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పరిపుష్టి కల్పించడం, గ్రామాల్లో మౌలిక వసతులను పెంపొందించడం ద్వారా వ్యవసాయానికి ఊతమిచ్చేందుకు ఈ బడ్జెట్ దోహదపడుతుంది. స్థూల దేశీయోత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా ఏటికేడు పడిపోతున్నా సేద్యరంగం చోదకశక్తిగానే ఉంటున్నదని ఆర్థిక సర్వే స్పష్టీకరించిన తరుణంలో అన్నదాత సంక్షేమాన్ని విస్మరించబోమని చేసిన ప్రకటన అనివార్యమైన అవసరాన్ని చాటింది.

**గణాంకాలు ఘనమే :**

వ్యవసాయమూ దాని అనుబంధ రంగాలకు కేటాయించినది రూ. 63,836 కోట్లు. ఇది గత బడ్జెట్‌లతో పోల్చితే చాలా మెరుగైన కేటాయింపు. దీనిలో అనుబంధ శాఖలకు ఇచ్చిన వివరాలు ఉత్తేజకరంగానే ఉన్నాయి. హరిత విప్లవానికి 13,909 కోట్లు, పాలవెల్లువ సృష్టించడానికి శ్వేత విప్లవానికి 2,230 కోట్ల రూపాయలు ఉత్పత్తుల ద్వారా విదేశీమారక ద్రవ్యాన్ని అర్జించి పెట్టే నీలి విప్లవానికి 643 కోట్ల రూపాయలు, ప్రధానమంత్రి కృషి సించాయి యోజనకు 9,429 కోట్ల రూపాయలు కేటాయించడంతో అనుబంధరంగాలకు సముచిత ప్రాధాన్యం ఇచ్చినట్లయింది. ఇంతేకాక, సూక్ష్మ నీటి పారుదలకు రు. 4,000 కోట్లు కేటాయించారు. రైతులకిచ్చే స్వల్పకాలిక ఋణాలకు వడ్డీ రాయితీ క్రింద 800 కోట్ల రూపాయలు, పంటల పరిశోధనలకు రు. 800 కోట్లు, వ్యవసాయ విశ్వ విద్యాలయాలకు రు. 685 కోట్లు కేటాయించగా ఆహార శుద్ధి రంగానికి, 1,400 కోట్లు పశుసంవర్థక ఆక్వాపరిశ్రమ అభివృద్ధి రు. 10,000 కోట్లు కేటాయించడం నిస్సందేహంగా వ్యవసాయము, అనుబంధ సంస్థలకు ప్రోత్సాహకమే. ఇక గిరిజన రైతాంగానికి వరాలు వర్షించాయి. ఔషధ, సుగంధ మొక్కల సాగు, వాటి ఆధార పరిశ్రమల స్థాపనకు రూ. 200 కోట్లు కేటాయించారు. వెదురు సాగు ఆధారిత పరిశ్రమలకు రు. 1,290 కోట్లు కేటాయించి గిరిజన సంక్షేమాన్ని చాటారు. ఉత్పత్తి దారులతో సమగ్రతను, సమైక్యతను పెంచటానికి వారి సహకార సంఘాల కార్యకలాపాలకు ప్రోత్సాహకాలు ప్రకటించారు. వీరి ఆధ్వర్యంలో ఏర్పాటైన ఆహార శుద్ధి పరిశ్రమ వార్షిక టర్నోవర్ రు. 100 కోట్లు ఉంటే ఆ మొత్తంపై ఎంత లాభం వచ్చినా ఐదేళ్ళపాటు వంద శాతం పన్ను మినహాయింపు ఇవ్వటం రైతు సంఘాల స్థాయిలో పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించే అంశమే.

**ప్రకటనకు పురోగతికి మధ్య "అమలు" :**

కాగితాలపై చేసిన కేటాయింపులు కమతం దాకా వస్తేనే రైతుల బతుకు చిత్రాలు మారతాయి. ఉత్పాదకతకు, గిట్టుబాటు ధర జతకట్టేలా చూడాలి. చేనులో రైతు నాటిన నాటి నుంచి. చేతికి పంట అందే మధ్య కాలంలో ప్రతి రోజు ప్రకృతి దయాదాక్షిణ్యాలపై ఆధారపడవలసిందే. అందుకే రైతులు ఆశించిన ఇన్‌పుట్ సబ్సిడీ బడ్జెట్‌లో లేకపోవటం కొంత నిరాశ కలిగించే విషయమే. గతంలో ఇచ్చిన ప్రకటనలు ఆచరణకు నోచుకోక, వ్యవసాయ ఫలాలు పొందలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతుల, వ్యధలు, లాభ నష్టాల సరిహద్దు రేఖ వద్ద తచ్చాడుతున్న మరికొంత మంది రైతులను వ్యవసాయ రంగం నుంచి నిష్క్రమించేలా చేస్తున్నాయి.

సంక్షుభిత వ్యవసాయానికి కాయకల్ప చికిత్స చేయటం కత్తి మీద సామే అయినా ఇది అడుగులు మరింత వేగంగా వేయాల్సిన సమయం! సేద్యంలో నష్టాలకు, మన పరిధిలోని పరిష్కారాలు కల్పించి, వాటిని క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించేలా కృషి చేయాలి. సాగు చేయడమే తెలిసిన రైతును బాగు చేయాలంటే స్వామినాథన్ కమిషన్ సిఫార్సు చేసినట్లు ఉత్పత్తి వ్యయానికి 50 శాతం అదనపు ధర చెల్లించాలి. వ్యవసాయ రంగంలోని సంక్షోభానికి, వ్యవసాయేతర రంగాలకు వలసలకు మొదటి నివారణ ఇదే. రైతే రాజని, అన్నదాత అని మనం చేసే బరువైన ప్రసంగాలు ఆచరణ రూపం దాల్చితేనే అర్థవంతమౌతాయి. ■

# కేంద్ర బడ్జెట్ 2018-19 : బడుగు బలహీన వర్గాలు

- కె. చంద్ర శేఖర్



షెడ్యూల్డ్ కులాల ఉన్నత విద్యకు ఉప కార వేతనాల క్రింద 3000 కోట్ల రూపాయలు కేటాయించారు. ఇందులో 60 లక్షల మంది విద్యార్థులు ప్రయోజనం పొందుతారు. షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళికల క్రింద 1000 కోట్ల రూపాయలు ప్రత్యేక కేంద్ర సహాయంగా కేటాయించడం జరిగింది. దీని ద్వారా 7.7 లక్షల మంది ఆదాయం పొందే పనులు చేసుకోవడానికి సహాయ పడుతుంది. అదే విధంగా 300 కోట్ల రూపాయలు జాతీయ ఉపకార వేతనాల క్రింద ఎస్.సి.లకు కేటాయించడం జరిగింది.

భారతదేశంలో బడ్జెట్‌కు ఎంతో ప్రాధాన్యం ఉన్నది. ఏ రంగం ఎంత వృద్ధి రేటు సాధిస్తున్నది. ఏ రంగానికి ఎంత మేరకు నిధులు అవసరం అన్నది ప్రతి బడ్జెట్ విశ్లేషిస్తుంది. ఈ విధంగా ఆర్థిక మంత్రి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఎంతమేరకు నిధులు కేటాయి స్తున్నదీ తెలుపుతుంది. దీని ద్వారా వెనకబడిన వర్గాలు, అభివృద్ధికి నోచుకోని వర్గాలను ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడానికి వివిధ బడ్జెట్‌లలో కేటాయింపులు జరుపుతూనే ఉంటాయి. ఆర్థిక అసమానతలను తగ్గించ డానికి, సమాన అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. అందులో భాగంగా 2018-19 కేంద్రబడ్జెట్‌లో కూడా వివిధ కార్యక్రమాల క్రింద కేటాయింపులు చేయడం జరిగింది.

షెడ్యూల్డ్ కులాల ఉన్నత విద్యకు ఉప కార వేతనాల క్రింద 3000 కోట్ల రూపాయలు కేటాయించారు. దీనితో 60 లక్షల మంది విద్యార్థులు ప్రయోజనం లబ్ధిపొందుతారు. షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక క్రింద 1000 కోట్ల రూపాయలు ప్రత్యేక కేంద్ర సహాయంగా కేటాయించడం జరిగింది. దీని ద్వారా 7.7 లక్షల మంది ఆదాయం పొందే పనులు చేసుకోవడానికి సహాయ పడుతుంది. అదే విధంగా 300 కోట్ల రూపాయలు జాతీయ ఉపకార వేతనాల క్రింద ఎస్.సి.లకు కేటాయించడం జరిగింది. దీని ద్వారా 10,000 మంది పరిశోధనలు చేసే ఎస్.సి. విద్యార్థులకు సహాయపడుతుంది. దీని వలన వెనకబడిన కులాలు ఏన్నత విద్య పొందే విధంగా సహాయ పడుతుంది.

జాతీయ షెడ్యూల్డ్ కులాల ఆర్థిక మరియు అభివృద్ధి కార్పొరేషన్‌కు రూ. 13,739 కోట్లు కేటాయించడం జరిగింది. ఇందులో 1.25 లక్షల వెనకబడిన కులాల వారి ఉపాధి కల్పన కార్యక్రమాలకు రుణాలు పొందేందుకు సహాయ పడుతుంది. ఎస్.సి., ఎస్.టి. పౌరుల హక్కుల పరిరక్షణకై ఉన్న వివిధ చట్టాలను సమర్థవంతంగా అమలు చేయడానికి 403.72 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగింది. దీని ద్వారా సత్వర కేసుల పరిష్కారానికి ప్రత్యేక కోర్టులను పెంచడానికి సాధ్యపడుతుంది. తద్వారా ఎస్.సి, ఎస్.టి., చట్టాల అమలు మెరుగుపడుతుంది. విదేశాలలో చదువుకునే ఎస్.సి. విద్యార్థుల ఉపకార వేతనాల క్రింద 15.00 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. దీని ద్వారా 100 మంది వెనకబడిన కులాల విద్యార్థులు విదేశీ ఉన్నత విద్యను పొందే అవకాశం ఏర్పడుతుంది.

పరిశోధక విద్యార్థి, అర్థశాస్త్ర విభాగం, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.
E-mail : chandu_gis@yahoo.co.in

**షెడ్యూల్డ్ కులాల వారికి విద్యాభివృద్ధికై వివిధ పథకాల క్రింద కేటాయింపులు (2018-19 బడ్జెట్)**

| క్ర.సం. | పథకం | కేటాయింపు రూ. కోట్లలో |
|---|---|---|
| 1 | ఉన్నత విద్యకై ఎస్.సి.లకు | 3000.00 |
| 2 | షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళికలకు కేంద్ర సహాయం | 1000.00 |
| 3 | జాతీయ ఉపకార వేతనాలు | 300.00 |
| 4 | జాతీయ షెడ్యూల్డ్ కులాల ఆర్థిక మరియు అభివృద్ధి కార్పొరేషన్ | 137.39 |
| 5 | ఎస్.సి., ఎస్.టి. ల పౌర హక్కుల పరిరక్షణకై కేటాయింపు | 403.72 |
| 6 | విదేశాలలో చదువుకునే ఎస్.సి.విద్యార్థులకు ఉపకార వేతనాలు | 15.0 |
| 7 | ప్రభుత్వ అత్యున్నత విద్యాసంస్థలలో చదివే ఎస్.సి.లకు ఉపకార వేతనాలు | 35.00 |
| 8 | పారిశుద్ధ్య కార్యక్రమాలలో ఉన్న విద్యార్థుల చదువుకై | 5.00 |
| 9 | 9,10 వ తరగతి చదివే ఎస్.సి. విద్యార్థుల ఉపకార వేతనాలకు | 125 |
| 10 | బాలిక వసతి గృహాలకు | 155.45 |
| 11 | బాలుర వసతి గృహాలకు | 5.0 |
| 12 | వివిధ పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి | 30.0 |
| 13 | వెంచర్ క్యాపిటల్ నిధి | 140.0 |
| 14 | రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కార్పొరేషన్‌కు | 20.0 |
| 15 | డా.బి.ఆర్.అంబేద్కర్ ఫౌండేషన్ | 1.0 |
| 16 | ఎస్.సి.ల కొరకు పనిచేసే స్వచ్ఛంద సంస్థలకు | 50.00 |

2050 మంది షెడ్యూల్డ్ కులాల విద్యార్థులు, అత్యున్నత ప్రభుత్వ సంస్థలలో చదువుకునే వారికి ఉపకార వేతనాల క్రింద 35 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. పారిశుద్ధ్య కార్యక్రమాలలో ఉన్న విద్యార్థులు కనీసం 10వ తరగతి వరకు చదువుకునేందుకు 5 కోట్ల రూపాయల ఉపకార వేతనాలను అందిస్తారు. దీనివల్ల అపరిశుభ్ర వాతావరణంలో గల పారిశుద్ధ్య కార్మికుల పిల్లలు కనీస విద్యను అభ్యసించే అవకాశం కలుగుతుంది.

9,10వ తరగతి చదివే ఎస్.సి, విద్యార్థులకు 125 కోట్లు కేటాయించడం జరిగింది. దీని ద్వారా 30 లక్షల ఎస్.సి. విద్యార్థులు లబ్ది పొందుతారు. బాలురకు 1000 రూపాయలు , బాలికలకు 1500 రూపాయల చొప్పున ఉపకార వేతనం ఇస్తారు.

ఎస్.సి.బాలుర వసతి గృహ వసతికి 5 కోట్లు , బాలికల వసతి గృహాలకు 155.45 కోట్లు కేటాయించడం జరిగింది. దీని ద్వారా 5025 మంది బాలికలు 310 మంది బాలురు లబ్ది పొందుతారు. ఎస్.సి. మరియు ఓబిసి విద్యార్థులు పోటీ పరీక్షలకై సిద్ధం కావటానికి 30 కోట్లను కేటాయించారు. దాదాపు 3250 మంది విద్యార్థులు వివిధ పోటీ పరీక్షలకు సిద్ధం కావటానికి సహాయం చేస్తుంది.

**ఇతర వెనకబడిన తరగతులు (ఓ.బి.సి.)**

2018-19 బడ్జెట్‌లో 1100 కోట్లను పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలకు కేటాయించడం జరిగింది. 40 లక్షల మంది విద్యార్థులు దీని ద్వారా లబ్ధిపొందుతున్నారు. ఇది పేద ఓ.బి.సి. విద్యార్థులకు మేలు చేస్తుంది. ఉన్నత విద్య పొందటానికి సహాయ పడుతుంది. దీనితో పాటు సెకండరీ స్థాయిలో విద్యను అందించడానికి ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాలు రూ. 232 కోట్లు అందించనున్నారు. జాతీయ ఉపకార వేతనాల క్రింద 110 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. దీని ద్వారా 1500 మంది విద్యార్థులు ఎం.ఫిల్, పి.హెచ్.డి., పరిశోధక విద్యార్థులు లబ్ధి పొందనున్నారు. విదేశీ విద్యను అభ్యసించే వారి కోసం రూ. 10 కోట్లు కేటాయించడం జరిగింది. దీని ద్వారా 1200 మంది విద్యార్థులు వడ్డీ సబ్సిడి పొందుతారు. వీరే కాకుండా ఆర్థికంగా వెనుక బడిన (ఇబిసి)ల కోసం రూ. 103 కోట్లు ఉపకార వేతనాల క్రింద కేటాయించడం జరిగింది. ఓ.బి.సి. బాలబాలికల వసతి గృహాల కొరకు 50 కోట్లు కేటాయించడం జరిగింది. దీని వలన గ్రామీణ ప్రాంతాలలో గల విద్యార్థులు వసతి గృహంలో ఉండి చదువుకునే అవకాశం ఏర్పడుతుంది.

**షెడ్యూల్డ్ తెగలు (ఎస్.టి.) 2018-19 బడ్జెట్ కేటాయింపులు**

పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల క్రింద రూ. 1586 కోట్లు కేటాయించడం జరిగింది. దీని ద్వారా 18.55 లక్షల గిరిజన విద్యార్థులు లబ్ధిపొందనున్నారు. అభివృద్ధికి నోచుకోని గిరిజనుల కోసం 260 కోట్లు కేటాయించడం జరిగింది. దీని ద్వారా 1.25 లక్షల మంది ఆదివాసి గిరిజనులు లబ్ధిపొందుతారు. గిరిజనుల పండుగలు వారి సంస్కృతిని కాపాడడానికి 25 కోట్లు కేటాయించడం జరిగింది. వివిధ సంక్షేమ పథకాల పర్యవేక్షణ కొరకు 5 కోట్లు కేటాయించడం జరిగింది.

**ఇతర వెనుక బడిన తరగతులకు (ఓ.బి.సి.) 2018-19 బడ్జెట్ కేటాయింపులు రూ. కోట్లలో**

| క్ర.సం. | పథకం | కేటాయింపు |
|---|---|---|
| 1 | పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు | 1100.00 |
| 2 | జాతీయ వెనుక బడిన ఫైనాన్స్ మరియు అభివృద్ధి కార్పొరేషన్ | 100.00 |
| 3 | ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాలు | 232.00 |
| 4 | జాతీయ ఉపకార వేతనాలు | 110.00 |
| 5 | జాతీయ విదేశీ విద్య ఉపకార వేతన పథకం | 10.00 |
| 6 | స్వచ్ఛంధ సంస్థలకు | 30.00 |
| 7 | ఆర్థికంగా వెనకబడిన వర్గాల పథకాల కోసం | 103.00 |
| 8 | ఓ.బి.సి. బాలికల వసతి గృహాలు | 50.00 |

**షెడ్యూల్డ్ తెగలు ( ఎస్.టి.) లు 2018-19 బడ్జెట్ కేటాయింపులు**

| | | | |
|---|---|---|---|
| 1 | పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు | 1586 | 18.55 లక్షల మందికి లబ్ధి |
| 2 | ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాలు | 350 | 12.10 లక్షలు |
| 3 | అభివృద్ధికి దూరంగా ఉన్న తెగల కోసం | 260.00 | 1.25 లక్షలు |
| 4 | గిరిజన తెగల పండుగలకు | 25.00 | |
| 5 | స్వచ్ఛంధ సంస్థలకు (ఎస్.టి.ల కొరకు పనిచేసే) | 130.00 | 65057 867.163 |
| 6 | వివిధ పథకాల పర్యవేక్షణ | 5.00 | |

**గ్రామీణాభివృద్ధి 2018-19 బడ్జెట్ కేటాయింపులు**

2018-19 బడ్జెట్‌లో గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేయడం జరిగింది. అందులో ప్రధానమంత్రి ఆవాస్‌యోజన పథకం క్రింద 49 లక్షల గృహాల నిర్మాణం మరియు 88000 మంది మేస్త్రీలకు శిక్షణ ఇవ్వడానికి 21,000.00 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. అదే విధంగా దీన్ దయాల్ అంత్యోదయ యోజన, జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ క్రింద 50 శాతం ఎస్.టి., ఎన్.టి., మైనారిటీ కుటుంబాలను సమీకరించడం, 70లక్షల కుటుంబాలను స్వయం సహాయక బృందాలుగా చేర్చడం కోసం 5750 కోట్లు కేటాయంచడం జరిగింది.గ్రామీణ భారత దేశంలో ప్రభుత్వ పరంగా ఎలాంటి నైపుణ్యం లేని ప్రజలకు 100 రోజులు పని కల్పించడానికి ఉద్దేశించి అతిపెద్ద ఉపాధి పథకం క్రింద 55000 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. దీని ఉద్దేశ్యం 230 కోట్లు పని దినాలు దేశవ్యాప్తంగా కల్పించడం. అదే విధంగా 10 లక్షల ఆస్తులు సృష్టించడం మరియు 60 లక్షల కొత్త పనులు నమోదు చేయడం .

MGNREGA పథకం గ్రామీణ భారత దేశంలో గల పాక్షిక నిరుద్యోగ సమస్యను కొంత వరకు తగ్గించడానికి వేతనంతో కూడిన ఉపాధిగా ఉపయోగపడు తుంది. అంతే కాకుండా గ్రామీణ ప్రాంతాలలో సామాజిక ఆస్తుల సృష్టి జరుగుతుంది.

దేశంలో 90 శాతం సంపద కేవలం 10 శాతం మంది వ్యక్తుల చేతులలో ఉన్నది. దీనిని మార్చాలంటే సంపద పున:పంపిణి జరగాల్సి ఉంటుంది. బడ్జెట్‌లో మరింతగా కేటాయింపులు జరిపి ఆర్థిక సమానత్వం దిశగా బడుగు బలహీన వర్గాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతయినా ఉన్నది. దేశంలో ఉన్న బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందినపుడే దేశం కొనుగోలు శక్తిపరంగా మరింత అభివృద్ధి చెందడం సాధ్యం అవుతుంది. ముఖ్యంగా విద్యాపరంగా మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతయినా ఉన్నది.

**గ్రామీణ అభివృద్ధి (2018-19) బడ్జెట్ కేటాయింపులు రూ. కోట్లలో**

| | | | |
|---|---|---|---|
| 1 | ప్రధాన మంత్రి ఆవాస్ యోజన | 21,000 | 49 లక్షల గృహాల నిర్మాణం<br>88 వేల మేస్త్రీలకుశిక్షణ |
| 2 | దీనదయాల్ అంత్యోదయ యోజన<br>జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ | 5,750 | 50 ఎస్.సి., ఎస్.టి., మైనారిటీ<br>కుటుంబాలను సమీకరించడం |
| 3 | మహాత్మాగాంధీ జాతీయ<br>గ్రామీణ ఉపాధి హామీ చట్టం | 55,000 | 230 కోట్ల పని దినాలు కల్పించడం<br>10 లక్షల ఆస్తుల సృష్టి<br>60 లక్షల కొత్త పనుల నమోదు |
| 4 | జాతీయ సామాజిక సహాయ పథకం | 9,975 | 3.09 కోట్ల లబ్ధిదారులకు సహాయం |
| 5 | ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన | 19,000 | 57,000 కి.మీ. పొడవు రోడ్ల నిర్మాణం |
| 6 | శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ రూర్బన్ మిషన్ | 12,000 | |
| 7 | వాటర్ షెడ్ | 2,146 | 1.86 లక్షల సాగు భూమిని నీటి<br>పారుదల క్రిందకు తేవడం |

■

## యోజన చందాదారులకు సూచన:


పోస్టులో పంపిన యోజన మాసపత్రిక అందడంలేదని పలువురు చందా దారులు ఫిర్యాదు చేస్తున్నారు. వీరందరికీ మనవి ఏమంటే, ప్రతినెలా రెండు, మూడు తారీకులలో ఠంచనుగా కాపీలను పోస్టు చేస్తాము. అయితే, ప్రతులు ఆర్డినరీ పోస్టులో వెళతాయి కనుక, ఒక్కొక్క సారి అందకపోయే అవకాశముంది. దీనికి యోజన బాధ్యతవహించదు. నెలకు ఒక ప్రతి అందకపోతే మరొకటి, మరొకటి పంపడానికి పాలనాపరమైన ఆటంకాలున్నాయి. ఒకవేళ రిజిష్టర్ పోస్టులో కావాలంటే, మామూలు ప్రతి ఒక్కింటికి రూ. 52/- లు, ప్రత్యేక సంచికకు రూ. 57/- లు చందాదారులు అదనంగా ముందుగా చెల్లించాల్సి ఉంటుంది. గమనించగలరు.

**– సీనియర్ ఎడిటర్**

మన యోజన మాస పత్రికలో ఈ నెల నుండి క్రమంగా ప్రధాన మంత్రి 'మనసులోని మాట'ను పాఠకులకు అందచేస్తున్నామని తెలియచేయడానికి ఆనందిస్తున్నాము.

# మహిళాసాధికారత - బడ్జెట్ 2018-2019

- షాహిన్‌రజి



**స్వాతంత్ర్యానంతరం అర్థశతాబ్దం గడిచిన తర్వాత కూడా మహిళల కాళ్లకు బంధాలు తొలగలేదు. పంజాబ్, ఢిల్లీ, హర్యానా వంటి సంపన్న రాష్ట్రాలలో అటు గ్రామీణ, పట్టణ ప్రాంతాలన్న తేడా లేకుండా జరుగుతున్న భ్రూణ హత్యలను గమనించినపుడు ఇది బోధపడుతున్నది. బేటీ బచావో, బేటీ పఢావో కార్యక్రమం మహిళా శిశు సంక్షేమ మంత్రిత్వశాఖ, ఆరోగ్య కుటుంబ మంత్రిత్వశాఖల సమన్వయంతో చేపడుతున్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో దీనిని అమలు చేస్తున్నారు.**

ఈ సంవత్సరం బడ్జెట్ ప్రతిపాదనలు రూపొందించే క్రమంలో ఆర్థిక రంగానికి సంబంధించి, ప్రత్యేకించి వ్యవసాయం, ఆరోగ్యం, విద్య, ఉపాధి, మహిళాభివృద్ధి, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, మౌలిక సదుపాయాల రంగాలను బలోపేతం చేయాలన్న మా సంకల్పం మాకు మార్గనిర్దేశంగా నిలిచింది. నవ భారతదేశాన్ని రూపొందించాలన్న మన ఆకాంక్ష దీనితో తప్పకుండా నెరవేరుతుందన్నది నా ప్రగాడ విశ్వాసం-

-అరుణ్‌జైట్లీ

2018-2019 బడ్జెట్ చరిత్రాత్మకం, విప్లవాత్మకం కూడా. కొత్తగా ఉపాధి కల్పనకు ప్రోత్సాహకాలు కల్పించడం, 25 కోట్ల రూపాయల వరకు అమ్మకాలుగల కంపెనీలకు కార్పొరేట్ పన్నును 25 శాతానికి తగ్గించడం, అన్ని రంగాలలో కాంట్రాక్టు కార్మికుల నియామకానికి వీలు కల్పించడం ద్వారా కార్మిక నియామకాల విషయంలో సానుకూల పరిస్థితులు నెలకొల్పడం, వ్యవసాయాభివృద్ధికి వీలు కల్పించడం, మహిళాసాధికారత, దేశంలోని పది కోట్ల పేద కుటుంబాలకు ఆస్పత్రి వైద్య చికిత్సలు అందించేందుకు ప్రపంచం లోనే అతిపెద్ద వైద్య పథకం వంటివి ఎన్నో ఈ బడ్జెట్‌లో ఉన్నాయి.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన చివరి పూర్తిస్థాయి బడ్జెట్ - బడ్జెట్ ఫర్ భారత్‌గా పేదలు, రైతులు, మహిళలు, అణగారిన వర్గాల బడ్జెట్‌గా చెప్పుకోవచ్చు. ప్రభుత్వం ప్రస్తుతం సులభతర వాణిజ్యం దశ నుంచి పేదలు, అణగారిన వర్గాల ప్రజల సులభతర జీవనం దిశగా ముందుకు పోతున్నది. ఇది సంస్కరణలకు అనుకూలము, ప్రగతి దాయకమైనది. అభివృద్ధిలో శరవేగంతో దూసుకుపోతున్న, బలమైన, భారతదేశపు విశ్వాసానిఈ బడ్జెట్ ప్రతిబింబించేదిగా ఉంది.

స్వాతంత్ర్యానంతరం, ప్రత్యేకించి 1990ల నుంచి దేశ మహిళల సాధికారత కోసం భారతదేశం కృషి చేస్తూనే ఉంది. మహిళలు అటు సమాజంలోనూ ఇటు ఇంట్లో నూ నిర్ణయాత్మక పాత్రను పోషించే అవకాశాలను కల్పించడంతోపాటు, వారికి జీవనోపాధి కల్పించడం, వారికి మంచి ఆరోగ్య సంరక్షణతో పాటు, మెరుగైన విద్యావకాశాలను కల్పించేం దుకు ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు పలు కార్య క్రమాలను చేపడుతూ ముందుకు వెళుతున్నాయి.

బాలికల అభ్యున్నతికి, వారి మెరుగైన జీవవనానికి ఎన్నో చర్యలను చేపడుతున్నారు.

మన రాజ్యాంగానికి 1993లో తీసుకువచ్చిన 73వ సవరణ ఈ దిశగా ఒక

ఆర్థికవేత్త, విద్యావేత్త, న్యూఢిల్లీ.
E-mail : shahin.razi@gmail.com

ప్రధాన మైలు రాయిగా చెప్పవచ్చు. షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల వారికి పంచాయతీ పరిధిలో వారి జనాభా దామాషా ప్రకారం సీట్ల రిజర్వేషన్ కల్పించబడింది. పంచాయతిరాజ్ సంస్థలలో మూడోవంతు స్థానాలను మహిళలకు కేటాయింపు ప్రభావం బాగా ఉంది. ఇది మహిళలకు రాజకీయంగా, సామాజికంగా సాధికారత కల్పించింది. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 2,00,000 పంచాయతీ ప్రతినిధులు ఉన్నారు. వీరిలో 75,000 మంది మహిళలు. దీనితో ప్రపంచంలో అత్యధిక సంఖ్యలో ఎన్నికైన మహిళా ప్రతినిధులుగల దేశంగా మనం ఘనతను సాధించాం.

లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభలలోని మొత్తం స్థానాలలో మూడోవంతు స్థానాలను మహిళలకు కేటాయించే విధంగా మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టే అంశాన్ని నరేంద్రమోదీ ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

**పంచాయితీలలో లేదా పార్లమెంటులో మహిళలకు రిజర్వేషన్ ప్రధానమైనప్పటికీ, మహిళలను అటు సమాజంలో ఇటు ఇంట్లో నిర్ణయాలు తీసుకునే విషయంలో వారిని భాగస్వాములను చేయడమే మనముందున్న నిజమైన సవాలు.**

వారి సామర్థ్యాలను పెంచేందుకు చర్యలు తీసుకున్నట్టయితే వారు తమ పాత్రను తాము చక్కగా పోషించగలుగుతారు.

స్వాతంత్ర్యానంతరం అర్థశతాబ్దం గడిచిన తర్వాత కూడా మహిళల కాళ్లకు బంధాలు తొలగలేదు. ఇది పుట్టుకతోనే మొదలౌతున్నది. పంజాబ్, ఢిల్లీ, హర్యానా వంటి సంపన్న రాష్ట్రాలలో అటు గ్రామీణ, పట్టణ ప్రాంతాలన్న తేడా లేకుండా జరుగుతున్న భ్రూణ హత్యలను గమనించినపుడు ఇది బోధపడుతున్నది. ఇలా పుట్టుకనుంచి మొదలైన కష్టాలు ఆ తర్వాత లైంగిక వేధింపులు, వరకట్న వేధింపులు, మరణాలు, సరైన ఆరోగ్య సదుపాయాలు అందకపోవడం, తక్కువ చదువు, పని ప్రదేశంలో వివక్ష , ఇంట్లో అణిచివేత, ఇలా జాబితా చెప్పుకుంటూ పోతే ఎన్నో. వీటినుంచి తప్పించుకోవడం కష్టం.

ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం 2018-2019 బడ్జెట్‌లో మహిళలకు సాధికారత కల్పించేందుకు పలు పథకాలను ప్రకటించింది.

- ప్రధానమంత్రి ఉజ్వల పథకం, ఈ పథకం కింద 5 కోట్ల మంది పేదలకు ఉచిత ఎల్.పి.జి కనెక్షన్లు అందించగా ప్రస్తుతం వాటిని 8కోట్ల మంది పేద మహిళలకు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

పేదల కుటుంబాలలోని మహిళల పేరు మీద ఎల్.పి. జి కనెక్షన్లు ఇవ్వాలని ప్రత్యేకంగా నిర్ణయించడం ఈ బడ్జెట్‌లోని మహిళానుకూల దృష్టికి నిదర్శనం. ప్రభుత్వం ఈ చర్య ద్వారా రెండు కీలక అంశాలను పరిష్కరించదలచు కుంది. ఒకటి, గ్రామీణ ప్రాంతాలలో మహిళలు తమ రోజువారీ వంటకోసం కట్టెలు, పిడకలు, వ్యవసాయ వ్యర్థాల వంటి సంప్రదాయ పద్ధతులను వాడడం వల్ల ఆరోగ్య సమస్యలు తెచ్చుకుంటున్నారు. అలాగే ఇలాంటిపరిస్థితి ఇంట్లో విపరీతమైన కాలుష్యానికి కారణమౌతోంది. ఈ రెండు సమస్యలను ఉచిత ఎల్.పి.జి గ్యాస్ కనెక్షన్ల మంజూరుతో పరిష్కరిస్తున్నట్టయింది. ఇది మహిళలకు సాధికారత కల్పించడమే కాకుండా వారి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. అలాగే వంటపనిపై ఎక్కువ సమయం వెచ్చించకుండా వారు ఎక్కువ శ్రమపడాల్సిన అవసరం లేకుండా చేస్తుంది. వంటగ్యాస్ సరఫరా కార్యకలాపాల వల్ల గ్రామీణ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలూ కలుగుతాయి.

దేశంలో ఏటా సంభవిస్తున్న 5లక్షల అకాల మరణాలకు ఇళ్లలోని కాలుష్యమే కారణమని పలు ప్రభుత్వ, ఇతర సంస్థలు జరిపిన అధ్యయనాలలో వెల్లడైంది. గ్యాస్ కనెక్షన్ కలిగి ఉండడం ఎగువ మధ్యతరగతి జీవితానికి నిదర్శనంగా భావిస్తుంటారు. ప్రభుత్వం ప్రకటించిన ఉచిత ఎల్‌పిజి కనెక్షన్ పథకం దేశవ్యాప్తంగా పేదలకు గ్యాస్ కనెక్షన్‌ను అందుబాటులోకి తెస్తున్నది. ఎగువ మధ్య తరగతి నుంచి మధ్యతరగతి ఇంటికి గ్యాస్ కనెక్షన్ చేరుకుంటున్నా పేద కుటుంబాలకు మాత్రం గ్యాస్ కనెక్షన్ అందుబాటులో లేని వ్యవహారంగానే ఉంటూ వచ్చింది. అయితే ఇప్పుడు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారి కుటుంబాలు ఉచిత గ్యాస్ కనెక్షన్‌ను అందుకో గలుగుతున్నాయి. ఇప్పటివరకూ దానిని ప్రభుత్వ ఇంధన రిటైల్ సంస్థల కార్పొరేట్ సామాజిక బాధ్యతా నిధుల నుంచి అమలు చేస్తూ వచ్చింది. బి.పి.ఎల్ కుటుంబాల వారికి గ్యాస్ కనెక్షన్లు ఇంతవరకు తక్కువ అందిన రాష్ట్రాలకు ఇక ముందు అధిక ప్రాధాన్యతనివ్వడం జరుగు తుంది.

- ప్రధానమంత్రి సౌభాగ్యయోజన కింద అన్ని గృహాలకు విద్యుత్ సరఫరా చేయడానికి ప్రభుత్వం 160 బిలియన్ రూపాయలను ఖర్చుచేస్తున్నది.
- మహిళల భద్రతకు ప్రభుత్వం 19.75 కోట్ల రూపాయలు కేటాయించింది. ఉదాహరణకు నిర్భయ ఫండ్.
- 2019 మార్చి నాటికి మహిళా స్వయం సహాయక బృందాలకు 75వేల కోట్ల రూపాయలు రుణాలుగా మంజూరు చేయనున్నారు. సేంద్రియ వ్యవసాయానికి మహిళా స్వయం సహాయక బృందాలకు రుణాలు ఇచ్చి వారిని ప్రోత్సహించ నున్నారు.
- నూతన బంగారం విధానాన్ని తీసుకు రానున్నారు. ఈ విధానం కింద మహిళలు తమ బంగారాన్ని బ్యాంకులో డిపాజిట్ చేసి 2.25 శాతం నుంచి 2.5 శాతం వరకు వడ్డీ పొందడానికి అవకాశం కల్పించ నున్నారు.
- మహిళా ఉద్యోగులకు తమ ఇపిఎఫ్ వాటాను మొదటి మూడు సంవత్సరాలకు 12 శాతం నుంచి 8 శాతానికి తగ్గించారు. యాజమాన్యాల వాటాలో మాత్రం మార్పు లేదు.

- మహిళా ఉద్యోగులకు పూర్తి జీతంతో ఆరునెలల ప్రసూతి సెలవును మంజూరు చేయనున్నారు. అద్దెగర్భం ద్వారా పిల్లలు కావాలనుకునే మహిళా ఉద్యోగులకు కూడా ప్రసూతి సెలవు మంజూరు చేయాలంటూ 2015లో ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాల్సిందిగా అన్ని మంత్రిత్వ శాఖలను డిపార్టమెంట్ ఆఫ్ పర్సనల్, ట్రైనింగ్ కోరింది.
- జాతీయ మహిళాకమిషన్‌కు 24 కోట్ల రూపాయలు కేటాయించారు.
- స్వచ్ఛభారత్ మిషన్ కింద రెండు కోట్ల టాయిలెట్ల ను నిర్మించనున్నారు. ఇది మహిళల ఆత్మగౌరవం, బాలికా విద్య, మొత్తంగా కుటుంబ ఆరోగ్యంపై సానుకూల ప్రభావాన్ని చూపనుంది.
- బేటీ బచావ్, బేటీ పఢావో కార్యక్రమాలకు 280 కోట్ల రూపాయలు కేటాయించారు. బాలికల సంక్షేమానికి ఉద్దేశించిన పథకాల సామర్థ్యం పెంపు, చైతన్యం కలిగించ డానికి చేపడుతున్న మరో సామాజిక ప్రచార కార్యక్రమమే బేటీ బచావో బేటీ పఢావో. 100 కోట్ల రూపాయల ప్రారంభ నిధితో ఈ పథకాన్ని ప్రారంభించారు. నిరక్షరాస్యత, అసమానతలు, లైంగిక వేధింపులు, భ్రూణహత్యల వంటివాటిని సరైన రీతిలో ఎదుర్కొనకుంటే మహిళల అభ్యున్నతి దాదాపు అసాధ్యం.

బేటీ బచావో ,బేటీ పఢావో కార్యక్రమం మహిళా శిశు సంక్షేమ మంత్రిత్వశాఖ, ఆరోగ్య కుటుంబ మంత్రిత్వశాఖల సమన్వయంతో చేపడుతున్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో దీనిని అమలు చేస్తున్నారు. ఈ ప్రాధాన్యతా పథకం 2015లో ప్రారంభింపబడింది.

**ఈ పథకానికి మూడు ప్రధాన లక్ష్యాలున్నాయి.**

- బాలికా శిశు హత్యలను నివారించడం,
- ప్రతి బాలికా సురక్షిత, భద్రమైన జీవితాన్ని పొందేలా సమష్టిగా పనిచేయడం , అందుకు కొత్త పథకాలు రూపొందించడం,
- ప్రతి బాలికా నాణ్యమైన విద్యను పొందేట్టు చూడడం.


Sukanya Samriddhi Yojana (SSY)

ఇక సుకన్య సమృద్ధి యోజన పథకం, బాలికల కోసం రూపొందించిన చిన్న మొత్తాల పొదుపు పథకం. బేటీ బచావో, బేటీ పఢావో ప్రచారంలో భాగంగా భారత ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించింది. ఇది ప్రత్యేకంగా బాలికల కోసం రూపొందించిన పథకం. బాలికల విద్య, వివాహ అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించిన పథకం.బాలికల పేరుమీద తల్లి, తండ్రి లేదా గార్డియన్ ఖాతాను ప్రారంభించవచ్చు. బాలికకు 21 సంవత్సరాలు నిండిన తర్వాత ఖాతాను మూసివేయవచ్చు. 18 సంవత్సరాలు నిండిన తర్వాత యువతికి వివాహం అయితే ముందస్తుగా ఖాతాను మూసివేసుకునే వెసులుబాటు ఉంది.

ప్రజలను చైతన్య వంతులను చేయాలంటే ముందు మహిళలు చైతన్యవంతులు కావాలి. ఆమె ముందుకు సాగితే , కుటుంబం ముందుకు సాగుతుంది, గ్రామం ముందుకు సాగుతుంది, చివరకు దేశమే ముందుకు కదులుతుంది. అందుకే ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభించిన మహిళా సాధికారత పథకాలు, విద్య ద్వారా బాలికలకు సాధికారత కల్పించే దిశగా వేస్తున్న ముందడుగుగా చెప్పవచ్చు.

2018-2019 బడ్జెట్ భారతదేశ, ప్రగతి లక్ష్యసాధనకు మార్గసూచిగా నిలవనుంది. స్వతంత్ర భారత చరిత్రలో సామాజిక రంగానికి అత్యధిక ప్రాధాన్యత నిచ్చిన బడ్జెట్ ఇది. భారత ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న కొన్ని కీలక సవాళ్లను ఆర్థికమంత్రి తమ ప్రసంగంలో ప్రస్తావించారు. నాణ్యమైన ఆరోగ్య సేవలు అందుబాటులోకి వచ్చేలా చేయడం, విద్య, మహిళా సాధికారత, వ్యవసాయాన్ని పెంపొందించడం, ఉపాధి కల్పన వంటివి వీటిలో కొన్ని.

2018-2019 కేంద్ర బడ్జెట్ అద్భుత ఆర్థిక ప్రగతికి పూచీపడుతోంది. అభివృద్ధి సాధించడానికి, మహిళలకు సాధికారత, స్త్రీ,పురుష సమానత్వ సాధన వంటి వాటికి మించిన మెరుగైన ఉపకరణాలు లేవు.

■


## యోజన చందా ఆన్‌లైన్‌లో

భారత ప్రభుత్వ ప్రచురణల విభాగం వారి యోజన, ఇతర పత్రికలకు చందాను ఆన్‌లైన్‌లో చెల్లించవచ్చు. www.Bharatkosh.gov.in వెబ్ సైట్‌లో Publications' Division వారి linkను క్లిక్ చేసి సూచనలను అనుసరించండి. చెల్లింపులు నెట్ బ్యాంకింగ్, క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డ్ ద్వారా చెయవచ్చు. చందా వివరాలు సంవత్సరానికి రూ. 230/-, రెండు సంవత్సరాలకు రూ. 430/-, మూడు సంవత్సరాలకు రూ. 610/-లు.

**– సీనియర్ ఎడిటర్**

# మనసులోని మాట




ఆదివారం, ఫిబ్రవరి 25న మనసులోని మాట (మన్ కి బాత్)ను ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలతో పంచుకున్నారు. ఈ మనసులోని మాటలో ప్రధాని మోదీ మీరట్ నుండి ఒక మహిళ శాస్త్రవేత్త పరిశోధనల్లో యువతకు స్ఫూర్తినివ్వమని కోరగా స్పందిస్తూ, సిర్ సి.వి. రామన్ వంటి సుప్రసిద్ధ శాస్త్రవేత్తలు మనందరకూ స్ఫూర్తినిస్తారని అన్నారు. ఆయన ఆవిష్కరణను గుర్తుచేసుకుంటూ మనం ప్రతి సంవత్సరమూ ఫిబ్రవరి 28వ తేదీన జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటు న్నామనీ, ఈ పుణ్య భూమిలో జన్మించిన గణిత శాస్త్రవేత్త బోధయనుడు, భాస్కరుడు, బ్రహ్మగుప్తుడు, ఆర్యభట్టు, చరకుడు, సుశ్రుతుడు, సర్ జగదీష్ చంద్రబోస్ హర్ గోవిందా ఖురానా వంటి ఎందరో మహా మహులైన వారందరూ మనకు గర్వకారణ మన్నారు.

ఆధునిక సాంకేతిక ఆవిష్కరణ అయిన కృత్రిమ మేధస్సు (Artificial Intelligence-AI) గురించి ప్రస్తావిస్తూ ఆయన, ఇది విజ్ఞాన రంగంలో ఒక అద్భుతమని అన్నారు. ఈ కృత్రిమ మేధస్సుమాధ్యమం ద్వారా Robots, Bots, ఇంకా మరెన్నో ప్రత్యేకమైన పనులను చేసే యంత్రాలను తయారుచేయడానికి సహాయం లభిస్తుంది. ఈమధ్య యంత్రాలు కూడా స్వయంగా వాటంతట అవే తమలోని మేధస్సును, సామర్థ్యాన్ని మరింతగా పెంచుకొంటున్నాయి. ఈ సాంకేతికత ఎందరో పేదలు, బాధితులు, అవసరం ఉన్నవారి జీవితాలను మెరుగు పరచడానికి ఉపయోగపడుతుంది. ఆ కార్యక్రమంద్వారా దివ్యాంగ సోదర సోదరీమణుల జీవితాలు సౌఖ్యవంతంగా మారడానికి ఏదైనా సహాయం లభించే వీలుందా? కృత్రిమ మేధను ఉపయోగించి ప్రకృతి వైపరీత్యాల గురించి మరింత ఎక్కువగా అంచనాలను వెయ్యగలమా? రైతుసోదరులకు పంటల ఉత్పత్తి గురించి ఏమైనా సహాయం చెయ్యగలమా? ఆరోగ్య సేవల అందుబాటును సులభతరం చెయ్య డానికీ, ఆధునిక పద్ధతులలో రోగాలను నయం చెయ్యడంలో ఏదైనా సహాయాన్ని అందించగలదా? అని నేను ఆ శాస్త్రవేత్తల సమూహాన్ని కోరాను అన్నారు.

లైట్ బల్బ్‌ను కనిపెట్టిన థామస్ ఆల్వా ఎడిసన్ తన పరిశోధనల్లో చాలాసార్లు విఫలమయ్యారు. ఒకసారి ఆయనను ఈ విషయం గురించి ప్రశ్నించినప్పుడు ఆయన ఏమన్నారంటే, "నేను లైట్ బల్బ్ ను తయారవ్వకుండా చెయ్యగలిగే లాంటి పదివేల ప్రయత్నాలు చేసాను" అన్నారు. అంటే ఎడిసన్ తన విఫలయత్నాలను కూడా తన శక్తిగా మార్చుకున్నారన్నమాట. యాదృచ్ఛికమూ, అదృష్టకరమైన విషయం ఏమిటంటే నేను ఇవాళ మహర్షి అరవిందుల కర్మభూమి "Auroville"లో ఉన్నాను. ఒక విప్లవ కారుడిగా ఆయన బ్రిటిష్ పాలనకు సవాలుగా నిలిచారు. వారికి వ్యతిరేకంగా పోరాడారు. వారి పరిపాలనపై ప్రశ్నిం చారు. ఇదే విధంగా ఆయన ఒక మహర్షి రూపంలో జీవితంలోని ప్రతి అంశాన్నీ ప్రశ్నించారు. వాటికి జవాబుని కూడా

యోజన సంపాదక వర్గం. E-mail : yojana_telugu@yahoo.co.in

వెలికితీసి, మానవత్వానికిదారి చూపెట్టారు. సత్యాన్ని తెలుసుకోవడానికి ప్రతిసారీ ప్రశ్నించుకుంటూ ఉండడం అనేది ఎంతో ముఖ్యమైన విషయం. శాస్త్రీయ ఆవిష్కరణల వెనుక ఉన్న అసలైన ప్రేరణ కూడా అదే. ఎందుకు, ఏమిటి, ఎలా? లాంటి ప్రశ్నలకు జవాబులు దొరికేవరకూ అవిశ్రాంతంగా శ్రమించాలి. నేషనల్ సైన్స్ డే సందర్భంగా నేను మన శాస్త్రవేత్తలను, విజ్ఞానంతో ముడిపడి ఉన్న వ్యక్తులందరికీ అభినందనలు తెలియచేస్తున్నాను. సత్యం కోసం, జ్ఞానం కోసం వెతకడానికి మన యువత ప్రేరణపొందాలని, విజ్ఞానం సహాయంతో సమాజానికి వారు సేవ చెయ్యాడానికి ప్రేరణ పొందాలని కోరుకుంటూ , నేను మన యువతరానికి అనేకానేక శుభాకాంక్షలు అందిస్తున్నాను.

కొద్దిరోజులక్రితం ఇజ్రాయిల్ ప్రధానమంత్రి తో పాటూ అహ్మదాబాద్‌లో 'I Create' ప్రారంభోత్సవానికి వెళ్ళినపుడు అక్కడ ఒక యువకుడు తయారుచేసిన ఒక డిజిటల్ పరికరంతో మాటలురానివారు తమ మాటలను ఆ పరికరం ద్వారా రాయగానే అవి స్వరరూపాన్ని సంతరించు కుంటాయి. దానివల్ల మనం మామూలుగా ఎదుటిమనిషితో మాట్లాడినట్లే, మాటలు రానివారు కూడా ఎదుటివారితో సంభాషిం చవచ్చు. ఇలా ఎన్నో విధాలుగా ఈ కృత్రిమ మేధస్సును మనం ఉపయోగించు కోవచ్చని ఆయన అన్నారు. ప్రతి యంత్రమూ మనం ఏ విధంగా కోరు కుంటామో, అలా మాత్రమే పని చేస్తుంది. కానీ యంత్రం ద్వారా మనం ఎలాంటి పని చేయించుకుంటాము అన్నది మనపై ఆధారపడి ఉంటుంది. ఇక్కడ మానవ లక్ష్యమే ముఖ్యమైనది. విజ్ఞానాన్ని కేవలం మానవుడి సంక్షేమం కోసం మాత్రమే కాకుండా, మానవ జీవితం ఉత్కృష్టమైన శిఖరాలను ఆధిరోహించడానికి కూడా ఉపయోగించాలి. నేషనల్ సైన్స్ డే సందర్భంగా ఆయన శాస్త్రవేత్తలను, విజ్ఞానంతో ముడిపడి ఉన్న వ్యక్తులందరినీ అభినందించారు.

రాబోయే మార్చి నాలుగవ తేదీ జాతీయ భద్రతా దినోత్సవం కనుక, ప్రధానమంత్రి తన మన్ కి బాత్ కార్యక్రమంలో భద్రత గురించి కొన్నిజాగ్రత్తలు చెప్పాలనీ, ప్రజలలో భద్రత పట్ల అవగాహన పెంచాలని అన్నారు. భద్రత రెండు రకాలుగా ఉంటుందని చెప్తూ ఆయన,దైనందిక జీవితంలో మనం భద్రత గురించి అప్రమత్తంగా లేకపోతే, జాగ్రత్తలు తీసుకోకపోతే, ఆపదల సమయంలో భద్రతను పొందడం కష్టమైపోతుంది అని హెచ్చరించారు. ప్రకృతివైపరీత్యాలను వదిలేస్తే, ఎక్కువ శాతం ప్రమాదాలు మన పొరపాట్ల వల్లే జరుగుతాయి. మనం అప్రమత్తంగా ఉండి, అవసరమైన జాగ్రత్తలు పాటిస్తే, మన జీవితాలను కాపాడుకోవడమే కాకుండా, పెద్ద పెద్ద ప్రమాదాల నుండి కూడా సమాజాన్ని రక్షించగలం. ఒకోసారి పని చేసే చోట భద్రతను గురించి ఎన్నో సూచనలు రాసి ఉంటాయి. కానీ వాటిని ఎవ్వరూ కూడా సరిగ్గా పాటించరు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రెండవది దైనందిక జీవితంలో ఉపయోగపడేది. నిత్య జీవితంలో భద్రత. దైనందిక జీవితంలో మనం భద్రత గురించి అప్రమత్తంగా లేకపోతే, జాగ్రత్తలు తీసుకోకపోతే, ఆపదల సమయంలో భద్రతను పొందడం కష్టమైపోతుంది. మనందరమూ చాలా సార్లు దారిలో రాసి ఉన్న బోర్డులను చదువుతూ ఉంటాము. వాటిలో

- ''ఏకాగ్రత లోపిస్తే – ప్రమాదం జరుగుతుంది"
- "ఒక తప్పిదం నష్టాన్ని కలిగిస్తుంది – ఆనందాన్ని ,నవ్వులను చిదిమేస్తుంది"
- ''ఇంత త్వరగా భవబంధాలను తెంచుకోకు – భద్రతతో బంధుత్వాన్ని పెంచుకో"
- "భద్రతతో ఆడుకోవద్దు – జీవితాన్ని కోల్పోవద్దు"

ఇలాంటివి చదువుతూ ఉంటాము. ఆ దారిని దాటాక ఆ వాక్యాల వల్ల మన జీవితంలో అన్నిసార్లూ ఉపయోగం ఉండక పోవచ్చు. కానీ ప్రకృతి వైపరీత్యాలను వదిలేస్తే, ఎక్కువ శాతం ప్రమాదాలు మన పొరపాట్ల వల్లే జరుగుతాయి. మనం అప్రమత్తంగా ఉండి, అవసరమైన జాగ్రత్తలు పాటిస్తే, మన జీవితాలను కాపాడుకోవడమే కాకుండా, పెద్ద పెద్ద ప్రమాదాల నుండి కూడా సమాజాన్ని రక్షించగలం. ఒకోసారి పని చేసే చోట భద్రతను గురించి ఎన్నో సూచనలు రాసి ఉంటాయి. కానీ వాటిని ఎవ్వరూ కూడా సరిగ్గా పాటించరు. ఇవాళ National Disaster Management Authority అనగా NDMA వారు దేశంలో ప్రధాన విపత్తు నిర్వహణ చేస్తున్నారు. స్థానిక యువతకు శిక్షణ కూడా ఇస్తున్నారు అని చెప్తూ ఆయన, ఉదాహరణగా మనం తీసుకున్న ముందుస్తు చర్యల కారణంగా 2017లో వేడి గాడ్పుల వల్ల జరిగే మరణాల సంఖ్య ఊహించని విధంగా తగ్గి దగ్గర దగ్గర 220కి పరిమితమైంది. దీనివల్ల తెలిసినదేమిటంటే, మనం భద్రతకు ప్రాముఖ్యతను ఇస్తే, మనం

సురక్షితంగావుండగలవ్ అన్నారు. దేశాలలో జాయింట్ మిలిటరీ ఎక్సర్సైజ్ ఉన్నట్లే, ప్రపంచ దేశాలన్నీ కలిసి Disaster Management కోసం కూడా ఉమ్మడి విన్యాసాలుఎందుకు చెయ్యకూడదు అనే ఆలోచనతో, భారతదేశం నేతృత్వంలో BIMSTEC పేరుతో, బాంగ్లాదేశ్, భారతదేశం, మయన్మార్, శ్రీలంక, థాయిలాండ్, భూటాన్, నేపాల్ మొదలైన దేశాలన్నీ కలిసి ఉమ్మడి ప్రయత్నం చేస్తున్నాయి,ఇది ఒక గొప్ప మానవతా ప్రయోగం అన్నారు.

మనం రోజూ బయట పారవేసే చెత్తను ఉపయోగకరంగా మలచుకోవడన్ గురించి వివరిస్తూ ప్రధాని,వ్యర్థాల నుండి సంపద, వ్యర్థాల నుండి శక్తినీ తయారు చేసుకోవడం అనే విషయంపై దృష్టి పెట్టాలన్నారు. ఈ ఆలోచనకుగోబర్ –ధన్ అని పేరు పెట్టారు. 'GOBAR-Dhan' అంటే – Galvanizing Organic Bio-Agro Resources. గ్రామాలను శుభ్రపరచడం, పశువుల పేడను, ఇంకా సేంద్రీయ వ్యర్థాలను COMPOST, BIO-GAS లుగా మార్చడమే కాక వాటి ద్వారా ధనాన్ని, శక్తినీ ఉత్పత్తి చేయవచ్చని సూచించారు. భారతదేశంలో పశువుల సంఖ్య దాదాపు ముప్పై కోట్లు. వాటి పేడ ఉత్పత్తి ముప్పై లక్షల టన్నులు. కొన్ని యూరోపియన్ దేశాలూ, చైనాలోనూ పశువుల పేడనూ, మిగితా సేంద్రీయ వ్యర్థాలనూ శక్తిని ఉత్పత్తి చెయ్యడానికి వాడతాయి. కానీ భారతదేశంలో వీటిని పూర్తిస్థాయిలో ఉపయోగం లేదు. "స్వచ్ఛ భారత మిషన్ (గ్రామీణ్)"లో భాగంగా ఇప్పుడు ఈ దిశలో ముందుకు నడుస్తున్నారు. పశువుల పేడ, సేంద్రీయ వ్యర్థాలను, వంటిళ్ళలో నుండి లభ్యమయ్యే వ్యర్థాల నుండి బయో గ్యాస్ ఆధారిత శక్తిని ఉత్పత్తి చేయవచ్చని సూచించారు. గోబర్ ధన్ పథకం ద్వారా గ్రామీణరంగాలకు ఎన్నో లాభాలు కలుగుతాయి. గ్రామాలను శుభ్రంగా ఉంచడానికి సహాయపడుతుంది. పశువుల ఆరోగ్యం మెరుగుపడుతుంది. వాటి ఉత్పాదన పెరుగుతుంది. బయో గ్యాస్ వల్ల వంటకూ, లైటింగ్ కోసమూ అవసరమయ్యే శక్తి విషయంలో స్వయం సమృద్ధి పెరుగుతుంది. రైతులకూ, పశువుల కాపరులకూ ఆదాయం పెరగడానికి ఈ పథకం సహాయపడుతుంది అన్నారు.

నా ప్రియమైన దేశప్రజలారా, ఇప్పటివరకు మనం music festival, food festival, film festival మొదలైన ఎన్నో రకాలైన ఫెస్టివల్స్ గురించి వింటూవచ్చాం. కానీ చత్తీస్ గడ్‌లోని రాయ్ పూర్‌లో ఒక ప్రత్యేకమైన ప్రయత్నం ద్వారా మొట్టమొదటి వ్యర్థాల మహోత్సవం ఏర్పాటైంది. రాయపూర్ నగర పాలక సంస్థ ద్వారా ప్రారంభించబడిన ఈ మహోత్సవం వెనుక ఉద్దేశ్యం ఏమిటంటే, పరిశుభ్రత పట్ల అవగాహన. నగరంలోని వ్యర్థాలను సృజనాత్మకంగా ఉపయోగించడానికీ, వ్యర్థాలను తిరిగి ఉపయోగించడానికీ విభిన్నమైన పద్ధతుల గురించి అవగాహన కల్పించడం. ఈ మహోత్సవంలో భాగంగా జరిగిన రకరకాల కార్యక్రమాల్లో విద్యార్థుల నుండీ పెద్దల వరకు అందరూ పాల్గొన్నారు. వ్యర్థాలను ఉపయోగించి చేసిన రకరకాల కళాకృతులు తయారయ్యాయి. వేస్ట్ మేనేజ్మెంట్ తాలూకూ అన్ని దృష్టికోణాలపై ప్రజలను సుశిక్షితులను చెయ్యడానికి వర్క్ షాప్ లను కూడా ఏర్పాటుచేసారు. పరిశుభ్రత ప్రధానాంశంపై సంగీత కార్యక్రమం కూడా జరిగింది. ఆర్ట్ వర్క్ కూడా చేసారు. రాయ్ పూర్ నుండి ప్రేరణ పొంది కొన్ని మిగతా జిల్లాల్లో కూడా రకరకాల పద్ధతుల్లో వ్యర్థ మహోత్సవాలు జరిగాయి. ప్రతి ఒక్కరూ తమ వంతుగా పరిశుభ్రత గురించిన సృజనాత్మక ఆలోచనలను పంచుకున్నారు అని ప్రధాని ప్రశంసిం చారు.

ప్రతి ఏడూ మార్చి ఎనిమిదవ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుగుతుంది. మన దేశంలోనూ, ప్రపంచంలోనూ ఎన్నో కార్యక్రమాలు జరుగుతాయి. ఆ రోజున మన దేశంలో 'నారీశక్తి పురస్కారం ' పేరుతో వివిధరంగాల్లో అనుసరించదగ్గ కార్యక్రమాలు చేపట్టిన మహిళలందరినీ సత్కరిస్తారు. ఇవాళ దేశం woman development – నుండి woman-lead development అంటే దిశగా ముందుకు సాగుతోంది. అంటే ఇవాళ మనం మహిళా అభివృద్ధి నుండి ముందుకు నడిచి మహిళా – నేతృత్వ అభివృద్ధి గురించి మాట్లాడుకుంటున్నాం.

ఇప్పుడే నాకు ఝార్ఖండ్ నుండి నాకొక సమాచారం అందింది. పరిశుభ్రత ప్రచారంలో భాగంగా ఝార్ఖండ్‌లో దాదాపు పదిహేను లక్షల మంది మహిళలుకలిసి ఒక నెలపాటు ప్రరిశుభ్రత ప్రచారం నడిపారు. 2018, జనవరి 26 నుండి ప్రారంభమైన ఈ ప్రచారంలో భాగంగా, కేవలం ఇరవై రోజుల్లోనే ఈ మహిళలు ఒక లక్ష డెభైవేల మరుగుదొడ్లను నిర్మించి ఒక కొత్త ఉదాహరణను నిలిపారు. ఇలా అనేక విధాలుగా దేశ ప్రజలలో ఒక కొత్త స్ఫూర్తిని రగిలిస్తూ ప్రధాన మంత్రి మోదీ తన ప్రసంగాన్ని ముగించారు.

■

# కేంద్ర బడ్జెట్ 2018-19 : ఉపాధి కల్పన

- రంజిత్ మోహతా




**కేంద్ర బడ్జెట్‌లో ఉపాధి కల్పన కోసం పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా నిరుద్యోగ యువతకు చేయూతను ఇచ్చేందుకు వృత్తి నైపుణ్యాలను పెంచే విధంగా నిర్ణయాలు, కేటాయింపులు జరిగాయి. ముఖ్యంగా సూక్ష్మ, చిన్న, మధ్య, తరహా పరిశ్రమలకు ప్రోత్సహకాలు ప్రకటించడం ద్వారా ఉపాధికి అవకాశాలు మెండుగా ఉన్నాయి. 'ప్రధాన మంత్రి కౌశల్ కేంద్ర' కార్యక్రమం కింద ప్రతి జిల్లాలోనూ ఆదర్శ నైపుణ్య కేంద్రాల ఏర్పాటు. గ్రామీణ, మౌలికవృద్ధి రంగాలకు భారీ కేటాయింపులతో పెద్దసంఖ్యలో ఉద్యోగ సృష్టి జరుగుతుంది.**

ప్రస్తుత కాలంలో కేంద్ర ప్రభుత్వం తీసుకునే ప్రతీ నిర్ణయం, మరెన్నో సమూల మార్పులకు కేంద్ర బిందువు అవుతోంది. బడ్జెట్ సందర్భంగా తీసుకున్న నిర్ణయాల్లో చాలావరకూ అంచెల పద్ధతిలో దిగువ స్థాయి వరకూ ప్రభావితం చేస్తుంది. ముఖ్యంగా గత కొద్ది కాలంగా తీసుకున్నటు వంటి నిర్ణయాల వల్ల దేశ ఆర్థిక ముఖ చిత్రం సమూల మార్పులకు నోచుకున్నది.

స్వతంత్ర భారత చరిత్రలో ఇంతవరకు వెలుగుచూసిన 88 బడ్జెట్లు ఒకెత్తు. ఈ సంవత్సరం ప్రవేశ పెట్టిన బడ్జెట్ మరొకెత్తు. ఎందుకంటే, దేశంలో అతిపెద్ద పన్నుల సంస్కరణగా జీఎస్‌టీ (వస్తుసేవల పన్ను) అమల్లోకి వచ్చిన తరువాత ప్రవేశ పెట్టిన మొట్టమొదటి బడ్జెట్ ఇదే. జీఎస్‌టీ రాక బడ్జెట్ మౌలిక స్వరూప స్వభావాలను ఎంతగా ప్రభావితం చేసిందో జైట్లీ ప్రసంగం స్పష్టీకరించింది.

కేంద్ర బడ్జెట్ ప్రధానంగా పలు ప్రత్యేక అంశాల చుట్టూ పరిభ్రమించాయి. రైతులు, గ్రామీణులు, యువత, నిరుపేదలు, మౌలిక వసతులు, ప్రజాసేవలు, ఆర్థిక రంగం, డిజిటలీకరణ, ద్రవ్య స్థిరీకరణ, పన్ను సంస్కరణల పద్దులకింద ప్రతిపాదనల సమర్పణకు ప్రాధాన్యమిచ్చారు. అంతేకాదు విద్య, వైద్యం, గ్రామీణ ఉపాధి, నైపుణ్య కార్మికులకు పెద్ద పీట వేస్తు బడ్జెట్‌లో మునుపటి కన్నా ఎక్కువగానే సర్దుబాట పట్టారు. గతం కన్నా దూకుడుతో, ఈసారి ప్రాధాన్యాల్లో విశేష మార్పులు కనిపించాయి. అంతేకాదు ఈ సంవత్సరం ప్రభుత్వ బ్యాంకులకు రీకాపిట లైజేషన్ పేరిట ఉద్దీపన ప్యాకేజీ ప్రకటించడంతో పాటు, ముఖ్యంగా మొండి బాకీలు (నిరర్థక ఆస్తులు) పెరుగుదలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్రం చర్యలు తీసుకుంది. అంతేకాదు సంస్కరణలు సైతం ఈ ఏడాది వేగంగా అమలు అయ్యాయి. ఫలితంగా ప్రముఖ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ సంస్థ మూడీస్ దేశ పరపతి రేటింగ్ ను బీఏఏ3 నుంచి బీఏఏ 2కి ఉన్నతి కల్పిస్తూ తీసుకున్న నిర్ణయం దేశంలో ఆర్థిక సరళీకృత విధానాల అమలుకు ప్రతిబింబంగా నిలిచాయి. గత 13 సంవత్సరాల్లో మూడీస్ ఇచ్చిన రేటింగ్స్‌లో ఇదే ఉత్తమ గ్రేడుగా పరిగణిస్తున్నారు.

తాజా బడ్జెట్‌లో గ్రామీణ ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టి సారించిన కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ.. బడ్జెట్‌లో సగానికిపైగా గ్రామీణ ప్రాంతాలకే కేటాయించారు. వ్యవసాయంతో పాటు గ్రామీణాభివృద్ధి రంగాలకు పెద్దపీట వేశారు. అలాగే దేశ ఆర్థిక ప్రగతిని రెండింతల వేగంతో తీసుకునే విధంగా చర్యలు

ముఖ్య సంచాలకుడు, పంజాబ్, హర్యానా, ఢిల్లీ ఛాంబర్ ఆఫ్ కామర్స్, న్యూఢిల్లీ.
E-mail : ranjeetmehta@gmail.com

తీసుకున్నారు. 8 శాతం వృద్ధియే లక్ష్యంగా పలు నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేయడమే లక్ష్యంగా నిర్ణయాలు సాగాయి.

ఇక ప్రధానమైనది బడ్జెట్లో ప్రకటించిన 'ఆయుష్మాన్ భారత్' దేశ ఆరోగ్య రంగంపై గణనీయ ప్రభావం కనబరుస్తుంది. అందులో ప్రతిపాదించిన 'మోదీ కేర్' (జాతీయ ఆరోగ్య సంరక్షణ పథకం) ప్రజారోగ్యానికి పూర్తి స్థాయి భరోసాగా నిలుస్తుందన్న మాట వినిపిస్తోంది. అంతే కాదు 2018-19కి మొత్తం బడ్జెట్‌లో సగానికిపైగా.. ఏకంగా రూ.14.34 లక్షల కోట్లను గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పన, అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, ఇతర పథకాల కోసం ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. అంతేకాదు అందరికీ గృహాలు, ఆహార ప్రాసెసింగ్, మత్స్య పరిశ్రమ, వస్త్ర పరిశ్రమ, ఇలా పలు ప్రాధాన్యతా రంగాలకు పెద్దపీట దక్కింది.

జాతీయ ఆరోగ్య సంరక్షణ పథకంలో భాగంగా ఆయుష్మాన్ భారత్‌ను ప్రకటించారు. పేదలకు లబ్ధి చేకూరేలా చేసేందుకు జాతీయ ఆరోగ్య బీమాను ప్రకటించారు. దీని వల్ల దాదాపు 10కోట్ల మంది వరకు లబ్ధిపొందే అవకాశం ఉంది. ప్రభుత్వ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య బీమా పథకం ఇదే కావడం విశేషం. ఈ పథకం కింద ప్రతీ కుటుంబానికి రూ.5లక్షల వరకు బీమా కల్పించడం జరుగుతోంది. ఈ పథకం వల్ల దాదాపు 10 కోట్ల మంది పేద కుటుంబాలు లబ్ధి పొందుతాయి. దీని వల్ల 50కోట్ల మంది వినియోగదారులు లబ్ధి పొందుతారు. అలాగే రూ.250 కోట్ల వరకు టర్నోవరు ఉన్న కంపెనీలకు కార్పొరేట్ పన్నును 25 శాతానికి తగ్గించాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ నిర్ణయం వల్ల సూక్ష్మ, చిన్న, మధ్య తరహా (ఎమ్ఎస్ఎమ్ఈ) రంగానికి చెందిన 99 శాతం కంపెనీలకు ప్రయోజనం చేకూరనుంది. అంతేకాదు చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు చేయూత ద్వారా ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం మెండుగా ఉన్నది.

ఊహించిన దానికంటే ప్రభుత్వ వ్యయ పరిమితి తక్కువగా ఉన్న నేపథ్యంలో బాండ్ ఇన్వెస్టర్లకు ఈసారి బడ్జెట్‌లో స్వల్ప ఊరటే లభించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ద్రవ్యలోటు లక్ష్యం 3.2 శాతాన్ని అందుకోవడం కష్టతరంగా మారిన నేపథ్యంలో బాండ్ల ఇన్వెస్టర్లకు ఆశించిన స్థాయిలో లాభాలు చేకూరే అవకాశాలు లేవు. ఈ నిర్ణయం వల్ల ప్రభుత్వ రంగ బ్యాంకుల వంటి భారీ బాండ్ ఇన్వెస్టర్ల ఆదాయం ప్రభావితం కానున్నది.

ప్రభుత్వం అంతర్జాతీయ ఆర్థిక సేవల కేంద్రం (ఐఎఫ్ఎస్‌సీ) పరిధిలోని అన్ని ఆర్థిక సేవలను నియంత్రించడానికి ఒక యూనిఫైడ్ అథారిటీని ఏర్పాటు చేస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. గుజరాత్‌లోని గిఫ్ట్ సిటీలో ఐఎఫ్ఎస్‌సీ ఉంది. ఐఎఫ్ఎస్‌సీని బలోపేతం చేయడంతో పాటు ఆర్థిక సంస్థలను మరింత మెరుగ్గా నియంత్రించడానికి, పర్యవేక్షించడానికి వీలుగా ప్రభుత్వం యూనిఫైడ్ అథారిటీని ఏర్పాటు చేయతలపెట్టింది. 'భారత్‌లోని ఐఎఫ్ఎస్‌సీల పరిధిలో గల అన్ని ఆర్థిక సేవలను నియంత్రించడానికి ప్రభుత్వం ఒక యూనిఫైడ్ అథారిటీని ఏర్పాటు చేస్తుంది' అని జైట్లీ తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఇతర ఆఫ్‌షోర్ ఫైనాన్షియల్ సెంటర్లను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడానికి గిఫ్ట్ సిటీలోని ఐఎఫ్ఎస్‌సీకి ఒక సమీకృత నియంత్రణ చట్రం అవసరం అని జైట్లీ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, ఐఎఫ్ఎస్‌సీకి ఒక యూనిఫైడ్ రెగ్యులేటర్‌ను ఏర్పాటు చేయడం ప్రపంచ ఆర్థిక మార్కెట్లలో భారత్ పూర్తి సామర్థ్యాన్ని సాధించడానికి దోహదపడుతుందని ఆర్థిక వేత్తలు అంచనా వేస్తున్నారు.

**ఉపాధి కల్పనకు కేంద్ర బడ్జెట్ 2018-19లో తీసుకున్న నిర్ణయాలు :**

కేంద్ర బడ్జెట్‌లో ఉపాధి కల్పన కోసం పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా నిరుద్యోగ యువతకు చేయూతను ఇచ్చేందుకు వృత్తి నైపుణ్యాలను పెంచే విధంగా నిర్ణయాలు కేటాయింపులు జరిగాయి. ముఖ్యంగా సూక్ష్మ, చిన్న, మధ్య, తరహా పరిశ్రమలకు ప్రోత్సహకాలు ప్రకటించడం ద్వారా ఉపాధికి అవకాశాలు మెండుగా ఉన్నాయి. ప్రధానంగా ప్రపంచ బ్యాంకు లెక్కల ప్రకారం.. భారత్ లో 15 నుంచి 29 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న యువతలో 30 శాతం మంది విద్య, ఉపాధి, నైపుణ్య శిక్షణకు దూరంగా ఉన్నారు. మొత్తంగా నిరుద్యోగ వృద్ధి రేటు 3.5 శాతంగా ఉంది. ముఖ్యంగా 15 నుంచి 24 ఏళ్ల మధ్య ఉన్న యువతలో నిరుద్యోగం 10 నుంచి 10.5 శాతానికి పెరగడం ఆందోళన చెందే అంశం. ప్రతీ నెల సుమారు 10 లక్షల మంది యువత దేశ వృత్తి రంగ ప్రధాన స్రవంతిలోకి అడుగు పెడుతున్నప్పటికీ, ఉపాధి కల్పన అంత వేగంగా పుంజుకోవడం లేదు. డిమాండ్ కు తగినంత వేగంగా ఉద్యోగ కల్పన జరగడం లేదని గణాంకాలు తేల్చుతున్నాయి.

1. విద్య, నైపుణ్యాలు, ఉద్యోగాలతో యువతలో మరింత శక్తిని నింపడం ప్రధాన కార్యక్రమాల్లో ఒకటిగా కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. నైపుణ్యాల అభివృద్ధి, ఉపాధి కల్పనకు సంబంధించి బడ్జెట్‌లో పలు ముఖ్య ప్రతిపాదనలు చేసింది. అందులో భాగంగా 2018-19 ఆర్థిక సంవత్సరానికి మౌలిక వసతుల కల్పనకు రూ.5.97 లక్షల కోట్లను కేటాయించారు. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈ కేటాయింపులు రూ. లక్ష కోట్ల మేరకు పెరిగాయి. వృద్ధికి ఊతమివ్వడం, ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఈ రంగానికి కేటాయింపులు పెంచారు. దీని ద్వారా సుమారు 45 లక్షల మందికి ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ముఖ్యంగా గ్రామీణ మార్కెట్లు, ఆగ్రో ప్రోసెసింగ్

యూనిట్లు, మైక్రో ఇరిగేషన్, అందుబాటులో గృహాలు వంటి పథకాలతో గ్రామీణ రంగానికి దన్ను లభించింది.

2. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పనకు కీలకంగా మారిన ఎంజీఎన్ఆర్ఈజీఏ పథకానికి మోదీ ప్రభుత్వం ఈసారీ నిధులను భారీగా కేటాయించింది. 2017-18లో బడ్జెట్ కేటాయింపులతో పోలిస్తే సవరించిన అంచనాలు రూ.55,000 కోట్లకు పెంచడం ఈ పథకం అమలు జోరుకు నిదర్శనం. ఇక గ్రామీణ ప్రాంతాల్లో జీవనోపాధి అవకాశాలను మెరుగుపరిచే దిశగా బడ్జెట్‌లో కేటాయింపులు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 14.34లక్షల కోట్లు కేటాయించారు. అదనపు బడ్జెట్, బడ్జెటేతర వనరులతో కలిపి ఈ కేటాయింపులు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఉపాధి కల్పించే లక్ష్యంగా ఈ ప్రణాళికలు రచించారు.

3. ఇక గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు ఆర్థికంగా అండగా ఉండేందుకు స్వయం సహకార సంఘాలకిచ్చే రుణాలను వచ్చే ఏడాది మార్చి కల్లా రూ. 75వేల కోట్లకు పెంచనున్నట్లు తెలిపారు. అంతేగాక.. గ్రామాలను డిజిటల్‌గా తీర్చిదిద్దేందుకు వైఫై సదుపాయాలను కల్పించనున్నారు. దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో 5 లక్షల వైఫై హాట్‌స్పాట్లను ఏర్పాటు చేయనున్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద గ్రామీణ ప్రాంతాల్లో కోటి ఇళ్లను నిర్మించనున్నారు.

4. ఉపాధి కల్పనలో సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలు ప్రధాన భూమిక పోషిస్తున్నాయి. పన్ను భారం తగ్గిస్తే లఘు పరిశ్రమలకు ఎంతో ఉపశమనం కలుగుతుందని ఎప్పటినుంచో విజ్ఞప్తి చేస్తూ వచ్చారు. అందుకే చిన్న, మధ్యతరహా పరిశ్రమలవారికోసం పన్నుభారం 25 శాతం తగ్గింది. చిన్నపరిశ్రమలు ప్రపంచమార్కెట్‌తో పోటీపడటానికి ఈ నిర్ణయం చాలా ఉపయోగపడుతుంది.

5. నూతనంగా ఉద్యోగంలో చేరిన మహిళలు అధిక మొత్తంలో టేక్ హోమ్ శాలరీ (నికర జీతం) తీసుకునే విధంగా వెసులుబాటును ఇచ్చింది. ఉద్యోగ భవిష్యనిధిలో వీరి వాటా చెల్లింపును తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. వారి ఈపీఎఫ్ కంట్రిబ్యూషన్‌ను ప్రస్తుతం ఉన్న 12 శాతం నుంచి 8 శాతానికి తగ్గిస్తున్నట్లు ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ ప్రకటించారు. ఈ మేరకు 'ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ అండ్ మిస్లేనియస్ ప్రొవిజన్స్ యాక్ట్-1952'లో మార్పులు చేస్తున్నట్లు జైట్లీ తన బడ్జెట్ ప్రసంగంలో తెలియజేశారు.

6. 'ప్రధాన మంత్రి కౌశల్ కేంద్ర' కార్యక్రమం కింద ప్రతి జిల్లాలోనూ ఆదర్శ నైపుణ్య కేంద్రాల ఏర్పాటు. గ్రామీణ, మౌలికవృద్ధి రంగాలకు భారీ కేటాయింపులతో పెద్దసంఖ్యలో ఉద్యోగ సృష్టి.

7. ఆయుష్మాన్ భారత్ కార్యక్రమం కింద 1.5 లక్షల ఆరోగ్య కేంద్రాల ఏర్పాటు, జాతీయ ఆరోగ్య సురక్ష పథకం వంటి కార్యక్రమాలతో లక్షల ఉద్యోగాల సృష్టి.

8. 'ప్రధాన మంత్రి రోజ్ గార్ ప్రోత్సాహన్ యోజన' 1652 కోట్ల కేటాయింపులు జరిగాయి. 'ప్రధాన మంత్రి రోజ్ గార్ ప్రోత్సాహన్ యోజన' జాతీయ నైపుణ్యాభివృద్ధి మండలి 21 విశ్వ విద్యాలయాలు, కళాశాలలతో అనుసంధానమైఉంది. నైపుణ్యాభివృద్ధి నిర్వహణ వ్యవస్థ (ఎస్‌డీఎంఎస్) ద్వారా 1400 శిక్షణ సంస్థలను ఏర్పాటు చేశారు. దేశవ్యాప్తంగా ఐదు చోట్ల 'పాదరక్షల రూపకల్పన, అభివృద్ధి విద్యాసంస్థ'ల ద్వారా ఏటా 1.4 లక్షల మందికి శిక్షణ ఏర్పాటు.

9. సూక్ష్మ, చిన్న మధ్య తరగతి పరిశ్రమల అభివృద్ధి కోసం రూ.3794 కోట్లతో కేటాయింపులు చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక కార్యక్రమం 'మేకిన్ ఇండియా'లో భాగంగా దేశీ తయారీని ప్రోత్సహించే చర్యలను ఈ బడ్జెట్‌లో ప్రవేశపెట్టారు. పది రంగాలకు సంబంధించి దిగుమతి చేసుకునే పలు ఉత్పత్తులపై కస్టమ్స్ సుంకాలను భారీగా పెంచారు. సిల్క్ ఫ్యాబ్రిక్స్‌పై కస్టమ్స్ సుంకాన్ని ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ రెట్టింపు చేశారు. ప్రస్తుతం ఇది 10 శాతం ఉండగా దీన్ని 20 శాతంగా బడ్జెట్లో పేర్కొన్నారు. మొబైల్ ఫోన్లపై 15 శాతంగా ఉన్న కస్టమ్స్ సుంకాన్ని 20 శాతం చేశారు.

10. 2018-19 ఆర్థిక సంవత్సరానికి ముద్రా పథకం కింద రూ.3 లక్షల కోట్ల రుణాలు ఇవ్వాలని నిర్ణయించినట్లు ప్రకటించారు. 2015 ఏప్రిల్‌లో ప్రారంభించిన ముద్రా యోజన పథకం ద్వారా రూ.4.6 లక్షల కోట్ల రుణాలను ఇచ్చారు. ఈ పథకం కింద 10.38 కోట్ల మంది లబ్ధిపొందారు. ప్రధాన మంత్రి ముద్రా యోజన (పీఎమ్ఎమ్‌వై)లో శిశు, కిషోర్, తరుణ్ అనే పథకాల కింద రుణాలను ఇస్తారు.

11. రక్షణ రంగానికి సంబంధించి దేశీయ పరిశ్రమల ప్రోత్సాహకానికి రెండు ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ కారిడార్ల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వ, ప్రైవేట్, ఎంఎస్ఎంఈ విభాగాల్లో దేశీయంగా ఆయుధ ఉత్పత్తిని ప్రోత్సహించడానికి డిఫెన్స్ ప్రొడక్షన్ పాలసీ-2018ని తీసుకువస్తామని బడ్జెట్ ప్రసంగంలో జైట్లీ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు దేశ విదేశాల్లో శిక్షణ ఇచ్చేందుకు, అందుకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు సిబ్బంది వ్యవహారాల

మంత్రిత్వ శాఖకు 2018-19 బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ రూ.192 కోట్లు కేటాయించారు.

12. 2018-19 బడ్జెట్‌లో గ్రామీణ అభివృద్ధికి పెద్దపీట వేసింది. గ్రామీణ భారతానికి అధిక ప్రాధాన్యమిచ్చారు. గ్రామాల్లో జీవనోపాధి అవకాశాలను మెరుగుపరిచే దిశగా బడ్జెట్‌లో కేటాయింపులు చేశారు. ఈ మొత్తంతో గ్రామీణ సడక్ యోజన కింద 3.17 లక్షల కిలోమీటర్ల మేర గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. దీంతో పాటు 51లక్షల కొత్త ఇళ్లు, 1.88కోట్ల మరుగుదొడ్లు నిర్మించనున్నారు. 1.75కోట్ల కొత్త విద్యుత్ కలెక్షన్లు ఇవ్వనున్నారు. 2022 నాటికి అన్ని గ్రామాల్లో పక్కా రోడ్ల నిర్మాణం చేపట్టడమే లక్ష్యంగా ప్రణాళిక తీసుకొస్తున్నారు. అంతేగాక.. జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ (ఎన్‌ఆర్‌ఎల్‌ఎం) పథకం కోసం ఈ బడ్జెట్‌లో రూ.5,750కోట్లు కేటాయించారు. గత బడ్జెట్‌లో ఈ వ్యయం రూ. 4,500కోట్లు మాత్రమే కాగా.. ఇప్పుడు ఆ మొత్తాన్ని పెంచుతూ గ్రామీణ ప్రగతికి తోడ్పాటునివ్వడం హర్షణీయం.

* వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్ ధర తక్కువగా ఉన్నప్పటికీ రైతులకు కనీస మద్దతు ధర కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఖరీఫ్ పంటలకు ఉత్పత్తి ధరకు ఒకటిన్నర రెట్లు మద్దతు ధర కల్పించేలా హామీ ఇచ్చారు.

* గ్రామీణ వ్యవసాయ మార్కెట్లకు రూ.2000 కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న సుమారు 22వేల చిన్న చిన్న మార్కెట్లను గ్రామీణ వ్యవసాయ మార్కెట్లుగా అభివృద్ధి చేసేందుకు ఈ నిధులను ఉపయోగిస్తారు. ఈ-నామ్ కార్యక్రమం కింద 585 హోల్‌సేల్ మార్కెట్లలో 470 మార్కెట్లను ఈ-నామ్‌కు అనుసంధానం చేశామని... 2018 మార్చి నాటికి మిగతా వాటిని అనుసంధానం చేస్తామని జైట్లీ వెల్లడించారు.

* మత్స్య, పశు సంవర్థక శాఖలకు రూ.10 వేల కోట్లతో నిధి ఏర్పాటు చేశారు. రైతులందరికీ కిసాన్ క్రెడిట్ కార్డులు ఇస్తామన్నారు. ఇక నుంచి చేపలు, పశు పెంపకం దారులకూ కిసాన్ క్రెడిట్ కార్డులు విస్తరిస్తామని జైట్లీ తెలిపారు.

* జాతీయ వెదురు పరిశ్రమల కోసం రూ.1290 కోట్లను కేటాయిస్తున్నట్లు తెలిపారు. వెదురును 'గ్రీన్ గోల్డ్'గా పేర్కొన్నారు. రైతులకు వ్యవసాయేతర ఆదాయం పెంచేందుకు, గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం ఉన్న, నైపుణ్యం లేని యువతకు ఉపాధి అవకాశాల కోసం వెదురు పరిశ్రమ అభివృద్ధి చేయాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

* ఇక ఆహార శుద్ధి రంగానికి ఈ బడ్జెట్‌లో రూ.1400 కోట్లను కేటాయించారు. 42 మెగా ఫుడ్ పార్కులను పటిష్ఠం చేస్తామని చెప్పారు. ఆహార శుద్ధి, వాణిజ్య శాఖలతో కలిసి వ్యవసాయ ఉత్పత్తుల క్లస్టర్లు ఏర్పాటు చేస్తామన్నారు. గ్రీన్ క్లస్టర్ల కోసం రూ.500 కోట్లను కేటాయించారు. దీని ద్వారా త్వరగా పాడైపోయే టమాట, ఉల్లి తరహా ఉత్పత్తుల ధరల్లో భారీ హెచ్చు తగ్గులు రాకుండా చర్యలు తీసుకుంటారు. దీని వల్ల వినియోగదారులకు, ఉత్పత్తి దారులకు లాభం కలుగుతుంది. క్లస్టర్ విధానంలో భాగంగా వ్యవసాయాభివృద్ధికి చర్యలు చేపడతామని జైట్లీ హామీ ఇచ్చారు. హార్టీ కల్చర్‌కూ తగిన ప్రాధాన్యమిస్తామన్నారు. వైద్య పరమైన, సుగంధ ద్రవ్యాలకు సంబంధించిన మొక్కల సేద్యానికి రూ.200కోట్లు కేటాయించారు. సేంద్రీయ వ్యవసాయంతో మహిళలకు పెద్దపీట వేస్తామన్నారు. స్వయం సహకార సంఘాలను సేంద్రీయ వ్యవసాయం దిశగా ప్రోత్సహిస్తామని చెప్పారు.

* దేశంలో పాల ఉత్పత్తి పెంపునకు దోహదపడిన 'ఆపరేషన్ ఫ్లడ్'తరహాలో దీనిని చేపడతామని చెప్పారు. 'ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ (ఎఫ్‌పీవో)'లను ప్రోత్సహించేందుకు.. ఆయా ఉత్పత్తుల నిల్వ, రవాణా, ప్రాసెసింగ్, నిర్వహణ కోసం రూ.500 కోట్లు కేటాయిస్తున్నట్టు తెలిపారు. రూ.100 కోట్లలోపు టర్నోవర్ ఉన్న ఎఫ్‌పీవోలకు పూర్తి పన్ను మినహాయింపు ఇవ్వనున్నట్లు ప్రకటించారు.

* 'పల్లెలే దేశానికి పట్టుగొమ్మలు. గ్రామ స్వరాజ్యం సాధించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది' ఈ నినాదానికి అద్దం పడుతూ కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ నిర్ణయాలు కొనసాగాయి. ప్రభుత్వ విధాన నిర్ణయాల్లో ఉద్యోగావకాశాల సృష్టి, ఉద్యోగితా కల్పనకు కీలక ప్రాధాన్యత లభించింది. దేశంలో ఉద్యోగ కల్పన కోసం గత మూడేళ్లుగా ప్రభుత్వం చేపట్టిన ఎన్నో కార్యక్రమాల ఫలితంగా పెరిగిన ఉద్యోగితా ఊపును కొనసాగించేందుకు.. అన్ని రంగాల్లోని కొత్త ఉద్యోగుల వేతనాల్లో 12 శాతం ఈపీఎఫ్ చందాను వచ్చే మూడేళ్లు ప్రభుత్వం భరించే కార్యక్రమం వంటివి ఉద్యోగ కల్పనకు ప్రోత్సాహం ఇస్తున్నాయి. ముఖ్యంగా ముద్ర రుణాలు, ఎంఎస్‌ఎంఈలకు చేయూత, నైపుణ్య శిక్షణా కేంద్రాల అభివృద్ధి వంటివి ఉపాధికి ఊతమిస్తున్నాయి. ఈ పథకాలు విజయవంతం అయితే దేశ వృద్ధి రేటు 8 శాతం అందుకోవడంతో పాటు ఆర్థిక వ్యవస్థ గాడిలో పడుతుంది. అప్పుడు కోట్లాది మందికి ఉపాధి లభించే లక్ష్యం సాకారమవుతుంది.

■

# భారత దేశంలో ఆరోగ్యరంగంలో వినూత్న పెట్టుబడులు

- కవితాసింగ్



**పొగాకు, చెరకు పంటలు భారతదేశంలో రైతులకు నగదు పంటలు కావడంవల్ల వారి జీవనోపాధికోసం వాటికి ప్రత్యామ్నాయంగా మానవ ఆరోగ్యానికి హాని కలిగించని, లాభదాయకమైన ఇతర పంటలకు మారడానికి రాయితీలు సహాయ పడతాయి. పన్నుల ద్వారా లభించే ఆదాయంలో కొంత భాగాన్ని రైతులకు కేటాయిస్తే వారు నష్టపోకుండా ఇతర ప్రత్యామ్నాయ పంటలవైపు మళ్లేందుకు అవకాశం లభిస్తుంది. రైతుల ఆదాయం, సబ్సిడీలను పునర్వ్యవస్థీకరించే ఈ సంస్కరణలవల్ల కలిగే లాభ నష్టాలను స్పష్టమైన రీతిలో వారికి వివరించి వారి జీవనోపాధికి తోడ్పడాలి.**

ఆరోగ్య సేవలను పెంచడం ద్వారా వ్యక్తుల ఆరోగ్యస్థాయిని మెరుగు పరచడమే ఏదేశంలో నైనా అభివృద్ధి లక్ష్యాలలో ప్రధానంగా ఉంటుంది. భారత దేశం వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల విషయంలో, విదేశీ సహాయం తగ్గిపోతుండ డానికి తోడు పన్నుల ద్వారా ఆదాయాన్ని పెంచుకొనే అవకాశాలు కూడా పరిమితం కావడంతో ఆరోగ్యంపై తలసరి వ్యయం చాలా తక్కువగానే ఉంటుంది.

భారతదేశంలోని వనరుల పరిమితి వల్ల ఆరోగ్యానికి అదనపు నిధులు కేటాయించడమంటే ఇప్పటికే ఉన్న ఇతర సామాజిక రంగాలకు కేటాయిస్తున్న నిధులలో కోత విధించాల్సి వస్తుంది. ఆరోగ్య పరిరక్షణ కోసం పెట్టుబడులను పెంచడం అంటే ఇప్పుడున్న కేటాయింపులకంటే అదనపు ధనాన్ని ఖర్చుచేయడం లేదా ఇప్పుడున్న సొమ్ముతోనే అదనంగా ఆరోగ్యాన్ని మెరుగు పరచుకునే సామర్థ్యాన్ని పెంపొందించు కోవడం వంటి వినూత్న ప్రక్రియలు చేపట్టవలసి ఉంటుంది. అప్పుడే సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ లేదా SDG) సాధన దిశగా మార్గాన్ని సుగమం చేసుకోవాలనుకున్నా లేదా సహస్రాబ్ది అభివృద్ధి లక్ష్యాల (మిలీనియం డెవలప్మెంట్ గోల్స్ లేదా MDG) జాబితాలో సాధించలేక మిగిలిపోయిన వాటిని సాకల్యం చేసుకోవాలనుకున్నాఈ వినూత్న పెట్టుబడి విధానాన్ని అనుసరించడమే శరణ్యమవు తుంది.

సహస్రాబ్ది పురోగతి లక్ష్యాల సాధన దిశలో కీలకమైన పేదరికం తగ్గింపు, విద్యావకాశాలు మెరుగుదల, సురక్షితమైన తాగునీటి సరఫరా వంటి కార్యక్రమాలలో సాధించిన ప్రగతి గణనీయంగానే ఉన్నదని చెప్పవచ్చు. ప్రపంచవ్యాప్తంగా HIV, క్షయ, మలేరియా వంటి వ్యాధులను అదుపులో పెట్టడంలో కూడా మనం ముందే ఉన్నాం. గర్భస్థ/ప్రసవ మరణాలు, శిశుమరణాలు 1990 నుంచి ఇప్పటికే 53 నుంచి 44 శాతానికి తగ్గినట్టు లెక్కలు చెబుతున్నాయి. అలాగే ఆరోగ్య పరమైన అంశాలలో కూడా నిర్దేశిత లక్ష్యసాధనదిశగా అడుగులు వడివడిగా పడుతున్నాయి.

మన దేశంలో 1990 ప్రాంతంలో ప్రతి వెయ్యి ప్రసవాలలో శిశుమరణాలు 88 ఉంటుండగా 2015 నాటికీ ఈ సంఖ్య 35కు తగ్గింది. అలాగే 1990 నాటికి లక్ష మంది గర్భిణులలో ప్రసవ వేదనతో మృతిచెందే

డైరెక్టర్ (ఫైనాన్స్), కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ.
E-mail : kavitasinghnrhm@gmail.com


బాలింతల సంఖ్య 556 కాగా 2015 నాటికి ఈ సంఖ్య 167కు తగ్గించగలిగారు. అయితే 1990తో పోల్చుకుంటే 2015 నాటికి శిశు మరణాలను మూడింట రెండు వంతులకు, బాలింతల మరణాలను నాలుగింట మూడు వంతులకు తగ్గించాలన్న లక్ష్యాన్ని మాత్రం సాధించలేకపోయాము.

సహస్రాబ్ది లక్ష్య సాధనలో ఆరోగ్య సంరక్షణ అంశంలో సాధించిన విజయాల పైనే ఈ పరిశోధనపత్రం దృష్టి సారించింది. సహస్రాబ్ది లక్ష్యాలలో పూర్తికాని లక్ష్యాల సాధనకోసం వనరులను ఉత్పత్తి చేసే నూతన విధానాలను స్థిరమైన అభివృద్ధి సాధన యుగంలోకి ముందుకు తీసుకెళ్లవలసివుంది. భారతదేశంలో ఇప్పటికే జనాభా, సాంక్రమిక వ్యాధులు, పౌష్టికాహారం వంటి అంశాలలో అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయి.

దేశంలో ప్రైవేట్, ప్రభుత్వ రంగాలన్నింటితో కలిపి 2014 సంవత్సరంలో మొత్తం జాతీయాదాయంలో 4.7 శాతం ఆరోగ్య సంరక్షణ కోసం ఖర్చుచేశారు. అంటే సుమారు 75 డాలర్లు తలసరి ఖర్చు జరిగింది. ఇందులో నాలుగింట మూడొంతులు ప్రైవేట్ రంగం నుంచే వచ్చింది. ప్రభుత్వ లెక్కల పరంగా చూస్తే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన మొత్తం ఖర్చులో 3.8 శాతం ప్రజారోగ్యం పైనే వెచ్చించినట్టు తేలుతోంది. భారత దేశపు ఫెడరల్ వ్యవస్థను దృష్టిలో ఉంచుకుంటే దేశంలో ప్రజారోగ్యం పై చేసిన ఖర్చులో సుమారు 66 శాతం రాష్ట్ర ప్రభుత్వాలన్నీ కలిపి భరించినట్టు స్పష్టమవుతోంది. ఇలా ఉండగా 2017 లో రూపొందించిన జాతీయ ఆరోగ్య విధాన పత్రంలో 2024-25 సంవత్సరానికి స్థూల జాతీయోత్పత్తిలో 2.5 శాతం ప్రజారోగ్యంపై ఖర్చుచేయాలని సూచించింది.

**సహస్రాబ్ది లక్ష్యాలలో ఆరోగ్యం: విజయాలు & పరిమితులు -**

వివిధ దేశాలలో ప్రభుత్వాలు 2015 నాటికి స్వచ్ఛందంగా సాధించవలసిన ఎనిమిది అభివృద్ధి లక్ష్యాల సాధన కోసం ఏర్పాటు చేసిన వివిధ దేశాల సమన్వయ సంఘం రూపొందించిన "మిలీనియమ్ డిక్లరేషన్"ను ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ (యూఎన్‌జీఏ) 2000 సెప్టెంబరులో ఆమోదించింది. ఇందుకోసం చేపట్టవలసిన కార్యక్రమాలు : (a) ఆకలి, అత్యంత పేదరిక నిర్మూలన, (b) ప్రపంచవ్యాప్తంగా అందరికీ ప్రాథమిక విద్య (c) మహిళా సాధికారత ద్వారా లింగవివక్షత తొలగించడం (d) శిశు మరణాలు తగ్గించడం (e) మాతృత్వ ఆరోగ్యాభివృద్ధి (f) HIV/AIDS, మలేరియా తదితర వ్యాధులను అరికట్టేందుకు పోరాడటం (g) స్థిరమైన పర్యావరణాన్ని నెలకొల్పడం (h) ప్రపంచాభి వృద్ధి సాధనకోసం భాగస్వామ్యాన్ని అభివృద్ధి చేయడం.



ఈ 8 లక్ష్యాలలో మూడింటిలో ''ఆరోగ్యం'' ప్రధానమైన అంశంకాగా మిగిలిన వాటితో కూడా ఆరోగ్యం ముడిపడి ఉంది. భారతదేశంలో కూడా ఆరోగ్యం కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థలలో కూడా సమాంతరంగా ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అధీనంలో ఉంటుంది. అంతేగాకుండా తాగునీరు, పరిసరాల పరిశుభ్రత, మహిళా శిశు సంక్షేమం, సాంఘిక సంక్షేమం, గిరిజనాభివృద్ధి, గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధి, వ్యవసాయం, పరిశ్రమలు, రవాణా పర్యావరణ తదితర శాఖలతో కూడా పెనవేసుకుని ఉంటుంది. అందువల్ల, ఆరోగ్య పరమైన ఫలితాలు ఆరోగ్య శాఖకు కేటాయించే మొత్తాలతో నిమిత్తం లేకుండా బహుళసంబంధితమైనవిగా ఉంటాయి.

ఇతర రంగాల్లో జరుగుతున్న నిర్మాణాభివృద్ధి కార్యక్రమాల ప్రభావం (క్రాస్ బిల్డింగ్ ఎఫెక్ట్) కూడా ఆరోగ్యంపై పడుతుంటుంది. భారత దేశంలో ఆరోగ్యం కోసం అదనపు నిధులు సేకరించాలంటే పన్నులు, సబ్సిడీలపై కూడా పునస్సమీక్షించాల్సి ఉంటుంది. ఎందుకంటే అంటువ్యాధులు, ఇతర భయంకరమైన వ్యాధులపై కూడా వీటి ప్రభావం ఎంతగానో ఉంటుంది. ఉదాహరణకు ప్రజారోగ్యాన్ని దెబ్బతీసే ఉత్పత్తులను హానికరంగా ప్రకటించి వాటిపై భారీ ఎత్తున పన్నులు విధించాల్సి ఉంటుంది. ఎందుకంటే వాటివల్ల ఆరోగ్యం పరంగా నష్టపోయినవారికి స్వస్థత చేకూర్చేందుకు, వాటినిబదులు వాడుకోగలిగిన ప్రత్యామ్నాయాలపై సబ్సిడీలు అందజేసి వాటికీ తగిన ప్రచారాన్ని కూడా కల్పించవలసి ఉంటుంది.

కేంద్ర ప్రభుత్వం 2017-18 బడ్జెట్‌లో సుమారు 10 శాతం సొమ్మును ప్రజారోగ్యంపై ప్రత్యక్ష, పరోక్ష ప్రభావం కలిగి ఉండే ఆహారోత్పత్తులు, ఎరువులు, పెట్రోలియం ఉత్పత్తులపై సబ్సిడీలకోసమే

కేటాయించింది. పన్నెండో పంచవర్ష ప్రణాళికలో (2012-13 నుంచి 2016-17 వరకు) అందజేసిన సబ్సిడీల మొత్తం రూ. 2,43,152 కోట్లు కాగా అదే సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలన్నీ కలిపి ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఖర్చు చేసిన మొత్తానికంటే 1.7 రెట్లు అధికమని చెప్పవచ్చు. అందువల్ల సబ్సిడీలపై ఎప్పటి కప్పుడు సమీక్షించుకోవడం అవసరం.

హానికరమైన వస్తువులపై పెరిగే పన్నులు ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపర్చలేవు కానీ అనారోగ్యం నుంచి బయటపడేందుకు చేయవలసిన ఖర్చును గణనీయంగా తగ్గించి ఆర్థికంగా వెసులుబాటు లభించే అవకాశం ఉంది. భారతదేశంలో మద్యం, పొగాకు, ఉప్పు, చక్కెరపై పన్ను విధింపువల్ల ఖజానాకు అదనపు ఆదాయం సమకూరడమేగాక వాటివల్ల కలిగే వ్యాధులను కూడా నివారించగలగడంతో ఆరోగ్య వ్యవస్థపై భారం తగ్గించడానికి దోహదపడుతుంది. ప్రస్తుతం దేశంలో సుమారు 65 శాతం మరణాలు అంటురోగాలు, ఇతర వ్యాధులవల్ల సంభవిస్తుండగా, మరోవైపు వైపు పన్నులు పెంచకపోవడం వల్ల ఏర్పడుతున్న ఆర్థికలోటు కారణంగా సమాజంలోని దిగువ, మధ్యతరగతి జీవుల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక అంశాలపై ప్రభావం తీవ్రమవుతోంది. పొగాకు ఉత్పత్తులపై వేసే పన్నుల ద్వారా వచ్చిన ఆదాయం క్యాన్సర్, గుండె జబ్బులను అదుపులో ఉంచేందుకు, రైతులను పొగాకుసాగు నుంచి ఇతర పంటలకు మళ్లించి, రైతులు అధిక రాబడి సాధించడానికి, స్థిరమైన పర్యావరణం కోసంవినియోగించవచ్చు.

అదేవిధంగా, మద్యం నుండి లభించే పన్నుల మొత్తాన్ని కూడా ఆరోగ్యానికి ఉపయోగించవచ్చు వాస్తవానికి పొగాకు, మద్యం, అనారోగ్యకరమైన ఆహార ఉత్పత్తులపై వచ్చే పన్నుల ఆదాయమే మన ఆర్థిక వ్యవస్థలో కీలకమైనప్పటికీ వాటివల్ల సంక్రమించే వ్యాధుల ఫలితంగానే సమాజంలో దాదాపు 62 శాతం మరణాలు సభావిస్తున్నాయంటే ఆశ్చర్యం కాదు. అంటువ్యాధులు కానీ ఇతర ప్రమాదకరమైన జబ్బులకు పొగాకు, మద్యం కారణం కాగా, అధికంగా ఉప్పు వాడకం రక్తపోటుకు, చక్కర, తీపిపదార్థాలు, తీయని శీతల పానీయాల వాడకం, శారీరక శ్రమ లేకపోవడం వంటివాటివల్ల స్థూలకాయం ఏర్పడుతున్నది.

పంచదార, డీజిల్, కిరోసిన్ బొగ్గు వంటివాటిపై సబ్సిడీలు సమీక్షించి, పౌష్టికాహారం, పరిశుభ్రమైన పునరుత్పాదక ఇంధన వనరుల వైపు మళ్ళించాలి. వంటగ్యాసు (LPG)పై సబ్సిడీని పెంచడం ద్వారా వంటకు డీజిల్, కిరోసిన్, బొగ్గు వాడకుండా చేయవచ్చు అలాగే ఆరోగ్యకరమైన పండ్లు, పాలఉత్పత్తులు, ప్రోటీన్లతో కూడిన పౌష్టికాహార వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా జీవన విధానాన్ని మార్చేందుకు సహకరించాలి. ప్రభుత్వం పొగాకు, మద్యం, అనారోగ్యమైన ఆహారాలు, చక్కెర కలిగి ఉన్న పానీయాలపై పన్నులను విధించడం ద్వారా కొంత అదనపు ఆదాయం పొందగలుగుతున్నది.

అయితే ఇవన్నీ సామాన్యునికి అందుబాటులోలేని స్థాయికి చేరుకున్నప్పుడే పన్నుల శకంలో నూతనాధ్యాయం ప్రారంభమవుతుంది. ఈ పన్నులు "పాపానికి ప్రాయశ్చిత్తంగా వేసే పన్ను" (లేదా పాపపు పన్ను) అని భావించే దిశగా సాగినప్పుడే వినియోగదారుల నుంచి ఆరోగ్యకరమైన ప్రవర్తనకు హామీ లభిస్తుందని చెప్పవచ్చు. భవిష్యత్తులో అతి పెద్ద సంఖ్యలో "యువత ఉండే యువభారత్" కు ఇలాంటి పన్నులు అనారోగ్య నిరోధక మంత్రాలుగా మారి, అంటువ్యాధులు కానీ ఇతర ప్రమాదకరమైన రోగాల వల్ల వైకల్యంపాలు కాకుండా కాపాడేందుకు తోడ్పడతాయి. ఫలితంగా ఆరోగ్యవంతమైన యువశక్తి కలిగిన దేశంగా అత్యధిక ఉత్పాదకత సాధించి లబ్ధి పొందగలుగు తాము. కేన్సర్ ఆస్పత్రులు, మాదక ద్రవ్యాలకు అలవాటుపడ్డ వారికోసం పునరావాస కేంద్రాలు నిర్మించడానికి, ఇతర అభివృద్ధి పనులకు పొగాకు, మద్యం వంటి వాటిపై వచ్చే ఆదాయంతోనే వినియోగించడం కూడా నైతికంగా సరైన చర్య కాదు.

నామమాత్రంగా పన్నుల పెంపు వల్ల ఆశించిన ఫలితాలను లభించే అవకాశం ఉండకపోవచ్చు. వినియోగంలో కావలసిన మార్పులను సాధించటానికి పన్నులు పెరగడం గణనీయమైనదిగా ఉండాలి. ఇందువల్ల జీవితంలో వాటిని వినియోగించ కూడదనేంతటి కఠిన నిర్ణయాలు తీసుకునే దిశగా పన్నుల పెంపు ఉండాలి. ఇందుకోసం విధానపరమైన నిర్ణయాలు తీసుకోవలసి ఉంటుంది. నుంచీ ఉపసంహరించుకోవడం. వస్తుసేవల పన్నుల్లో లేదా ధరవరల్లోనూ ఏమాత్రం తేడా కనిపించినా ద్రవ్యోల్బణం పెరిగిపోతుంది. దీన్ని నివారించడానికి ఇతరత్రా సర్దుబాట్లు చేయాల్సి ఉంటుంది. కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు క్రమబద్ధమైన కట్టుబాట్లను పాటించినప్పుడు సమస్యలు రావు గాని, చట్టం అమలును దాటవేసేందుకు లొసుగులను వినియోగించుకోదలచుకుంటే మాత్రం ఈ ప్రయత్నాలేవీ ఫలించవు. కల్తీలు, అక్రమ తయారీ, రవాణా విక్రయాలు అన్నీ యధావిధిగా సాగిపోతుంటే పన్నుల ఎగవేత సులభమై ఆశించిన ఫలితం అందకుండా దూరమై పోతుంది. ఆశించిన ఫలితం సద్ధిన్నేవరకు విధానపరమైన నిర్ణయాన్ని అందరూ ఐకమత్యంతో సక్రమంగా అమలుచేయలేకపోతే దుష్పరిణామాలు తప్పవు. పొగాకు,మద్యం, ఉప్పు, చక్కెర, ఇతర అనారోగ్యకరమైన ఉత్పత్తులపై పన్నుల పెంపకం వల్ల ఈ పదార్థాల దుర్వినియోగం నుంచి సమాజంపై చెడు ప్రభావాలను తొలగించడానికేగాక, ప్రభుత్వ

ఆదాయాన్ని మెరుగుపర్చడానికి కూడా తోడ్పడతాయి. ఈ సందర్భంగా పెరిగే ఆదాయం వాటి వినియోగాన్ని తగ్గించి సమాజానికి మేలుచేసేస్థాయిలో ఉండాలి. ఊబకాయం, మధుమేహం, గుండె జబ్బులకు మార్గం సుగమం చేసే అన్ని ఉత్పత్తులను పరిగణనలోకి తీసుకునే విధంగా పన్నుల విధింపు ప్రణాళికను రూపొందించాలి. అనారోగ్యకరమైన ఆహార పానీయాలు, మద్యం, పొగాకు తదితర ఉత్పత్తులపై పన్ను పెంపుదలను యువతీయువకులు అందరూ సమర్థించాలి.

పన్నుల ద్వారా వచ్చిన నిధులలో కొంతభాగాన్ని రోగనివారణకు, ఆరోగ్య పరిరక్షణకు, గాలి, నీరు, పౌష్టికాహారం, నాణ్యతాప్రమాణాలు మెరుగు పరచేందుకు, మధుమేహం, గుండె జబ్బులు, కేన్సర్ వంటి దీర్ఘకాలిక జబ్బుల (కాన్సర్ అండ్ క్రానిక్ అబ్ స్ట్రక్టివ్ డిసీజెస్ – సీఓపీడీ) చికిత్సల కోసం కేటాయిస్తారు. ఇదే విధంగా, వనరుల సమీకరణ విషయంలో ఇతర రాయితీలపై కూడా సమీక్షిస్తున్నారు. ఇది అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలపై భారమైన ప్పటికీ ప్రస్తుత ఆర్థిక స్థితిగతులను తప్పక కొంత వెసులుబాటు కల్పిస్తుంది. స్థూలకాయానికి దోహదం చేసే తెల్లబియ్యం, తెల్ల పిండి వంటి ఆహార పదార్థాలపై ఇస్తున్న రాయితీలను పునస్సమీక్షించి మంచి పోషక విలువలు కలిగిన పౌష్టిక ఆహార పదార్థాల సరఫరాను మెరుగుపర్చడానికి వినియోగించాలి.

అలాగే పప్పుధాన్యాల ఉత్పత్తి, వినియోగం స్తంభించిపోగావంచదార తదితర ఆహారోత్పత్తుల ఉత్పత్తి, వినియోగాలు గణనీయంగా పెరిగిపోయాయి. 2013 జాతీయ ఆహార భద్రత పథకం కింద భారత దేశంలో ఆహార ధాన్యాలపై సబ్సిడీ కింద సుమారు 25 బిలియన్ డాలర్ల మేరకు ఖర్చుచేసినట్టు వెల్లడవుతుండగా ఈ సబ్సిడీ మొత్తాన్ని పోషక విలువలు కలిగిన పప్పుధాన్యాలు,పాలు, పండ్లు, కూరగాయలపై సబ్సిడీగా మళ్లిస్తే పౌష్టికాహార పదార్థాలు వినియోగం పెరుగుదలవల్ల ఆరోగ్య పరిరక్షణకు ఎంతగానో ఉపయోగపడి ఉండేది.

ఇది వినియోగదారుడు తీసుకునే ఆహార, పానీయాలు, పొగ వల్ల కలిగే అనారోగ్య ప్రభావాలను సబ్సిడీలను ఎత్తివేయడం, పన్నులు వేయడం వంటి చర్యల ద్వారా సవరించవచ్చు. భారత దేశంలో సబ్సిడీపై సరఫరా చేస్తున్న బొగ్గు, గాసోలిన్, తదితర శిలాజ ఇంధనాలవల్ల వెలువడే పొగ, నుసి వంటివాటి ఫలితంగా శ్వాస కోసం, శ్వాసనాళాలు చెడిపోవడం, దీర్ఘకాలిక వ్యాధులైన కేన్సర్, గుండె జబ్బులతోపాటు క్షయవ్యాధి సోకే ప్రమాదం కూడా ఉంది.

ప్రపంచంలోని స్థూల జాతీయా ఉత్పత్తిలో 6.5 శాతం సొమ్మును వివిధ ప్రభుత్వాలు శక్తి, ఇంధన సబ్సిడీల కింద ఖర్చుచేస్తున్నాయని, ఈ సొమ్ము విద్య, ఆరోగ్యంపై చేసే ఖర్చుకంటే చాలా ఎక్కువేనని అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) 2015 నివేదికలో వెల్లడించింది. ఆరోగ్యాన్ని మెరుగు పరిచేందుకు మరియు అరుదైన వనరులను ఆదా చేయడానికి ఆరోగ్యంపై ప్రత్యక్షంగా హానికరమైన ప్రభావాన్ని కలిగి ఉన్న ఆ అంశాలపై రాయితీలను తొలగించి పరిశుభ్రమైన ఇంధనాల కోసం ఖర్చుపెట్టడం వల్ల ప్రజల ఆరోగ్యం మెరుగుపడడమేగాక అరుదైన ఇంధన వనరులను సంరక్షించుకోవచ్చు. క్లీన్ ఇంధనాలకు తిరిగి ఇచ్చివేయడం మరియు రాయితీలను తొలగించడం.

ఒకసారి రాయితీలు మంజూరు చేసిన తరువాత వాటి తొలగింపు లేదా తగ్గింపు, లేదా రాయితీల తాలూకు లోటు భర్తీ చేసుకునేందుకు భారీ పన్నుల విధింపు వంటి అంశాలపై సమీక్షించడం, పునరాలోచనలు చేయడం వంటివి రాజకీయ పార్టీల కార్యాచరణకు అనుకూలంగా ఉండకపోవచ్చు. కానీ పొగాకు వినియోగం, మద్యపానం వల్ల కలిగే అనారోగ్యకరమైన పరిణామాల ఫలితంగా పేదలపై తీవ్రమైన ఆర్థికభారం పడుతుందనే సత్యాన్ని గ్రహించాలి. ఆకస్మికంగా ఎదురయ్యే గుండెపోటు తదితర హృద్రోగాలకు చికిత్స చేయించుకోవడం కోసం చేసే భారీ ఖర్చులే అనేక కుటుంబాలు దారిద్ర్య రేఖ దిగువకు పడిపోయి పేదరికంలో మగ్గిపోవడానికి ప్రధాన కారణాలవుతున్నాయి.

వ్యవసాయపరమైన రాయితీలను తొలగించడం వల్ల రైతులతోబాటు బీడీలు తదితర పొగాకు ఉత్పత్తులను తయారుచేసే చిన్నతరహా తయారీదారులపై ప్రతికూల ప్రభావం చూపడంవల్ల రెండో ఆందోళనకు దారితీస్తాయి. పొగాకు, చెరకు పంటలు భారతదేశంలో రైతులకు నగదు పంటలు కావడంవల్ల వారి జీవనోపాధికోసం వాటికి ప్రత్యామ్నాయంగా మానవ ఆరోగ్యానికి హాని కలిగించని, లాభదాయకమైన ఇతర పంటలకు మారడానికి రాయితీలు సహాయపడతాయి. పన్నుల ద్వారా లభించే ఆదాయంలో కొంత భాగాన్ని రైతులకు కేటాయిస్తే వారు నష్టపోకుండా ఇతర ప్రత్యామ్నాయ పంటలవైపు మళ్లేందుకు అవకాశం లభిస్తుంది. రైతుల ఆదాయం, సబ్సిడీలను పునర్వ్యవస్థీకరించే ఈ సంస్కరణలవల్ల కలిగే లాభ నష్టాలను స్పష్టమైన రీతిలో వారికి వివరించి వారి జీవనోపాధికి ఎలాంటి భంగం వాటిల్లని విధంగా రాజీలేని రీతిలో ప్రత్యామ్నాయ పంటలవైపు మళ్లించే విధంగా ప్రణాళికా రచయితలు తగిన చర్యలు తీసుకోవాలి. ■




EXPERIENCE THE JOY OF MOBILE BANKING
WITH A B TEJ
आन्ध्रा बैंक
Andhra Bank
तेज TEJ
Mobile Banking
• Account Summary
• Check Book Request
• Stop Payment
• Statement Inquiry
• DTH and Mobile Recharge
• Fund Transfer
DOWNLOAD THE APP NOW
Follow us on
Available on
Apple
Android
Toll Free 1800 425 1515
www.andhrabank.in
ఆంధ్రా బ్యాంక్
आन्ध्रा बैंक
Andhra Bank
భారతీయుల బ్యాంక్ देशवासियों का बैंक Where India Banks

## మహిళా కిసాన్ సశక్తీకరణ పరియోజన:




మనదేశంలో నైపుణ్యంలోని పేదలకు ఉపాధి కల్పిస్తున్నది వ్యవసాయరంగం. స్థూలదేశీయోత్పత్తిలో దాదాపు 16 శాతం వ్యవసాయరంగం నుండే వస్తున్నది. ఈ వ్యవసాయరంగంలో ప్రధానంగా మహిళలదే పైచేయి. దేశంలోని వ్యవసాయ కూలీలలో 33 శాతం మంది, స్వయం ఉపాధి పొందిన రైతులలో 48 శాతం మంది మహిళలే! మరోవిధంగా చెప్పాలంటే, జాతీయ ప్రతిచయన సంస్థ అంచనాల ప్రకారం, దేశంలోని వ్యవసాయ కుటుంబాలలో 18 శాతానికి మహిళలే కర్తలు. పడికట్టు పదంగా ఉపయోగిస్తున్న ఉత్పాదక కార్మికులు అనే పదాన్ని పక్కనపెడితే, గ్రామీణంలోని మహిళలు దాదాపు అందరూ వ్యవసాయ కూలీలుగానో, లేదా ఎటువంటి ప్రతిఫలంలేని కార్మికులుగానో పనిచేస్తూనే ఉంటారు కనుక, ఒకవిధంగా గ్రామీణ మహిళలందరినీ వ్యవసాయ కార్మికులుగా వర్గీకరించవచ్చు. ఇలాంటి మహిళా వ్యవసాయ కార్మికులకు ఎటువంటి విత్తనాలు, సాగునీరు, రుణాలు, రాయితీలు వంటి సహాయాలూ ఉండవు. తమ స్వంతానికి భూమి ఉండదుకనుక, అసలు వ్యవసాయ దారులుగా గుర్తింపుకూడ ఉండదు. ఏ ప్రభుత్వ పథకాలూ వారి దరిచేరవు. దీనికితోడు వ్యవసాయరంగంలో




మహిళలకు, పురుషులకు మధ్య ఉండే వేతన వ్యత్యాసం మరో పెద్దసమస్య. ఇటు కుటుంబంలోనూ, అటు పనిప్రదేశం లోనూ మహిళలు అనేక బాధ్యతలను నిర్వహించాల్సి ఉన్నందున, ఆవిడకు పని సంబంధ నైపుణ్యాలను మెరుగుపరుచుకునే సమయం ఉండదు. దీనితో ఆవిడకు అవకాశాలు కూడ తక్కువగా ఉంటాయి. ఈ పరిస్థితినుండి ఆమెను ఉద్ధరించడానికి, మరింత పనినైపుణ్యం కల్పించడానికి ప్రభుత్వం ఈ "మహిళా కిసాన్ సశక్తీకరణ పరియోజన'' పథకాన్ని ప్రారంభించింది. దీనిని జాతీయ గ్రామీణ ఆజీవిక పథకంలో భాగంగా అమలుచేస్తారు. ఒకసారి మహిళల ఉత్పాదక శక్తి పెరిగితే, అహార భద్రత ద్వారా కుటుంబాల కొనుగోలు శక్తి కూడ పెరుగుతుంది.

**లక్ష్యాలు:**

1) వ్యవసాయంలో మహిళల ఉత్పాదక ప్రాతినిధ్యాన్ని పెంచడం,
2) మహిళలకు తగినన్ని ఉపాధి అవకాశాలను వ్యవసాయరంగంలో కల్పించడం,
3) వ్యవసాయ, వ్యవసాయేతర కార్యకలాపాలలో మహిళల నైపుణ్యాలకు పదును పెట్టడం,
4) కుటుంబాలకు అహార, పౌష్టికాహార భద్రతను కల్పించడం.
5) మహిళల నిర్వహణా సామర్థ్యాలను మరింత మెరుగు పరచడం.
6) వ్యవసాయ సంబంధ వృత్తులలోని అధునాతన సాంకేతికతను, నైపుణ్యాలను మహిళలకు అందచేయడం వంటివి.

కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ ఈ కార్యక్రమాలకు 75 శాతం (ఈశాన్య రాష్ట్రాలలో అయితే 90 శాతం) ఆర్థిక మద్దతు నందచేస్తుంది. అయితే దీనికోసం మహిళా సంఘాలు, డ్వాక్రా గ్రూపుల తరహాలో వివిధ కార్యక్రమాల అమలు ఏజెన్సీలుగా (Programme Implementing Agency-PIA) నమోదు చేసుకోవాలి. మిగతా వివరాలు, నియమావళి ఇంకా రూపొందించాల్సి ఉంది.

■




## అస్సాంలో ప్రపంచ పెట్టుబడిదారుల సమావేశం

ఫిబ్రవరి 3-4 తేదీల్లో ప్రపంచ పెట్టుబడి దారుల సమావేశాన్ని గువహటిలో నిర్వహించారు. అస్సాంలో పెట్టుబడులు పెట్టడానికి భౌగోళిక సానుకూలతలను ఈ సమావేశం కూలంకషంగా చర్చించింది. బయటి పెట్టుబడిదారులకు ఈ రాష్ట్రం ఏమేమి సౌకర్యాలనందిస్తున్నదీ విపులంగా చర్చించారు. దక్షిణాసియా దేశాలలో ఎగుమతుల ఆధార తయారీ పరిశ్రమల ఏర్పాటును ఈ సమావేశం చర్చించింది. ప్రధానమంత్రి తన ప్రారంభోపన్యాసంలో దేశ ఈశాన్య ప్రాధాన్య విధానంలో మన ఈశాన్య రాష్ట్రాలు అత్యంత ప్రధానమని అన్నారు. ఈ ఈశాన్య ప్రాధాన్య కార్యక్రమంలో ఆసియలోని ఈశాన్య దేశాలతో మరింత ఆర్థిక, సామాజిక సహకారం కోసం కృషిచేస్తారు. దేశంలోని ఈశాన్య రాష్ట్రాలను కూడ సమగ్రంగా అభివృద్ధి చేస్తేనే మనదేశం అభివృద్ధిచెందినదని చెప్పుకోగలం. ప్రజలతో ప్రజల ప్రత్యక్ష సంబంధాలే దీనికి దగ్గర మార్గమని ప్రధాని అన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి పథకాలను ప్రస్తావిస్తూ ప్రధాని, ఎల్.ఈ.డి. బల్బుల ఉజాలా పథకం వల్ల ఈ ప్రాంతంలో విద్యుత్తు గణనీయంగా ఆదా అయిందన్నారు. అదేవిధంగా ఈ బడ్జెట్‌లో ప్రకటించిన జాతీయ వెదురు కార్యక్రమం ఈ ప్రాంతంలో ఉపాధి అవకాశాలను గణనీయంగా పెంచుతుందన్నారు.

ఈ రెండు రోజుల సమావేశం అస్సాం ప్రభుత్వం ఇంతవరకూ నిర్వహించిన పెట్టుబడి ప్రోత్సాహక సమావేశాలలో అతి పెద్దది. సమావేశం ముగింపులో దాదాపు లక్షకోట్లపైగా పెట్టుబడులతోకూడిన 200 అవగాహన ఒప్పందాలను కుదుర్చుకున్నారు. అస్సాం ముఖ్యమంత్రి మాట్లాడుతూ వ్యాపారవర్గాలే తాను నమ్మిన రాష్ట్ర అభివృద్ధికారకాలని అన్నారు. వీరందరూ రాష్ట్రానికిస్తున్న ఆర్థిక ప్రోత్సాహానికి ధన్యవాదాలు తెలియచేశారు. ■

Publishing date 1 March 2018
Posting on 2- 3 March 2018
Yojana (Telugu) March 2018

RNI Regd. No 37729/80
Regd. No. H/SD-512/2018-20

SBI

प्रधानमंत्री mudra योजना

# ప్రధాన మంత్రి ముద్ర యోజన




అవసరమయిన వారికి
ఆర్థిక సహాయం

## ముద్ర ఋణం

శిశు – గరిష్ఠంగా ₹ 50,000/- వరకూ ఋణాలు

కిషోర్– ₹ 50,000/- మించి మరియు ₹ 5 లక్షల వరకూ ఋణాలు

తరుణ్ – ₹ 5 లక్షలు మించి మరియు ₹ 10 లక్షల వరకూ ఋణాలు

ముఖ్యమైన విశేషతలు:

- తక్కువ వడ్డీ రేటు
- ప్రాసెసింగ్ ఛార్జీలలో రాయితీ

పూచీ / భద్రత
ఏది అవసరం
లేదు

ముద్ర కార్డ్ మాధ్యమం ద్వారా కూడా ఉపలభ్యం

మరిన్ని వివరాల కొరకు మీ సమీపంలోని బ్యాంకు శాఖను సంప్రదించండి

Printed & Published by Mrs. Sadhana Rout, Director General and Head on behalf of the Publications Division, Ministry of I & B, Govt. of India.
and Printed at Prakhya Art Printers Pvt. Ltd. 1-8-724/A/31, Vegetable Market Street, Nallakunta, Hyderabad - 500 044. E-mail: print@prakhyaarts.com
and Published at Yojana (Telugu), 205, 2nd Floor, C.G.O. Towers, Kavadiguda, Hyderabad - 500 080. Senior Editor: Vijayakumar Vedagiri, Tel: 040-27546314